24-03Pg1exHMNWJQE:Layout 1 3/24/23 12:42 AM Page 1

సాహితీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
24-3-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 52, పేజీలు : 10+6 వెల : 6.50

ఏప్రిల్ నుంచి అమలులోకి బిఎస్ 6 నిబంధనలు
వాయినాడు ఎంపికి పదవీ గండం తప్పదా? 13

# ఎమ్మెల్సీ ఎన్నికలు: టిడిపి అనూహ్య విజయం

## పంచుమర్తి అనూరాధ గెలుపు

## వైఎస్సార్సీ - 6, టిడిపి - 1

## బెడిసికొట్టిన అధికారపార్టీ వ్యూహం

## ఇద్దరు ఎమ్మెల్యేల క్రాస్ ఓటింగ్‌తో టిడిపికి దక్కిన సీటు



పంచుమర్తి అనూరాధ

**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి శాసనమండలి నుంచి 7 ఎంఎల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో అధికార వైకాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించినా తీవ్ర భంగపాటుకు గురైంది. పార్టీలో అంతర్గత శత్రువులే అనూహ్య షాక్ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ వ్యూహం ఫలించి ఈ పార్టీ తన బలానికి తగినట్లు ఒకే ఒక్క అభ్యర్థిని నిలబెట్టింది. మొత్తం ఏడు ఎంఎల్సీస్థానాల్లో అధికార వైఎస్సార్సీ అన్ని స్థానాలను గెలుచుకుంటానని దీమాతో వ్యవహరించిన 6 స్థానాలతో సరిపెట్టుకుంది. వీటిలో అయిదుస్థానాల్లో మొదటి ప్రాధాన్యత ఓట్లతోగెలిస్తే ఒక స్థానాన్ని రెండవ ప్రాధాన్యత ఓటుతో గెలుచుకుంది. ఆపార్టీ వ్యూహం బెడిసి కొట్టింది. ఈ ఎన్నికల్లో టిడిపికి 23, వైఎస్సార్సీకి 151 స్థానాలు, జనసేనకు ఒక్కటి స్థానాలు న్నాయి. 23 స్థానాలున్న టిడిపి నుంచి నలుగురు అధికార పార్టీకి మద్దతుగా నిలిచారు. జనసేన అభ్యర్థి రాపాక వరప్రసాద్ అధికార పార్టీ గూటిలో అనధికారికంగా గెలిచారు. వాస్తవానికి అధికార పార్టీకున్న శాసనసభ్యుల బలానికి ఆరుస్థానాలే లభిస్తాయి, అయితే ఆ పార్టీ ఏడవ స్థానం దక్కించుకోవాలని ప్రయత్నించింది. ఈ క్రమంలో టిడిపి తనకు 19 బలమే ఉన్నా, మారిన రాజకీయాల్లో కొటంరెడ్డి బహిరంగంగా, రాంనారాయణరెడ్డి ఆనం నిశ్శ బ్దంగా అధికార పార్టీ తిరుగుబాటు చేయడాన్ని గమనించింది. వారు ఆంతరాత్మ ప్రభోదంతో ఓటు వేస్తామని వెల్లడి చేయడంతో చివరి క్షణంలో వ్యూహాత్మకంగా పంచుమర్తి అనురాధను అభ్యర్థిగా రంగంలో నిలిపింది. అధికార పార్టీ ఏడు స్థానాలకు తన అభ్యర్థులకు 22 చొప్పున జట్లు కేటాయిం చింది. దాదాపు 154 ఓట్లును పంపిణీ చేసింది. టిడిపి తన అభ్యర్థికి 23 ఓట్లు వేయాలని విప్ జారీ చేసింది. క్రాసింగ్ జరిగిందా, విప్ జారీతో సభ్యులు సర్దుకున్నారోగాని ఆ పార్టీ 23 ఓట్లు లాటు పడి మొదటి ప్రాధాన్యతా ఓట్లు పడ్డాయి. ఆమె విజయం సునాయాసమైంది.

వైఎస్సార్సీ సభ్యులు సూర్యనారాయణరాజు, పోతుల సునీత, మర్రి రాజశేఖర్, ఏసురత్నం, బొమ్మి ఇశ్రాయిల్ 22 చొప్పున మొదటి ప్రాధాన్యత ఓట్లు గెలిచారు. ఇటీవలే టిడిపి నుంచి జయమంగ్శకు 21 ఓట్లువచ్చాయి. రెండవ ప్రాధాన్యత ఓట్లలో జయమంగళ గెలిచారు. టిడిపి అదనంగా పడిన ఓట్లును ఎవ్వరు వేసార నదే ప్రశ్నార్థకంగా మారింది. ఆ పార్టీ అదనంగా

≫2

## వైఎస్సార్సీ ఎమ్మెల్సీలు



సూర్యనారాయణరాజు



పోతుల సునీత



మర్రి రాజశేఖర్



ఏసురత్నం



జయమంగళ



బొమ్మి ఇశ్రాయిల్

# రెడీ అవుతున్న పోలవరం

● అసెంబ్లీలో సిఎం జగన్ వెల్లడి ● ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలు పూర్తి చేస్తాం ● స్పిల్‌వే ద్వారా వరదనీటి నియంత్రణ ● గోదావరి డెల్టాకు నీరిస్తాం ● ప్రాజెక్టు పేరు చెప్పి దోపిడీ చేసిన చంద్రబాబు: సిఎం జగన్



**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో అత్యధిక భాగం పూర్తయిందని సిఎం జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ప్రస్తుతం గోదావరి డెల్టాకు నీరు అందించే పరిస్దితి ఉందనాట్నరు. స్పిల్‌వే పూర్తి చేసి 48 గేట్లు పూర్తి చేసామన్నారు. ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలు పూర్తి చేస్తామన్నారు. గోదావరిలో భారీ స్థాయిలో వరద వచ్చినా స్పిల్‌వే ద్వారా వరదను నియంత్రించ గలిగామని శాసనసభలో స్పష్టం చేసారు. పోలవరం ప్రాజెక్టు సాకుగా చూపి గత ప్రభుత్వం దోపిడికి పాల్పడిందని సిఎం జగన్మోహనరెడ్డి ఆరోపించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి గురించి చంద్రబాబు ఏ నాడు ఆలోచించలేదన్నారు. తాము అత్యంత అంకితభావంతో, సంకల్పంతో ప్రాజెక్టును నిర్మించ డానికి చర్యలు తీసుకుంటామన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అనాలోచిత విధానాల కారణంగా పోలవరం నిర్మాణం కొన్ని సాంకేతిక అంశాలు తలెత్తాయన్నారు. వాటన్నింటిని పరిష్కరించుకుంటూ నిర్మాణం అత్యంత వేగవంతంగా జరుపుతున్నామన్నారు. శాసనసభా సమావేశాల్లో గురువారం పోలవరంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ పోలవరంపై చంద్రబాబు తన అనుకూల మాధ్యమాలతో కట్టుకథలు రాస్తున్నాయన్నారు.

పోలవరం మనం పూర్తి చేస్తుంటే చంద్రబాబే నిర్మించాడని ఆ మాధ్యమాలు ప్రజలకు కట్టుకథలు చెప్పి నమ్మించాలని చూస్తున్నారన్నారు. గ్లోబల్స్ ప్రచారం చేయడంలో బాబు సిద్ధహస్తుడన్నారు. అసలు పోలవరం అనే పదాన్ని పలికే అర్హత బాబుకు ఉందా? అని సిఎం జగన్ ప్రశ్నించారు. టిడిపి హయంలో పోలవరం నిధులను యధేచ్ఛగా దోచేసారు. టిడిపి హయంలో ఎక్కువగా డబ్బువచ్చే పనులను ముందు చేసారన్నారు. తక్కువ డబ్బులు వచ్చే పనులను తరువాత చేపట్టార న్నారు. స్పిల్‌వే పనుల్ని సంపూర్ణంగా పునాదుల స్దాయిలోనే వదిలేసి, కాఫర్ డ్యాం పనులను మొదలు పెట్టారన్నారు. కాఫర్ డ్యామ్‌లో పెద్దపెద్ద

≫2

## జగన్ హయాంలోనే పోలవరం పూర్తి -మంత్రి అంబటి



**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికి పోలవరం ప్రాజెక్టును తమ ప్రభుత్వమే నిర్మిస్తోందని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేసారు. ప్రాజెక్టు డయాఫ్రం వాల్‌తో సహా ఇతర పనులు వేగవం తంగా జరుగుతున్నాయని తెలిపారు. శాసనసభ సమావేశాల్లో గురువారం పోలవరం ప్రాజెక్టుపై స్వల్పకాలిక చర్చ చేపట్టారు. ఈ చర్చలో పాల్గొన్న రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందన్నారు, ఇదిగో, అదిగో అంటూ ప్రాజెక్టు మొదటిదశలోనే అయిపోయినట్లు చంద్రబాబు ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసగించింద న్నారు. ప్రచారంపేరుతో భారీగా దోచుకుందన్నారు. జయము, జయము చంద్రన్నపాటను ఈ సంద ర్భంగా ధనలక్ష్మి ప్రస్తావించారు. ఈ పాటకు ఆస్కార్ అవార్డు ఇవ్వాలంటూ ధనలక్ష్మి ఏద్దేవా చేసారు. చర్చలో భాగంగా జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయంలోనే పోలవరం పూర్తవుతుందన్నారు. సిఎం జగన్ చేతుల మీదుగా ఈ ప్రాజెక్టు పూర్తి చేసి, ప్రారంభిస్తామన్నారు. ప్రధాని నరేంద్రమోడీ అన్నట్లు చంద్రబాబు తన హయాంలో పోలవరం ప్రాజెక్టును ఎటిఎం మాదిరిగా వినియోగించుకున్నా రన్నారు. ప్రచారం కోసం పోలవరాన్ని ఉపయో గించుకున్న వ్యక్తి చంద్రబాబు అన్నారు. జాతీయ ప్రాజెక్టు అయినప్పటికి మేము కడతామంటూ చంద్రబాబు కేంద్రాన్ని నమ్మించారన్నారు, 2013- 14 ధరల ప్రకారమే పోలవరానికి నిధులు ఇస్తామని కేంద్రం చెప్పిందన్నారు. చంద్రబాబు అందుకు అంగీకరించారన్నారు. పోలవరం ప్రాజెక్టు అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యాన్ని అన్ని విధాలుగా సహకరించాలని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి

≫2



# హైకోర్టు తరలింపు కోర్టు పరిధిలోనే - కేంద్ర ప్రభుత్వం

**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం హైకోర్టు అమరావతిలో ఏర్పాటైందని కేంద్ర న్యాయశాఖ స్పష్టం చేసింది. కర్నూలుకు తరలించాలంటే హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వం కలిసే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పునరుద్ఘాటించింది. రాజ్యసభలో టిడిపి ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్రన్యాయశాఖా మంత్రి కిరణ్ రిజిజు లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ఎపి హైకోర్టు తరలింపు ప్రస్తుత న్యాయస్థానాల పరిధిలోనూ ఉందని ఆయన స్పష్టం చేసారు. రాజ్యాంగంలోని 214నిబంధన, 2018లో కేంద్రం వర్సెస్ దన్ గోపాలరావు ఇతరుల కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు, ఆంధ్రప్రదేశ్ పునర్విజన చట్టం 2014 ప్రకారం అమరావతిలో హైకోర్టు ఏర్పాటుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా ఉమ్మడి హైకోర్టుగా ఉన్న అప్పటి హైదారాబాద్ హైకోర్టు ఆనాటి రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించిన తరువాతే పునర్విభజన చట్టం ప్రకారం ఎపి హైకోర్టు అమరావతిలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి హైకోర్టును అమరావతి నుంచి కర్నూలుకు తరలించేందుకు ప్రతిపాదించాలని గుర్తు చేసారు. సిఎం మూడు రాజధానుల ప్రతిపాదనకు వ్యతిరేకిస్తూ ఎపి హైకోర్టులో పిటిషన్లు దాఖలు అయ్యాయన్నారు. హైకోర్టు తరలింపుపై రాష్ట్ర ప్రభుత్వం, హైకోర్టు అభిప్రాయాలు వెల్లడించాల్సి ఉందని కేంద్ర న్యాయశాఖ మంత్రి తెలిపారు.



# పరువునష్టం కేసులో రాహుల్‌కు రెండేళ్లు శిక్ష..

## వెంటనే బెయిల్ మంజూరు

**సూరత్, మార్చి 23:** కాంగ్రెస్, బిజెపి మధ్య సాగుతున్న రాజకీయ యుద్ధంలో ఎంపి రాహుల్ గాంధీ గతంలో ప్రధాని మోడీని ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యల వ్యవహారం గురువారం మరో మలుపు తిరిగింది. ఈ వ్యవహారంలో పరువునష్టం దావా కేసు ఎదుర్కొంటున్న రాహుల్ గాంధీని దోషిగా నిర్ధారిస్తూ సూరత్ కోర్టు గురువారం కీలక తీర్పు ప్రకటించింది. 2019 ఏప్రిల్ నెలలో యుపిలోని కరోల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ ప్రధాని మోడీని ఉద్దేశించి పలు వ్యాఖ్యలు చేశారు. ఇందులో దొంగలంతా మోడీ ఇంటిపేరుతోనే ఉంటారెందుకో అంటూ రాహుల్

≫2

# రాష్ట్రంలో 21 మంది డిప్యూటీ కలెక్టర్ల బదలీ

**రాజంపేట అర్బన్, మార్చి 23 ప్రభాతవార్త :** రాష్ట్రంలో 21 మంది డిప్యూటీ కలెక్టర్లను బదలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. డిప్యూటి కలెక్టర్ల బదిలీకి సంబంధించి 565 జిఒ వెలువడింది. జిఒ మేరకు కె.శ్రీనివాసరావు తిరుపతి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లీగల్ సెల్‌కు బదిలీ అయ్యారు. తిరుమల తిరుపతి దేవస్థానం రెవెన్యూ(ఎండోమెంట్స్) డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఎస్‌వి లక్ష్మణ మూర్తి నియమితులయ్యారు. అనంతపురం జిల్లా మేనేజర్ ప్రకృతి వైపరీత్యాల విభాగంగా హెచ్.ఆనంద్ బదిలీ అయ్యారు. పౌరసరఫరాల శాఖలో వినియోగదారుల విభాగానికి వి.నాగార్జునరెడ్డి బదిలీ అయ్యారు. అలాగే ఎస్.సుధాసాగర్ కూడా ఇదే విభాగానికి బదిలీ అయ్యారు. జె.వరప్రసాద్‌రావు పరిశ్రమలశాఖ, కామర్స్ డిపార్టుమెంట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎపిఐఐసి అనంతపురంకు బదిలీ అయ్యారు. ఒంగోలు ప్రకృతి విపత్తుల జిల్లా మేనేజర్‌గా కె.మాధురిని

≫2



ఘటనా స్థలం వద్ద సహాయక చర్యలు చేపట్టిన ఎన్డీఆర్ఎఫ్, ఫైర్, పోలీస్ సిబ్బంది

# విశాఖలో కుప్పకూలిన మూడంతస్తుల భవనం

## ముగ్గురు మృతి... ఐదుగురికి తీవ్ర గాయాలు

### సహాయక చర్యలు చేపట్టిన ఎన్డీఆర్ఎఫ్, ఫైర్, పోలీస్ సిబ్బంది

### వర్షాల కారణంగా పురాతన భవనం కుప్పకూలినట్టు ప్రాథమిక నిర్ధారణ

### బాధితుల్ని పరామర్శించిన అధికారులు, వివిధ పార్టీల నాయకులు

**విశాఖ క్రైమ్, మార్చి 23, ప్రభాతవార్త:** ఏక్షణం ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు... అప్పటి వరకు అంతా బాగానే ఉన్నట్టు ఉన్నా ఒక్కసారిగా అంతా కనుమరగైపోతుంది.. ఎన్నో ఆశలతో జీవితాలను ఊహించుకొంటాము. కానీ విధిమాత్రం అందుకుబిన్నంగా ఆశలను పటాపంచలను చేస్తుంది.. ఎంతో భవిష్యత్ ఉన్న ముగ్గురు నిండు జీవితాల్ని విధి పొట్టనపెట్టుకొంది. సరదాగా ఉగాది పండుగతో పాటుగా పుట్టినరోజు వేడుకలు చేసుకొన్న గంటలోనే గాఢ నిద్రలో ఉన్న అన్నా చెల్లెళ్లు మూడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనలో మృతి చెందారు.. ఈ ప్రమాదంలో వీరితో పాటుగా మరొకరు మృతి చెందగా ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. విశాఖలో నగరంలోని కలెక్టరేట్ సమీపంలోని రామజోగి పేటలో మూడంతస్తుల భవనంలో గ్రౌండ్ ఫ్లోర్ బీహార్‌కు చెందిన రాము లష్‌షా అలియాస్‌చోటు(23) విజయవాడకు చెందిన కొమ్మిశెట్టి శివశంకర్(29) నివాసం ఉంటున్నారు. అలాగే మొదటి అంతస్తులో విజయనగరం జిల్లాకు చెందిన భార్యభర్తలు సాకేటి రామారావు(39) సాకేటి కళ్యాణి(37) వారిపిల్లలు సాకేటి దుర్గా ప్రసాద్, సాకేటి అంజలి నివాసం ఉంటున్నారు. వీరిలో దుర్గాప్రసాద్ ఆచారి కాలేజీలో ఇంటర్మీడియట్ సెకండియర్, అంజలి రామకృష్ణ మిషన్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నారు. అలాగే రెండవ అంతస్తులో భార్యభర్తలు గమ్మలక్ష్మీపురంలో చెందిన సన్నపు కృష్ణ(30), పాతిక రోజా రాణి(29) నివసిస్తున్నారు.. ఇదిలా ఉండగాసోమవారం ఉగాది పండుగను ఆ భవనంలోఉన్నవాళ్లందరూ ఎవరికి వాళ్లుగా సంతోషంగా చేసుకొ

≫2

# 'సేతు'కు నిధుల కష్టాలు!

## ఏప్రిల్ నెలాఖరుకు పూర్తిచేయాలనే సంకల్పం నెరవేరేనా?



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దేశవిదేశాల నుంచి ప్రతిరోజూ ఏడుకొండలకు చేరుకునే యాత్రికులు, వెంకన్న భక్తులకు ట్రాఫిక్ కష్టాలు కలగకుండా, సాఫీగా ప్రయాణించేందుకువీలుగా తిరుపతి నగరంలో సీతకోకచిలుక నమూనాలో నిర్మితమవుతున్న 'శ్రీనివాససేతు' ఫ్లైఓవర్‌కు ఆది నుంచి నిధుల కష్టాలు తప్పడం లేదు. ఈ పనులు మొదలైనప్పటి నుంచి ఆగి ..సాగి నాలుగేళ్లుగా సాగుతున్నాయి. 2023 ఏప్రిల్ నెలాఖరుకు ఆర్టీసి బస్టాండు నుంచి రేణిగుంటరోడ్డులో హీరోహోండా షోరూమ్ వరకు, ఇటు తిరుచానూరు మార్గంలో పద్మావతిపురం సమీపం వరకు ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నాయి. మొదటిదశలో తిరుపతి ఆర్టీసి బస్టాండు సమీపం నుంచి కపిలతీర్థం రోడ్డులోని శ్రీవారిసన్నిధి వరకు, రెండో దశలో లీలామహల్ కూడలి నుంచి కరకంబాడిరోడ్డు వరకు ఫ్లైఓవర్ పనులు ఏడాదిన్నర క్రిందట పూర్తిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అప్పటి నుంచి తిరుమలకు వెళ్లేవాహనాలతో బాటు చిత్తూరు, బెంగుళూరు, అనంతపురం వైపు వెళ్లే ఆర్టీసి బస్సులు ఫ్లైఓవర్‌పై రాకపోకలు సాగిస్తుండటంతో తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్య తగ్గుముఖం పట్టింది.

గత ఏడాది సెప్టెంబర్‌లో ఫ్లైఓవర్ రెండోదశ పనులు పూర్తవడంతో లీలామహల్ కూడలి నుంచి కరకంబాడి మార్గం వరకు అందుబాటులోకి వచ్చింది. హైదరాబాద్, కడప, కర్నూలు, విజయవాడ వైపునుంచి రేణిగుంట విమానాశ్రయంలో దిగిన ప్రయాణీకులు, భక్తులు తిరుమలకు వచ్చే యాత్రికులు సులభంగా ట్రాఫిక్ తలనొప్పులు లేకుండా ప్రయాణం సాగిస్తున్నారు. భక్తులకు, యాత్రికులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న మూడోదశ పనులు కూడా 2022 డిసెంబర్‌కు పూర్తిచేయాలని, యాత్రికులకు అందుబాటులోకి తేవాలని తొలుత నిర్ణయించారు. అయితే సాంకేతిక కారణాలు, నిధుల కొరతతో జాప్యం అయ్యింది. దాదాపు684కోట్ల రూపాయలు బడ్జెట్‌తో సుమారు 6కిలోమీటర్లు పొడవున మూడువైపులా నుంచి వచ్చే యాత్రికులు తిరుమలకు వాహనాల్లో సాఫీగా చేరుకునేలా ఈ వారధి నిర్మాణం ఉద్దేశ్యం. 2019 జనవరిలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం శ్రీకారం

≫2

# రాష్ట్ర వ్యాప్తంగా 52 పశు ఔషధ కేంద్రాలు

## మంత్రి సీదిరి అప్పలరాజు

**సచివాలయం. మార్చి 23. ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా 52 పశు ఔషద కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని పశుసంవర్ధక పాడి పరిశ్రమ మరియు మత్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. విజయవాడ లబ్బీపేటలోని పశుసంవర్ధక శాఖ రాష్ట్ర కార్యాలయ ఆవరణలో డా.వైయస్ఆర్ పశు ఔషద నేస్తం పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన పశు ఔషద జనరిక్ కేంద్రాన్ని గురువారం మంత్రి అప్పలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా జనరిక్ డ్రగ్ స్టోర్‌ను మన రా ష్ట్రంలో మొదటగా ఏర్పాటు చేశామన్నారు. రైతులకు అన్ని రకాల మందులు ఈ పశు ఔషద కేంద్రంలో అందుబాటులో ఉంటాయన్నారు. పశు సంవర్ధక శాఖలో చేపట్టిన వినూత్న కార్యక్రమాల ద్వారా పశు పోషకులకు, రైతులకు మెరుగైన సేవలందింస్తున్నామన్నారు. పశు వైద్యానికి రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని, వెటర్నరి అంబులెన్స్‌లకు స్కోచ్ అవార్డులు లభించడం గర్వకారణం అన్నారు.

రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతంలోనే కాకుండా పట్టణ ప్రాంతాలలో కూడా పశు పోషకులకు, పెంపుడు జంతువుల యజమానులకు అన్ని రకాల మందులు జనరిజ్ విభాగంలో అందుబాటులో ఉంచామన్నారు. డా.వైయస్ఆర్ పశు ఔషద నేస్తం పథకం ద్వారా ఔషద కేంద్రాల ఏర్పాటుకు ఔత్సాహిక వ్యాపారవేత్తలు, పశు పోషకులు, జాయింట్ లైబలిటీ గ్రూపులు, స్వయం సహాక సంఘాలు, రైతు ఉత్పత్తి కేంద్రాలు, ఆసక్తి కలిగిన ఇతరులను ఈ

≫2

24-03Pg2exHMNWJQE:Layout 1 3/24/23 12:42 AM Page 1





కుప్పకూలిన భవనం శిథిలాలు

# మూడంతస్తుల భవనం

≫న్నారు. జకపోత్ ఫస్ట్ ఫ్లోర్ నివాసం ఉండే కుటుంబంలోని వారు మాత్రం ఊరిలో పాటూ సాకేటి అంజలి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అందరూ సంతోషంతో వేడుకలు జరుపుకున్న అనంతరం భోజనాలు ముగించుకని నిద్రపోయారు. సరిగ్గా అర్ధరాత్రి దాటాక ఒక్కసారిగా వాళ్ళు నివసించే మూడంతస్తుల భవనం కుప్పకూలింది.

గాఢ నిద్రలో ఉన్న వాళ్ళు ఏం జరిగిందో అని తేరుకొనే లోపే భవనం శిథిలాల కింద చిక్కుకున్నారు. భవనంలో నివసించే ఆమూడు కుటుంబాలలో కొందరు శిథిలాల్లో చిక్కుకోగా కొందరు మాత్రం అదృష్టమైన తప్పించుకొన్నారు. అర్ధరాత్రి ఒక్కసారిగా భవనం కుప్పకూలడంతో వచ్చిన శబ్దంతో స్థానికులు ఉలిక్కిపడి నిద్రలేచి చూసే సరికి మూడంతస్తుల భవనం కుప్ప కూలడాన్ని గమనించారు.

వెంటనే సమాచారం అందించగా రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్ ఫైర్ సిబ్బంది పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో అప్పటికే సాకేటి అంజలి, ఆమె సోదరుడు దుర్గాప్రసాద్‌తో పాటు బీహార్ కి చెందిన చోటు మృతి చెందారు. మరో ఐదుగురు సన్యాసి కృష్ణ, పాతికి రాజా రాణి, సాకేటి రామారావు, సాకేటి కళ్యాణి, కొమ్మిశెట్టి శివశంకర్‌లు తీవ్రంగా గాయపడటంతో వారిని చికిత్స నిమిత్తం కేజీహెచ్ కి తరలించారు. మహారాణిపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**వర్షాల కారణంగా కుప్పకూలిన భవనం...**

విశాఖలో సోమవారం అర్ధరాత్రి రామోజోగిపేటలో మూడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనతో విశాఖలో విషాదఛాయలు అలముకున్నాయి. సమాచారం అందుకొన్న డిసిపి సుమిత్ సునీల్ గరుడ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. అలాగే జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, ఆర్డీఓలు కూడా అక్కడికి చేరుకొని ప్రమాదం గురించి తెలుసుకున్నారు. కుప్పకూలిన ఆ భవనం పురాతనమైనదిగా అధికారులు గుర్తించారు. గత మూడు రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా పురాతన మూడంతస్తులు భవనం కూలినట్టు ప్రాథమికంగా నిర్ధారించారు. అలాగే ప్రమాద స్థలానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన జేడీ లక్ష్మీనారాయణ, మాధవ్‌లతో పాటుగా ఇతర నాయకులు చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

**విషాదంలో రామజోగిపేట**

పండుగ పూట విశాఖ నగరంలో ఎవరూ ఊహించని విధంగా జరిగిన ఘోర ప్రమాదం కారణంగా రామజోగిపేటలో విషాద ఛాయలు అలముకున్నాయి. మూడంతస్తుల బిల్డింగ్ ఉన్నట్టుండి పేక మేడలా కుప్పకూలిపోవడంతో అల్లారు ముద్దుగా పెంచుకొంటున్న ఇద్దరి పిల్లలను మృత్యువు కబలించిందంటూ ఆదే ప్రమాదంలో గాయపడి బయటపడిన తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు.

ఈ దుర్ఘటన మృతుల్లో ఒకరైన అంజలి పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్న గంటలోనే ప్రమాదం జరగడం, సోదరుడితో కలిసి ప్రాణాలు కోల్పోవడం స్థానికుల్ని తీవ్రంగా కలచివేసింది. అలాగే పొట్ట చేతిని పట్టుకొని బీహార్ నుండి విశాఖ వచ్చి జీవిస్తున్న మున్నా కూడా ఈ ప్రమాదంలో మరణించాడని సమాచారం తెలుసుకొన్న అతని బంధువులు కూడా కన్నీరుమున్నీరయ్యారు.

# రెడీ అవుతున్న పోలవరం

≫ గుంతలు ఏర్పడ్డా యన్నారు. అప్రోచ్ చానల్ పనులు కూడా జరుగలే దన్నారు. అసలుస్పిల్‌వే పూర్తి కాకుండా కాఫర్ డ్యాం పనులన్నీ ఎలా పూర్తి చేస్తారన్నారు. అసలు బుద్ధి ఉన్న ప్రభుత్వాలు ఇలా చేస్తారా? టిడిపి అనాలోచిత నిర్ణయం వల్ల డయా ఫ్రమ్ వాల్ దబ్బతిందన్నారు, దీని వలన రూ.వేల కోట్ల నిధులు అదనంగా ఖర్చు అవుతుందన్నారు. అదీ టిడిపి పోలవరం ఇంజనీరింగ్ అన్నారు. తమ ప్రభుత్వం ఈ సాంకేతిక తప్పిదాలను సరిచేసు కుంటూ ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు. పోలవరం విషయంలో టిడిపి ధ్యాసంతా డబ్బు స్వాహాపైనే పెట్టిందన్నారు. చంద్రబాబు పోలవరం ఏటీఎం అని స్వయంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తెలిపారన్నారు. టిడిపి పాయంలో పోలవరం నిర్మాణం ఒక్క అడుగైనా జరిగిందా అన్నారు. చంద్రబాబు ఆయన దత్తపుత్రుడికి పోలవరం పేరు పలికే అర్హత లేదన్నారు. పోలవరం కల ప్రాజెక్టు అని దివం గత మహానేత వైస్సార్ చెప్పారు. పోలవరాన్ని ప్రారంభించింది మా నాన్నే, పూర్తి చేసేది ఆయన కుమారుడినైన నేనే అని సీఎం జగన్ అన్నారు. అసలు పోలవరం అంటే వైఎస్ఆర్, వైఎస్ఆర్ అంటే పోలవరం అని సీఎం జగన్ అన్నారు. రివర్స్ టెండరింగ్ ద్వారా రూ.800కోట్లు ఆదా చేసామని సీఎం జగన్ తెలిపారు. తమ ప్రభుత్వహయంలో ఇప్పటికే స్పిల్‌వే, అప్పర్ కాఫర్‌డ్యాం పూర్తయింద"న్నారు. అంతకు ముందు ప్రశ్నోత్తరాలు, వివిధ అంశాలపై జరిగిన చర్చల్లో శాసనసభ్యులు మధుసూదన్‌రెడ్డి, జోగారావు, కిలారి రోశయ్య తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. అన్ని రంగాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని పురపాలక పట్టణాభివృద్ధి మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. 30లక్షల మంది పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించడమే కాకుండా ఇళ్లు నిర్మించి ఇస్తున్నామన్నారు. వ్యవసాయరంగంపై మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో ఎక్కడా కరువు, కాటకాలు ఎదురవ్వలేదన్నారు. వర్షాలుసమృద్ధిగా కురిసాయన్నారు. రూ.6.01లక్షకోట్ల వ్యవసాయరుణాలు మంజూరు చేసామన్నారు. 3.50లక్షల మంది సన్నకారు రైతు లకు రాయితీలపై స్ప్రేయర్లు, డ్రోనుల ద్వారా పురుగుమందుల పిచికారి చేసేలా చర్యలు, ఆర్బీకెల ద్వారా 10వేల డ్రోనులను రైతులకు అందిస్తామ న్నారు. చిరుధాన్యాలు సమగ్రసాగు విధానం తీసు కుని వచ్చామన్నారు. చిరుధాన్యాల సాగు హెక్టా రుకు రూ.6వేల ప్రోత్సహకం అందిస్తామన్నారు.

రాష్ట్రంలో పట్టువరిశ్రమ ప్రగతి పథంలో ఉందన్నారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులను ఆదుకుంటున్నామన్నారు. రైతు భరోసాకింద ఇప్పటి వరకు రూ.6940 కోట్లు, ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా 1.61 లక్షలమంది రైతులకు లబ్ది చేకూర్చుతా మన్నారు. మార్కెటింగ్ శాఖ అభివృద్ధికి రూ.513, 74కోట్లు కేటాయిస్తామన్నారు. సహకారశాఖకు సంబంధించి రూ.233,71 కోట్లు, సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు అభివృద్ధికి రూ.100కోట్లు, ఆహార పరిశ్రమలు ప్రోత్సహకాలకు రూ.146.41 కోట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ కోసం రూ.286,41 కోట్లు కేటాయించామన్నారు. ఆచార్య ఎన్జీరంగా వర్శిటీకి రూ.472.57 కోట్లు, వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయానికి రూ.102.04 కోట్లు, ఆంధ్రప్రదేశ్ మత్స్యవర్శిటీ రూ.27,45కోట్లు, వెంకటేశ్వర పశు వైద్య వర్శిటీకి రూ.138.50కోట్లు, వైఎస్సార్ పశుపత్యం పరిహారం కోసం రూ.150 కోట్లు, పశువుల వ్యాధి నిరోధక టీకాలకు రూ.42.28 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

2021-22లో జాతీయ స్థాయిలో 10 శాతం వృద్ధి ఉందన్నారు, రాష్ట్రం 13.07 శాతం వృద్ధి సాధించిందన్నారు. అదే విధంగా 2022- 23లో జాతీయ స్థాయిలో 11.2శాతం వృద్ధి నమోదు, రాష్ట్ర వృద్ధిరేటు 13,18 శాతం నమోదైందన్నారు. సిఎం జగన్ అధి కారంలోకి వచ్చిన ఈ 44నెలల కాలంలో రైతు పక్షపాతిగా విరు న్నట్టుతో వ్యవసాయ, ఇతర అను బంధ రంగాల కోసం 1,54లక్షల కోట్లు ఖర్చుచేసిన విషయాన్ని ప్రకటిస్తామన్నారు. రైతు భరోసా-పీఎంకిసాన్ కోసం 27062.09కోట్లు, సున్నా వడ్డీ పంట రుణాల కోసం రూ.1442.66 కోట్లు, ఉచిత పంటల బీమా కోసం రూ.6684.84 కోట్లు పంట నష్టపరిహా రంగా రూ.1911.81 కోట్ల విలువగల యంత్ర పరికరాలతో వైఎస్సార్ యంత్ర సేవ పథకంలో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు ఏర్పాటుకు రూ.240,67 కోట్లు రాయితీ, ఉచిత వ్యవసాయ విద్యుత్తు రాయితీ, పగటి పూట 9గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తు అందించేందుకు ఫీడర్ల సామర్థ్యం పెంపునకు, గత ప్రభుత్వ విద్యుత్తు బకాయిలతో సహా రూ.53,645 కోట్లు ఇప్పటి వరకు వెచ్చించిందన్నారు.

కర్షకదేవా లయాలైన ఆర్బీకెలు 10,778 కేంద్రాలకుగాను 172 అర్బన్, 363 గ్రామీణ సొంత భవనాలు మొత్తం 535 సొంత భవనాలు ఉన్నాయన్నారు. మిగిలిన 10,243 కేంద్రాలు శాశ్వత భవనాలు నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరయ్యా యన్నారు.



గురువారం ఓటు హక్కును వినియోగించుకుంటున్న సిఎం జగన్

# అనూహ్య విజయం

≫ వచ్చిన నాలుగు అదనపు ఓట్లులో రెండు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డిదనే అంశం బహిరంగ రహస్యం కాగా మిగతా ఇద్దరిలో గుంటూరు జిల్లా తాడికొండకు చెందిన ఉండవల్లి శ్రీదేవి, ఎన్టీఆర్/కృష్ణాజిల్లాలకు చెందిన శాసనసభ్యులదో ఒకరిదని భావిస్తున్నారు. వీరి ఓట్లు మొదటి 50 ఓట్లు లెక్కింపు సందర్భంలోనే పంచుమర్తి శ్రీదేవికి ఆరు ఓట్లు వచ్చాయి. అవి రౌండ్‌రౌండ్‌కు పెరిగాయి, ఆయా రౌండ్ల లెక్కింపు పరిధిలో వైఎస్సార్సీ అభ్యర్థులకు రెండవ ప్రాధాన్యత ఓట్లు, పంచుమర్తికి మొదటి ప్రాధాన్యత ఓట్లు రావడం అనుమానాలకు తావిస్తోందని వైఎస్సార్సీ నాయకులు అంటున్నారు. ఈ ఫలితాలు ఇటీవలే మూడు గ్రాడ్యుయేట్ సీట్లు కొల్పోయిన వైఎస్సార్సీకి పెద్ద దెబ్బగా పరిణమించింది. నిజానికి ఆ పార్టీ బలానికి మించిన స్థానాలకు పోటీ చేసి ఒక సీటును కొల్పోయినా ఈ ప్రభావం తాజా రాజకీయాలపై పడే అవకాశం ఉంది. ఈ ఎన్నికల ఫలితాలు వైకాంగ్రెస్ కొంత నిరాశపర్చినా రాష్ట్ర వ్యాప్తంగా ఆ పార్టీ క్యాడర్ విజయోత్సవాలు చేస్తోంది. టిడిపి అయితే సరే సంబరాలు అంబరాలను అంటుతున్నాయి.

# పోలవరం పూర్తి

≫ ఇటీవల ప్రధాని నరేంద్రమోడీని స్వయంగా కలిసి విజ్ఞప్తి చేసారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి మరింత వేగవంతంగా ముందుకు తీసుకునివెళ్లడానికి రూ.10వేల కోట్లు మంజూరు చేయాలని కోరారు. సిఎం జగన్, పోలవరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సంకల్పంతో ముందుకు తీసుకుని వెళ్తున్నారన్నారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పోలవరాన్ని జీవనాడిగా సిఎం జగన్ భావిస్తున్నారన్నారు. ఆయన ఎంతో శ్రద్ధతో తీసుకుంటున్న చర్యలు కారణంగా ప్రజల చిరకాల ఆకాంక్ష పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కొనసాగుతుందన్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్రప్రభుత్వం తగిన సహకారం అందిస్తే కొద్దికాలంలోనే ఇది వాస్తవరూపంలోకి వస్తుందన్నారు. ఫలితాలు ప్రజలకు అందుతాయన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తాను సొంతంగా సొంత ఖజానానుంచి రూ.2600.74 కోట్లు ఖర్చు చేసిందన్నారు. గడిచిన రెండు సంవత్సరాలుగా ఇవి పెండింగ్‌లలో ఉన్నాయన్నారు. ఈ బకాయిలను వెంటనే చెల్లించాల్సిందిగా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు అంచనాలను టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ రూ.55,548 కోట్లుగా నిర్ధారించిందన్నారు. వెంటనే దీనికి ఆమోదం తెలపాల్సిందిగా సీఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీని కోరారన్నారు.. మంచి నీటి సరఫరా అంశాన్ని కుడా పోలవరం ప్రాజెక్టులో భాగంగా చూడాలని తెలిపారన్నారు. పోలవరం నిర్మాణ పనులు ఇప్పుడు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:23/03/23

DAY - SINGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 439468
2nd Prize Rs.7000/- 28661
3rd Prize Rs.3500/-
04169 19177 23980 30908 41652
47825 51414 60277 77286 84671
4th Prize Rs.200/-
0865 1255 2005 3012 3791 6198 6727
6741 7731 8543
5th Prize Rs.100/-
0234 0242 0904 1164 4056 4238 4599
6612 7328 8254
6th Prize Rs.50/-
0104 1973 3145 4096 6065 7790 9502
0199 2066 3180 4288 6191 7793 9517
0256 2124 3182 4346 6517 7827 9536
0696 2364 3314 4688 6795 8229 9620
0864 2481 3377 4708 6800 8247 9671
0995 2506 3439 4781 6847 8279 9756
1083 2646 3476 4822 6855 8328 9837
1109 2681 3480 5052 6877 8356 9844
1189 2782 3511 5124 7209 8482 9908
1225 2797 3514 5282 7285 8531 9928
1236 2812 3533 5480 7295 9079
1270 2815 3549 5487 7302 9296
1440 2816 3582 5811 7392 9375
1468 3006 3879 5912 7489 9384
1932 3115 3988 5963 7666 9394

DAY - KUIL SERIES Dr No:179
1st Prize Rs.100000/- 131826
2nd Prize Rs.7000/- 34532
3rd Prize Rs.3500/-
13240 24018 35390 46614 53775
73584 85831 88761 93195 98212
4th Prize Rs.200/-
1072 2228 3513 4115 4146 4198 4906
7038 7262 9548
5th Prize Rs.100/-
0162 1226 1448 1547 4297 4306 5126
6355 6533 7040
6th Prize Rs.50/-
0002 1626 3484 4863 6548 7561 9225
0079 1714 3528 4979 6556 7678 9243
0232 1839 3549 5168 6794 7865 9301
0311 1977 3557 5269 6839 8222 9471
0425 2064 3607 5394 6867 8306 9693
0590 2223 3688 5401 6871 8396 9721
0638 2386 3814 5511 6875 8419 9750
0737 2396 3820 5557 6992 8474 9770
0904 2668 3828 5596 7111 8496 9870
1024 2737 3942 5627 7259 8602 9982
1103 2964 4283 5660 7311 8629
1210 2967 4362 5720 7369 8787
1247 3158 4533 5736 7488 8876
1351 3313 4547 5853 7517 9059
1393 3459 4646 6177 7558 9171

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:23/03/23

DAY - ROSA SERIES Dr No:179
1st Prize Rs.100000/- 722732
2nd Prize Rs.7000/- 06332
3rd Prize Rs.3500/-
08430 09979 13836 20713 24145
37053 44598 82469 95270 97918
4th Prize Rs.200/-
0221 0342 0799 0809 2314 2443 2492
3984 7079 7363
5th Prize Rs.100/-
1415 2191 2375 2962 3437 4722 5593
5953 6925 7774
6th Prize Rs.50/-
0014 1320 2613 4063 5173 7246 8725
0148 1404 2719 4303 5203 7323 9009
0158 1418 2826 4371 5205 7398 9029
0252 1493 3178 4415 5459 7596 9057
0412 1626 3204 4520 5513 7644 9075
0530 1686 3224 4538 5544 7765 9397
0660 1912 3342 4551 5624 8135 9407
0774 1966 3377 4679 5629 8167 9491
0833 2011 3481 4797 5632 8267 9887
0870 2053 3535 4841 5897 8270 9930
0938 2216 3628 4900 6138 8290
1091 2255 3633 4908 6631 8312
1110 2270 3771 5023 6680 8322
1197 2274 3927 5030 7061 8345
1203 2557 3983 5035 7107 8435

DAY - DEAR SERIES Dr No:179
1st Prize Rs.100000/- 659137
2nd Prize Rs.7000/- 03653
3rd Prize Rs.3500/-
01673 06193 22781 26907 27096
28943 49705 56069 58713 72432
4th Prize Rs.200/-
1884 4699 5054 6592 6790 7010 7905
8229 8271 8627
5th Prize Rs.100/-
0398 1703 2143 3958 4463 4723 5345
6026 6313 8650
6th Prize Rs.50/-
0000 1575 3331 5029 6811 7733 8674
0031 1849 3340 5205 6836 7770 8827
0222 1889 3520 5259 6840 7811 9104
0275 1913 3559 5260 7011 7846 9204
0454 1921 3587 5398 7028 7939 9248
0624 2165 3735 5659 7107 7993 9370
0725 2279 3784 5865 7158 8102 9709
0873 2351 3995 6029 7289 8110 9778
0898 2454 4023 6128 7323 8125 9791
0903 2498 4070 6181 7425 8146 9925
1040 2959 4071 6202 7452 8175
1144 3078 4373 6442 7534 8346
1281 3084 4412 6516 7570 8385
1517 3139 4575 6633 7603 8559
1539 3320 4735 6708 7629 8614

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:23/03/23

DAY - THANGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 317804
2nd Prize Rs.7000/- 59821
3rd Prize Rs.3500/-
15706 23941 31124 37869 69991
75477 84145 84521 90085 90369
4th Prize Rs.200/-
0208 0962 1849 2293 3294 4743 5033
6003 7008 9981
5th Prize Rs.100/-
0098 0839 3171 7406 7623 7660 8237
8429 8859 9047
6th Prize Rs.50/-
0178 1810 3499 4637 5832 7528 8730
0291 1904 3720 4715 6105 7548 8823
0359 1982 3913 4998 6111 7655 8933
0394 2121 3963 5021 6140 7682 9001
0523 2132 3986 5064 6153 7744 9272
0630 2220 4004 5219 6263 7832 9361
0695 2234 4014 5434 6357 8048 9466
0723 2396 4059 5533 6501 8206 9480
0779 2448 4076 5600 6523 8209 9965
0846 2486 4120 5612 6742 8371 9975
1210 2550 4137 5647 6808 8513
1323 2551 4271 5663 6892 8614
1490 3242 4368 5759 7012 8665
1542 3270 4525 5815 7038 8667
1688 3366 4624 5828 7509 8680

DAY - VAIRAM SERIES Dr No:38
1st Prize Rs.50000/- 923981
2nd Prize Rs.7000/- 90559
3rd Prize Rs.3500/-
11841 19459 22007 26609 62662
75851 84323 94559 96989 97020
4th Prize Rs.200/-
0748 0770 1618 1925 6037 6285 6373
6924 7011 9992
5th Prize Rs.100/-
0068 0254 1567 1827 2381 2777 3676
4721 5138 6244
6th Prize Rs.50/-
0069 1510 3698 4528 6171 8333 9513
0286 1590 3709 4568 6667 8401 9613
0300 1691 3713 4589 6675 8416 9631
0338 1847 3716 4657 6926 8449 9671
0390 1993 3733 4946 7112 8673 9769
0576 2365 3999 4963 7188 8685 9810
0809 2411 4038 5028 7190 8699 9880
0873 2417 4103 5070 7214 8936 9881
0897 2489 4109 5343 7413 8965 9931
1056 2499 4151 5351 7637 9101 9984
1146 2719 4379 5514 7779 9134
1209 2908 4387 5656 8110 9152
1409 3064 4421 5702 8248 9203
1424 3509 4453 5792 8255 9207
1494 3611 4510 5980 8316 9466

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:23/03/23

DAY - NALLANERAM SERIES Dr No:179
1st Prize Rs.50000/- 761528
2nd Prize Rs.7000/- 16917
3rd Prize Rs.3500/-
04573 14808 15484 19085 23087
25235 58680 62950 70768 85736
4th Prize Rs.200/-
0402 1254 2241 4159 4958 6849 7168
7455 7951 9734
5th Prize Rs.100/-
0194 0700 1117 2145 3915 4176 4719
5176 8245 9763
6th Prize Rs.50/-
0111 1722 2803 4215 6084 7488 8569
0157 2001 2998 4236 6117 7629 8729
0196 2020 3017 4243 6126 7730 8946
0201 2072 3085 4696 6157 7798 9151
0292 2108 3099 4715 6174 7824 9448
0736 2128 3172 4726 6311 7839 9623
0762 2131 3265 4882 6458 7988 9653
0816 2256 3315 4923 6662 8052 9758
1064 2351 3371 5027 6683 8209 9898
1343 2355 3662 5296 6723 8332 9994
1376 2507 3809 5378 6749 8397
1417 2510 3883 5402 6782 8405
1506 2635 4160 5467 6874 8406
1578 2684 4180 5505 7194 8531
1651 2732 4200 5639 7348 8560

DAY - MANI SERIES Dr No:38
1st Prize Rs.50000/- 134753
2nd Prize Rs.7000/- 30072
3rd Prize Rs.3500/-
01382 03450 06134 10491 18278
59609 64449 74802 77599 84432
4th Prize Rs.200/-
0443 1372 1980 2542 2952 4750 5108
6063 6227 7639
5th Prize Rs.100/-
0309 0508 1194 2255 3212 3617 4383
6074 8735 9129
6th Prize Rs.50/-
0188 1651 3487 5511 7125 8139 9447
0197 1691 3524 5664 7163 8187 9450
0372 1768 3608 5934 7204 8263 9569
0444 1818 3640 6273 7304 8431 9624
0457 1858 4292 6275 7346 8459 9650
0478 2299 4336 6393 7432 8484 9690
0804 2468 4364 6415 7513 8498 9760
0808 2548 4440 6485 7557 8535 9808
1010 2698 4471 6496 7562 8597 9858
1128 2984 4566 6648 7603 8647 9943
1140 3015 4700 6694 7657 8758
1207 3147 4846 6733 7759 8818
1402 3367 5453 6925 7984 9022
1410 3452 5456 7022 8025 9216
1546 3459 5466 7092 8087 9316

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:23/03/23

DAY - KUMARAN SERIES Dr No:179
1st Prize Rs.50000/- 236185
2nd Prize Rs.7000/- 58871
3rd Prize Rs.3500/-
01311 04554 17036 64040 67954
73869 78118 78145 92643 96738
4th Prize Rs.200/-
0215 1504 1639 2417 3186 4789 5511
6231 7112 9941
5th Prize Rs.100/-
0273 0738 3146 3559 5411 7281 7820
8058 8227 8731
6th Prize Rs.50/-
0072 1335 3678 4913 6046 7455 8889
0170 1336 3714 4928 6135 7461 8987
0187 1588 3767 4949 6240 7492 8989
0242 1645 3927 4969 6246 7497 9037
0299 1895 3943 5071 6483 7639 9371
0338 2363 3945 5137 6575 7651 9404
0369 2640 4142 5204 6599 7695 9469
0390 2710 4205 5261 6783 7757 9496
0631 3029 4257 5435 6851 7844 9522
0679 3170 4290 5497 6926 8081 9559
0689 3199 4307 5512 7037 8300
0835 3508 4331 5570 7040 8341
0900 3528 4354 5986 7083 8422
1125 3618 4557 5991 7140 8523
1274 3655 4571 6038 7144 8673

DAY - VISHNU SERIES Dr No:179
1st Prize Rs.50000/- 442937
2nd Prize Rs.7000/- 36229
3rd Prize Rs.3500/-
03088 06364 14575 27573 34258
47794 63523 69718 69739 89894
4th Prize Rs.200/-
0418 1989 2659 3327 3761 3870 5169
5410 6079 6121
5th Prize Rs.100/-
0527 3398 3711 4995 5092 6618 6772
7358 8380 8858
6th Prize Rs.50/-
0047 1139 2771 3488 5726 7260 9126
0148 1298 2785 3513 5760 7429 9168
0168 1306 2984 3631 5832 7500 9265
0176 1430 3104 3707 5892 7502 9353
0462 1449 3121 3724 5917 7521 9510
0571 1785 3206 3864 6098 7653 9627
0606 1851 3263 3943 6208 7730 9647
0628 1894 3278 4119 6288 7855 9667
0648 2209 3284 4200 6360 7858 9854
0672 2231 3305 4233 6421 7877 9969
0828 2262 3324 4394 6429 7892
0902 2350 3333 4640 6443 8226
0927 2428 3438 5116 6556 8306
0939 2524 3445 5170 6968 8558
0955 2661 3482 5202 7071 8823

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:23/03/23

SWARNALAXMI SERIES Dr No:179
1st Prize Rs.50000/- 672749
2nd Prize Rs.7000/- 68210
3rd Prize Rs.3500/-
13695 14252 24270 35849 38257
46789 63689 71045 88563 90532
4th Prize Rs.200/-
0149 1688 2785 4041 4983 5363 6643
6736 8671 9471
5th Prize Rs.100/-
0559 3153 3226 4134 5027 6047 6762
6912 7181 9454
6th Prize Rs.50/-
0097 2052 3117 4581 5966 7370 9050
0104 2075 3133 4642 6165 7387 9069
0111 2210 3275 4659 6194 7434 9208
0253 2211 3288 4686 6331 7459 9212
0703 2299 3360 4836 6336 7487 9226
0729 2616 3642 4885 6353 7659 9234
0904 2660 3726 5063 6608 7751 9242
1254 2709 3737 5096 6634 7871 9307
1291 2718 3794 5097 6648 8070 9623
1450 2720 3855 5101 6859 8168 9646
1465 2854 4006 5143 6862 8371
1511 2855 4079 5147 7038 8379
1568 2862 4107 5823 7220 8564
1730 2979 4326 5831 7281 8876
1890 3027 4360 5887 7353 8927

DAY - LION SERIES Dr No:38
1st Prize Rs.50000/- 558694
2nd Prize Rs.7000/- 35768
3rd Prize Rs.3500/-
14784 15458 21468 36892 40647
46964 68854 74567 84682 96805
4th Prize Rs.200/-
0566 0679 2307 2360 3848 5643 6924
7195 8124 8664
5th Prize Rs.100/-
0640 1073 3382 3651 4232 4855 5915
7997 8924 9367
6th Prize Rs.50/-
0102 1836 2916 4306 5883 7492 9620
0199 1865 3066 4533 5887 7661 9748
0411 1991 3126 4676 5927 7743 9803
0517 2152 3260 4720 5951 7764 9805
0521 2189 3684 4787 6061 7769 9834
0748 2242 3692 4860 6187 7890 9843
0902 2256 3719 4873 6281 8107 9928
0947 2286 3760 5110 6330 8218 9929
0999 2353 3828 5114 6332 8237 9943
1251 2474 3861 5134 6594 8483 9952
1311 2554 3942 5442 6687 9128
1361 2644 4002 5494 6702 9315
1561 2665 4143 5588 6736 9330
1630 2828 4150 5736 7126 9507
1667 2879 4248 5848 7473 9523

# నిధుల కష్టాలు!

≫ చుట్టింది. ఈ ఫ్లయిఓవర్ పనులు 18నెలల్లో పూర్తిచేయాలని తిరుపతి స్మార్ట్‌సిటీకార్పొరేషన్, తిరుమల తిరుపతి దేవస్థానం సంయుక్తంగా ఒప్పందం చేసుకున్నాయి. ఇందులో తిరుమల తిరుపతి దేవస్థానం వాటాగా 458.28కోట్లు రూపాయలు, స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు నుండి 225.72 కోట్ల రూపాయలు నిధులు ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈఫ్లైఓవర్ నిర్మాణం ఆప్కాన్స్ సంస్థ టెండర్ చేజిక్కించుకుని పనులు మొదలు పెట్టింది. పూర్తిస్థాయిలో వారధిప్రతిపాదనల మేరకు 2020నాటికి ఈ ఫ్లయిఓవర్ తిరుపతి నగరంలో అందుబాటులోకి తీసుకురావలసి వుంది. గత రెండేళ్లు కరోనా ప్రభావంతో పనులు ముందుకు సాగలేదు. టిటిడి వాటాగా అందించాల్సిన నిధులు తాజాగా 25కోట్లు రూపాయలు విడుదల చేస్తూ టిటిడి పాలకమండలి ఆమోదించింది. ఇంకా టిటిడి వాటాలో మరో 100కోట్లు నిధులు విడుదల కావాల్సి ఉందనేది తెలుస్తోంది. ఈపనులపై టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు పర్యవేక్షిస్తున్న తిరుపతి నగరపాలకసంస్థ కమిషనర్ అనుపమఅంజలి పలు దఫాలుగా పరిశీలించారు.

# పశు ఔషధ కేంద్రాలు

≫ పథకంలో లబ్ధిదారులుగా గుర్తిస్తామన్నారు. జనరిక్ ఔషద కేంద్రాల ఏర్పాటుకు రూ.4,63, 000 యూనిట్ ఖర్చుగా నిర్ధారించామని వాటిలో 75 శాతం ప్రభుత్వం అందిస్తుందని, లబ్దదారుని వాటగా 25శాతం చెల్లించవలసి ఉంటుందన్నారు. పశు ఔషద కేంద్రాలలో నాణ్యమైన పశువుల మందులను సరసమైన దరలకు అందిస్తునా న్నమన్నారు. ప్రతి జిల్లా పశు వైద్యశాలలో ఔషద కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన స్ధలాన్ని ప్రభుత్వమే కేటాయిస్తుందన్నారు.

ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారులచే పశు ఔషద కేంద్రాల కార్యాకలాపాలు నిర్వహిస్తామన్నారు. పశు వైద్యులు జనరిక్ మందులు మాత్రమే ప్రోత్సహించే విదంగా అవసరమైన సహకారాన్ని అందిస్తారన్నారు. జనరిక్ మందుల ప్రాముఖ్యత వినియోగంపై అవగాహన సదస్సులు నిర్వహించి పశు పోషకులకు, పెంపుడు జంతువుల యజమా నులకు అవగాహన కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం వెటర్నరి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌ను అధికారులతో కలిసి మంత్రి అప్పల రాజు పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ డా. ఆర్. అమరేంద్రకుమార్, అదనపు సంచాలకులు డా. పి. సత్యకుమారి, పశు సంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**వారం - వర్జ్యం**

**24-3-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరాభాద్ర
తదియ రా.07-22, అశ్వని మ.03-41
వర్జ్యం 11-44 ల 01-18
తిరిగి వర్జ్యం రా.01-19 ల 02-55
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

# డిప్యూటీ కలెక్టర్ల బదలీ

≫ నియమించారు. వెలిగొండ ప్రాజెక్టు భూసేకరణ విభాగం ఎస్‌డిసిగా ఎం.వెంకటేశ్వర్‌రావును నియమించారు. కె.ఆర్ పురం గిరిజన సంక్షేమశాఖ ఎస్‌డిసిగా జి.శ్రీనుకుమార్ బదిలీ అయ్యారు. ఏలూరు ఎపిఐఐసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా కె.బాబ్జి బదిలీ అయ్యారు. పులిచింతల ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్‌గా ఎ.శ్రీరామచంద్రమూర్తి నియమితులయ్యారు. కనిగిరి ఆర్‌డిఒగా టి.అజయ్‌కుమార్‌ను నియమించారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె హెచ్‌ఎన్‌ఎస్ఎస్ యూనిట్-1 ఎస్‌డిసిగా కె.సందీప్‌కుమార్ బదిలీ అయ్యారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ యూనిట్-1 డిప్యూటీ కలెక్టర్‌గా జి.మమ్మీ నియమితులయ్యారు. ఒంగోలు కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.వరకుమార్ నియమితులయ్యారు. శ్రీలక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం పెనుగంచిప్రోలు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా కె.రమేష్‌నాయుడును నియమించారు. ప్రకాశం జిల్లా డిఆర్‌ఒగా రామిశెట్టి శ్రీలతను నియమించారు. అక్కడ పనిచేస్తున్న బి.చిన్నఓబులేశును జిఎడిలో రిపోర్టు చేసుకోవాలని ఆదేశించారు. శ్రీశైలం ప్రాజెక్టు భూసేకరణ విభాగం స్పెషల్ కలెక్టర్‌గా ఎవి రామ్‌ప్రసాద్‌ను నియమించారు. పి.రోహిణిని మదనపల్లె తిరుమలకు బదిలీ చేశారు. సిహెచ్ రంగయ్యను విశాఖపట్టణం మెట్రోపాలిటిన్ రీజనల్ డెవలప్‌మెంట్ అథారటి సెక్రటరిగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న టి.వేణుగోపాల్‌ను మాతృ సంస్థ సిసిఎల్ఎలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. బదిలీ అయిన డిప్యూటీ కలెక్టర్లంతా వెంటనే ఆయా పోస్టుల్లో బాధ్యతలు స్వీకరించాలని సిఎస్ బదిలీ ఉత్తర్వుల్లో ఆదేశించారు.

# రాహుల్‌కు రెండేళ్లు శిక్ష..

≫గాంధీ ఓ అనుచిత వ్యాఖ్య చేశారు. ప్రధాని మోడీతో పాటు లలిత్ మోడీ, నీరవ్ మోడీ వారి పేర్లను ఇందులో రాహుల్ ప్రస్తావించారు. ఈ వ్యవహారంపై ఆ తర్వాత రాహుల్‌పై పరువు నష్టం కేసులు నమోదయ్యాయి. వీటిపై సూరత్ కోర్టులో విచారణ జరిగింది.

ప్రధాని మోడీపై ఇంటిపేరుతో చేసిన వ్యాఖ్యల వ్యవహారం ద్వారా మోడీ ఇంటిపేరున్న తన పరువుకు నష్టం కలిగించారనే ఆరోపణలతో గుజరాత్ మాజీ మంత్రి, బిజెపి ఎమ్మెల్యే పూర్ణేష్ మోడీ ఫిర్యాదు చేశారు. రాహుల్‌పై ఐపిసి సెక్షన్ 499, 500 కింద చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు, సూరత్ కోర్టుకు ఆధారాలు సమర్పించారు. దీనిపై ఇప్పటికే విచారణ పూర్తి చేసిన సూరత్ కోర్టు, గురువారం తుది తీర్పు ప్రకటించింది. ఇందులో రాహుల్ గాంధీని దోషిగా నిర్ధారించిన సూరత్ కోర్టు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ హెచ్‌హెచ్ వర్మ ఆయనకు రెండేళ్ల జైలు శిక్షతో పాటు, రూ.1500 జరిమానా కూడా విధించింది.

మరోవైపు రాహుల్ గాంధీని ఈ కేసులో దోషిగా నిర్ధారించిన సూరత్ కోర్టు, అనంతరం ఆయన అభ్యర్థనపై బెయిల్ మంజూరు చేశారు. దీంతో ఆయనకు తాత్కాలిక ఊరట లభించినట్లయింది. సూరత్ కోర్టు తీర్పుపై రాహుల్ గాంధీ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించే అవకాశముంది.

**వార్తాఫలం**

**మేషం:** అనుకోని వార్తలు వింటారు. సామాన్య ధన లాభం పొందుతారు.

**వృషభం:** మానసికంగా చింతిస్తారు. ముఖ్యమైన పనుల్లో ఆటకాలుంటాయి.

**మిథునం:** వివాదాలకు అవకాశం. సంయమనం పాటించండి.

**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలుంటాయి. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

**సింహం:** స్త్రీల వల్ల సమస్యలుంటాయి. ప్రతికూలతలున్నా పనులు పూర్తి చేస్తారు.

**కన్య:** రుణాలు తీరుస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**తుల:** ఖర్చులుంటాయి. మానసికంగా చింతిస్తారు. కుటుంబంలో కలతలు.

**వృశ్చికం:** శుభ కార్యాలకు హాజరవుతారు. మిత్రులతో ఉత్సాహంగా గడుస్తుంది.

**ధనుస్సు:** ధార్మిక చింతన అలవడుతుంది. దంపతుల మధ్య మనస్పర్థలు.

**మకరం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి శుభ యోగం.

**కుంభం:** ప్రముఖులను సందర్శిస్తారు. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**మీనం:** వృధా సంచారం చేస్తారు. ఉద్యోగులకు శుభయోగం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

24-03Pg3exHMNWJQER:Layout 1 3/24/23 12:43 AM Page 1



# 6వ విజయంపై ఇస్రో శాస్త్రవేత్తల ధీమా



షార్ సెకండ్ లాంచ్ ప్యాడ్ వద్ద ఎల్వీఎం3 రాకెట్

- ఎల్‌వీఎం3-ఎం3 ప్రయోగానికి లాంచ్ రిహార్సల్స్
- నేడు షార్‌లో ఎంఆర్‌ఆర్ సమావేశం
- రేపు ఉదయం నుంచి షార్‌లో కౌంట్‌డౌన్
- వన్‌వెబ్ ఇండియా-2 మిషన్‌పై అందరి దృష్టి

**శ్రీహరికోట (తడ), మార్చి 23 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌థవన్ అంతరిక్ష కేంద్రంలో భారత బాహుబలి రాకెట్ విద్యుత్ వెలుగుల మధ్య అంతరిక్షానికి ఎగిరేందుకు సిద్ధంగా ఉంది. ఇందుకు సంబంధించి గురువారం ఉదయం ఇస్రో శాస్త్రవేత్తలు లాంచ్ రిహార్సల్స్‌ను పూర్తి చేశారు.

శుక్రవారం కీలకమైన ఎంఆర్‌ఆర్ సమావేశం, లాంచ్ ఆథరైజేషన్ బోర్డు సమావేశాలు జరిపి రాకెట్ ఖచ్చితమైన ప్రయోగ సమయాన్ని నిర్ధారిస్తారు. ప్రస్తుతానికి ఆదివారం ఉదయం 9 గంటలకు షార్‌లోని రెండవ లాంచ్ ప్యాడ్ నుంచి రాకెట్‌ను ప్రయోగించాలని అంచనా వేశారు. ఇందుకు 24 గంటల ముందు అంటే శనివారం ఉదయం 9 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభిస్తారు. ఈ కౌంట్‌డౌన్‌లో రాకెట్‌లోని కోర్ స్టేజిలో 110 టన్నుల ద్రవ ఇంధనాన్ని నింపుతారు.

**643 టన్నుల బరువైన రాకెట్**

ఎల్‌వీఎం3 రాకెట్ మూడు కీలక దశలను కలుపుకొని ఏకంగా 643 టన్నుల బరువు కలిగి ఉంది. మొత్తం 36 వన్‌వెబ్‌వారి ఉపగ్రహాల బరువు 5805 కిలోలుగా ఉంది. ఈ రాకెట్ ఐదు టన్నులు కన్నా బరువైన ఉపగ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళ్లడానికి భారత శాస్త్రవేత్తలు రూపొందించారు. ఇటువంటి భారీ బాహుబలి రాకెట్లను ఇప్పటికి ఐదింటిని విజయవంతంగా ప్రయోగించి ఉన్నారు. 6వ విజయం కోసం శాస్త్రవేత్తలు ఎల్‌వీఎం3-ఎం3 రాకెట్‌గా దీన్ని రూపొందించారు. రాకెట్‌కు బలమైన రెండు ఘన ఇంధన స్ట్రాపాన్ మోటార్లు ఒక్కొక్కటి 200 టన్నులు బరువు కలిగి ఉంది. వీటి మధ్య దశలో ద్రవ ఇంధన మోటారు 110 టన్నులుగా ఉంది. మూడవ దశలో 25 టన్నుల క్రయోజనిక్ దశను ఏర్పాటు చేశారు. 43.5 మీటర్ల పొడవు కలిగిన ఈ ఎల్‌వీఎం3 రాకెట్ నిటారుగా అంతరిక్షంలోకి దూసుకెళ్లడానికి అన్ని అవకాశాలు ఉన్నాయి. భారత శాస్త్రవేత్తలు వాణిజ్య లాభాలను కాంక్షించి వన్‌వెబ్ వారితో ఒప్పందం కుదుర్చుకొని ఈ ప్రయోగం చేపట్టారు.

**ఇది వన్‌వెబ్‌కు 18వ ప్రయోగం**

గత మూడేళ్లుగా యూకెకు చెందిన వన్‌వెబ్ సంస్థ ప్రపంచంలోని వివిధ అంతరిక్ష ప్రయోగ కేంద్రాల నుంచి తమ శాటిలైట్లను ప్రయోగించుకుంటోంది. ప్రస్తుతం ఎల్‌వీఎం3 ద్వారా ప్రయోగిస్తున్న ఉపగ్రహాల శ్రేణి 18వ సారి జరుగుతుండటం విశేషం. భారత్‌తో ఒప్పందాలు కుదుర్చుకోవడమే ఒక మైల్‌స్టోన్‌గా వన్‌వెబ్‌వారు ఇదివరకే ప్రకటించి ఉన్నారు.

వన్‌వెబ్ జన్1 శాటిలైట్స్ ఇబ్బడిముబ్బడిగా అంతరిక్షంలో చేరి పలు దేశాలకు తమ సాంకేతిక ఫలితాలను కమర్షియల్‌గా అందించనున్నాయి. ఇదిలావుంటే ఈ రాకెట్ ప్రయోగం తర్వాత 1182 సెకన్లకు అంతరిక్షంలో ఉపగ్రహాలను విడిచిపెట్టేలా శాస్త్రవేత్తలు ప్రణాళికలు సిద్ధం చేసి ఉన్నారు. భూమికి 450 కిలోమీటర్ల దూరంలోని సర్క్యులర్ లోఎర్త్ ఆర్బిట్‌లో ఈ ఉపగ్రహాలను మన ఎల్‌వీఎం3 రాకెట్ ప్రవేశపెట్టనుంది.



## రాములోరి కల్యాణానికి ముస్తాబవుతున్న ఏకశిలానగరం

### కల్యాణ వేదిక వద్ద వేగంగా పనులు

### భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగినచర్యలు

**ఒంటిమిట్ట, మార్చి23 ప్రభాతవార్త:** ఏప్రిల్ 5నజరిగే సీతారాముల కల్యాణానికి ఏకశిలానగరం ముస్తాబవుతున్నది. ఆందుకు తగిన విధంగా పనులు వేగవంతంగా సాగుతున్నయి. ఈనెల 30నుంచి కోదండరాముని బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతున్నయి. ఏప్రిల్ 9వరకు ఉత్సవాలు జరగనున్నాయి. ఉత్సవాల సందర్భంగా టిటిడి అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. కల్యాణ వేదిక వద్ద బారీగా ఏర్పట్లు చేస్తున్నరు. కల్యాణ వేదిక ముందుగావి విఐపి గ్యాలరీని ఏర్పటు చేస్తున్నారు. వేదిక ముందుబాగంలో క్యూలైన్‌లు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలాగే ఆలయం వద్ద బారీగా చలువ పందిళ్ళిలు ఏర్పటు చేస్తున్నారు.

ఆలాగే ఆలయంలోపల జర్మన్ షెడ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ఇవివలన ఎంత గాలివీచినా, వర్షం పడినా ఎలాంటి ప్రమాదం భక్తులకు జరగదు. ఆందుకు ప్రత్యేకంగా వీటిని ఆలయంలోపల ఏర్పాటు చేశారు. ఉత్సవాలు ప్రారంభం నుంచి భక్తులకు ఆన్నదాన కార్యక్రమాన్ని మండలానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్, సిద్దవటం మార్కెట్ కమిటి చైర్మన్ ముమ్మడి శ్రీధర్‌రెడ్డి ఏర్పాటు చేస్తున్నారు. ఆలాగే కాల్యాణం రోజున వేదక వద్ద రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి వారి సోదరులు ఆన్నదాన కార్యక్రమన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆలాగే టిటిడి వారు కల్యాణ వేదిక వద్ద భక్తులకు ప్రసాదాలు, మజ్జిగ, నీళ్ల ప్యాకెట్‌లు పంపిణి చేస్తున్నారు. కల్యాణానికి సుమారు లక్ష మంది భక్తులు విచ్చేస్తారని ఆంచనాతో టిటిడి ఆధికారులు ఆందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలాగే కాల్యాణ వేదికను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా ఆలంకిరించనున్నారు. ఆలయం వద్దకూడా విద్యుత్ దీపాలలో ఆలయాన్ని ఆలంకరిస్తున్నరు.

స్వర్గమే ఒంటిమిట్టకు వచ్చిందా ఆనేవిధంగా ఈ ఏడాది విద్యుత్, వివిధ ప్రాంతాల నుంచి తెప్పిస్తున్న పూలతో ఆలంకరించినున్నారు. ఇప్పటకే టిటిడి ఈవో ధర్మారెడ్డి, జిల్లా కలెక్టర్ విజయ రామరాజు, జిల్లా ఎస్పీఆన్బురాజన్, టిటిడి జెఈవో వీరబ్రహ్మం, జిల్లాలోని పలువురూ ఆధికారులు ఉత్సవాలపై సమీక్ష నిర్వహించారు. తిరిగి శనివారంమరోసారి ఇఒ, కలెక్టర్ తదితర ఆధికారులు ఒంటిమిట్ట ఉత్సవాలపై సమీక్ష చేయున్నట్లు తెలిసింది. ఈ ఏడాది సుమారు 4వేలమంది పోలీసు సిబ్బందితో కల్యాణం రోజున బందోబస్తు ఏర్పటు చేస్తున్నట్లు జిల్లా పోలీసు ఆదికారి ఆన్బురాజన్ తెలిపి యున్నరు. కాల్యాణానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విచ్చేస్తున్నట్లు ఆదికారులు తెలిపారు. ఆందుకుతగిన విధంగా బందోబస్తును ఏర్పటు చేస్తున్నరు.

ఇప్పటికే ఉత్సవాల ఏర్పట్లు దాదాపు 80 శాతం పూర్తి ఆయ్యాయి, మిగిలిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామని టిటిడి ఆదికారులు తెలిపారు. ప్రతి రోజు టిటిడి జెఇఒ వీరబ్రహ్మం ఆధికారులతో ఏర్పాట్లు పై చర్చిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది ఉత్సవాలను ఘనంగానిర్వహించేందుకు టిటిడి ఆదికారులుకృషి చేస్తున్నారు.



## నీట్ పిజి పరీక్షల్లో రాష్ట్రస్థాయి మూడో ర్యాంకులో డా.సుజి

**రాజవొమ్మంగి, మార్చి 23, ప్రభాతవార్త:** మార్చి ఐదో తేదీన జరిగిన ఆల్ ఇండియా నీట్ పిజి పరీక్షల్లో రాష్ట్రస్థాయి మూడో ర్యాంకును అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రి డా.సేవా సుజి సాధించారు. 2020సం.13 సెప్టెంబరు 13 తేదీన జెడ్డంగి పిహెచ్‌సి వైద్యాదికారిణిగా విధుల్లో చేరి 2సం.దాటి గిరిజనులకు ఆమె వైద్యసేవలను అందించారు. ఒకవైపు వైద్యసేవలు అందిస్తూ మరోవైపు పిజి పరీక్షలను వ్రాయడం జరిగింది. ప్రభుత్వ వైద్యసేవలు అందిస్తూ పిజి పరీక్షల్లో మూడో ర్యాంకు సాదించిన డా.సుజిని రెండో వైద్యాధికారిణి డా.యామినిప్రియదర్శిని, వైద్యసిబ్బంది అభినందనలు తెలిపారు. రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.శ్రీదుర్గ, దుప్పిలిపాలెం పిహెచ్‌సి డా.షమలు కూడా నీట్ పిజి పరీక్షల్లో అర్హత సాధించారని సమచారం. ఈకార్యక్రమంలో జెడ్డంగి హెల్త్‌ఎడ్యుకేటర్ సుధాకర్, యంపిహెచ్‌ఇఒ లక్ష్మణరావు, హెచ్‌వి రమణ, స్టాప్‌నర్స్‌లు సత్యవేణి, శిరీష, నాగలక్ష్మి, కంచెం శ్యామూల్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# గురువుకు షోడశాభిషేకాలు



**శ్రీకాళహస్తి,మార్చి 23 ప్రభాతవార్త:** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు, అభిషేకాలకు అలరారుతున్నారు.ఈ నేపధ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు,అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పరీక్షల కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

**ప్రతి దేవునికి అలంకారాలు,అభిషేకాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు.కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది.

**గురువుకు విశేషాలంకరణలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.

**దక్షిణామూర్తికి ప్రత్యేకాభిషేకాలు:**

ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు.ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు.ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపటం జరిపించారు.అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు,పెరుగు,పంచామృతం,చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, ఎపిఆర్‌ఓ శ్రీనాధ్,శ్రీనివాసరాజు, సురేష్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.పూజలు,అభిషేకాలను ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

## కనకాంబరాలు, గులాబీలతో దుర్గమ్మకు పుష్పార్చనలు

**ఇంద్రకీలాద్రి, మార్చి 23, ప్రభాత'వార్త' :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో గురువారం వసంత నవరాత్రుల్లో రెండవ రోజు సందర్భంగా చిన్ని రాజగోపురం శ్రీ లక్ష్మీ గణపతి స్వామివార్ల మందిరం ఎదురుగా అమ్మవారికి కనకాంబరాలు, ఎర్ర గులాబీలతో ప్రత్యేక పుష్పార్చనలు ఆలయ వైదిక సిబ్బంది ఆధ్వర్యములో శాస్త్రోక్తముగా అర్చకస్వాములు నిర్వహించారు. ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, పాలక మండలి సభ్యులు ఈ విశేష పుష్పార్చనలో పాల్గొన్నారు.

**నిత్యాన్నధాన పథకమునకు విరాళాలు :**

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన పథకమునకు తిరువూరుకు చెందిన గుడిమెట్ల లక్ష్మీ రవీంద్ర బాబు మరియు కుటుంబ సభ్యులు ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుకు రూ.1,01,116/-లు విరాళమును, విజయవాడకు చెందిన ఐ పూర్ణచంద్రరావు మరియు కుటుంబ సభ్యులు రూ.1,00,116/-లు విరాళమును ఆలయ అధికారులకు అందచేశారు. దాతలకు దర్శనానంతరం ఆలయ వేదపండితులు వేదాశీర్వచనంతో శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు.

## నీలకంఠేశ్వరుని ఆలయ ఆధునీకరణకు భూమి పూజ



ఆలయ జీర్ణోద్ధారణలోపాల్గొన్న అంజూరు శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మార్చి 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరునికి అనుబంధంగా నిర్వహిస్తున్న శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో గురువారం నీలకంఠేశ్వరస్వామి ఆలయం ఆధునీకరణ పనులకు భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.రూ.40లక్షలతో నీలకంఠేశ్వరస్వామి ఆలయ జీర్ణోద్ధారణ చేపట్టారు. గత కొంతకాలంగా నిర్లక్ష్యానికి గురైన ఈ ఆలయంను బాగు చేయటానికి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులను పరుగులుతీయించారు. ఈ ఆలయ జీర్ణోద్దారణకు సూచించారు. ఆలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాలను జీర్ణోద్ధారణ గావించి కుంభాభిషేకం చేయటానికి ఆయన ఏడాదిగా చర్యలు తీసుకున్నారు.ఈ ఆలయంలో మహా కుంభాభిషేకం నిర్వహించి సుమారు 30సంవత్సరాలు గడిచాయి. ఈ అంశాన్ని ఊరందూరుకు చెందిన అర్చకులు జనార్థన్ శర్మ ధర్మకర్తల మండలి చైర్మెన్ దృష్టికి తెచ్చారు. దాంతో ఆయన జీర్ణోద్ధారణకు ప్రతిపాదించారు.ఈ సమస్యను చైర్మెన్ శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డికి తెచ్చారు.

**ఆలయ ఆధునీకరణ:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఆలయాల జీర్ణోద్ధారణ కుంభాభిషేకాలు ధర్మకర్తల మండలి రెండేళ్ల వ్యవధిలో పూర్తి చేయాలని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు నిర్ణయించుకున్నారు.ఈ నేపధ్యంలో ఇప్పటికే పలు ఆలయాల జీర్ణోద్ధారణ గావించి కుంభాబిషేకాలుజరిపారు. ప్రస్తుతం రూ.4 కోట్లతో వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలను చేపట్టారు. ఆలయం లోపల ఫ్లోరింగ్ వేయటం, ఆలయ పైభాగంలో లీకేజీ నివారించి నూతన శ్లాబ్ ఏర్పాటు చేసారు.అలాగే ఆలయం ముందుభాగంలో ఉన్న ఆరుద్ర ఉత్సవ మండపాన్ని తొలగించి నూతనంగా పునర్నిర్మాణం చేయాలని ప్రతిపాదించారు. ఈ నెల 29న ఆరుద్ర ఉత్సవం దృష్ట్యా ఈ మండపం పనులను ఉత్సవం తరువాత నిర్వహించాలని నిర్ణయించారు. మూఢం రానున్న దృష్ట్యా భూమి పూజకార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుడతామని వివరించారు. ఈ పనులు పూర్తి చేసి పూజలు నిర్వహించుటకు ప్రణాళిక సిద్దం చేసామన్నారు.ఈ కార్యక్రమాల్లో ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఇ రాజాపవన్ కళ్యాణ్,స్థపతి కుమార్, సబ్‌టెంపుల్ ఇన్‌చార్జి లక్ష్మయ్య, బాలాజి దేవస్థానం అర్చకులు జనార్థన్‌శర్మ,గిరిస్వామి, గ్రామ పెద్దలు తులసీరాం రెడ్డి, పోలిరెడ్డి, చంద్రారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి,రామిరెడ్డి, కృష్ణయ్య, గోపిగౌడ్, నీలకంఠారెడ్డి, గురవయ్య, ధర్మయ్య, శ్రీనివాసులురెడ్డి, రామచంద్రా రెడ్డి, మురళి, రంగయ్య తదితరులుపాల్గొన్నారు.



## 30న శ్రీరామనవమి ఆస్థానం

### 31న పట్టాభిషేకం

**తిరుమల,మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించారనే పురాణగ్రంధాల ఆధారంగా తిరుమలలో శ్రీరామ నవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. ఈనెల 30వతేదీ వెంకన్న ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం, 31న శ్రీరామ పట్టాభిషేకం మహోత్సవాలు వేడుకగా నిర్వహించనున్నారు.

30వతేదీ గురువారం ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామ చంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరు మంజనం జరిపిస్తారు. ఇందులో పాలు, పెరుగు,తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. సాయంత్రం 6.30గంటల నుంచి 8వరకు హనుమంతవాహనసేవ తిరుమ లలో వైభవంగా జరగనుంది. ఆ తరువాత 30వతేదీ రాత్రి 9గంటల నుంచి 10గంటలవరకు బంగారు వాకిలిలో శ్రీరామనవమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం సహస్రదీపాలంకారసేవ రద్దయ్యింది.31వతేదీ శుక్రవారం రాత్రి 8గంటల నుంచి 9గంటల వరకు బంగారువాకిలిలో ఆలయ అర్చకులు శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తారు.

## చైనాలో అద్దెకు గర్ల్ ఫ్రెండ్స్!

**బీజింగ్, మార్చి 23:** చైనాలో అద్దెకు గర్ల్ ఫ్రెండ్స్‌ను ఏర్పాటు చేసే ఏజీన్సీలు పని చేస్తున్నాయి. ఆ దేశ యువకులు వివాహాలు ఆలస్యంగా చేసుకుంటున్నారు. వారి తల్లిదండ్రులు పెళ్లిళ్ల గురించి ఒత్తిడి చేస్తుండటంతో యువకులు ఈ అడ్డదారిలో వెళ్తున్నారు. ఏజెన్సీల ద్వారా పరిచయమైన గర్ల్ ఫ్రెండ్స్‌ను తమ తల్లిదండ్రులకు చూపిస్తూ పెళ్లిళ్లను వాయిదా వేయిస్తున్నారు. ఓ మీడియా ప్రతినిధి చేపట్టిన స్టింగ్ ఆపరేషన్ ద్వారా ఈ అద్దె గర్ల్‌ఫ్రెండ్స్ వ్యవహారం వెలుగు చూసింది. గర్ల్ ఫ్రెండ్స్‌గా నటించేందుకు అక్కడి యువతులు భారీగానే డిమాండ్ చేస్తున్నారు. రోజుకు దాదాపు 1000 యువాన్లు (145 డాలర్లు) తీసుకుంటున్నారు. చాలీచాలని ఉద్యోగాలు చేసే వేలాదిమంది యువతులు పార్ట్‌టైంగా ఈ సైడ్ బిజినెస్ చేస్తున్నారు.

అమెరికా తర్వాత అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా చైనాకు పేరుంది. అలాంటిచోట యువతులు అద్దెకు గర్ల్‌ఫ్రెండ్స్‌గా నటించాల్సిన దుస్థితి ఏర్పడటం ఆలోచించాల్సిన విషయమే.

## మద్రాసు హైకోర్టుకు తెలంగాణ, ఎపి న్యాయమూర్తుల బదిలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి23:** తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ హైకోర్టులకు చెందిన ఇద్దరు న్యాయమూర్తులు బదిలీ అయ్యారు. ఈ మేరకు గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఏపీ హైకోర్టులో పనిచేస్తున్న న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్,తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దేవరాజు నాగార్జునను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేసింది. అలాగే మద్రాస్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా జ్యుడిషియల్ అధికారి పీ వడమాలైని నియమించింది. ఈ మేరకు కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు ట్వీట్ చేశారు. గత ఏడాది నవంబర్‌లో ఇద్దరు న్యాయమూర్తులను బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది.

## 15యేళ్లు దాటిన ప్రభుత్వ వాహనాలు తుక్కు జాబితాలోకి

**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో 15 యేళ్లు దాటిన ప్రభుత్వ వాహనాలు ఏప్రిల్ ఒకటి నుంచి రోడ్డెక్కే పరిస్థితి లేదు.ఇవన్నీ నిబంధనలను అనుసరించి తుక్కు జాబితాలోకి చేరనున్నాయి.కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్ మేరకు రాష్ట్రంలో వచ్చే నెల ఒకటి నుంచి వాహనాల తుక్కు పాలసీ అమల్లోకి తీసుకుని వస్తున్నారు.ఇందులో భాగంగా ముందస్తుగా తొలుత ప్రభుత్వ శాఖల్లో ఉన్న వాహనాలను తుక్కు చేయనున్నారు. ఇలాంటివి ఏపీఎస్‌ఆర్టీసీతో కలిపి 440 ఉన్నట్లు లెక్క తేల్చారు.15 యేళ్లు దాటిన వాణిజ్య వాహనాలు,20 యేళ్లు దాటిన వ్యక్తిగత వాహనాల ఫిటెనెస్ టెస్ట్‌లో విఫలమైతే వాటిని తుక్కుగా మార్చే విధానాన్ని కేంద్రం అమలులోకి తీసుకుని వచ్చింది.ఇందులో భాగంగా తొలుత 15 యేళ్లు దాటిన ప్రభుత్వ వాహనాలన్నింటిని తుక్కు చేయనున్నారు.ఈ విధానానివీ వివిధ రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాలతో పాటు ఏపి సైతం సమ్మతం తెలిపింది. దీంతో అన్ని శాఖల వద్ద 15 యేళ్లు దాటిన వాహనాలు ఎన్ని ఉన్నాయనేది లెక్కలు తీసారు.రవాణా రికార్డుల ప్రకారం ప్రభుత్వ శాఖలు అన్నింటా కలిపి ఇప్పటి వరకు 37వేల వాహనాలు,15 యేళ్లు దాటాయి.దీనిపై అన్ని జిల్లాల్లో రవాణా శాఖ అధికారులతో పరిశీలన జరిపించారు.ఇందులో ఇప్పటికి 440 రోడ్లుపై తిరుగుతున్నాయి దశాబ్దాలుగా వివిధ శాఖలు కొనుగోలు చేసిన వాహనాలను ఏళ్ళ తరబడి వినియోగించి తుక్కు చేసినప్పటికి రవాణాశాఖ వద్ద ఆ వివరాలు నమోదు చేయించలేదు,ఇప్పటి వరకు తెలిన 440 వాహనాల్లో 220 ఆర్టీసీ బస్సులు ఉన్నట్లు గుర్తించారు. ఇవన్నీ ఈ నెలాఖరుతో పక్కన పెట్టనున్నారు.ఏపీఎస్‌ఆర్టీసీలోని కాలం చెల్లిన 220 బస్సుల్లో 8 డిపో గూడ్స్ ట్రాన్స్‌పోర్టు(డీజీటీ)లు ఉన్నాయి.మిగిలిన 212 బస్సుల్లో 93 విజయవాడ నగరంలో తిరుగుతున్న సిటి బస్సులే ఉన్నాయి. ఇవ్వన్నీ జెఎన్‌ఎన్‌యూఆర్‌ఎం పథకం కింద గతంలో కొనుగోలు చేసిన సిఎన్‌జీతో నడిచే నడిచే బస్సులే! మిగిలినవి రాష్ట్రంలో వివిధ డిపోల పరిధిలో ఉన్న గ్రామీణ సర్వీసులు పల్లె వెలుగు బస్సు సర్వీసులుగా నిర్ధారించారు.వీటి స్థానంల 12 నుంచి 13 లక్షల కిలోమీటర్లు తిరిగిన వివిధ ఎక్స్‌ప్రెస్,డీలక్స్ బస్సులను సిటీ, పల్లె వెలుగు సర్వీసులుగా మార్చు చేసి నడిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. వాణిజ్య, వ్యక్తిగత వాహనాలను తుక్కు పాలసీ ఎప్పటి నుంచి అమలులోకి వస్తుందనే అంశంపై ఇంకా స్పష్టత రావాల్సి వుంది.దీనికి కేంద్రం నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంటుందని,ఆ తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తుందని అధికారులు చెబుతున్నారు.

## శిశు సంరక్షణ లీవ్‌లలో మార్పులు, మహిళల హర్షం

**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళా ఉద్యోగులకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి మంచివార్తను తెలిపారు.మహిళా ఉద్యోగులకు 180రోజుల చైల్డ్‌కేర్ లీవ్ ఉంటుంది. ఇప్పటి వరకు పిల్లలకు 18 ఏళ్ల వయస్సు వచ్చే వరకు మాత్రమే ఉపయోగించుకోవాలనే నిబంధన ఉంది. ఒక వేళ పిల్లలు దివ్యాంగులైతే,వారికి 22 ఏళ్ల వయస్సు వచ్చే వరకు ఈ లీవ్‌ను ఉపయోగించుకునే సదుపాయం ఉంది.ఇప్పుడు సీఎం జగన్ ఈ నిబంధనను తీసేసింది. సర్వీస్ టైమ్‌లో ఎప్పుడైనా వినియోగించుకునే విధంగా అవకాశం కల్పించాలని సిఎం జగన్ ఆదేశించారు.మహిళా ఉద్యోగులకు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశం సంతోషాన్ని కలిగిస్తోంది. గతంలో 60 రోజులు వున్న శిశు సంర క్షణ సెలవులను సిఎం జగన్ ప్రభుత్వం 180 రోజులకు పెంచింది. అంతేకాకుండా అవివాహితుడు (లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉన్నవారు),భార్య చనిపోయిన పురుషుడు, విడాకులు తీసుకున్న వ్యక్తి, ఒంటరి పురుషఉద్యోగులకు చైల్డ్‌కేర్ లీవ్ మంజూరు చేయబడుతుంది. ఇక ప్రైవేటు పాఠశాలల రెన్యూవల్ ఆఫ్ రికగ్నైజెషన్‌ను ఎనిమిదేళ్లకు పెంచి ఉత్తర్వులు ఇవ్వాలని అధికారులను సిఎం జగన్ ఆదేశించారు. సిఎం జగన్‌ను ఇటీవల ఉపాధ్యాయ ఎమ్మెల్సీలుగా ఎన్నికైన ఎంపీ రామచంద్రారెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి, ఎమ్మెల్సీ కల్పలత, సిఎం జగన్‌నుకలిసి ఈసమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు, వారితోపాటు పలు ఉద్యోగ సంఘాలు సిఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్లారు. ఈసమస్యను పరిష్కరించడంతో పాటుగా తదనుగుణంగా సిఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
LENIN CENTRE, GOVERNORPET, VIJAYAWADA-520002(A.P.)
E Procurement Tender Notice
NIT No. 29/MAU61-USI0TT(SECW)/2/2022-TT 21.03.2023
Name of Work: "Providing Noise barriers on both sides of flyover in VR Siddhartha Engineering College, Kanuru, Vijayawada" ECV - Rs.75,57,200/-.
The bid can be downloaded on AP e-procurement portal from 24.03.2023 to 11.04.2023 up to 14.00 Hrs. Due date for submission of Bid 11.04.2023 up to 15.00 Hrs, Technical bid opening 11.04.2023 @16.00Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in
Sd/- Commissioner, APCRDA,Vijayawada.

24-3Pg4 :Layout 1 3/24/23 12:44 AM Page 1



వార్త

మనిషి తలదాచుకోవడానికి తాటాకైనా, బంగారు రేకయినా ఒకటే.

-సెనెకా

# అప్రమత్తతే పరమౌషధం!

జాగ్రత్తలు తీసుకోవడానికి, భయపడడానికి చాలా వ్యత్యాసంఉంది. జాగ్రత్తల పేరుతో భయపెట్టడం, భయపడడం ఏ మాత్రం సమంజసంకాదు. ఇప్పటికే మూడు దఫాలుగా యావత్ మానవాళి జీవనాన్ని చిన్నాభిన్నం చేసిన కరోనా రక్కసి నాలుగోసారి దాడిచేసే ప్రమాదం పొంచి ఉన్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. దాన్ని ఎదుర్కొనేందుకు అందరూ సంసిద్ధంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీచేసింది. దేశంలో కరోనా కేసులు పెరుగుతుండడంతో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన ఢిల్లీలో అత్యవసర సమావేశం బుధవారం నాడు జరిగింది. గత రెండు రోజుల్లో వెయ్యికిపైగా కేసులు నమోదుకావడం, కరోనా ఉపవేరియంట్‌తోపాటు ఇన్‌ఫ్లుంజియ కేసులు నమోదు అవుతుండడంతో ఆరోగ్యశాఖ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను అప్రమత్తం చేసింది. కొత్తగా 1134 కేసులు నమోదు కావడంతో ప్రస్తుతం భారత్‌లో మొత్తం కేసులు ఏడువేలకుపైగా నమోదయ్యాయి. తాజాగా దేశంలో ఐదు మరణాలు సంభవించాయి. ప్రధానంగా ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ, గుజరాత్, మహారాష్ట్ర, కేరళ, తదితర రాష్ట్రాల్లో ఈ వైరస్ మరణాలు చోటుచేసుకుంటున్నాయి. వైరస్ ఉధృతిని కట్టడి చేసేందుకు ఆరోగ్యశాఖ చేపట్టిన విధానాలు, ప్రణాళికపై ప్రధానమంత్రి సమగ్ర నివేదికను తీసుకున్నారు. అయినా వైరస్ పెరుగుతుండడంతో మరింత కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలని ఆయా రాష్ట్రాలను అందుకు అనుగుణంగా ముందుగానే హెచ్చరించాలని సూచించారు. మాస్క్‌ధారణ వంటి కొవిడ్ ప్రమాణాలు విధిగా పాటించేటట్లు చర్యలు చేపట్టాలని, అవసరమైన వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని కూడా ప్రధానమంత్రి స్పష్టం చేశారు. కొన్ని రాష్ట్రాల్లో డెల్టావైరస్ విస్తరిస్తున్నట్లు కూడా సమాచారం. అయితే కరోనా వైరస్ గతంలోలాగా మళ్లీ ప్రమాద ఘంటికలు మోగిస్తే దాన్ని అడ్డుకునేందుకు అవసరమైన సిబ్బంది కానీ, మౌలిక వసతులు కానీ ఇప్పటికీ లేవనేది కాదనలేని వాస్తవం. ఎందుకోఏమోకానీ స్వాతంత్ర్య వచ్చినప్పటి నుంచి వైద్యరంగానికి పాలకులు అవసరం మేరకు నిధులు కేటాయించి, మౌలిక వసతులు కల్పించడంలోనూ విఫలమయ్యారనే చెప్పొచ్చు. రెండోదశ కరోనా వ్యాప్తి చెందినప్పుడు కనీసం ప్రాణవాయువు అందక ఎందరి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయంటే మనవైద్య వ్యవస్థ ఎలాంటి పరిస్థితుల్లో ఉందో చెప్పకనే చెబుతుంది. వైద్యం సంగతి దేవుడెరుగు. కనీసం వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం కూడా పాలకులు విఫలమవుతున్నారు. కరోనా లాంటి వైరస్‌లే కాదు గుండెజబ్బులు, వీటన్నింటికి మించి కేన్సర్‌వ్యాధి రానురాను ప్రజారోగ్యంపై ఊహించని విధంగా దాడిచేస్తున్నది. కరోనా కంటే ఈ కేన్సర్ వల్లనే ఎక్కువమంది మరణిస్తున్నారని వైద్య నిపుణులే అంగీకరిస్తున్నారు. ఇటీవల గుండెజబ్బులు కూడా బాగా పెరిగిపోయాయి. ఇరవై, ముప్ఫైవయసులో ఉన్న యువకులు కూడా ఈ గుండెపోట్లతో ఎక్కడికక్కడ కూలిపోతున్నారు. సాధారణ ప్రజలకన్నా నిత్యం సిగరెట్లు, బీడీలు, చుట్టా తదితర పొగాకు ఉత్పత్తులను వినియోగించే వారిలోనే కరోనా, కేన్సర్ వ్యాధులు వ్యాప్తిచెంది ప్రాణాలు హరిస్తున్నాయని వైద్యనిపుణులు వివరిస్తున్నారు. కరోనా రాకముందు పొగతాగడం వల్ల ప్రపంచవ్యాప్తంగా యేటా ఎనభైలక్షల మందికిపైగా మరణిస్తున్నారని ప్రపంచఆరోగ్య సంస్థ ప్రకటించింది. పొగతాగేవారేకాదు వారు పీల్చివదిలేసిన సిగరెట్ పొగను పీల్చినవారు అధికసంఖ్యలోనే రోగాలబారినపడి మరణిస్తున్నారు. ఇలా పరోక్షంగాదాదాపు పదిలక్షల మందికిపైగా మరణిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కలే వెల్లడిస్తున్నాయి. ఈ పొగాకు ఉత్పత్తులను పూర్తిగా నిషేధించాలని ఏనాటినుంచో ప్రయత్నాలు జరుగుతున్నా అవి కార్యరూపం దాల్చడం లేదు. అలాని ఈ పొగాకు ఉత్పత్తుల నిషేధంవిషయంలో చర్యలు తీసుకోవడం లేదని చెప్పడంలేదు. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు గురించి పట్టించుకోవడం లేదు. అసలు చట్టాలు చేసేందుకు ఇలాంటి విషయాల్లో సమగ్రమైన అధ్యయనం చేసి తాము చేసే చట్టాలవల్ల ఎవరికి నష్టం, మరెవరికి ఉపయోగం, నష్టపోయినవారిని ఎలాఆదుకోవాలి? అమలులో సాధకబాధకాలు, సాధ్యాసాధ్యాలు, అసలు ఆ చట్టాన్ని అమలుచేసే సామర్థ్యం, అందుకు తగిన సిబ్బంది ఉందా తదితర అంశాలు పరిశీలించి చట్టంచేయాలి. బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం నిషేధిస్తూ కేంద్రప్రభుత్వంఏనాడో చేసిన చట్టం ఇప్పటికీ అమలుకు నోచుకోలేదనే చెప్పొచ్చు. భారతదేశానికి సంబంధించి ఇరవైకోట్ల మందికిపైగా పొగాకు ఉత్పత్తులకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువమంది ఉన్నారు. బీడీలు, సిగరేట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్లలోపు వయస్సున్నవారిలోనే ఇది ఆరంభం కావడం ఆందోళన కలిగించేఅంశం. 2030 నాటికి యేటా ఇరవైఐదులక్షల మందికిపైగా ఈవ్యసనానికి బలికాకతప్పదని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. సిగరెట్‌పొగలో 4,800ప్రమాదకర విషవాయువులు ఉన్నట్లు గుర్తించారు. ఇవి అనేక రోగాలకు కారణమవుతున్నాయి. దేశంలో మంచినీరు దొరకని ప్రదేశాలున్నాయేమోకానీ సిగరెట్లు, బీడీలు దొరకని గ్రామాలు లేవు. యేటా పొగాకు పరిశ్రమ పైకోట్లాది రూపాయలు వ్యాపారం జరుగుతున్నది. పొగాకుపై ఆధారపడి దాదాపు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో నాలుగున్నరకోట్ల మందికిపైగా జీవనం సాగిస్తున్నారు. వారికి ముందుగా ప్రత్యామ్నాయం చూపాలి. అవేమీపట్టించుకోకుండా చట్టాలు చేసిచేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు. అంతేకాదు ప్రజల్లో ధూమపానంవల్ల జరిగేనష్టాల గురించి కూడా అవగాహన కల్పించాలి. అలాగే కరోనా, కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధుల బారినపడకుండా ప్రజలే స్వచ్ఛందంగా అప్రమత్తంగా ఉండాలి.

నీ ప్రతిమాటను, ప్రతి చర్యను అభినందించేవారు విశ్వసనీయులని భావించకు, నీ లోపాలను అభిమానంతో తెలియచేస్వేవారే నీ అభిమానులని తెలుసుకో.



సోక్రటీస్

మనకు నచ్చినవాళ్లు అన్నిట్లో మంచివాళ్లని, నచ్చనివాళ్లు దేనిలోనూ మంచి వారు కాదని అనుకోవడమే సాధారణంగా అందరం చేసే పొరపాటు.



జార్జిసవిల్

## ప్రజావాక్కు



### అవగాహన అవసరం

సామాన్యప్రజలు ఇప్పుడు ఎదుర్కొంటున్న అత్యంత సాధారణ సమస్య అప్పుతీసుకోవడం. అప్పు ఇవ్వడం, ప్రామిసరీ నోట్లు వీటిపట్ల ప్రజలకు సరైనఅవగాహన ఉండటంలేదు. గ్యారంటీ, వారంటీ షూరిటీ మొదలైన పదాలను చదువుకున్న వాళ్లు సైతం అర్థం చేసుకోలేకపోతున్నారు. చిట్‌ఫండ్స్ కంపెనీలతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. మోసపోతున్నారు. కోర్టులు తీర్పులుచిత్రవిచిత్రంగా అనిపిస్తూ ఉన్నాయి. గ్రామాలలో నిరక్షరాస్యులుఎవరివద్దనైనా అప్పుగా ధనం తీసుకుంటే లైసెన్సుడ్ లేఖరి అనే వారిచేత ప్రామిసరీ నోటు రాయించి రెవెన్యూ స్టాంప్ అతికించి తీసుకున్న వ్యక్తి వేలిముద్ర లేదా సంతకం చేసినతర్వాత లైసెన్సుడు లేఖరి చదవగా ఇరుపార్టీలు వినాలి. దస్తూరిగా అందరికి అర్థమయ్యే విధంగా రాయాలి. కానీ అలా జరగడం లేదు. సాక్షాలు పనికొచ్చే విధంగా డబ్బులు ఇచ్చిపుచ్చుకునేసందర్భంలో వీడియోలు తీయడం ఆ వీడియోలను కోర్టులకు ప్రొడ్యూస్ చేయడం లాంటివి వాటిపై సరైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత పాలకులది.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### రైతులను ముంచిన అకాల వర్షాలు

తెలంగాణలో అకాలవర్షాలు మరోసారి రైతులను ముంచాయి. పలు జిల్లాల్లో కురిసిన వర్షాలు రైతులకు నష్టాలు మిగిల్చాయి. గతఖరీఫ్ సీజన్‌లో అకాల వర్షాలతో ధాన్యం తడిచిపోవడంతో అన్నదాతలు నష్టపోయారు. పంటల దిగుబడులుతగ్గిపోవడంతో దిగులుతో ఉన్న రైతులపై రబీ సీజన్‌లో కురుస్తున్న వర్షాలు కంటిమీద కునుకులేకుండా చేశాయి. ఈదురుగాలులతో కూడిన వర్షాలకు కొన్ని చోట్ల భారీ వృక్షాలు నేలకూలాయి. మిర్చి, మామిడి, మొక్కజొన్న వివిధరకాల కూరగాయల పంటలపైఅకాల వర్షాలు తీవ్ర ప్రభావం చూపాయి. ప్రభుత్వం స్పందించి రైతులకు తగిన నష్టపరిహారాన్ని అందించాల్సిన బాధ్యత ఉంది.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### దళిత సొసైటీలు ఏర్పాటు చేయాలి

డాక్టర్‌బి.ఆర్ అంబేద్కర్ జన్మదినోత్సవం ఏప్రిల్ 14 పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలో దళిత నిరుద్యోగులకు, దళిత యువకులకు ఉపాధి మార్గం, ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి గాను సాంఘిక సంక్షేమ శాఖ, దళిత సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలు వయసు కలిగిన వారిని దళిత సొసైటీలుగా ఏర్పాటు చేయాలి

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ఉద్దానం కిడ్నీ సమస్య

గతపాతికేళ్లుగా శ్రీకాకుళం జిల్లా ఉద్దాన ప్రాంతం కిడ్నీ వ్యాధులతో, మరణాలతో సతమతమవుతోంది. ఈ ప్రాంతవాసులు నిత్యంపేదరికంతో పొట్టకూటికోసం దేశవిదేశాలకు వలసపోతున్నారు. కిడ్నీ వ్యాధుల బారిన పడి వేల సంఖ్యలో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అక్కడ ఏ గ్రామాన్ని పలకరించినా ఏడు సంవత్సరాల వయసు నుండి 60 సంవత్సరాలపైబడిన వారి వరకు స్త్రీ పురుష బేధం లేకుండా నిత్యంకిడ్నీ వ్యాధిగ్రస్తులతో అట్టుడుకిపోతోంది. అటు ఇచ్ఛాపురంనుండి ఇటు టెక్కలి మండలం వరకు ఉద్దానం గ్రామాలలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. గత 25సంవత్సరాలలో దాదాపు 35వేల మరణాలు సంభవించాయని సర్వేలు చెబుతున్నాయి. ప్రభుత్వం స్పందించి కవిటి, సొంపేట, హరిపురం, పలాస, టెక్కలి, పాలకొండలలో డయాలసిస్‌కేంద్రాలు నెలకొల్పి అక్కడ పూర్తిస్థాయిలో వైద్యులను నియమించాలి. ఈ వ్యాధిబారినపడకుండా తగుచర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.సాయిరుత్విక్, శ్రీకాకుళం

### సజ్జల వ్యాఖ్యలు సరికాదు!

శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గాల్లో పరాజయంతో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు అభ్యంతకరంగా ఉన్నాయి. ఓటమి జీర్ణించుకోలేక, హుందాతనం లోపించి ప్రతిపక్ష నేత చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారంటూ మాట్లాడడం ఎన్నికల విధి నిర్వహణలో ఉన్న అధికారులకు బురద పూయడమే. దొంగ ఓటర్ల నమోదు నుంచి ఓటింగ్, లెక్కింపు ప్రక్రియలో జోక్యం చేసుకోవడం, గెలుపొందిన అభ్యర్థికి డిక్లరేషన్ ఇవ్వకుండా అడ్డుపడిన వైనం ఆయనవ్యాఖ్యలతో ధృవపడింది. అధికారంలో ఉన్నామా అన్న అనుమానం కలుగుతుందనడమే వారిదుర్బుద్ధికి అధికార దుర్వినియోగానికి సజీవసాక్ష్యం. ఈపోకడలకు తెరదించకపోతే అధికారంలో ఉన్నవారు తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### విద్యార్థులకు రాగిజావ

ఎపిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా విద్యార్థులకురాగిజావ అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ వారి సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లోని అందురు విద్యార్థులకు వారానికి మూడు రోజులు మంగళ, గురు, శనివారాలలో ఉదయం వేళ 10గ్రాములచొప్పున రాగిపిండి, బెల్లంతో తయారు చేసిన 150 మిల్లీలీటర్ల రాగిజావఅందించనున్నారు. విద్యార్థుల హాజరు శాతం కూడా మెరుగవుతుంది.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మాటల్లోనే గ్రామాల అభివృద్ధి!

**ప్రజలు వ్యక్తిగత ఆదాయం పెంపుకోసం చూస్తూ సామాజిక ఆస్తుల వృద్ధి నాణ్యతపై పెద్దగా చైతన్యం ప్రదర్శించడం లేదు. బడ్జెట్లో సింహభాగం సంక్షేమానికి వెళుతుండడం వల్ల ప్రభుత్వాలు కూడా సామాజిక అభివృద్ధిపై చాలీచాలని నిధులు వెచ్చిస్తున్నాయి. ఈ అసమగ్రాభివృద్ధి దీర్ఘకాలంలో ప్రజల జీవన నాణ్యతపై ప్రభావం చూపుతుంది. సుస్థిర, సమగ్ర అభివృద్ధి కోసం వచ్చే సంవత్సరాలలో పాలకులు అభివృద్ధి పట్ల తమ దృష్టి కోణాన్ని మార్చు కోవాలి. సంక్షేమం పేరుతో అభివృద్ధికి ఆటంకంకలగకుండా చూడాలి. 5జి యుగంలో కూడా ఇంకా పక్కా రోడ్లు, మురుగు నీటి సదుపాయాలు లేవు అంటే ఇది సమగ్ర అభివృద్ధికాదేమో.**



తండా ప్రభాకర్ గౌడ్

తెలంగాణ ఏర్పాటుకు ముందు ఆ తర్వాత కూడా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో జరుగుతున్న సామాజిక అభివృద్ధిలో సరైన దృష్టి కోణం లోపిస్తున్నది. నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో అభివృద్ధి, పరిశోధన పరుగులు పెడుతోంది. కొత్త ఆవిష్కరణలు నవ్యత, నాణ్యతా ప్రమాణాలు మనదేశంలో కూడా అమల్లోకి వస్తున్నాయి. కమ్యూనికేషన్ల రంగంలో వేగంగా డేటాను సరఫరా చేసే 5జి లేదా ఐదోతరం టెక్నాలజీ 2019లో ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో అమలులోకి రాక 2022 అక్టోబర్ 1న మన దేశంలో ప్రారంభించారు. వాహన కాలుష్యాన్ని తగ్గించే బిఎస్6 ప్రమాణాలను, విద్యుత్, ఇంధన పొదుపు కోసం బిఇఇఫైవ్‌స్టార్ రేటింగ్స్, బ్యాంకుల మూలధన ఆస్తుల నాణ్యత పెంపుకోసం బెసిల్-3 ప్రమాణాలు, బంగారు ఆభరణాల నాణ్యత కోసం బిఐఎస్‌హాల్ మార్కులు, పారిశ్రామిక ఉత్పత్తులకు ఐఎస్ఐ ప్రమాణాలు, వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యతకు అగ్‌మార్క్ వంటినాణ్యతా ప్రమాణాలను ప్రభుత్వాలు ప్రవేశపెట్టి నిర్దిష్టకాలవ్యవధిలో అమలు పరుస్తున్నారు. అదేవిధంగా గృహ వినియోగదారులు వారు నిర్మించుకునే గృహాలను ఆధునిక నాణ్యతా ప్రమాణాల ప్రకారం సకల హంగులతో టెక్నాలజీతో నిర్మించుకుంటున్నారు. గృహాలతోపాటు వినియోగించే అన్నిరకాల వస్తు సేవలలో నాణ్యత, నవ్యతకు పెద్దపీట వేస్తున్నారు. సామాజిక, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఎటువంటి నాణ్యతా ప్రమాణాలను అమలు చేయడం లేదు. రోడ్లు, గ్రామీణ అంతర్గత రహదారులు, మురుగునీటి పారుదల వ్యర్థాల నిర్వహణ, మంచినీటి సరఫరా, ప్రభుత్వ కార్యాలయాల పాఠశాలల ఆధునీకీకరణ వంటి అంశాలలో ప్రపంచ వ్యాప్తంగా అనుసరిస్తున్న అభివృద్ధి ప్రమాణాలను స్వీకరించి వెనువెంటనే అమలు చేసే ప్రయత్నం ఏది చేయడం లేదు. సామాజిక అభివృద్ధిలో ఈ రకమైన ద్వంద్వ ప్రమాణాలు మనకు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒకవైపు ప్రైవేట్ రంగం అభివృద్ధిలో ఎప్పటికప్పుడు నిత్యనూతనంగా ముందుకు వెళుతుండగా ప్రభుత్వం చేసే సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు కాలదోషం పట్టిన పాత తరం ప్రమాణాల ప్రకారం ముందుకు సాగుతూఉన్నాయి. ఇటీవల కాలంలో రోడ్ల నిర్వహణ అభివృద్ధిపట్ల దృష్టి సారించకపోవడం వల్ల ఎక్కడ చూసినా గుంతలు కనిపిస్తున్నాయి. అడుగడుగునా గుంతల వల్ల వాహనాల వేగం తగ్గడం, అధిక ఇంధన వినియోగం, కాలుష్యం, వాహనాల ఫిట్నెస్ దెబ్బతినడం, ప్రయాణికులకు వెన్నెముక, ఎముకల సమస్యలు, ఆర్టీసీ బస్సులకు రిపేర్స్ వ్యయం పెరగడం, రోడ్డు ప్రమాదాలలో మరణాలు వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. రోడ్ల రిపేరు కొత్త రోడ్ల నిర్మాణం నిరంతరం జరగాల్సిన ప్రక్రియ. కానీ నెలలు, సంవత్సరాల పాటు నిర్లక్ష్యం వహించి ఆ తరువాత చేసినా జరగాల్సిన నష్టం అప్పటికే జరిగిపోతోంది. ఇక గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో అంతర్గత




రోడ్ల నిర్మాణం ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురవుతుంది. ప్రతి ఇంటి ముందు రోడ్డు మన హక్కు, ఇంటి నిర్మాణ రుసుము చెల్లించి అన్నిరకాల పన్నులు చెల్లిస్తున్నప్పటికీ ఐదు నుండి పది సంవత్సరాల వరకు కూడా ఆ ఇంటి ముందుకు సిమెంటు రోడ్లు పడటం లేదు. నేటికీ కూడా వేల కిలోమీటర్ల మట్టిరోడ్లు ప్రజలకు వానాకాలంలో నరకం చూపిస్తున్నాయి. ప్రభుత్వం నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లలో మంచి కాంట్రాక్టర్లు నిర్మించే రోడ్లు నాణ్యతతో ఉంటున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు చేతివాటం ప్రదర్శిస్తున్న సందర్భంలో ఎలాంటినాణ్యతా ప్రమాణాలు పాటించడంలేదు. సిమెంట్ రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు నవీకరించడం లేదు. కొన్ని చోట్ల కనీసం కంకరతో నింపి చదును చేసి పేపర్ కూడా వేయకుండా నేరుగా సిమెంట్ రోడ్లు వేస్తున్నారు. ఒకటి, రెండు సంవత్సరాలలోనే ఈ రోడ్లు కుంగి గుంతలు పడుతున్నాయి. అందువల్ల ప్రభుత్వం ఒక సమగ్ర సర్వే చేసి రాష్ట్రంలోని గ్రామాలు పట్టణ నగర ప్రాంతాలలో వందశాతం సిసి రోడ్లు నిర్మించడానికి ఎన్నివేల కిలోమీటర్ల రోడ్లు వేయాలి. దీనికి మంచి నాణ్యతా ప్రమాణాల ప్రకారం సిసి రోడ్లు వేయడానికి ఎంత ఖర్చు అవుతుందో అంచనా వేసి వచ్చే బడ్జెట్లో నిధులు కేటాయించాలి. ప్రతి సంవత్సరం సిసిరోడ్ల నిర్మాణం కోసం కొత్త నాణ్యతా ప్రమాణాలను విడుదల చేసిఅన్నిచోట్ల దీన్ని పాటించడం తప్పనిసరి చేయాలి. క్రమంగా సిసిరోడ్ల స్థానంలో తారురోడ్లు వేసేలా ప్రణాళిక రూపొందించి అమలు చేయాలి. అక్కడక్కడ సిమెంటు రోడ్లు వేస్తున్నప్పటికీ పారిశుద్ధ్య కాలువల నిర్మాణం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. ప్రధాన వీధులలో కూడా డ్రైనేజీ కాలువలు కానరావడం లేదు. అన్ని గ్రామాలు, పట్టణాలలో మురుగునీటిపారుదల కాలువల నిర్మాణానికి ఇప్పుడున్న వేగానికి 20 నుంచి 30 సంవత్సరాలు పడుతుంది. నిర్మించిన కాలువలు కూడా పూడిక తీసేవారు లేక దుర్గంధంతో నిండిపోయి ఉంటున్నాయి. ఆ గ్రామం పట్టణ మురుగునీరు ఎటు వెళ్లాలో నిర్ణయించే ప్రణాళికలు లేవు. కాలువల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదు. భూగర్భ మురుగునీటిపారుదలను గ్రామాలలో కూడా ప్రవేశపెట్టి నూరుశాతం గ్రామాలలో డ్రైనేజీ కాలువల నిర్మాణానికి నిధులు కేటాయించాలి. ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా గ్రామమండల జిల్లాస్థాయిలోని కార్యాలయాలు ఆధునికతకు ఆమడదూరంలో ఉంటున్నాయి. ఒకవైపు కార్పొరేట్ కంపెనీలు కార్యాలయాలు ఆధునికరీతిలో నిర్మిస్తూఉండగాప్రభుత్వ కార్యాలయాలు పాతభవనాలు, చెక్కబల్లాలు, కుర్చీలు, పెచ్చులు, ఊడుతున్న స్లాపులు, వాష్‌రూమ్ల కొరత, తదితర అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రామీణ రోడ్లు డ్రైనేజీ కాలువల నిర్మాణంలో నగర ప్రాంతాలతో పోలిస్తే అభివృద్ధి అంతరం వివక్షత స్పష్టంగా కనిపిస్తుంది. గ్రామీణ పట్టణ ప్రాంతాల మధ్య ఉండే ఈ అభివృద్ధి వివక్షత గ్రామీణులలో నిరాశ నిస్పృహాలకు కారణమై వలసలు పెరుగుతుండడం వల్ల నగరాలపై ఒత్తిడి పెరుగుతున్నది. అందువల్ల ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రజలు వ్యక్తిగత ఆదాయం పెంపుకోసం చూస్తూ సామాజిక ఆస్తుల వృద్ధి నాణ్యతపై పెద్దగా చైతన్యం ప్రదర్శించడం లేదు. బడ్జెట్లో సింహభాగం సంక్షేమానికి వెళుతుండడం వల్ల ప్రభుత్వాలు కూడా సామాజిక అభివృద్ధిపై చాలీచాలని నిధులు వెచ్చిస్తున్నాయి. ఈ అసమగ్రాభివృద్ధి దీర్ఘకాలంలో ప్రజల జీవన నాణ్యతపై ప్రభావం చూపుతుంది. సుస్థిర, సమగ్ర అభివృద్ధి కోసం వచ్చే సంవత్సరాలలో పాలకులు అభివృద్ధి పట్ల తమ దృష్టి కోణాన్ని మార్చుకోవాలి. సంక్షేమం పేరుతో అభివృద్ధికి ఆటంకంకలగకుండా చూడాలి. 5జి యుగంలో కూడా ఇంకా పక్కా రోడ్లు, మురుగు నీటి సదుపాయాలు లేవు అంటే ఇది సమగ్ర అభివృద్ధికాదేమో. ●

# నీటి వృధాను అరికట్టే మార్గాలేవి?

సి.ప్రతాప్

రాయలసీమ రాళ్ల సీమగా మారిందని, గుక్కెడు నీటి కోసం తపిస్తుంటారని, ఉపాధి లేక గ్రామాలకు గ్రామాలు వలసపోతున్నాయని గత ఇరవై సంవత్సరాలుగా కథనాలు వస్తున్నా దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడం విషాదం. తత్ఫలితంగా రాయలసీమలో అభివృద్ధి అనేది నేతిబీర కాయ చందంగా మారింది. రాయలసీమలో సాగుకే కాకుండా తాగడానికి కూడా మంచినీళ్లు దొరకని గ్రామాలు వేల సంఖ్యలో ఉన్నాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతోంది. ప్రతియేటా కృష్ణా, గోదావరి నదుల నుంచి వేలాది టిఎంసిల నీరువృధాగా సముద్రం పాలవుతోంది. కరవు ప్రాంతమైన రాయలసీమ సాగు, తాగునీటి ప్రాజెక్టులు ప్రారంభించి దశాబ్దాలు గడిచిపోతున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ప్రాజెక్టుల పూర్తికి ఒక్క అడుగు కూడా ముందుకుసాగని అధ్వాన్న పరిస్థితి నెలకొంది. నిత్యం కరవు కాటకాలతో అల్లాడే రాయలసీమ జిల్లాల్లోని అనంతపురం, కర్నూలు జిల్లాల పశ్చిమ ప్రాంతాల్లోని పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉంది. అందుకే రాష్ట్రంలో జరిగే రైతుల ఆత్మహత్యలలో అనంతపురం కర్నూలు జిల్లాలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలుస్తాయి. గత వర్షాకాలంలో కృష్ణా నది వరద నీటితోపాటు పెన్నావరద నీరు కూడా (మూడేళ్ల కాలంలో 965 టియంసిలు) సముద్రంపాలు అవుతోందన్న సత్యం కలిచివేస్తోంది. వాతావరణ పరిస్థితులు అంతగా అనుకూలించని నేటి కాలంలో వర్షపు నీటిని వృధా కానివ్వకుండా ఒడిసిపట్టుకొని డ్యాముల ద్వారా నిల్వ చేసుకోవడం అత్యున్నత విధానమని మన శాస్త్రవేత్తలు పదేపదే చెబుతున్నా ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యవైఖరితో ప్రవర్తించడమే విషాదం. వేలాది టియంసిల నీరు సముద్రంపాలు కాకుండా వాటిని ఒడిసిపట్టి నిల్వ చేసుకొనే మినీ జలాశయాలు విరివిగా నిర్మించాలని మూడుదశాబ్దాల క్రితమే మన శాస్త్రవేత్తలు ప్రభుత్వానికి సలహా ఇచ్చారు. అయితే ఇవి ఇప్పటివరకు కార్యాచరణకు నోచుకోలేదు. సకాలంలో చర్యలు తీసుకొని వుంటే రెండేళ్ల కొకసారైనా క్షామపీడిత ప్రాంత ప్రజలు కొద్దిపాటి పంటలు పండించుకొనే అవకాశం లభించేది. ఎప్పుడో కాంగ్రెస్




హయాంలో పెన్నా నదిపై నిర్మించిన మధ్యతరహా జలాశయాలు తప్ప తదుపరి వచ్చిన ప్రభుత్వాలు పెన్నా బేసిన్‌లో కొత్తగాఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించలేదు. ఎగువ మహారాష్ట్ర, కర్ణాటకలో పడే భారీవర్షాలతో తరచూ పెన్నానదిలో వచ్చే వరద నీరు పూర్తిగా నిల్వచేసుకొనే వనరులు నేటికీ లేవు. కర్ణాటక నుండిఅనంతపురం జిల్లాలో ప్రవేశించే పెన్నానది ఆఖరుగా నెల్లూరు జిల్లాలో సముద్రంలో కలుస్తుంది. గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వ గణాంకాలప్రకారం ఈ సంవత్సరం నెల్లూరుజిల్లాలోని సోమశిల జలాశయం నుండి 200 వందల టియంసిలు నీరు సముద్రం పాలైనది. ఈనీరు సముద్రం పాలవకుండా మినిడ్యామ్, రిజర్వాయర్ నిర్మించి ఉంటే ఈ నీటిని నిల్వ చేసుకొని సంవత్సరం పొడవునా ఉపయుక్తంగా ఉండేది. అంతేకాకుండా పెన్నా నదిపై దశాబ్దాల క్రితంనిర్మించిన మూడు నాలుగు జలాశయాలు శిధిలావస్థకు చేరుకున్నా వాటిని ఇప్పటివరకు పటిష్ట పరిచే చర్యలు చేపట్టలేదు. ఈ జలాశయాలకింద మెయిన్ కాలువలు డిస్ట్రిబ్యూటరీలు పరమ అధ్వాన్నంగాఉన్నాయి. రిజర్వాయర్‌లలో కొద్దిపాటి నీళ్లు ఉన్నా పొలాలకు పారుదల సదుపాయంలేదు. వేదవతిపై నిర్మించబడిఉన్న బైరవాణితిప్ప జలాశయంలో రెండు టిఎంసిల నీళ్లు ఉన్నా కాలువలు సరిగాలేవని ఇటీవల రైతులు పెద్దఎత్తున ఆందోళన చేశారు. నికరజలాల సంగతి అటుంచితే కనీసం వరద జలాలనైనా నిల్వ చేసే జలాశయాలు సీమలో లేవు. శ్రీశైలం జలాశయం నుండి వందలాది టియంసిలు నీరు సాగర్ తదుపరి కృష్ణబ్యారేజీ చేరితుదకు సముద్రంలో కలిసిపోతున్నాయి. అప్పర్ భద్ర ప్రాజెక్టుతో రాయలసీమకు ముప్పుఉందన్నారు. కర్ణాటకలో నిర్మించ నున్న అప్పర్ భద్ర ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో రూ. 5,300 కోట్లు కేటాయించడం రాయలసీమ నీటివనరులకు తీవ్ర ముప్పు తెచ్చిపెడుతోంది. కర్ణాటకలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు రెండు రాష్ట్రాల్లోని కరవు ప్రాంతాలమధ్య వైషమ్యాలు సృష్టించడానికి కేంద్రం సిద్ధమవడం బాధాకరం. నిత్యంకరవుకు గురవుతున్న రాయలసీమ ప్రజలకుకొంతమేరకైనా సాగు, తాగునీరు అందించే తుంగభద్ర ప్రాజెక్టుపైన నిర్మించే అప్పర్ భద్రతో రాయలసీమ ఎడారిగా మారే ప్రమాదం ఇప్పుడు పొంచిఉంది. వరదరోజుల్లో నీటిని నిల్వచేయడానికి అనుగుణంగా రిజర్వాయర్ల సామర్థ్యం పెంచడంతోపాటు కొత్త రిజర్వాయర్లు మరికొన్ని నిర్మించడానికి రూపకల్పన చేయాల్సిఉంది. అప్పుడే హంద్రీనీవా సాగు, తాగునీటి ప్రాజెక్టునిర్మాణం కరవు పీడిత రాయలసీమ ప్రయోజనాలను సఫలీకృతం చేయగలదు. ●

# క్షయపట్ల అవగాహన అవసరం

రామకిష్టయ్య సంగనభట్ల

ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 24న నిర్వహిస్తారు. భయంకరమైన అంటువ్యాధైన టిబి(క్షయ) దేశంలో ప్రతి సెకనుకు ఒక్కరిని సోకుతున్నదని, ప్రతిరోజు వెయ్యి మంది క్షయ వ్యాధితో మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962 నుండి క్షయవ్యాధి నివారణకు ప్రత్యేకమైన చర్యలను తీసుకోవడం ప్రారంభించింది. 1882 మార్చి 24న డా.రాబర్ట్‌కోచ్ అనే శాస్త్రవేత్త క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను మొదటిసారిగా కొనుగొన్నాడు. 1982లో అంతర్జాతీయ క్షయ, ఊపిరితిత్తుల వ్యాధుల వ్యతిరేక యూనియన్, రాబర్ట్‌కోచ్ క్షయవ్యాధికారక సూక్ష్మక్రిములను కనుగొని 120 సంవత్సరాలు కావస్తున్నాయి. ఐరోపాలో క్షయ బ్యాక్టీరియా ఏడువేల ఏళ్లక్రితమే మనుగడ సాగించినట్లు, అత్యంత ప్రాచీన క్షయ కేసులు ఏడువేలఏళ్ల క్రితమే ఉన్నట్లు స్టెగెడ్ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు మురియెల్ మాసన్ పరిశోధనలో వెల్లడైంది. హైపర్ ట్రోఫిక్ పల్మనరీఅస్టియోపతి (హెచ్‌పీవో) అనే వ్యాధికి వేల సంవత్సరాల క్రితం క్షయ కారణమనీ, పురావస్తురికార్డుల్లో నమోదైన వివరాల ప్రకారం గుర్తించారు. ఈ అధ్యయనంలో భాగంగా పరిశోధకులు దక్షిణహంగరీలో ఏడువేల సంవత్సరాల క్రితంనాటి ప్రదేశంలో 71 మానవ అస్తిపంజరాలను పరీక్షించారు. వీటి ఆధారంగా ఇన్ఫెక్షన్లు, జీవక్రియ సంబంధ వ్యాధులకు సంబంధించి పలు కేసులను గుర్తించారు. కొన్ని అస్తిపంజరాల్లో హెచ్‌పివోకు సంబంధించిన సంకేతాలు కూడా గుర్తించడంతో క్షయ అప్పట్లోనే ఉన్నట్లు భావిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రపంచంలో మూడొంతుల మంది క్షయ వ్యాధిగ్రస్తులు భారతదేశంలోనే ఉన్నారు. టిబి కారణంగా ఇండియాలో యేటా 4,80,000 మరణాలు సంభవిస్తున్నాయి. భారత ప్రభుత్వగణాంకాల ప్రకారం క్షయ కారణంగా దేశంలో రోజుకీ 1,300 మంది చనిపోతున్నారు. గత 50 ఏళ్లుగా టిబిని నివారించేందుకు ఇండియా పోరాటం చేస్తున్నప్పటికీ అది అంతం కావడం లేదు. అందుకే ఇప్పటికీ దీన్ని 'సైలెంట్ కిల్లర్' అని పిలుస్తున్నారు. క్షయ అనగానే దగ్గు గుర్తుకురావడం సహజం. తద్వారా కేవలం ఊపిరితిత్తులకు మాత్రమే క్షయ వ్యాధి కలుగుతుందని అనేక మంది భావిస్తుంటారు. కానీ క్షయవ్యాధి అనేది శరీరంలో ఏ భాగానికైనా రావొచ్చు. చర్మం, గర్భాశయం మొదలైనవి. అదే విధంగా మెదడుకు కూడా క్షయవ్యాధి సోకుతుంది. తద్వారా మెదడులోని రక్తనాళాలు వాపునకు గురవడం జరుగుతుంది. దీనిని మేనింజైటిస్ క్షయవ్యాధిగా కూడా పిలుస్తారు. క్షయరోగాన్ని ఒకప్పుడు ప్రాణాంతకమైన వ్యాధిగా పరిగణించేవారు. కానీక్రమేపీ దాన్ని నిరోధించడం, నివారించడం మొదలైంది. మైకో బాక్టీరియా క్షయ అనే బ్యాక్టీరియా వల్ల క్షయవ్యాధి వస్తుంది. ఇది సాధారణంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. అయితే ఇది శరీరంలోని ఏదైనా అవయవానికి కలిగి ఉంటుంది. క్షయ అనేది నయం చేయగల, నివారించగల వ్యాధి. ఊపిరితిత్తుల టిబి, దగ్గు, తుమ్ము




లేదా బిందువుల ద్వారా ఉమ్మివేసినప్పుడు ఇది వ్యక్తి నుండిమరో వ్యక్తికి గాలి ద్వారా వ్యాపిస్తుంది. టిబి ఉన్న వ్యక్తి దగ్గు, నిరీక్షణ, హిమోప్టిసిస్, జ్వరం, రాత్రిచెమటలు, ఆకలి లేకపోవడం లేదా రెండు వారాల కన్నా ఎక్కువ బరువు తగ్గడం వంటి లక్షణాలను కలిగి ఉంటుంది. క్షయవ్యాధి నిర్ధారణ, చికిత్స పూర్తిగా ఉచితం. జాతీయ టిబి ఎలిమినేషన్ ప్రోగ్రామర్ చేత సమన్వయం చేయబడుతుంది. మెదడు క్షయవ్యాధి కారకాలు ప్రధానంగా ఎక్కువ మద్యం సేవించడం, ఎయిడ్స్, రోగ నిరోధకశక్తి తక్కువగా ఉండడం, డయాబిటిస్ మెల్లిటస్ తదితరాలు కారకాలుగా ఉంటాయి. సాధారణంగా ఎక్స్‌రే, గళ్ల పరీక్షలతో 60శాతం నుంచి 70 శాతం కేసుల్లో టిబి అని నిర్ధారించవచ్చు. వీటితో నిర్ధారణ కాకపోతే అప్పుడు సెరోలజీ, పీసీఆర్, మాంలో వంటి పరీక్షలు చేయించాల్సి ఉంటుంది. ఇవేగాక అవసరాన్ని బట్టి సిటిస్కాన్, టోన్స్కాన్, బయాప్సీ వంటి పరీక్షలు చేయించాలి. మొదట క్షయ వ్యాధిని తగ్గించుకునే చికిత్సలో ప్రధాన భాగం ఆహార ప్రణాళికలలో మార్పులు చేయడమే. శరీరంలో రోగ నిరోధక శక్తితత్వాలు పెరిగే కొలదీ, రోగాన్ని ఎదుర్కొనే శక్తిని శరీరం పొందగలదు. కావున ఈ వ్యాధికి గురైన వారు తమ ఆహార ప్రణాళికలో తాజా పండ్లు, కాయగూరలు, ఆరోగ్యకర ప్రోటీన్ నిల్వలు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు డైటీషియన్ సలహా మేరకు తీసుకొనవలసి ఉంటుంది. తద్వారా త్వరగా కోలుకునే అవకాశం ఉన్నది. మెనింజెటిస్ క్షయవ్యాధి సమస్యలు అత్యంత జఠిలంగా ఉంటాయి. కొన్ని సందర్భాలలో ప్రాణాంతకం కూడా కావొచ్చు. చికిత్స సమయంలో ముఖ్యంగా పండ్లనే ఎక్కువ తీసుకోవలసి ఉంటుంది. చికిత్స పూర్తయిన తర్వాత డాక్టర్ సలహా మేరకు పాలను కూడా తీసుకొనవచ్చు. పాలలో అత్యధిక మోతాదులో కాల్షియం నిల్వలు ఉంటాయి. కావున మెదడు క్షయవ్యాధికి గురైన వారికి మంచి ఆహారంగా సూచించబడుతుంది. క్షయవ్యాధి ఉన్న రోగి దగ్గినప్పుడు క్షయక్రిములు గాలి ద్వారా వ్యాపిస్తాయి. క్షయవ్యాధిగ్రస్తుడు దగ్గినప్పుడు అతని ఊపిరితిత్తుల నుండి వచ్చే కఫం ద్వారా ఈ బ్యాక్టీరియా గాలిలో చేరి దగ్గరలో ఉన్న ఆరోగ్యవంతమైన మనిషి పీల్చే గాలితోపాటు అతని ఊపిరితిత్తుల్లోనికి ప్రవేశించి జబ్బుకు పునాది వేస్తుంది. కనుక వ్యక్తిగత శుభ్రత, పరిసరాల శుభ్రత, ఇళ్లలో గాలి, వెలుతురు మొదలైనవి బాగా ఉండేలా చూసుకోవాలి. దగ్గినప్పుడు తుమ్మినప్పుడు చేతిరుమాలు అడ్డంగా పెట్టుకోవాలి. ఎక్కడపడితే అక్కడ ఉమ్మేయకూడదు. ఉమ్మివేయడానికి మూత ఉన్న కప్పు ఉపయోగించాలి. మంచి పోషకాహారం తీసుకొని వ్యాధి నిరోధక శక్తిని పెంపొందింప చేసుకోవాలి. 2025 నాటికి టిబిని అరికట్టడం లక్ష్యంగా చికిత్స మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. దీర్ఘకాలిక సీక్వెల్ ప్రారంభ రోగ నిర్ధారణ, చికిత్స ద్వారా నివారించవచ్చు. క్షయవ్యాధి చికిత్స, వైద్యసేవలు, ప్రాథమిక ఆరోగ్య కార్యక్రమాలలో భాగంగా ఆరోగ్య కేంద్రాలలోనే అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం రివైజ్డ్ టి.బి కంట్రోలు ప్రోగ్రామ్‌నుప్రభుత్వం అమలు పరుస్తోంది. క్రమం తప్పకుండా పూర్తి మోతాదులో మందులు వేసుకున్నట్లయితే క్షయవ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చు. క్షయరోగి క్రమం తప్పకుండా ఆపకుండా కనీసం ఆరునెలలపాటు మందులు వేసుకొనవలసి ఉంటుంది. కొంత మంది రోగులకు ఒక సంవత్సరం పాటు మందులు ఇవ్వవలసి ఉంటుంది. వైద్యులను సంప్రదించిన తరువాతనే వారి సలహా మేరకు మాత్రమే మందులు వేసుకొనడం ఆపివేయాలి. ●

విశాఖ మేయర్ గొలగానిని మర్యాదపూర్వకంగా కలిసిన

## కటక్ మేయర్ సుభాష్ చంద్ర సింగ్



7లో



విజయనగరం జిల్లా ఎమ్మెల్యే కుమారుని వివాహానికి హాజరైన ఎంపి విజయసాయిరెడ్డి, టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి (ప్రభాతవార్త, విశాఖపట్నం)



## కృత్రిమ మేధకు మానవ జీవితాలను మెరుగుపరిచే శక్తి ఉందంటున్న నిపుణులు



**ఎంపి విజయసాయిరెడ్డి**

విశాఖపట్నం, మార్చి 23, ప్రభాతవార్త

కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైతోంది. అనేక రకాల యంత్రాలు మనుషులు చేసే పనులు పూర్తిగానో లేదా పాక్షికంగానో వందలాది ఏళ్లుగా చేస్తున్నాయి. ఇప్పటి వరకూ మానవుల మేధస్సుతో మాత్రమే సాధ్యమవుతాయనుకున్న కార్యాలను ఇక ముందు కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ఆధారిత యంత్రాలు చేస్తాయని వార్తలు వస్తున్నాయి. క్రమంగా రూపుదిద్దుకుంటున్న ఈ పరిణామాన్నే కృత్రిమ మేధస్సు (ఏఐ) అని పిలుస్తున్నారు. డ్రైవర్ లేకుండా నడిచే కార్లు, మనుషుల ప్రసంగాలను యంత్రాలు అర్ధంచేసుకోవడం, పూర్తిగా బుద్ధిబలంతో ఆడే చదరంగం వంటి ఆట్లో ఏఐ వినియోగం కంప్యూటర్ (యంత్రం) సాయంతో జరిగే అనువాదం ఇవన్నీ నేడు కృత్రిమ మేధస్సు కింద పరిగణిస్తున్నారు. ఇక ఈఏఐ వినియోగం అన్ని రంగాల్లో పెరిగితే శిక్షణ పొందిన చదువుకున్న మనుషులకు ఉపాధి లేకుండా పోతుందని యా ంత్రాలే ఉద్యోగాలు చేస్తాయేమోనని కొందరు భయపడుతున్నారు. ఇలాంటి మిగతా7లో

# టిడిపి పడిలేచిన కెరటం...

**ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం, మార్చి 23, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడిపి పడిలేచిన కెరటం... దేవుడు చక్కగా స్క్రిప్ట్ ఇచ్చాడు. 23 సంఖ్య తమకు మిగతా7లో







## కానుకలతో ప్రలోభ పెట్టని వ్యక్తిని ఎమ్మెల్సీచేసి వైఎస్సార్సీపికి బుద్ధిచెప్పారు

**-ఎమ్మెల్సీ అనురాధకు అభినందనలు**

**-2024 ఎన్నికల్లో వైఎస్సార్సీపికి ప్రతిపక్షనాయకుడి హోదా రాదని జోష్యం**

**: మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు**



జగదాంబ, మార్చి 23, ప్రభాతవార్త

పట్టభద్రుల ఓటర్లు అధికార వైఎస్సార్సీపి ప్రభుత్వంపై తమ అసహ్యకరమైన,ద్వేషాన్ని ప్రదర్శించారు. దాని అవినీతి పద్ధతులు, వైఎస్సార్సిపి ప్రభుత్వం యొక్క అత్యున్నత ప్రవర్తన, ఎపి రాష్ట్ర ప్రభుత్వ అప్రజాస్వామిక పద్ధతుల కారణంగా వైఎస్సార్సీపి ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పదివేల మంది పట్టభద్రుల ఓటర్లకు వెండినాణాలు, రెండు వేల నుండి వెయ్యి రూపాయల వరకు నగదు పంపిణీ చేసినా, కానుకలతో ప్రలోభపెట్టని వ్యక్తికి ఓటు వేసి ఎమ్మెల్సీని చేశారని బిజెపి మాజీ ఎమ్మెల్యే అండ్ ఫ్లోర్ లీడర్, ఎపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిగతా 7లో

## తన రాజీనామా ఆమోదం పొందలేదు

**: టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం, మార్చి 23, ప్రభాతవార్త

తన రాజీనామా ఆమోదం పొందలేదని టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. రాజీనామాపై జరుగుతున్న ప్రచారం ప్రచారం మాత్రమేనని చెప్పారు. గురువారం ఎమ్మెల్యే కోటాలోని ఏడు ఎమ్మెల్యే కోటాలోని ఏడు ఎమ్మెల్సీ స్థానాలకు ఓటు వేయడానికి శాసనసభకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు తన రాజీనామా ఆమోదమంటూ రాత్రి నుంచి దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రెండేళ్ల క్రితం రాజీనామా చేసి స్పీకర్ నూ వ్యక్తిగతంగా రెండుసార్లు కలిశానని తెలిపారు. అప్పటినుంచి ఆమోదించని రాజీనామా గంటలో ఓటింగ్ అనగా ఆమోదిస్తారా? అని ప్రశ్నించారు. టీడీపీ అభ్యర్ధి పంచుమర్తి అనురాధ గెలవబోతున్నారని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఒక్కో ఎమ్మెల్సీ గెలుపొందడానికి 22మంది సభ్యుల ఓట్లు అవసరం మొత్తం 175అసెంబ్లీ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ కి 151, టీడీపీకి 23, జనసేనుకు ఒకరు ఉన్నారు. అయితే కొన్నాళ్లుగా నలుగురు సభ్యులు టీడీపీకి దూరంగా ఉంటున్నారు. దీంతో టీడీపీ బలం 19మంది సభ్యులుగా మిగతా7లో

## వైసీపీ అభ్యర్థి కోలా గురువులు ఓటమి

విశాఖపట్నం, మార్చి 23, ప్రభాతవార్త

ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా వైఎస్సార్సీపీ తరుపున వైసీపీ అభ్యర్థిగా కోలా గురువులు ను వైసీపీ బరిలో దింపింది. కాని కోలా గురువులు ఓటమి పాలయ్యారు. 175మంది ఎమ్మెల్యేలకు ఏడుగురుని ఎన్నుకోవల్సి వుంది కానీ ఎనిమిది మంది పోటీలో వుండటంతో పోటీ అనివార్యం అయ్యింది. ఈపోటీలో 22మంది ఓట్లు వచ్చిన అభ్యర్థులు విజయం సాధిస్తారు కానీ ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేసిన మంచుమర్తి అనురాధ 23ఓట్లు సాధించారు. మిగతా అందరికి జయమంగళం కు 21ఓట్లు వచ్చాయి. దీనితో రెండో ప్రాధాన్యత ఓటు కింద జయమంగళం విజయం సాధించినట్లు ప్రకటించారు. అదే తక్కువ ఓట్లు రావడం తో కోలా గురువులు ఓటమి పాలయ్యారు.



వైసీపీ నుంచి ఆరుగురు గెలుపు ఒకరు ఓటమి

1. మర్రి రాజశేఖర్(వైఎస్ఆర్‌సీపీ) ఓట్లు 22
2. పోతుల సునీత (వైఎస్ఆర్‌సీపీ) ఓట్లు 22
3. కోలా గురువులు (వైఎస్ఆర్‌సీపీ) ఓట్లు 21
4. ఏసు రత్నం (వైఎస్ఆర్‌సీపీ) ఓట్లు 22
5. సూర్యనారాయణ రాజు (వైఎస్ఆర్‌సీపీ)ఓట్లు 22
6. జయమంగళ వెంకటరమణ (వైఎస్ఆర్‌సీపీ) 21
7. బొమ్మి ఇజ్రాయిల్ (వైఎస్ఆర్‌సీపీ) ఓట్లు 22

టీడీపీ నుంచి పంచుమర్తి అనురాధ గెలుపు ఓట్లు 23

## కనిపించిన నెలవంక...



రంజాన్ మాసం ప్రారంభం

- రేపటి నుంచి ఉపవాస దీక్షలు చేపట్టనున్న ముస్లింలు

వార్త 12లో

## పాత భవనం కుప్పకూలి ముగ్గురు మృత్యువాత పడడం దురదృష్టకరం

**-కుటుంబానికి సానుభూతి తెలిపిన నగర మేయర్ గొలగాని**





విశాఖపట్నం, మార్చి 23, ప్రభాతవార్త

పాత భవనం కూలి ముగ్గురు మృత్యువాత పడటం దురదృష్టకరమని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆమె నాలుగవ జోన్ పరిధి రామజోగిపేటలో మూడు అంతస్తుల భవనం కూలిన విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవనం కూలిన సంఘటనలో ముగ్గురు మృత్యువాత పడ్డారని మరో ఐదుగురుకి కేజీహెచ్‌లో చికిత్స మిగతా7లో

## మూడు జిల్లాల బీసీ విభాగం జోనల్ ఇన్చార్జిగా డా.తుళ్ళి



విశాఖపట్నం, మార్చి 23, ప్రభాతవార్త

విశాఖపట్నం, విజయనగరం, జిల్లాల బీసీ విభాగం జోనల్ ఇన్చార్జిగా డాక్టర్ తుళ్ళి చంద్రశేఖర్‌రావు యాదవ్ వైయస్సార్సీపి అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి బడుగు బలహీన వర్గాలకు చెందిన నాకు విశాఖపట్నం అనకాపల్లి విజయనగరం జిల్లాల బీసీ విభాగం జోనల్ ఇన్ఛార్జిగా నియమించినందుకు శిరసు వంచి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అలాగే రీజినల్ కోఆర్డినేటర్ టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డికి జిల్లా అధ్యక్షులకు ఇతరనాయకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. వైయస్ జగన్మోహన్‌రెడ్డి బీసీలు అంటే బ్యాక్వర్డ్ క్యాస్ట్ కాదు బ్యాక్ బోన్ క్యాస్ట్ గా చేస్తానని చేసి నిరూపించిన ఏకైక మొనగాడు నాయకుడు చరిత్రలో ఎవరైనా ఉన్నారంటే అది ఒక వైఎస్ మిగతా7లో

# పాత విధీ..!

విశాఖలో విషాదం చోటు చేసుకొంది. నిద్రలో ఉండగానే ముగ్గురి బతుకులు తెల్లారిపోయాయి.. ఉన్నట్టుండి అర్ధరాత్రి మూడంతస్థుల భవనం పేక మేడలా కూలింది. దీంతో ఒక్కసారిగా వచ్చిన భారీ శబ్దంతో విశాఖలోని రామజోగిపేట ఉలిక్కిపడింది. క్షతగ్రాతుల భీకరమైన ఆర్తనాదాలు, కేకలు.. హఠాన్పరిణామంతో బిల్డింగ్ శిథిలాల కింద చిక్కుకొని అన్నా చెల్లెల్లతో పాటుగా మరోవ్యక్తి మృతి చెందారు.. కాగా కొందరు అప్రమత్తమై ప్రమాదం నుంచి గాయాలతో బయటపడ్డారు. శోభాకృత్ నామ ఉగాది రోజున జరిగిన ఈఘటనతో విశాఖలో విషాదఛాయలు అలముకున్నాయి.

**విశాఖలో విషాదం**

- పేక మేడలా కూలిపోయిన మూడంతస్తుల భవనం
- ముగ్గురు మృతి... ఐదుగురికి తీవ్ర గాయాలు
- రామజోగిపేటలో అర్ధరాత్రి ఘటన - సహాయక చర్యలు చేపట్టిన ఎన్టీఆర్ఎఫ్, ఫైర్, పోలీస్ సిబ్బంది - వర్షాల కారణంగా పురాతన భవనం కుప్పకూలినట్టు ప్రాథమిక నిర్ధారణ - బాధితుల్ని పరామర్శించిన అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు







(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

ఏక్షణం ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు... అప్పటివరకు అంతా బాగానే ఉన్నట్టు ఉన్నా ఒక్కసారిగా అంతా కనుమరగైపోతుంది.. ఎన్నో ఆశలతో జీవితాలను ఊహించుకొంటాము. కానీ విధి మాత్రం అందుకు బిన్నంగా ఆశలను పటాపంచలను చేస్తుంది.. ఎంతో భవిష్యత్ ఉన్న ముగ్గురు నిండు జీవితాల్ని విధి పొట్టనపెట్టుకొంది. సరదాగా ఉగాది పండుగతో పాటుగా పుట్టిన రోజు వేడుకలు చేసుకొన్న గంటలోనే గాఢ నిద్రలో ఉన్న అన్నా చెల్లెళ్లు మూడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనలో మృతి చెందారు.. ఈ ప్రమాదంలో వీరితో పాటుగా మరొకరు మృతి చెందగా ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు.

### అసలేం జరిగింది..

విశాఖలో నగరంలోని కలెక్టరేట్ సమీపంలోని రామజోగి పేటలో మూడంతస్తుల భవనంలో గ్రౌండ్ ఫ్లోర్ బీహార్‌కు చెందిన రాములష్షా అలియాస్‌చోటు(23) విజయవాడకు చెందిన కొమ్మిశెట్టి శివశంకర్(29) నివాసం ఉంటున్నారు. అలాగే మొదటి అంతస్తులో విజయనగరం జిల్లాకు చెందని భార్యభర్తలు సాకేటి రామారావు(39) సాకేటి కళ్యాణి(37) వారి పిల్లలు సాకేటి దుర్గాప్రసాద్, సాకేటి అంజలి నివాసం ఉంటున్నారు. వీరిలో దుర్గాప్రసాద్ ఆచారి కాలేజీలో ఇంటర్మీడియట్ సెకండియర్, అంజలి మిగతా7లో

## గ్రామీణానికి వరం బార్క్ నీటి శుద్ధి పరిజ్ఞానం

**రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు**



విశాఖపట్నం, మార్చి 23, ప్రభాతవార్త

బాబా అణు పరిశోధనా కేంద్రం (బార్క్) అభివృద్ధి చేసిన నీటి శుద్ధి పరిజ్ఞానం సాయంతో అతి తక్కువ ఖర్చుతో గ్రామీణ ప్రాంతాలకు శుద్ధిచేసిన సురక్షితమైన తాగునీటిని అందుబాటులోకి తీసుకువస్తున్నట్టు పీఎంవో శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ వెల్లడించారు. రాజ్యసభలో గురువారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో శుద్ధిచేసిన తాగునీరు అందించే లక్ష్యంతో ఆకృతి ప్రోగ్రాం పేరిట కేంద్ర ప్రభుత్వం అనేకమంది గ్రామీణ పారిశ్రామిక వేత్తలకు ఆల్ట్రా ఫిల్టరేషన్ మెంబ్రెన్ ఆధారిత నీటిశుద్ధి సాంకేతికతను బదలాయించినట్టు తెలిపారు బార్క్ అభివృద్ధి చేసిన నీటి శుద్ధి సాంకేతిక పరిజ్ఞానాన్ని కేంద్ర ప్రభుత్వం ఏఏ రాష్ట్రాల్లో విస్తరించింది? ఏ టెక్నాలజీ ఎంత ధరలో అందుబాటులో ఉన్నాయి? చైకగా తాగు నీటిని శుద్ధి చేసే ఈ టెక్నాలజీని వాణిజ్యపరం చేసే ఆలోచన ఉందా అంటూ విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి రాతపూర్వకంగా బదులిస్తూ ఈ వినూత్న నీటి శుద్ధి పరిజా క్షనం గురించి వివరించారు. బార్క్ రూపొందించి నీటిశుద్ధి సాంకేతిక పరిజ్ఞానం ప్రస్తుతం మహారాష్ట్ర పశ్చిమ బెంగాల్ మిగతా7లో

## ఘోర రోడ్డు ప్రమాదం

- డివైడర్‌ను ఢీకొట్టిన కారు - ఇద్దరు యువకులు దుర్మరణం
- నిద్రమత్తే ప్రమాదానికి కారణం..?
- భీమిలి వల్లందపేట జాతీయ రహదారిపై ఘటన





(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

ప్రతిరోజు ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ ప్రమాదాలు జరగటానికి ప్రధాన కారణం రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవటమే ముఖ్యంగా రాత్రిళ్ళు డ్రైవింగ్ చేసే వారు నిద్రలేమి కారణంగా ప్రమాదాలకు కారకులుగా నిలుస్తున్నారు. కనులు మూసుకొంటున్నా స్టీరింగ్ వదలకుండా ఎక్స్‌లేటర్‌ను పెంచుకొంటూ మృత్యువు మిగతా7లో

### రామలింగేశ్వరస్వామి, సీతారామస్వామి దేవాలయాలను సందర్శించిన డెయిరీ చైర్మన్ ఆనంద్‌కుమార్






7లో

## ఆర్థిక అభివృద్ధి నగర అభివృద్ధి ప్రథమ లక్ష్యం

**బోట్ రేసింగ్, కైట్ ఫెస్టివల్‌లలో గెలుపొందిన వారికి బహుమతులు అందించిన నగర మేయర్**





7లో









# అల్లూరి జిల్లా పాడేరు కలెక్టరేట్ వద్ద ఏపియూడబ్ల్యుజె ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసన కార్యక్రమం

## "సేవ్ జర్నలిజం డే" - జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలంటూ జిల్లా కలెక్టర్‌కు జర్నలిస్టుల వినతి



పాడేరు, మార్చి 23,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఎపియూడబ్ల్యుజె) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు "సేవ్ జర్నలిజండే" ఎపియూడబ్ల్యుజె నేషనల్ కౌన్సిల్ సభ్యులు బి.నాగరాజు ఆధ్వర్యంలో జర్నలిస్టుల నిరసన కార్యక్రమం బుధవారం నిర్వహించారు.జర్నలిస్ట్‌ల నిరసన కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కలెక్టరేట్ వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు జర్నలిస్టుల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని నేషనల్ కౌన్సిల్ సభ్యులు బి,నాగరాజు,ఎపియూడబ్ల్యుజె సభ్యులు అందజేసారు.అనంతరం స్థానిక విలేకరులతో నాగరాజు మాట్లాడుతూ జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని,జర్నలిస్టుల భద్రత చట్టం అమలు చేయాలని,పత్రికా స్వేచ్ఛను కాపాడాలని,పత్రికా రంగ అస్తిత్వాన్ని పరిరక్షించాలని, పాత్రికుయుల వృత్తి,వేతన భద్రత,హక్కులను రక్షించాలని,ఆంధ్రప్రదేశ్‌లో జర్నలిస్ట్‌లకు ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్లు,హెల్త్ ఇన్సూరెన్స్,జర్నలిస్ట్ సంక్షేమ నిధి పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నాగరాజు డిమాండ్ చేసారు.ఈ జర్నలిస్ట్‌ల నిరసన కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పి.సత్య నారాయణ(వార్త) ,మహేష్‌బాబు(ఆంధ్రజ్యోతి), జె.శ్రీనివాస్‌రావు(టివి-9), జ్యానప్రకాష్(ప్రజాశక్తి), హరిబాబు(ఎబిఎన్)శివ (ఈటివి),మహేష్(ఈనాడు),కొండలరావు(కిషన్ టివి,నిఘా టుడే) తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు, మార్చి 23,ప్రభాతవార్త

ఎమ్మెల్యేల కోటాలో ఖాళీ అయిన ఏడు ఎమ్మెల్సీ స్థానాలకు వెలగపూడి తాత్కాలిక శాసన సభ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# పాడేరు ఘాట్ ఏసుప్రభు బొమ్మ మలుపు వద్ద సిమెంట్ లోడుతో స్తంభించిన భారీ లారీ

## పాడేరు ఘాట్‌లో 8 గంటలుగా ట్రాఫిక్ జామ్

## ఘాట్‌లో నిలిచిపోయిన వాహనాలు

పాడేరు, మార్చి 23,ప్రభాతవార్త



పాడేరు-విశాఖపట్నం ప్రధాన రహదారి అయిన పాడేరు ఘాట్ రోడ్డు లో ఉన్న ఏసుప్రభు బొమ్మ మలుపు వద్ద సిమెంట్‌లోడుతో పాడేరు వస్తున్న లారీ అప్పు ఎక్కలేక రోడ్డు మధ్యలో నిలిచి పోయింది. దీంతో బుధవారం మధ్యాహ్నం 12.30 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకూ పాడేరు ఘాట్‌లో వాహనాలు రాకపోకలు స్తంభించి పోయింది. రోడ్డుకు మద్యలో భారీ లారీ నిలిచిపోవడంతో విశాఖ,అనకాపల్లి,చోడవరం ఇతర మైదాన ప్రాంతాల నుంచి వస్తున్న ఆర్టీసి బస్సులు,అలాగే లారీలు,పలు వాహనాలు నిలిచిపోగా పాడేరు నుంచి మైదాన ప్రాంతాలకు వెళుతున్న ఆర్టీసి బస్సులు,వాహనాలు ఏసుప్రభు బొమ్మవద్దకు వచ్చి నిలిచిపోయాయి.దీంతో ప్రయాణిలు ఇబ్బందులకుగురౌతున్నారు.ఇదిలా ఉండగా మైదాన ప్రాంతాల నుంచి పాడేరు వస్తున్న ప్రమాణికులను అలాగే పాడేరు నుంచి మైదాన ప్రాంతాలకు వెళుతున్న ప్రాయాణికులను అటువైపుగా ఉన్న బస్సుల్లోనూ ఇటువైపు ఉన్న బస్సుల్లో ఎక్కించుకుని ప్రయాణికులను ఆర్టీసి సిబ్బంది తరలిస్తున్నారు.అయితే లారీ ప్రక్క నుంచి కారులు,ద్విచక్రవాహనాలు వెళ్లడానికి కొంత అవకాసం ఉండటంతో కారు,దీక్వచక్రవాహనదారులు జాగ్రత్తగా వెళుతున్నారు.ఘాట్ మద్యలో లారీ



ఆగిపోవడంతో సుమారు 8గంటల వరకూ ఘాట్ లో వాహనరాకపోకలు స్తంభించి పోయాయి.ట్రాఫిక్ క్లీయర్ చేయడానికి రెవెన్యూ,పోలీస్ శాఖ అధికారులు,సిబ్బంది వెళ్లినా లారీ ప్రక్కకు తీయడానికి కూడా అవకాశం లేదు.ఒకవేళ లారీని బలవంతంగా తీయడానికి ప్రయత్నిస్తే లోయలో ఉన్న భారీ లారీ లోయలోకి వెళ్లిపోయే ప్రమాదం ఉండటంతో ప్రత్యామ్నాయంగా భారీ క్రేన్ ఈ ప్రదేశానికి తెప్పించి రోడ్డుకడ్డంగా ఉన్న భారీ లారీని తొలగించే ప్రయత్నాలు చేస్తూని అధికారుల సృష్టం చేసారు.ప్రస్తుతం పాడేరు ఘాట్‌లో బుధవారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకూ బస్సులు,లారీలు,ట్యాంకర్లు,పెద్ద వాహనాలు రాకపోకలు నిలిచిపోయి ఘాట్ రోడ్డు అంతా ట్రాఫిక్ జామ్‌లో ఉంది.

# ఆర్అండ్‌బి రహదారిపై పడ్డ వృక్షం : రాకపోకలకు అంతరాయం

రాజవొమ్మంగి, మార్చి 23, ప్రభాతవార్త



తీవ్రంగా కురుస్తున్న వర్షాలకు అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం ఉర్లాకులపాడు.. బోర్న గూడెం గ్రామాల మధ్య ఆర్అండ్‌బి రహదారిపై గురువారం భారీ వృక్షం పడి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చెరుకుంపాలెం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానికులు, జెడ్డంగి ఎ.ఎస్ఐ సత్తిబాబు, పోలీసులు, వృక్షాన్ని చెట్టును తొలగించారు. రాకపోకలు తిరిగి ప్రారంభమైనాయి.

# కరుదేవపాలెంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం



రాజవొమ్మంగి, మార్చి 23, ప్రభాతవార్త

గురువారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం బిరిలింత పంచాయితీ కరుదేవపాలెం గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో జెడ్డంగి పిహెచ్‌సి డా.యామిని ప్రియదర్శిని, 104 డా.నాగార్జునలు సంయుక్తంగా 36 మంది బిపి, సుగర్, గర్భిణీలు, బాలింతలు, సాధారణ రోగులకు వైద్యపరీక్షలను చేసి మందులను అందించారు. 24 తేదీన మారేడుబాకలో వైద్యసేవలను అందిస్తామని డా.యామిని ప్రియదర్శిని తెలిపారు. ఈకార్యక్రమంలో డా.యామిని ప్రియదర్శిని, డా.నాగార్జున, యంపిహెచ్ఇఓ లక్ష్మణరావు, ఎఎన్ఎమ్ మల్లేశ్వరి, హెల్త్‌అసిస్టెంట్ రాజబాబు, 104 వాహన డిఇఓ శ్రీనివాస్, ఫైలెట్ శివకోటేశ్వరరావు, ఆశవర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు పాల్గొని సేవలను అందించారు.

# జి.కొత్తపల్లిలో సమగ్ర భూసర్వేపై మొదటి గ్రామసభ

రాజవొమ్మంగి, మార్చి 23, ప్రభాతవార్త



అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వంచంగి పంచాయతీ జి.కొత్తపల్లి గ్రామంలో మండల తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి ఆదేశాలతో సర్పంచ్ కూంట్ల కాంతం అధ్యక్షతన సమగ్ర భూసర్వే గ్రామసభను వీఆర్వో సీతారావు నానాజీ నిర్వహించారు. గ్రామంలో 160 మందికి చెందిన 391 ఎకరాల భూమి ఉందని వీఆర్వో వివరించారు. ఈ సర్వేలో ప్రభుత్వభూములు, సాగు భూములు అన్నీ గుర్తించడం జరుగుతుందని సర్వేయరు కాకర అప్పన్నబాబు అన్నారు. సర్వే బృందానికి రైతులు సహకరించాలని సర్పంచ్ కె.కాంతం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె.కాంతం, ఉపసర్పంచ్ కొర్రాబు పద్మావతి, వీఆర్వో సీతారావు నానాజీ, సర్వేయరు కాకర అప్పన్నబాబు, వలంటీర్ జర్ర బుజ్జమ్మ రైతులు పాల్గొన్నారు.

# అరకులోయలో జర్నలిస్టుల నిరసన

అరకులోయ, మార్చి 23, ప్రభాతవార్త




అరకులోయలో గురువారం భారతీయ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) పిలుపు మేరకు ఏపియుడబ్ల్యూజె చేపట్టిన రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా అరకు ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్‌బి వెంకటేశ్వరావు, రావుపల్లి రవి ఆద్వర్యంలో మండల జర్నలిస్టులు నిరసన కార్యక్రమం చేపట్టి, స్థానిక తహసీల్దారు వేణుగోపాల్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సేవ్ జర్నలిజం డే సందర్భంగా రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు అరకులోయ ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని, జర్నలిస్టుల భద్రత చట్టం అమలు చేయాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడి, పత్రికా రంగ అస్తిత్వాన్ని పరిరక్షించాలని, పా త్రికేయుల వృత్తి, వేతన భద్రత హక్కులను రక్షించాలని, ఏపిలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు, అక్రిడిటేషన్‌లు, హెల్త్ ఇన్సూరెన్స్, జర్నలిస్ట్ సంక్షేమ నిధి పథకాలను అమలుచేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. పాత్రికేయుల సమస్యలు పరిష్కరించాలని మండల జర్నలిస్టులు నినదించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఎస్‌కె రహమాన్, కొల్లా రమేష్, సోమేష్, కోటి, ధనుంజయ్ (చంటి), అనిల్, పైడి రాజు, కాపుగంటి హరిబాబు, లక్ష్మణ్, ప్రనీత్, ఆనంద్, రామారావు, అప్పారావు, లెనిన్ రాజు,గంగునాయుడు,జగదీష్; లక్ష్మణ్, రాజేష్, త్రినాధ్, శంకర్, బాబి తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదం నుంచి దేశాన్ని రక్షించాలి




అరకులోయ, మార్చి 23, ప్రభాతవార్త

మతోన్మాదం నుంచి దేశాన్ని రక్షించాలని, లౌకిక భారత రాజ్యాంగాన్ని కాపాడాలని గురువారం అరకులోయలో గిరిజన సంఘం, ఎస్ఎఫ్ఐ, సిఐటియు నాయకులు ప్రతిజ్ఞ చేశారు. గిరిజన సంఘం, ఎస్ఎఫ్ఐ, సిఐటియు ఆద్వర్యంలో షహీద్ భగత్ సింగ్ 92 వ వర్ధంతి వేడుక జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు నివాళులర్పించి, ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరావు, ఉపాధ్యక్షులు పి బాలదేవ్, గిరిజన సంఘం మండల కార్యదర్శి పి రామన్న, ఎస్ఎఫ్ఐ అరకు బాలికల కన్వీనర్ కె ధనలక్ష్మి లు మాట్లాడుతూ భగత్ సింగ్ 92 వ వర్ధంతి దేశ వ్యాప్తంగా గిరిజన సంఘం, ఎస్ఎఫ్ఐ, సిఐటియు నిర వ్వహించిందన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో ప్రముఖమైన పాత్ర పోషించి అతి చిన్న వయస్సులోనే దేశ విముక్తి కోసం ఉరికంబాన్ని ముద్దాడిన పోరాట యోదులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ లు అని అన్నారు. సంపూర్ణ స్వాతంత్రం మా ప్రధాన మైన డిమాండ్ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కె రామారావు, కె జగన్నాధం, వి దాసు, సిఐటియు నాయకులు మగ్గన్న, ఎస్ఎఫ్ఐ నాయకులు జి హరి, కె శాంతి, కొండమ్మ, బలరాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠ

పరవాడ, మార్చి 23, ప్రభాతవార్త



గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్టు ఇ.భోనంగి సర్పంచ్ బొద్దపు శ్రీనువాసరావు తెలిపారు. బొద్దపువానిపాలెంలో దాతల సహాయంతో నిర్మించిన ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ అనంతరం భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ బొద్దపు శ్రీనివాసరావు ఆద్వర్యంలో నిర్వహించగా ప్రధాన పార్టీలైన వైసిపి, టిడిపి, జనసేన నాయకులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వైసిపి నుండి జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజు, వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు, పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ చుక్కరామునాయుడు, టిడిపి నుండి మాజీ ఎంపిపిలు పైల జగన్నాధరావు, మాసవరపు అప్పలనాయుడు, మండల నాయకులు వియ్యపు చిన్నా, మాజీ సర్పంచ్‌లు అట్టా సన్యాసి అప్పారావు, బొద్దపు నూకరత్నం, మేడిశెట్టి బాలాజినాయుడు, జనసేన నుండి రావాడ సర్పంచ్ మోటూరిసన్యాసినాయుడు, నాయకులు గొన్న రమాదేవి, ఆర్జిల్లి అప్పలరాజు, భారతి, శంఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పిజి పరీక్షల్లో రాష్ట్రస్థాయి మూడో ర్యాంకులో డా.సుజి



రాజవొమ్మంగి, మార్చి 23, ప్రభాతవార్త

మార్చి ఐదో తేదీన జరిగిన ఆల్ ఇండియా నీట్ పిజి పరీక్షల్లో రాష్ట్రస్థాయి మూడో ర్యాంకును అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రి డా.సేవా సుజి సాధించారు. 2020 సం.13 సెప్టెంబరు 13 తేదీన జెడ్డంగి పిహెచ్‌సి వైద్యాదికారిణిగా విధుల్లో చేరి 2సం.దాటి గిరిజనులకు ఆమె వైద్యసేవలను అందించారు. ఒకవైపు వైద్యసేవలు అందిస్తూ మరోవైపు పిజి పరీక్షలను వ్రాయడం జరిగింది. ప్రభుత్వ వైద్యసేవలు అందిస్తూ పిజి పరీక్షల్లో మూడో ర్యాంకు సాదించిన డా.సుజిని రెండో వైద్యాధికారిణి డా.యామినిప్రియదర్శిని, వైద్యసిబ్బంది అభినందనలు తెలిపారు. రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.శ్రీదుర్గ, దుప్పిలిపాలెం పిహెచ్‌సి డా.షములు కూడా నీట్ పిజి పరీక్షల్లో అర్హత సాదించారని సమచారం. ఈ కార్యక్రమంలో జెడ్డంగి హెల్త్‌ఎడ్యుకేటర్ సుధాకర్, యంపిహెచ్ఇఓ లక్ష్మణరావు, హెచ్‌వి రమణ,స్టాఫ్‌నర్స్‌లు సత్యవేణి, శిరీష, నాగలక్ష్మి, కంచెం శ్యామూల్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# పదోతరగతిలో మార్కులే ఉన్నత చదువులకు దోహదం

## : ఇన్‌చార్జి ఎటిడబ్ల్యుఓ వరప్రసాద్



రాజవొమ్మంగి, మార్చి 23, ప్రభాతవార్త

పదోతరగతిలో వచ్చిన మార్కులు ఉన్నత చదువులు, ఉద్యోగాలకు దోహదపడతాయని రాజవొమ్మంగి మండల ఇన్‌చార్జి ఎటిడబ్ల్యుఓ వరప్రసాద్ అన్నారు. గురువారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామ గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వారాతి శైలజ అధ్యక్షతన పదోతరగతి పరీక్షలు వ్రాయనున్న విద్యార్థినులకు వీడ్కోలు సభ జరిగింది. ఈ సందర్భంగా ఎటిడబ్ల్యుఓ మాట్లాడుతూ ప్రణాళికా బద్ధంగా చదివితే అత్యున్నత మార్కులను పొందవచ్చునని అన్నారు. హెచ్ఎం, శైలజ మాట్లాడుతూ జెడ్డంగి ఆశ్రమోన్నత పాఠశాలగా ఈఏడాది స్థాయి పెరిగి మొట్టమొదటి పదోతరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థినులు మీరే అని అన్నారు. జెడ్‌పిటిసి జ్యోతి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలను అమలు



చేస్తున్నారన్నారు. జెడ్డంగి సర్పంచ్ మురళీకృష్ణ మాట్లాడుతూ పదోతరగతి ఫలితాల్లో మండలస్థాయిలో మంచిపేరు తేవాలన్నారు. మండల సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ 160 మంది విద్యార్థినులను కంటిరెప్పలా కాపాడుతూ చూస్తున్న మహిళా ఉపాధ్యాయుల విధులు అభినందనీయమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి విద్యార్థి దశలోనే రక్తహీనత నివారణకు రాగి జావను అందించే నూతన కార్యక్రమాన్ని ప్రారంబించారన్నారు. దొంగతనం చేయలేని వస్తువు విద్యేనని రామకృష్ణ వెల్లడించారు. విద్యార్థిని చదల గంగాభవాని ఆంగ్లంలో ఉపన్యాసంపై అందరూ అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం. వారాతి శైలజ, ఎటిడబ్ల్యుఓ వరప్రసాద్, మండల సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, వైసిపి నేతలు గణజాల తాతారావు, అంకం రవికుమార్, సిఆర్పీ చవల సతీష్,ఉపాధ్యాయులు కె.శ్రీదేవి, కె.వినయ్, టి.నూకరత్నం, కె.సత్యనారాయణమ్మ, యస్.సుజాత, బి.లక్ష్మమ్మ, కె.పద్మావతి, ఇ.హైమ, కె.శాంతి, యస్.సత్యనారాయణ, వార్డెన్ కె.కన్నయ్యమ్మ, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కంటిపరీక్షలలో భాగంగా 14 మందికి ఆపరేషన్లు

నక్కపల్లి, మార్చి 23 ప్రభాతవార్త



కంటిపరీక్షలు నిర్వహించిన నేపధ్యంలో 14మంది ఆఫరేషన్‌కు అవసరార్దులను గుర్తించి అటువంటివారిని గురువారం విజయనగరం పుష్పగిరి ఆసుపత్రికి పంపించారు. ఈనెల 17వ తేదీన జరిగిన కంటివైద్యశిబిరంలో కంటిపరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలలో 14మందికి ఆఫరేషన్‌లు అవసరంగా గుర్తించారు. దీంతో వీరందరినీ విజయనగరం పుష్పగిరి ఆసుపత్రికి పంపించారు. వీరికి ఆఫరేషన్‌లు అయిన తరువాత మళ్ళీ తొలివిడత ఇందుకు సంభందించిన పరీక్షలు వచ్చేనెల ఏఫ్రిల్ 4వ తేదీ మంగళవారం ధర్మవరం, అగ్రహారం గ్రామంలో దుర్గమ్మతల్లి ఆలయం వద్ద జరుగుతుందని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అత్యుత్ తెలియజేశారు.

# వాతావరణ పరిస్థితుల వల్ల వాటిల్లే వ్యాధుల పట్ల చర్యలు

పాయకరావుపేట, మార్చి 23 ప్రభాతవార్త




ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల వాటిల్లే వ్యాధుల పట్ల వివరాలు సేకరించి వాటి నివారణ పట్ల చర్యలు తీసుకునే విధంగా వైద్యబృందం అప్రమత్తమైనట్లు పిహెచ్‌సి ఇవో వెంటకరమణ తెలియచేసారు. గురువారం పట్టణ పిహెచ్‌సి వైద్యాధికారులు విద్యాసాగర్, పద్మప్రియ వీరి ఆదేశాల మేరకు పేటపట్టణంలో గల అన్ని ప్రాంతాలలో 8గురు ఏఎన్ఎంలు, 18మంది ఆశాలు వీరంతా ప్రస్తుతం కురుస్తున్న వర్షాల మూలంగా ఇళ్ళల్లో జ్వరాలు, దగ్గు, రొంప ఇంకా తదితర వ్యాదులతో బాధ పడుతున్నవారిని గుర్తించి అటువంటి బాదితుల వివరాలు సేకరించి తక్షణం తెలియచెయ్యాల్సిందిగా వైద్యాదికారులు ఆదేశించడం జరిగిందన్నారు. అవసరమైతే ఆయా ప్రాంతాల్లో వైద్యశిబిరం ఏర్పాటు ద్వారా వ్యాది నిర్ధారిత పరీక్షల ద్వారా ముందస్తు చర్యలు తీసుకోవడం ఉంటుందన్నారు. మొదటిదశలోనే వ్యాదులను గుర్తిస్తే ట్రీట్‌మెంట్ ద్వారా త్వరిగతిన వ్యాదులు దగ్గుముఖం పడతాయన్నారు. దీంతో సంభందిత ప్రాంతాలకు చెందిన వైద్యబృందం ఇంటింటికీ వెళ్ళి సర్వేపనిలో నిమగ్నమైనట్లు ఇవో వెంకటరమణ ఈ సంధర్భంగా తెలియజేశారు.

# శ్రీరామనవమి వేడుకలకు ముస్తాబవుతున్న పాత్తేరు

## కేరళ బృందం వారిచే డ్రమ్స్ కార్యక్రమాలు



పాయకరావుపేట రూరల్, మార్చి 23 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామంలో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని గురువారం శ్రీరాములవారి కళ్యాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతిఏడాది మాదిరిగానే ఈఏడాది కూడా పాల్తేరు గ్రామంలో శ్రీరామనవమి సంధర్భంగా సీతారాముల కళ్యాణమహోత్సవం నిర్వహించేందుకు దివంగత దేవవరపులోవరాజు తనయుడు హైకోర్టు న్యాయవాది దేవవరపురాంబాబు ఆయన సతీమణి మాధవి శాస్రోక్తంగా పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారి గుడివద్ద జరగనున్న శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని ఇందుకు సంభందించిన సర్వత్రా ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా రాములవారి పెండ్లిరాట మహోత్సవం అత్యంత భక్తిప్రపత్తులతో ఘనంగా జరిగింది. వేదపండితోత్తముల మంత్రోచ్చారణలతో మహిళలు నియమనిష్టలతో పసుపురాట వేసి ప్రత్యేక పూజలు ఆచరించారు. దశరథ తనయుడు శ్రీరామచంద్రుదు, జనకపుత్రిక జానకీదేవి వీరి కళ్యాణమహోత్సవం వైభవోపేతంగా భక్తుల కన్నులపండుగగా జరిపేందుకు ఇందుకు సంభదించిన సన్నాహాలు చేపడుతున్నారు. ఈ వేడుకలలో భాగంగా గ్రామంలో సీతారాముల పల్లకీసేవ, కళ్యాణం, మహాఅన్నదానం వంటి కార్యక్రమాలను అలాగే కోటనందూరు మండలం కోలాటం మహిళా బృందం వారిచే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు కమిటీసభ్యులు తెలియచేసారు. అంతేకాక కేరళకు చెందిన డ్రమ్సు బృందంవారిచే ప్రత్యేకకార్యక్రమం జరగనుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు దేవవరపువెంకట్రావు బ్రదర్సు, ఎంపీటీసీ మాకినీడి చిట్టిబాబు బ్రదర్సు, మాజీవైస్‌ప్రెసి డెంటు దేవవరపు రాంబాబు, మాజీవైస్‌ప్రెసిడెంట్ దేవవరపు శ్రీనివాసరావు, దాసరి బాబ్జి, విశ్వనాధుని తలుపులమ్మ, శివ, గోనెలచిట్టిబాబు, కొంకిపూడిమూలయ్య, దేవవరపుగోవిందు, బుద్దాలదావీద్, ఉప్పలపాటి వెంకటరమణ, గ్రామపెద్దలు, మహిళలు తదితరులు అనేకమంది పాల్గొన్నారు.

# సత్తిబాబు... సహృదయం

పాయకరావుపేట, మార్చి 23 ప్రభాతవార్త



పాయకరావుపేట వైసిపి నాయకులు కేశనకుర్తి సత్తిబాబు ఆయన సతీమణి వెంకటప్రభావతి గురువారం తమ వివాహవేడుకలను పురస్కరించుకుని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు ఆచరించి అనంతరం నిరుపేదలు చల్లంగా ఉండాలంటూ సహృదయంతో 50మందికి దుప్పట్లను పంపిణీచేశారు. నిరుపేదలకు నిశ్వాహాయులకు సహాయం అందించడంలోనే నిజమైన ఆత్మసంతృప్తి ఉందని సత్తిబాబు తెలిపారు. సత్తిబాబు ఔదార్యంపట్ల నిరుపేదలు నిండుమనస్సుతో దంపతులను ఆశీర్వదించారు.

# జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు శ్రీప్రకాష్ విద్యార్థులు ఎంపిక



పాయకరావుపేట రూరల్, మార్చి 23 ప్రభాతవార్త

జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు పాయకరావుపేటకు చెందిన శ్రీప్రకాష్ విద్యార్దులు ఎంపికయ్యారు. కృష్ణాజిల్లా గన్నవరంలో జనవరి 13, 14వ తేదీన జరిగిన 37వ రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బాలుర పోటీలనందు ప్రతిభ కనపరచినందుకుగాను శ్రీప్రకాష్‌లో 9వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్దులు రాజానకుమార్, లాలందిలీప్, దొండారేవంత్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు విద్యాసంస్థ ప్రిన్సిఫాల్ ఎమ్‌వివిఎస్‌మూర్తి తెలిపారు. వీరు ఈనెల 27 నుండి 31వరకూ అస్సాం రాష్ట్రం గౌహతిలో జరిగే 37వ జాతీయస్థాయి సబ్‌జూనియర్సు హ్యాండ్‌బాల్ పోటీలనందు పాల్గొననున్నట్లు తెలిపారు. ప్రతిభ కనపరచిన విద్యార్దులను విద్యాసంస్థల యాజమాన్యం సిహెచ్‌వికె నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయప్రకాష్, ప్రధానోపాధ్యాయులు డివిశ్రీనివాస్, కోచ్‌లు సురేష్, బాలరాజు, ఉపాధ్యాయులు, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీ ప్రజావేదిక

పాయకరావుపేట రూరల్, మార్చి 23 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలంలో 24 గ్రామాల పంచాయితీలలో ఈనెల 14వ తేదీ నుండి 24వ తేదీవరకూ జరుగుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ నిర్వహణకు సంభందించిన ఫలితాల విశ్లేషణ ఈనెల 25వ తేదీ ఉదయం 9 గంటలకు మండలప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో జరగనున్నట్టు ఎంపీడీఓ సాంబశివరావు తెలిపారు. జరగనున్న ప్రజావేదిక కార్యక్రమానికి అంతా హాజరుకావాలని గురువారం ఈ సంధర్భంగా ఎంపీడీఓ సాంబశివరావు తెలియజేశారు.

# పంచాయితీలపై ఇఓపిఆర్‌డి పర్యవేక్షణ

పాయకరావుపేట రూరల్, మార్చి 23 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలంలోగల నామవరం, మంగవరం గ్రామ పంచాయితీలను ఇఓపిఆర్‌డి చంద్రశేఖర్ గురువారం పర్యవేక్షించారు. నామవరం గ్రామంలో చెత్తనుండి సంపద తయారీకేంద్రంను పరిశీలించారు. మంగవరం గ్రామపంచాయితీలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇంటిపన్నుల వసూళ్ళుపై ప్రత్యేక దృష్టిసారించి పన్నులు త్వరితగతిన వసూళ్ళు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. మండలపరిషత్ ప్రాధమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనపథకం అమలుపై ఆహారపదార్ధాలు తనిఖీ నిర్వహించి విద్యార్దులతో మాట్లాడారు.

# ఎన్టీపిసి సింహాద్రి ఆధ్వర్యంలో 77వ వార్డులో వైద్యశిబిరం

పరవాడ, మార్చి 23, ప్రభాతవార్త

ఎన్టీపిసి సింహాద్రి సమీప గ్రామాల్లో విద్య, వైద్యంతో మౌళిక సదుపాయల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నామని ఎన్టీపిసి సింహాద్రి హెచ్ఆర్ ఎజియం రుమాడిశర్మ అన్నారు. గురువారం జివియంసి 77వ వార్డులో గల పిట్టవానిపాలెం పాఠశాల్లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించి శిభిరంలో వైద్యపరీక్షలు చేసి రోగులకు అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈవైద్య శిభిరంలో 289 మందికి వివిధ వైద్యపరీక్షలు నిర్వహించామని ఎన్టీపిసి అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ కళ్యాణ్, కె.ప్రకాశరావు, సిఎస్ఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ కుటుంబంపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలి

## నెహ్రూ కుటుంబం బీజేపీ తాటాకు చప్పుళ్ళకు భయపడదు

## : కాంగ్రెస్ పార్టీ డెలిగేట్ జగతా శ్రీనివాస్



పాయకరావుపేట, మార్చి 23 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కుటుంభంపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ కక్షసాధింపు చర్యలు చేపడుతున్నారని కాంగ్రెస్‌పార్టీ డెలిగేట్ జగతాశ్రీనివాస్ ఆరోపించారు. గురువారం ఈ సంధర్భంగా జగతా శ్రీనివాస్ తెలియచేస్తూ రాహుల్‌గాంధీ అరెస్టుపట్ల కోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నట్లు చెప్పారు. రాహుల్‌గాంధీ కుటుంభంపై మోదీ కక్షసాధింపు చర్యలను మానుకోవాలని తెలిపారు. నెహ్రూ కుటుంబం బీజేపీ తాటాకు చప్పుళ్ళకు భయపడదని అన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన పాదయాత్ర విజయవంతమై 2024 ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోనికి వస్తుందని శ్రీనివాస్ తమమనోభావాలను ఈ సంధర్భంగా తెలియజేశారు.

# విశాఖ మేయర్ గొలగానిని మర్యాదపూర్వకంగా కలిసిన కటక్ మేయర్ సుభాష్ చంద్ర సింగ్

విశాఖపట్నం, మార్చి 23, ప్రభాతవార్త

విశాఖపట్నం నగరపాలకసంస్థ మేయర్ గొలగాని హరివెంకటకుమారిని కటక్ నగర మేయర్ సుభాష్ చంద్ర సింగ్ దంపతులు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆమె ఛాంబర్లో గురువారం కలిశారు. ఈ సందర్భంగా నగర మేయర్ జీవీఎంసీ చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు ప్రాజెక్టులు తెలియజేశారు. జీవీఎంసీ ఆర్థిక వ్యవస్థ బడ్జెట్ భూగర్భ మురికి నీటి వ్యవస్థ తాగునీరు సోలార్ ప్రాజెక్టులు వీధి దీపాలు నిర వ్వహణ పారిశ్శ్యం కాపులప్పాడలోని జిందాల్ విద్యుత్ ప్రాజెక్టు మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ రోడ్డు డ్రైనేజీ నిర్వహణ, అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ముఖ్యంగా సచివాలయం వాలంటరీలు వ్యవస్థని తదితర అంశాలను కటక్ మేయర్‌కు వివరించారు. అనంతరం అంశాలను కటక్ మేయర్‌కు వివరించారు. అనంతరం నగర మేయర్ కటక్ మేయర్‌ను సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

# టిడిపి పడిలేచిన కెరటం...

5వ పేజీ తరువాయి

కలిసివచ్చేటట్లు చేశాడు... హిందూపురం నుంచి ఇచ్ఛాపురం వరకూ ఒకటే గాలి వీచింది...టీడీపీకి ఆకర్షణ పెరిగింది అని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్స్ అని వైసీపీ వారే అన్నారు.... సెమీస్‌లో ఓడిపోతే ఇక ఫైనల్స్ స్థానం వుండదు... వైసీపీకి ఇది తీవ్రమైన ప్రతికూల ఫలితాలు రానున్నాయి. జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన ఒక్క ఛాన్స్ అయ్యిపోయిందని స్పష్టమైన తీర్పుకు ఇది సాంకేతం అని వివరించారు. వైసీపీకి పతనానికి ఆరభం ఇది.... ఎక్కడా సౌండ్ లేకుండా వైసీపీకి రౌండ్ పడిందన్నారు. ఎమ్మెల్సీ అనూరాధను గెలిపించారు..... సీనియర్ మినిస్టర్లను ఉపయోగించి మాక్ పోలింగ్ నిర్వహించినా ఫలితం లేకపోయింది. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో వరుసగా విజయాలే వస్తున్నాయి...అని అన్నారు. విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ 108 నియోజకవర్గాల నుంచి గ్రాడ్యుయేట్ లు పెద్దెత్తున పాల్గొని టీడీపీని గెలిపించారు. ఆ పార్టీలో వున్న వారు కూడా నేడు టీడీపీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారు. 23వ తేదీన 23మంది ఎమ్మెల్యేలతో టీడీపీ గెలవడం ఒక సందేశం అని అన్నారు. నియంతలా పాలించారు కాబట్టే జగన్ నను సాగనంపడానికి అందరూ చూస్తున్నారు. సమావేశంలో శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ మాట్లాడారు ఉత్తర నియోజకవర్గం ఇంచార్జ్ చిక్కాల విజయబాబు కార్పొరేటర్ గొలగాని వీరారావు తెలుగు యువత అధ్యక్షులు వలిశెట్టి తాతాజీ మాజీ కార్పొరేటర్ పైలా ముత్యాలనాయుడు ఈతల పాక సుజాత విల్లూరి చక్రవర్తి పొడుగు కుమార్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు తినిపించారు.

# కృత్రిమ మేధకు మానవ జీవితాలను మెరుగుపరిచే శక్తి ఉందంటున్న నిపుణులు

5వ పేజీ తరువాయి

భయాందోళనలకు సరైన ఆధారాలు లేవని కొందరు సాంకేతినిపుణులు చెబుతున్నారు. టెక్నాలజీ పుపరోగమించేకొద్దీ ఇది వరకు కృత్రిమ మేధస్సు కింద పరిగణించిన అనేక విషయాలు కాలం చెల్లిన అంశాలుగా మారిపోతాయని కూడా వారు జోస్యం బెబుతున్నారు. ప్రస్తుత కృత్రిమ మేధస్సు దశ రాక ముందు ప్రయాణీకులను టాక్సీలతో అనుసంధానం చేసే కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ వినియోగిండం ఊహకే అందని అంశం . మరి ఈ పనిచేయడం ద్వారా ఊబర్ అనే కంపెనీ ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాపారసంస్థల్లో ఒకటిగా ఎదిగిపోయింది. ఏ సమయంలో ఏఏ ప్రాంతాల్లో జనం టాక్సీల కోసం రోడ్ల మీదకు వస్తారనే విషయాన్ని యంత్రాల్లో జనంటాక్సీల కోసం రోడ్ల మీదకు వస్తారనే విషయాన్ని యంత్రాల ద్వారా కృత్రిమ మేధను ఉపయోగించి తెలుసుకుని ఊబర్ కోట్లాది డాలర్ల వ్యాపారం చేస్తోంది. ఇదే పద్ధతిలో గూగుల్ కూడా ప్రజలు తన ఆన్‌లైన్ సేవలను ఎలా వాడుకుంటున్నారో తెలుసుకోవడానికి ఈ సేవలను మెరుగుపరచబానికి కూడా నేడు కృత్రిమ మేధను వినియోగిసో్తంది గూగుల్ కృత్రిమ మేధలో తొలి కంపెనీగా పనిచేస్తుంది అని 2017లోనే ఈ కంపెనీ సీఈఓ సుందర్ పిచ్చయ్ ప్రకటించారు కంప్యూటరీకరణ ఆరంభంలోనూ జనంలో నిరుద్యోగంపై భయాందోళనలు.

1980 చివర్లో 1990ల్లో బ్యాంకుల్లో ఇతర రంగాల్లో కంప్యూటీకరణ ప్రక్రియ ఆరంభమైనప్పుడు కూడా ఇండియా సహా అనేక వర్ధమాన పారిశ్రామిక దేశాల్లో కంప్యూటర్లు వాడకంతో నిరుదో ్యగం ప్రబలుతుంది.అని ట్రేడ్ యూనియన్ల నేతలు సహా అనేక మంది భయపడ్డారు కాని అలాంటి విపత్తు ఏదీ రాలేదు వాస్తవానికి కంప్యూటర్ సాఫ్ట్ వేర్ విస్తృత వినియోగంతో లక్షలాది ఉద్యోగాలు అదనంగా వచ్చాయి.మూడొందల ఏళ్ల క్రితం పారిశ్రామిక విప్లవం మొదలైనప్పుడు కూడా మనుషులకు పనిలేకుండా పోతుందని అనుమానించారు కాని యంత్రాలు మానవ జీవితాన్ని సుఖమయం చేయడమేగాక కొత్త రం ఉద్యోగాలు సృష్టించడానికి తొడ్పడ్డాయి. కంప్యూటర్ సైంటిస్టుల దశాబ్దాల కృషి వల్ల జీనీటీ వంటి కృత్రిమ మేధ మోడళ్లు ఇప్పుడు వినియోగంలోకి వచ్చాయిని ఏ టెక్నాలజీ హఠాత్తుగా ఊడిపడదని ఐటీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ స్థాపకుడుబిల్ గేట్స్ ఇటీవల చెప్పారు. చూడగలిగే చదవగలిగే కనీసం ఆలోచిస్తున్నట్టు కనిపించే యంత్రాలను రూపొందించడానికి కొన్నేళ్లుగా కంప్యూటర్ శాస్త్రవేత్తలు చేస్తున్న పరిశోధనలు ఇప్పుడు ఫలిస్తున్నాయని గేట్స్ ఓ ప్రకటనలో వివరించారు. ఇదేమీ చివరి దశ అభివృద్ధి కాదు కాలంతో పాటు ఏఐ మరింత ముందుకు సాగుతుంది. మానవాళి శ్రేయస్సుకు కృత్రిమ మేధ ఉపకరిస్తుంది. అని ఆయన ఆశాభావం వ్యక్తంచేసారు. కృత్రిమ మేధ ప్రగతితో ఎదురయ్యే సమస్యలపై దృష్టిక కేంద్రీకరరించి వాటిని పరిష్కరించవచ్చు ప్రజల జీవితాలను మెరుగైన రీతిలో మలిచే సామర్థ్యం కృత్రిమ మేధకు ఉందని పలువురు ఐటీ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# కానుకలతో ప్రలోభ పెట్టిన వ్యక్తిని ఎమ్మెల్సీ చేసి వైఎస్సార్సీపీకి బుద్ధిచెప్పారు

5వపేజీ తరువాయి

పి.విష్ణుకుమార్ రాజు అభిప్రాయం వ్యక్తం చేసారు.నేడు వైఎస్సార్సీపి ఎమ్మెల్యేల్లో కూడా విప్లవం వచ్చింది. అందుకే టిడిపి అభ్యర్థి అనురాధకు ఓట్లు వేసి ఎమ్మెల్సీగా చేసారన్నారు. అవినీతి, క్రూరమైన, నియంతృత్వ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆమె గొప్ప విజయం సాధించిందని నేను ఆమెను అభినందిస్తున్నాను. 2024 ఎన్నికల్లో వైఎస్సార్సీపికి ఎటువంటి ప్రతిపక్ష నాయకుడి హోదా కూడా రాదని నా నమ్మకం అని మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు జోస్యం చెప్పారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

5వ పేజీ తరువాయి

బాటపడుతుంటారు. వారితో పాటుగా తోటి వారిని కూడా ప్రమాదాలకు బలి చేస్తుంటారు. ఇదే తరహాలో భీమిలి దగ్గ తాళ్లవలస వద్ద వల్లంవేపేట జంక్షన్‌లో బుధవారం రాత్రి రోడ్డు ప్రమాద సంఘటన చోటుచేసుకుంది. విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం వెళ్తున్న వ్యాగన్ ఆర్ కారు డివైడర్ను ఢీకొట్టడంతో పల్టీలు కొట్టింది. ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మూడు గుళ్ళు సమీపంలో చోటుచేసుకున్న ఈ సంఘటనలో లాడె దుర్గాప్రసాద్ (24), పల్లాల సంతోష్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. నిద్రమత్తులో కారు డ్రైవ్ చేయడం వల్ల డివైడర్ను ఢీకొట్టినట్టు దర్యాప్తులో తేలింది. మృతులిద్దరూ శ్రీకాకుళానికి చెందిన వ్యక్తులుగా పోలీసులు నిర్ధారించారు. సంఘటన గురించి తెలిసిన వెంటనే భీమిలి సిఐ కె.లక్ష్మణమూర్తి అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రామీణానికి వరం వార్క్ నీటి శుద్ధి పరిజ్ఞానం

5వ పేజీ తరువాయి

బీహార్ ఒడిశా, గుజరాత్, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో అనేక ప్రాంతాల్లో విస్తరించినట్లు తెలిపారు. అలాగే వాణిజ్యపరంగా దీనిని విస్తరించేందుకు 14పైగా ప్రైవేటు సంస్థలకు వివిధ రకాల టెక్నాలజీలను బదలాయించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో నీటి నాణ్యత ఆధారంగా ఏ విధమైన నీటిశుద్ధి టెక్నాలజీని వినియోగించాలో నిర్ణయించి నీ మీదట దానిని విస్తరిస్తారని మంత్రి తెలిపారు. నీటిలో సూక్ష్మక్రిములతో నిండిన కాలుష్యం మలినాలను తొలగించేందుకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ అల్ట్రా ఫిల్ట్రేషన్ మెంబ్రేన్ టెక్నాలజీని నీటిలో ఆర్సెనిక్ ఐరన్ వంటి కాలుష్యాలు క్లిన్ తొలగించేందుకు ఫిజిబో కెమికల్ ప్రాసెస్ టెక్నాలజీని ఉప్పుతో పాటు అనేక రకాల కాలుష్యాలను తొలగించేందుకు బ్రాకిష్ వాటర్ రివర్స్ ఆస్మోసిస్ ఆధారిత మెంబ్రేన్ టెక్నాలజీ టీడీఎస్ ఐదువేల నుంచి 35వేల పీపీఎం వరకు తొలగించేందుకు సీ వాటర్ రివర్స్ ఆస్మోసిస్ ఆధారిత మెంబ్రేన్ ఆధారిత నీటి శుద్ధి సాంకేతిక పూర్తిగా స్వదేశీయమైనది తక్కువ ఖర్చుతో కూడుకున్నదని మంత్రి తెలిపారు. ఈ టెక్నాలజీల ఆధారంగా రూపొందించిన డొమెస్టిక్ వాటర్ ప్యూరిఫైర్స్ మార్కెట్లో లభ్యమయ్యే వాణిజ్యపరమైన రకాలతో పోల్చిచూస్తే 30శాతం 40శాతం వరకు తక్కువ ధరలో అందిస్తున్నట్లు చెప్పారు. ఇంట్లో కోలాయి అమర్చేడొమెస్టిక్ వాటర్ ప్యూరిఫైర్ 5వేల రూపాయలు, గంటకు 10 లీటర్ల నీటిని శుద్ధిచేసే సామర్థ్యం గల బీడబ్ల్యు ఆర్ ఓ మెంబ్రేన్ ఆధారిత కమ్యూనిటీ సైజ్ ఆర్ ఒ యూనిట్ 12 నుంచి 15 లక్షలు గంటకు 10వేల లీటర్ల నీటిని శుద్ధి చేసే సామర్థ్యం గల బీడబ్ల్యుఆర్ఓపీఎమ్ వాటర్ ప్యూరిఫైర్ 10వేలు, కమ్యూనిటీ సైజ్ యూఎఫ్ ఆధారిత ఆర్సెనిక్ ఐరన్ రిమూవల్ యూనిట్ 10 లక్షలు బీడబ్ల్యుఆర్ఓ మెంబ్రేన్ ఆధారిత కమ్యూనిటీ సైజ్ ఆర్ ఓ గంటకు 10వేల లీటర్ల నీటిని శుద్ధి చేసే సామర్థ్యం కలిగిన ఎస్‌డబ్ల్యు ఆర్ఓ మెంబ్రేన్ ఆధారిత కమ్యూనిటీ సైజ్ ఆర్ఓ యూనిట్ 70నుంచి 85 లక్ష ల మధ్యలో లభిస్తుందని మంత్రి తెలిపారు.

# హత్యా సంఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి

## విదసం కన్వీనర్ బూసి వెంకట్రావు

జగదాంబ, మార్చి 23, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ కాకినాడ జిల్లా తొండంగి మండలం శృంగవృక్షం గ్రామంలో గ్రామ దేవత పండగ సందర్భంగా అధిపత్య కులస్తులు దళితులపై దాడిచేశారు. ఈ దాడిలో నడిపల్లిరాజు అనే యువకుడిని దుర్మార్గంగా హత్యచేసారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఇది పూర్తిగా కుల దురంహకార చర్య అని విదసం అధ్యక్షుడు (విశాఖ దళిత సంఘాల ఐక్య వేదిక) అని విదసం కన్వీనర్ డా.బూసి వెంకట్రావు పేర్కొన్నారు. నిందితులు 13 మంది కాగా పదిమందిని మాత్రమే అరెస్ట చేసారు. ఈ దుర్ఘటన పై జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్/సభ్యులు/తమరు విచారణ చేయాల్సినవసరం ఉందని దళిత సంఘాలు ఆశిస్తున్నాయని జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ గెడ్డం సునీల్ కుమార్ బాబుకు ఫిర్యాదు చేశారు. తక్షణమే స్పందించి కాకినాడ జిల్లా శృంగవృక్షం గ్రామం సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించి, విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని రాష్ట్రప్రభుత్వానికి తగిన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో నిత్యము దళితులపై ప్రాణాంతకమైన వరుస దాడులు జరుగుతున్నాయని. గత మూడు నెలల్లో 5 హత్యలు జరిగాయని ఆవేదనను వ్యక్తం చేశారు.

# అరిలోవ అటవీ ప్రాంత రోడ్డుపై సీఎం హామీ

నర్సీపట్నం, మార్చి 23 ప్రభాతవార్త






నర్సీపట్నం–గొలుగొండ ప్రధాన రహదారి విస్తరణకు నోచుకోవడంలేదు. ఈ రోడ్డుని విస్తరించాల్సి వుండడంతో ఆర్‌అండ్‌బీ అధికారులు మూడున్నరేళ్ల నుంచి నిర్వహణ పనులు చేయడం మానేశారు. కనీసం గోతులు కూడా పూడ్చకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే అయిన అయ్యన్నపాత్రుడు నర్సీపట్నం నుంచి గొలుగొండ మీదుగా కృష్ణాదేవిపేట వరకు 24 కిలోమీటర్ల రోడ్డు విస్తరణకు రూ.24కోట్లు మంజూరు చేయించారు. ఇటు నర్సీపట్నం నుంచి ఆరిలోవ అటవీ ప్రాంతంలో రాజులబాబు గుడివద్ద వరకు, అటు పప్పుశెట్టి పాలెం నుంచి కృష్ణాదేవిపేట వరకు రోడ్డు నాలుగున్నరేళ్ల క్రితం విస్తరణ పనులు పూర్తి చేశారు. ఆరిలోవ రిజర్వు ఫారెస్టు ప్రాంతం కావడంతో అటవీశాఖ నుంచి అనుమతులు రావడంలో జాప్యం కావడంతో సుమారు ఐదు కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు చేపట్టలేదు. ఈ సమయంలో సాధారణ ఎన్నికలు రావడంతో వైసీపీ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే ఆరిలోవ అటవీ ప్రాతంలో రోడ్డు విస్తరణ పనులు చేపడతామని ఆ పార్టీ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే అయిన పెట్ల ఉమాశంకర్ గణేశ్ హామీ ఇచ్చారు. కానీ మూడున్నరేళ్ల వరకు రోడ్డు విస్తరణలో ఎటువంటి కదలిక లేదు. ఈ నేపథ్యంలో ఆరిలోవ అటవీ ప్రాంతంలో రోడ్డు విస్తరణకు తీసుకుంటున్న భూమికి ప్రత్యామ్నాయంగా భూమిని కేటాయించాలని అటవీ శాఖ అధికారులు ప్రభుత్వానికి (ఆర్‌అండ్‌బీ శాఖ) లేఖ రాశారు. దీంతో రెవెన్యూ అధికారులు పాకలపాడులో ఐదు ఎకరాలను అటవీ శాఖకు బదలాయించారు. మూడున్నరేళ్ల నుంచి ఆరిలోవ అటవీ ప్రాంతంలో ఆర్‌అండ్‌బీ అధికారులు ఎటువంటి నిర్వహణ పనులు చేయలేదు. దీంతో రోడ్డు మొత్తం గోతులు మయంగా మారింది. రోడ్డు ఇరువైపులా అంచు కోతకు గురయ్యాయి. వ్యాన్లు, లారీలు, బస్సులు వంటి పెద్ద వాహనాలు ఎదురైతే తప్పుకోవడం కష్టం అవుతున్నది. గోతుల కారణంగా ఆటోలు బోల్తా పడుతున్నాయి. వర్షంపడితే గోతుల్లో నీరు చేరుతున్నది. రాత్రిపూట ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. గురువారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డికి గొలుగొండ మండలం ఆరిలోవ రోడ్డు సంబంధించిన ఫైనాన్స్ క్లియరెన్స్ అమౌంట్ రూ.45.80 లక్షలు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కోరారు. ఈ మేరకు స్పందించిన ముఖ్యమంత్రి త్వరలో విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే స్థానిక విలేకరులకు తెలిపారు.

# రాహుల్ గాంధీకి జైలు శిక్షపై జైలుశిక్ష.. తీవ్ర దిగ్భాంతి

## ఏపీసీసీ అధికార ప్రతినిధి కిముడు దేవి



పాడేరు, మార్చి23, ప్రభాతవార్త

రాహుల్ గాంధీకి సూరత్ కోర్ట్ రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించడం పట్ల కాంగ్రెస్ పార్టీ తీవ్ర దిగ్భ్రాంతికి గురైనట్టు ఏపీసీసీ అధికార ప్రతినిధి కిముడు దేవి పేర్కొన్నారు. బుధవారం ప్రభాతవార్తతో ఆమె మాట్లాడారు. 2019 ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ ప్రధానిపై రాజకీయ విమర్శలు చేసినందుకు 2సం.జైలు శిక్ష విధించడం సమంజసమా? భారత్ జోడోయాత్రలో మోడీ అవినీతిని, అసమర్ధతను రాహుల్ ప్రశ్నించినందుకే ఇలాంటి అక్రమ కేసులు పెట్టడం మంచిదికాదన్నారు. రాహుల్ గాంధీని వారి కుటుంబాన్ని, వ్యక్తిగతంగా అనేక పర్యాయాలు వారి ప్రతిష్ట దిగజారే విధంగా విమర్శించారని దేవి గుర్తు చేశారు. బహిరంగ సభలో ఎన్నోసార్లు వ్యక్తిగతంగా రాహుల్ గాంధీ ప్రతిష్టను దిగజార్చే విధంగా విమర్శలు చేసిన అమిత్‌షా, మోడీలకు ఎన్ని వందల సంవత్సరాలు జైలు శిక్షలు విధించాలను ఆమె ప్రశ్నించారు. కర్ణాటక రాష్ట్ర ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రచారం చేయకుండా అడ్డుకునేందుకు బిజెపి ఈ కుట్రలు పన్నిందని ఏపీసీసీ అధికార ప్రతినిధి దేవి ఆరోపించారు. రాజ్యాంగం అన్నా, న్యాయస్థానాలన్నా, న్యాయ వ్యవస్థ అన్నా కాంగ్రెస్ పార్టీకి ఒక అపారమైన గౌరవం ఉందన్నారు. కాబట్టి ఇక మీద అయిన కుళ్లు రాజకీయాలను మాని ధైర్యం ఉంటే నేరుగా ఎదుర్కోవాలే తప్ప ఈవిధంగా తప్పుడు విధానాలను ఎంచుకుని కాంగ్రెస్ పార్టీని కాబోయే ప్రధాన మంత్రి రాహుల్ గాంధీని ఏమీ చేయలేరన్నారు. ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏపీసీసీ అధికార ప్రతినిధి దేవి తెలిపారు.

# ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు

## రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం


పాడేరు, మార్చి23,ప్రభాతవార్త



వైసిపి పాలనలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు నిత్యవసర ధరలను అమాంతంగా పెంచడంతో ప్రజలు ఇదేం ఖర్మ అంటూ ప్రశ్నిస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం అన్నారు. గురువారం తుంపాడ గ్రామంలో గ్రామస్థులతో కలిసి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వంలో అడుగడుగునా అవినీతి అక్రమాలే ప్రజాస్వామ్యాన్ని కూనిచేస్తూ బ్రిటిష్ ప్రభుత్వ నాటి జీవో నెంబర్ ఒకటి తీసుకొచ్చి వైసిపి ప్రభుత్వం చేస్తున్నటువంటి అవినీతి అక్రమాలు ప్రశ్నించకుండా ప్రతిపక్షలను గొంతు నొక్కడం సరైన పద్ధతి కాదని సింహాచలం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అడపా సూర్యకాంతం, నాయకులు శోభ శ్రీనివాస్, టి ప్రేమ్ కుమార్, ఏ కుమార్ నాయుడు, వి లక్ష్మి, ఏ గోపాల్ నాయుడు, నరసింహా నాయుడు, వంతల కర్రిదొర, ఏ శ్రీనివాస్ నాయుడు, అర్లాబు సాయి కుమార్, బొడ్డ సుధా, తుడుము శ్యాం, తాంగుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యువతతోనే దేశ భవిష్యత్తు

## పాడేరు మండల విద్యాఖాధికారిని సిహెచ్ సరస్వతీ దేవి




పాడేరు,మార్చి23, ప్రభాతవార్త

యువత ఉద్యోగాలు చేసే స్థాయి నుండి ఇచ్చే స్థాయికి ఎదగాలనే సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎస్‌సిఈఆర్‌టి సమగ్ర శిక్ష పర్యవేక్షణలో ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థి దశ నుంచే వ్యవస్థాపక మనస్తత్వం అలవాటు చేయాలనే దృక్పథంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఈ వ్యవస్థాపక మనస్తత్వ అభివృద్ధి కార్యక్రమం అమలు చేస్తోందని పాడేరు మండల విద్యాఖాధికారిని సిహెచ్ సరస్వతీ దేవి పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈ ప్రత్యేక కార్యక్రమం 162 పాఠశాలల్లోని 215 ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి తద్వారా తొమ్మిదో తరగతి చదువుతున్న 7,591 మంది విద్యార్థులను దీనిలో భాగస్వామ్యం చేయటం జరిగిందని ఎం ఈ ఓ సరస్వతీ దేవి తెలిపారు. బుధవారం జిల్లా స్థాయిలో ప్రాజెక్ట్ ఎక్స్‌పోను గవర్నమెంట్ హైస్కూల్‌లో నిర్వహించగా ఎమ్ఈఓ సరస్వతీ దేవి, జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ రాంమూర్తి నాయుడు పరిశీలకులుగా వ్యవహరించారు. పిల్లల భవిష్యత్తుకు ఊతమిచ్చే ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో రావాలని, నేడు ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్‌కు ధీటుగా ఎదగటం ఆనందంగా ఉందని ఎక్స్‌పో ఎక్సమినేర్, జిల్లా సైన్స్ కో–ఆర్డినేటర్ రాంమూర్తి నాయుడు అన్నారు. అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా నుండి 139 పాఠశాలలు 403 ప్రాజెక్టులు చేయగా వాటి నుండి 10 ఉత్తమ ప్రాజెక్టులు ఈ జిల్లా స్థాయి ఎక్స్‌పోలో పోటీపడగా రాజవొమ్మంగి మండలం శింగంపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల, బాలికల ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు 28న విజయవాడలో జరుగు రాష్ట్ర స్థాయి ఎక్స్‌పోకు అర్హత సాధించాయని ఈఎండిపి జిల్లా మేనేజర్ అందే దిలీప్ కుమార్ తెలిపారు. పాఠశాల హెచ్ఎమ్ కె.కృష్ణమూర్తి, మెంటార్ టీచర్‌లు పి.ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయకుమార్‌కి పర్యావరణ శాస్త్రంలో ఆంధ్రా యూనివర్శిటీ డాక్టరేట్

పాడేరు, మార్చి 23 ప్రభాతవార్త



ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన ఎ.యు. కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ శాస్త్రం విభాగం ఆచార్య ఎ.జె. సాల్మన్ రాజు, ఆచార్య బి.కిషోర్ బాబు (ఇంజనీరింగ్ కెమిస్ట్రీ విభాగం, ఎ.యు. కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్) వారి ఫైటో కెమికల్ అండ్ బయోలాజికల్ ఇవాల్యుయేషన్ ఆఫ్ ట్రెడిషనల్ డిసినల్ ప్లాంట్ స్పీసీస్, ఏగల్ మార్క్‌లోస్ (ఎల్.) కొరియా (రుటాసి) అండ్ బొంబాక్స్ సీబా ఎల్. మాల్వేసి అనే అంశంపై పరిశోధన చేసినందులకుగాను ఎ.విజయ కుమార్‌కి డాక్టరేట్ ప్రధానం చేశారు. ఎ.యు. ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద్‌రెడ్డి, ఎ.విజయ కుమార్‌కి పి.హెచ్.డి. డిగ్రీని అందించి అభినందించారు. అదే విధంగా పలువురు ఆచార్యులు, పరిశోధకులు విజయకుమార్‌కి అభినందనలు తెలిపారు.

# 24న ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం

పీఎం పాలెం, మార్చి 23 ప్రభాతవార్త

ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఈనెల 23న క్షయ వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ సమావేశంలో భాగంగా జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 9గం. నుంచి మధ్యాహ్నం 1గం. వరకు పలు అవగాహన, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిభ కనపరచిన వారికి ప్రశంసా పత్రాలు ఇవ్వడం, క్షయ మీద అవగాహన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు. ఈ ఏడాది 2023కి గాను ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా మనం క్షయ వ్యాధి నిర్మూలించడం అనే నినాదంతో ముందుకు వెళ్లాలని అనే కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు పలు అవగాహనా కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించడం ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయుటకు అందులో భాగంగా 24 నుంచి ఏప్రిల్ 13వరకు క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంపై అవగాహన సదస్సులు నిర్వహించడానికి సన్నాహాలు చేశారని తెలిపారు. విశాఖపట్నం జిల్లాలో 24 కళ్లే పరీక్షా కేంద్రాలు ద్వారా రోగికి టీబీ నిర్ధారణ పరీక్షలు జరిపి వ్యాధి గ్రస్తులకు 24గం. లో టీబీ మందులు ప్రారంభించడం జరుగుతుందని, జిల్లాలో 2023 మార్చి నాటికి 2077 మంది టీబీ మందులు వాడుతున్నారని వాళ్లందరికీ టీబీ మందులు పూర్తిగా ఉచితంగా అందివ్వడం జరుగుతుందని వైద్య తనిఖీలు కూడా పూర్తిగా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, జిల్లా ప్రభుత్వ ఛాతి, అంటువ్యాధుల ఆసుపత్రిలో 30 పడకల ఎండిఆర్‌టిబి వార్డు ద్వారా మొండి క్షయతో బాధ పడుతున్న రోగులకు వైద్యసహాయం పూర్తిగా ఉచితంగా అందించబడుతుందని తెలిపారు. ఎవరైతే క్రమం తప్పకుండా 6 నెలలు పూర్తిగా తీసుకుంటారో అటువంటి వారికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని ప్రతీ ఒక్కరూ తమ వంతు ప్రయత్నంగా ముందుకు వచ్చి క్షయ వ్యాధి రహిత సమాజాన్ని నిర్మూలించాలని అందుకు క్షయ వ్యాధి నిర్ధారణ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు.

# రామలింగేశ్వర స్వామి, సీతారామ స్వామి దేవాలయాలను సందర్శించిన విశాఖ డెయిరీ చైర్మన్

యలమంచిలి, మార్చి 23 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో కొత్తపేట రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం శ్రీ సీతారామ స్వామి దేవాలయాలు గురువారం సందర్శించిన ఎంఎస్ఎన్ ఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్. పట్టణంలో ఈ రెండు దేవాలయాల్లో అభివృద్ధి పనులు, దేవాలయాల పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఈ పనులను ఆడారి ఆనంద్ కుమార్ పరిశీలించారు. అనంతరం కమిటీ సభ్యులకు కొన్ని సూచనలు సలహాలు చేశారు. అవసరమైన సహాయ సహకారాలను అందజేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్థిక అభివృద్ధి నగర అభివృద్ధి ప్రధమ లక్ష్యం

## బోట్ రేసింగ్, కైట్ ఫెస్టివల్‌లలో గెలుపొందిన వారికి బహుమతులు అందించిన నగర మేయర్

విశాఖపట్నం, మార్చి 23 ప్రభాతవార్త

నగరాన్ని అన్ని విధాల తీర్చిదిద్దడమే జి–20 ముఖ్య ఉద్దేశమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె బోట్ రైడింగ్, కైట్ ఫెస్టివల్‌లో గెలుపొందిన వారికి ఆర్కే బీచ్ కాళీమాత గుడి ప్రాంగణంలో ఉన్న వేదిక వద్ద జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబుతో కలిసి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జి–20 సదస్సుకు దాదాపు 45 దేశాల నుండి విదేశీయులు, అధికార్లు, ప్రతినిధులు వస్తున్నారని, వారందరికీ ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే జివిఎంసి అన్ని ఏర్పాట్లు చేసిందని పేర్కొన్నారు. జి–20 సదస్సులో పెట్టుబడులు పెట్టేందుకు నగరంలో అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని తెలియజేయవలసిన ఆవశ్యకత ఉందన్నారు. పెట్టుబడులు పెట్టి పలు ప్రాంతాలను అభివృద్ధి చేయడమే జి–20 ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు. అనంతరం జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు మాట్లాడుతూ ఈ నెల 28, 29వ తేదీలలో జి–20 సదస్సు కోసం విశాఖ వేదిక కాబోతుందని, అందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ప్రపంచంలో అన్ని దేశాలు ఒక గ్రూపుగా ఏర్పడి ఆర్థిక అభివృద్ధి, నగర అభివృద్ధి చేయడమే విధానమని తెలిపారు. ఇందులో భాగంగా జన్ భాగీదారి కార్యక్రమం ప్రవేశపెట్టారని జన్ భాగీదారి అంటే ప్రజలను భాగస్వామ్యం చేయడమే లక్ష్యమని తెలిపారు. అందులో భాగంగా 22, 23వ తేదీలలో దేశ విదేశీయ అధికారులు, కమిషనర్లుతో కలిసి వర్క్ షాప్ నిర్వహించడం అయిందని, అలాగే 21న ప్రజలను భాగస్వామ్యం చేస్తూ యోగా నిర్వహించామని, 23వ తేదీన బోట్ రేసింగ్, కైట్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగిందని, అంతేకాకుండా 24, 26వ తేదీలలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అన్నింటిలోను ప్రజలందరూ భాగస్వాములై పాల్గొనాలని తెలిపారు. అంతేకాకుండా జి–20 సదస్సుకు విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్ది అతిథులు మరిచిపోలేని నగరంగా సుందరకించడం జరిగిందన్నారు. అనంతరం బోటు రేసింగ్‌లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరు సతీష్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కల్చరల్ సీఈఓ మల్లికార్జునరావు, అదనపు కమిషనర్లు ఎస్ఎస్ వర్మ, వై శ్రీనివాసరావు, డా.వి.సన్యాసిరావు, కార్యదర్శి నల్లన్నయ్య, జోనల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాత భవనం కుప్పకూలి ముగ్గురు మృత్యువాత పడడం దురదృష్టకరం

5వ పేజీ తరువాయి

పొందుతున్నారని తెలిపారు. సంఘటన స్థలంలో చనిపోయిన వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ ఇది ఎంతో భాధాకరమైన విషయమని ఇటువంటి సంఘటనలో పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆ కుటుంబాన్ని జీవీఎంసీ తరుపున ఆదుకుంటామని తెలిపారు. ఈ భవనం దాదాపు 40 సంవత్సరాలు క్రితం నిర్మించినదని రెండు రోజులు కురుస్తున్న భారీ వర్షాలకు భవనం కుప్పకూలిందని అధికారులు అంచనా వేస్తున్నారని తెలిపారు. ప్రమాదం స్థలంలో ఎస్‌డిఆర్ఎఫ్ 25 మందితో కూడిన బృందం సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టిందని చుట్టుపక్కల ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా డబ్రీస్ తొలగించాలని నాలుగవ జోన్ పరిధి పురాతన నగరము కావున చాలావరకు పురాతన భవనాలు ఉన్నాయని వాటన్నిటినీ పరిశీలించి ప్రమాదం వాటిల్లే భవనాలను నోటీసులు ఇచ్చి ఆయా ఇంటి యాజమానులతో మాట్లాడి వారిని ఖాళీ చేయించే ప్రయత్నం చేయాలని జీవీఎంసీ కమిషనర్ పి రాజబాబు కు సూచించారు. అనంతరం కమిషనర్ పి రాజబాబు మాట్లాడుతూ ఇటువంటి సంఘటన జరగడం దురదృష్ణకరమని జీవీఎంసీ యాంత్రాంగం సహాయ చర్యలు వెంటనే ప్రారంభించిందని తెలిపారు. నగరంలో ఉన్న పురాతన భవనాలను గుర్తించి ఒక నివేదిక ఇవ్వాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. పురాతన భవనాలను ఆ భవన మాజమానుల తో మాట్లాడి ఖాళీ చేయించి ప్రమాదపు అంచుల్లో ఉన్న భవనాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఎవరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా భవన వ్యర్థాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆ కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# హాత విధీ..!

5వ పేజీ తరువాయి

రామకృష్ణ మిషన్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నారు. అలాగే రెండవ అంతస్తులో భార్యభర్తలు గమ్మలక్ష్మీపురంలో చెందిన సన్నపు కృష్ణ(30), పాతిక రోజా రాణి(29) నివసిస్తున్నారు.. ఇదిలా ఉండగా సోమవారం ఉగాది పండుగను ఆ భవనంలో ఉన్న వాళ్లందరూ ఎవరికివాళ్ళుగా సంతోషంగా చేసుకొన్నారు. ఇకపోతే ఫస్ట్ ఫ్లోర్ నివాసం ఉండే కుటుంబంలోని వాలు మాత్రం ఉగాదితో పాటుగా సాకేటి అంజలి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. అందరూ సంతోషాలతో వేడుకలు జరుపుకున్న అనంతరం భోజనాలు ముగించుకని నిద్రపోయారు. సరిగ్గా అర్ధరాత్రి దాటాక ఒక్కసారిగా వాళ్లు నివసించే మూడంతస్తుల భవనం కుప్పకూలింది. గాఢ నిద్రలో ఉన్న వాళ్ళు ఏం జరిగిందో అని తేరుకొనే లోపే భవనం శిధిలాల కింద చిక్కుకున్నారు. భవనంలో నివసించే ఆమూడు కుటుంబాల్లో కొందరు శిథిలాల్లో చిక్కుకోగా కొందరు మాత్రం అప్రమతమైన తప్పించుకొన్నారు. అర్ధరాత్రి ఒక్కసారిగా భవనం కుప్పకూలడంతో వచ్చిన శబ్దంతో స్థానికులు ఉలిక్కిపడి నిద్రలేచి చూసే సరకి మూడంతస్తుల భవనం కుప్పకూలడాన్ని గమనించారు. వెంటనే సమాచారం అందించగా రంగంలోకి దిగిన ఎన్టీఆర్ఎఫ్ ఫైర్ సిబ్బంది పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో అప్పటికే సాకేటి అంజలి, ఆమె సోదరుడు దుర్గాప్రసాద్‌తో పాటు బిహార్‌కి చోటు మృతి చెందారు. మరో ఐదుగురు సన్నాపు కృష్ణ, పాతిక రాజా రాణి, సాకేటి రామారావు, సాకేటి కళ్యాణి, కొమ్మిశెట్టి శివశకంకర్‌లు తీవ్రంగా గాయపడటంతో వారిని చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కి తరలించారు. మహారాణిపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాపు చేస్తున్నారు.

### వర్షాల కారణంగా కుప్పకూలిన భవనం...

విశాఖలో సోమవారం అర్ధరాత్రి రామోజోగిపేటలో మూడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనతో విశాఖలో విషాదఛాయలు అలముకున్నాయి. సమాచారం అందుకొన్న డిసిపి సుమిత్ సునీల్ గరుడ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. అలాగే జీవివిఎంసీ కమిషనర్ రాజాబాబు, ఆర్డీఓలు కూడా అక్కడికి చేరుకొని ప్రమాదం గురించి తెలుసుకొన్నారు, కుప్పకూలిన ఆ భవనం పురాతనమైనదిగా అధికారలు గుర్తించారు. గత మూడు రోజులుగా భారీగా కూరుతున్న వర్షాల కారణంగా పురాతన మూడంతస్తులు భవనం కూలినట్టు ప్రాధమికంగా నిర్ధారించారు. అలాగే ప్రమాదం స్థలానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన జేడీ లక్ష్మీనారాయణ, మాధవ్‌లతో పాటుగా ఇతర నాయకులు చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

### విషాదంలో రామజోగిపేట

పండుగ పూట విశాఖ నగరంలో ఎవరూ ఊహించని విధంగా జరిగిన ఘోర ప్రమాదం కారణంగా రామజోగిపేటలో విషాద చాయలు అలముకున్నాయి. మూడంతస్తుల బిల్డింగ్ ఉన్నట్టుంది పేక మేడలా కుప్పకూలిపోవడంతో అల్లారు ముద్దుగా పెంచుకొంటున్న ఇద్దరి పిల్లలను మృత్యువు కబలించిదంటూ అదే ప్రమాదంలో గాయపడి బయటపడిన తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు. ఈ దుర్ఘటన మృతుల్లో ఒకరైన అంజలి పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్న గంటలోనే ప్రమాదం జరగడం. సోదరుడితో కలిసి ప్రాణాలు కోల్పోవడం స్థానికుల్ని తీవ్రంగా కలిచి వేసింది. అలాగే పొట్ట చేతిని పట్టుకొని బీహార్ నుండి విశాఖ గంటలో ప్రమాదం జరగడం, సోదరుడితో కలిసి ప్రాణాలు కోల్పోవడం స్థానికుల్ని తీవ్రంగా కలచివేసింది. అలాగే పొట్ట చేతిని పట్టుకొని బీహార్ నుండి విశాఖ వచ్చి జీవిస్తున్న మున్నా కూడా ఈ ప్రమాదంలో మరణించాడని సమాచారం తెలుసుకొన్న అతని బంధువులు కూడా కన్నీరుమున్నీరయ్యారు.

# మూడు జిల్లాల బీసీ విభాగం జోనల్ ఇన్చార్జిగా డా.తుళ్లి

5వపేజీ తరువాయి

జగన్మోహన్‌రెడ్డి మాత్రమే టీడీపీ పార్టీ ఇతర పార్టీలు బీసీలను ఓటు బ్యాంకు చూబూరా తప్ప వాళ్లకి జగనన్న రాజ్యాధికారం ఇవ్వాలని డిప్యూటీ, సీఎంలు మంత్రులు గాను మేయర్లు గాను డిప్యూటీ మేయర్లు గాను మున్సిపల్ చైర్మన్ చైర్మన్లను కార్పొరేటర్లను వార్డు మెంబర్లను ఎంతోమందిని 50శాతం పైగా బీసీలను నియమించిన ఏకైక వ్యక్తి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాత్రమే బీసీల అభివృద్ధి జరగాలంటే అది ఒక జగనన్నకే సాధ్యం.

# తన రాజీనామా ఆమోదం పొందలేదు

5వ పేజీ తరువాయి

ఉంది. అలాగే జనసేనకు ఉన్న ఒక సభ్యుడు కూడా ఆ పార్టీకి దూరమయ్యారు. వైఎస్సార్సీపీకి స్పష్టమైన ఆధిక్యత ఉండడంతో ఏడు స్థానాలకు అభ్యర్థులను బరిలో దించింది. ఈ క్రమంలో ఒక స్థానం గెలపడానికి టిడీపీ అన్ని ప్రయత్నాలు చేస్తుంది అని అన్నారు. ఏపీ అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఇద్దరు ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆనం రాంనారాయణరెడ్డిలు పార్టీపై తిరుగుబాటు ప్రదర్శించారు ఈ రెండు ఓట్లు టీడీపీకు వెళ్లే అవకాశాలున్నాయి. అంటే ఈ ఇద్దరు అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఓటేస్తే టీడీపీ కు ఇప్పుడున్న బలం 18కు రెండు అదనంగా పెరిగి 20కు చేరుకుంటుంది. అంటే టీడీపీ అభ్యర్థి అనూరాధ గెలవాలంటే మరో రెండు ఓట్లు కావల్సి ఉంటాయి. అధికార పార్టీలో ఉంటూ లోలోపల అసమ్మతిగా ఉన్న ఎమె మ్మెల్యేలపై టీడీపీ గాలం వేసినట్టు అర్ధమౌతోంది. టీడీపీ కనీసం ముగ్గురిని టార్గెట్ చేసినట్టుగా సమాచారం ఒకవేళ టీడీపీ వ్యూహం ఫలిస్తే అధికార పార్టీ ఓ స్థానం కోల్పోవడం ఖాయం ఈ పరిస్థితులు ఎదురు కాకుండా ఉండేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని అవకాశాల్ని పరిశీలిస్తోంది. వైసీపీ ప్రస్తుతం తన బలాన్ని 154గానే తీసుకుంటూ 7 టీమ్‌లుగా విభజించి ఒక్కొక్కరికి ఒక్కొక్క లీడర్ అప్పగించారు. అసంతృప్తితో ఉన్న ఆ ఇద్దరు తప్ప మరే ఓటు పోకూడదనే ఉద్దేశ్యంతో ప్రతి ఒక్కరిపై నిశిత పరిశీలన చేస్తోంది. ప్రతి ఒక్కరిపై నిశిత పరిశీలన చేస్తోంది. వచ్చే ఎన్నికల్లో పనితీరు ఆధారంగా కొందరు టికెట్లు కోల్పోయే అవకాశాలున్నాయి, అలాంటి వారిని టీడీపీ టార్గెట్ చేసినట్టుగా తెలియజేయడంతో అధికార పార్టీలో ఈ టెన్షన్ ప్రారంభమైంది.

## గిరిజన ప్రాంతంలో వారపు సంతలలో ప్రత్యేక దుకాణాలు : నాబార్డ్ ఏజీఎం శ్రీనివాసరావు



చింతపల్లి మార్చి 23 ప్రభాతవార్త

గిరిజన ప్రాంతాల్లోని వారపుసంతాల్లో దుకాణాల నిర్వహణ కు వీలుగా నాబార్డ్, ఆయా గ్రామ పంచాయితీల సహకారం తో ప్రత్యేకంగా షెడ్లను నిర్మిస్తున్నామని అందులో వివిధ రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు నాబార్డు ఈజి ఎం. శ్రీనివాసరావు తెలిపారు. గురువారం చింతపల్లిలో 20.5 లక్షల వ్యయంతో 40 దుకాణాల నిర్మాణ పనులు ఇటీ వల ప్రారంభమయ్యాయని, ఇందుకోసం నా వార్డు 15 లక్షలు నిధులు కేటాయించగా పంచాయతీ నుంచి 5.50 లక్షల నిధులను కేటాయించినట్లు ఆయన తెలిపారు. సంత జరిగే ప్రాంతంలో జరుగు తున్న షెడ్ల నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. ప్రస్తుతానికి 40 దుకాణాలు నిర్మిస్తున్నామ న్నారు. దూర ప్రాంతాల నుంచి గిరిజనులు వారపు సంతలో తీసుకువచ్చే అటవీ, వ్యవసాయ ఉత్పత్తులు నిలువ చేసేం దుకు వీలుగా ప్రత్యేకంగా గోదాములు నిర్వహిస్తున్నామన్నారు. తాగునీటి సౌకర్యంతో పాటు వీధి దీపాలు మరుగు దొడ్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు పంచాయితీతో కలిపి తాము అవసరమైన తోడ్పాటును అందిస్తామన్నారు. గిరిజన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే ఏటి గైరంపేట పంచాయతీ, రావణాపల్లి గూడెం కొత్తవీధి మండలం పెదవలసలో నాబార్డ్ సాయంతో సంత దుకా ణాలు నిర్మిం చామని ఆయన తెలిపారు. చింతపల్లిలో ప్రస్తుతం ప్రతి బుధవారం జరిగే వారపు సంతలో సుమారు 350 వరకు దుకాణాలు ఉన్నాయన్నారు. వారందరికీ ప్రత్యేకంగా దుకాణాలు కేటాయించేలా పంచాయతీ తరపునుంచి జిల్లా కలెక్టర్‌ను కోరనున్నట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. కన్సల్టెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్, వైసీపీ మండల అధ్యక్షుడు మోరి రవి, వైసిపి నాయకులు హేమంత్ పాల్గొన్నారు.

## సేవ్ జర్నలిజం డే జర్నలిస్టులు నిరసన కార్యక్రమం



చింతపల్లి, మార్చి 23 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్, రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు సేవ్ జర్నలిజం నిరసన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ప్రెస్‌క్లబ్ కార్యాలయం నుండి హనుమాన్ జంక్షన్ బస్టాండ్ వరకు పలు వినాదాలు చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పాలకుల దృష్టి తీసుకు వెళ్ళటానికి ఈ కార్యక్రమం చేపట్టారు. జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని, పత్రికారంగ అస్తిత్వంను పరిరక్షించాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, జర్నలిస్టుల భద్రతా చట్టం అమలు చేయాలని, జర్నలిస్టులుకు ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్లు, హెల్త్ ఇన్సూరెన్స్ పథకాలు, అమలు చేయాలని ఈ సందర్భంగా వినాదాలు చేశారు. అనంతరం ఈ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని చింతపల్లి తహశీల్దార్ అందచేశారు. ప్రింట్ మీడియా అధ్యక్షుడు సతీష్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు, వనరాజు, చింతపల్లి, జీకే వీధి ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం మండల అధ్యక్షుడుగా మోడెం నరేష్ నియామకం



వి.ఆర్.పురం, మార్చి 23,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం వి.ఆర్.పురం మండల అధ్యక్షుడుగా, రేఖపల్లి (గొల్లగూడెం) గ్రామానికి చెందిన మోడెం నరేష్ నియమితులయ్యారు. గురువారం ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్రా శ్రీనివాస్ యాదవ్ నుండి నరేష్‌కు నియామక పత్రం అందింది. ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం మండల అధ్యక్షులుగా, మోడెం నరేష్, ఉపాధ్యక్షులుగా రామవరం గ్రామానికి చెందిన మాడి ముత్యాలరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా యాదవ సంఘం మండల అధ్యక్షులుగా నియమితులైన నరేష్ ప్రభాతవార్తతో మాట్లాడారు. తనపై నమ్మకం, విశ్వాసంతో తనకు యాదవ సంఘం మండల అధ్యక్షుడిగా నియమించిన పార్టీ అధిష్టానానికి, సంఘం అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. యాదవ సోదరులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పాటుపడతానని స్పష్టం చేశాడు. యాదవ సంఘం మండల అధ్యక్షుడుగా నియమితుడైన మోడెం నరేష్‌కు, ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు, వైసిపి సీనియర్ నాయకులు మాచర్ల గంగయ్య ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## అమరవీరులకు ఘన నివాళి



అరకులోయ, మార్చి 23 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం, చరిత్ర విభాగం ఆధ్వర్యంలో అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించేందుకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, కళాశాలల ప్రిన్సిపాల్స్ డా.కె.భరత్‌కుమార్ నాయక్, డా.సిహెచ్ రామకృష్ణ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉరికంబాన్ని కూడా లెక్క చెయ్యక దేశం కోసం ప్రాణాలర్పించి, యువతలో స్ఫూర్తిని నింపిన అమరవీరులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ పిఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి మాట్లాడుతూ భారతమాతకు ధ్యాసవిముక్తి కలిగించే పోరాటంలో తెల్లవాడి గుండెలను చీల్చి చెండాడిన వీర యోధులు భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ డా.పి.కొండబాబు అధ్యాపకులు డా.కె.పుష్పరాజు, ఎవిఆర్ ప్రసాదరావు, ఎన్.నాగేశ్వరరావు, బి.గుర్రయ్య, ఎం.అనితకుమారి, ఎస్.రాజు, వి.కామేశ్వరరావు, ఎస్.అప్పారావు, కె.గోపాలకృష్ణ, ఎస్.అన్నపూర్ణ, జి.సంధ్య, పి.శోభన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పట్టాసి ఫౌండేషన్ పెన్నులు, పరీక్ష అట్టలు పంపిణీ



అరకులోయ, మార్చి 23, ప్రభాతవార్త

గిరిజన ప్రాంతంలో విశేష సేవా కార్యక్రమాలు చేపడుతున్న పట్టాసి ఫౌండేషన్ గురువారం పదవ తరగతి పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్న విద్యార్థులకు పరీక్ష అట్టలు పెన్నులు పంపిణీ చేసి తమ శుభాకాంక్షలు తెలిపారు. దీనిలో భాగంగా అరకులోయ రవ్వలగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలలో పట్టాసి ఫౌండేషన్ సభ్యులు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి పరీక్ష రాయుటకు కావలసిన పెన్నులు, పరీక్ష అట్టలు, పెన్సిల్, ఎరేజర్ పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.సిహెచ్.రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులందరూ భయాన్ని వీడి పరీక్షలకు సంసిద్ధులు కావాలని, పరీక్ష ముందు రోజు మానసికంగా దృఢంగా ఏ విధంగా ఉండాలో తెలిపారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్‌బి. కేందు, పట్టాసి ఫౌండే షన్ ప్రతినిధులు పట్టాసి నారాయణ, జగ్జీవన్‌రావ్, ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం నాగం నాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు జరా సోమేశ్వరరావు, భాస్కర్ రెడ్డి, సుబ్బారావు ప్రశాంత్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా లింగంపేట నూకాలమ్మ అమ్మవారి పండుగ



గొలుగొండ, మార్చి 23 ప్రభాతవార్త

గొలుగొండ మండలం లింగంపేట నూకాలమ్మ అమ్మవారి కొత్త అమావాస్య పండుగ మూడు రోజులు పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. భక్తులు ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకునే విధంగా కృష్ణదేవిపేట ఇన్‌చార్జి ఎస్‌ఐ నారాయణరావు భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు.

## భగత్ సింగ్ తెగువ సైద్ధాంతిక పట్టుత్వం నేటి యువత ఆదర్శం

హుకుంపేట, మార్చి 23 ప్రభాతవార్త



స్వాతంత్రోద్యమంలో భగత్ సింగ్ చూపిన తెగువ సైద్ధాంతిక పట్టుత్వం నేటి యువత ముందు స్ఫూర్తి దాయకంగా నిలిచిందని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. హుకుంపేట మండల కేంద్రంలో గురువారం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ చూపిన తెగువ ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచి పోయిందన్నారు. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం నుండి మతోన్మాదం వరకు స్పష్టమైన వైఖరిని గుర్తించిన మహనీయుడు అన్నారు. తన జీవితంలో తుది వరకు లౌకిక వాదిగా మిగిలి నాస్తికునిగా జీవించాడని తెలిపారు. మతం వ్యక్తిగత అంశంగా ఉండాలని రాజకీయాల్లోకి చొరబడి మతోన్మాద రూపంగా తీసుకుంటున్నప్పుడు దానిని పెద్ద శత్రువుగా ఎదుర్కోవాలని ఉద్ఘాటించారు. మతం పేరుతో అబద్ధాలు పలుకుతూ అటు రాజ్యాంగ సతులుగా పాలకులుగా ఉండటం ప్రస్తుతం మనమే ఎదుర్కొంటున్న పెను ప్రమాదమని ఎందుకంటే వారిని విమర్శించిన వారిని హత్య చేయడానికి కూడా వెనకడుగు వేయడం లేదన్నారు. తప్పుడు సిద్ధాంతాలతో తమ వైపుకు మలుచుకోవాలని ప్రయత్నిస్తున్న టువంటి ప్రజాతంత్ర శక్తులను వారి చర్యలను ప్రతిఘటించడానికి ముందుకు రావాలని కోరారు. ప్రస్తుతం అటువంటి తప్పుడు ప్రచారాలతో ఇంటికో ఉద్యోగం ఇస్తామని ప్రజలను వంచించిన రాష్ట్ర వైసీపీ పాలన ప్రజలు గమనిస్తున్నారని తప్పక ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొర్ర తులసి రావు పార్టీ సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ సాగర సుబ్బారావు అరకు పార్లమెంటరీ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ రాజు మండల ప్రధాన కార్యదర్శి సరిగం సూర్యకాంతం, తామర్ల సత్యనారాయణ దారుల సర్పంచ్ పాండురంగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లకు ఏఐఎస్ఎఫ్ ఘన నివాళులు



అరకులోయ, మార్చి 23, ప్రభాతవార్త

బ్రిటిష్ వారి గుండెల్లో గుబులు పుట్టించిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 92వ వర్ధంతి సందర్భంగా అరకులోయ మండలంలో గురువారం ఏఐఎస్ఎఫ్ (అఖిల భారత విద్యార్థి సమాఖ్య) జిల్లా కన్వీనర్ కె.రాజశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కె.రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత అందరూ కూడ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్‌ల పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని బ్రిటిషు పాలనకు వ్యతిరేకంగా పోరాడి భారత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన భారత రత్నాలు సర్దార్ భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు అన్నారు. ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి ఒకే చోట చదివి స్వతంత్ర సంగ్రామంలో వీరోచితమైన పోరాటాలు నిర్వహించి భారత యువతకు ఆదర్శప్రాయంగా నిలిచిన ఉద్యమకారులు అని గుర్తు చేశారు. 1919లో జరిగిన జలయన్ వాలా బాగ్‌లో బ్రిటీష్ వారు జరిపిన కాల్పుల్లో భారతీయులు 379 మంది చనిపోగా, వేల మంది గాయపడ్డారన్నారు. ఈ సంఘటన వారిని ఉద్యమాన్ని మరింత తీవ్ర ప్రభావం చూపిందన్నారు. అనేక విప్లవాత్మక సంస్థలో ఉంటూ హిందూస్తాన్ గణతంత్ర సంఘంలో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ అందులో నాయకుడుగా ఎదిగి తర్వాత దానిని హిందుస్తాన్ సామ్యవాద గణతంత్ర సంఘంగా మార్చి రాజకీయ ఖైదీలకు హక్కులు ఉండాలనీ 64 రోజులు నిరాహార దీక్ష చేసి విజయం సాధించారన్నారు. సాండర్స్ హత్యా విచారణ అనంతరం 1931 మార్చి 24న ఉరి తీయాలని తీర్పు వెలువడింది. ఉరి తీసేముందు నీ చివరి కోరిక ఏమిటి భగత్ సింగ్‌ని జైలు అధికారి అడిగితే రష్యా పోరాట యోధులు విఐ లెనిన్ జీవిత చరిత్ర చదువుతున్నాను. ఒక విప్లవ కారుడు మరో విప్లవ కారుడుతో మాట్లాడుతున్నానని చెప్పడం యువతకు ఆలోచించేలా చేస్తుందన్నారు. ప్రజలందరూ దేశ వ్యాప్తంగా పెద్దఎత్తున అందోళన చేస్తున్న నేపథ్యంలో మార్చి 23వ తేదిన నిబంధనలకు విరుద్ధంగా ఒక రోజు ముందు ఉరితీశారు. సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పోరాడి వీర మరణం పొందిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ ఉద్యమ స్ఫూర్తితో విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధన కొసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ, ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ఆరోగ్యం, ఉత్సాహం : చైర్మన్ వరలక్ష్మి



ఎటపాక, మార్చి 23, ప్రభాతవార్త

యోగ ఆసనాలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసం, ఆరోగ్యం కలుగుతుందని డా.పాల్‌రాజ్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వరలక్ష్మి, కార్యదర్శి జక్కరయ్య అన్నారు. గురువారం పాల్‌రాజ్ ఇంజనీరింగ్ కళాశాలలో హార్ట్ ఫుల్‌నెస్ వారి అధ్వర్యంలో యోగా ట్రైనర్ అదిశేషు విద్యార్థులకు యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే యోగాసనాలు వేసి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఎదగాలన్నారు. యోగాతో ఎముకలు, శరీరం దృఢంగా ఉంటాయ న్నారు. యోగాతో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని కొన్ని యోగసనాలు మీదకు ఆక్సిజన్ సరఫరాను పెంచి మెదడు పనితీరును మెరుగు పరుస్తాయని తద్వారా మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని యోగా అనేది మనసును, శరీరాన్ని నియంత్రణలో ఉంచుకునేందుకు ఉపయోగ పడే సాధనం అని క్రమం తప్పకుండా యోగాభ్యాసం చేయడం వల్ల శారీరక సమతుల్యతను మెరుగుపరచటమే కాకుండా ఒత్తిడి, ఆందోళన లక్షణాలు తగ్గుతాయని అధ్యాయనాలు చెబుతున్నాయన్నారు. డిప్రెషన్, యాంగ్జయిటి డిజార్డర్, స్కిజోఫ్రెనియాతో సహా ఇతర మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడు తున్న వ్యక్తులలో యోగా ఒక సహజమైన థెరపీలాగ ఉపయోగపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. నిరాశ, నిద్రలేమితో బాధపడేవారు యోగాభ్యాసాలు చేయడం ద్వారా ఉపశమనం పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హాథిరామ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ గెలుపు పట్ల హర్షం



ఎటపాక, మార్చి 23, ప్రభాతవార్త

తాత్కాలిక అసెంబ్లీ భవనంలో గురువారం జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకపా అభ్యర్థిపై టిడిపి అభ్యర్థి పంచుమర్తి అనురాధ గెలుపుపై మండల టిడిపి శ్రేణులు అభిమానులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వల్లభనేని చందు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కూడా టిడిపి ఘన విజయం సాధిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు.

## శ్రీ నూకాలమ్మ అమ్మవారు హుండీ లెక్కింపు



భీమునిపట్నం, మార్చి 23, ప్రభాతవార్త

భీమిలి శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా 2023 సంవత్సరం రూ.11,32,287లు ఆదాయం వచ్చింది. ఇందులో టికెట్ల ద్వారా రూ.5,85,360 హుండీలు ద్వారా రూ.5,46,927లు ఆదాయం వచ్చింది. గత 2022 సంవత్సరం టికెట్ల ద్వారా రూ.6,79,235లు, హుండీలు ద్వారా రూ. 5,33,539లు వెరసి రూ.12,12,774లు వచ్చింది. గత సంవత్సరం తగులు మిగులు అమావాస్యతో 3 రోజులు కలెక్షన్ రాగా, ఈ సంవత్సరము అమావాస్య ఒకరోజు రావడంతో 2 రోజులు మాత్రమే కలెక్షన్ వచ్చినదని ఆలయ కార్యనిర్వాహక అధికారి కీర్తి శ్రీనివాసరావు తెలిపారు. అహర్నిశలు శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి సేవలో తరిస్తూ ఉత్సవాన్ని విజయవంతంగా జరిపించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. 2023 ఉత్సవ కమిటీ చైర్మన్ వాసుపల్లి ఎల్లాజీ రావు (రంగ), ప్రధాన కార్యదర్శి కంటుభుక్త ప్రభాకర్ నాయుడు, కోశాధికారి కాసరపు ఎల్లాజీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ముమ్మిడి శెట్టి సునీల్, కో-ఆర్డినర్ నమ్మి శేషాద్రి యాదవ్, ఆలయ ట్రస్ట్ చైర్మన్ వాసుపల్లి కొండబాబు, గంటా నూకరాజు, కదిరి ఎల్లాజీ, అల్లిపల్లి నర్సింగరావు, సి.హెచ్.గౌరీ నాయుడు, మైలపల్లి లక్ష్మణరావు, కొక్కిరి అప్పన్న, కనకల అప్పల నాయుడు, మారోజు సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనకు విరాళం



భీమునిపట్నం, మార్చి 23, ప్రభాతవార్త

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని కలిసి రైతు భరోసా కింద భీమిలి నియోజకవర్గం నుంచి నీలాపు శంకర్ రెడ్డి పంచకర్ల సందీప్ ఆధ్వర్యంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి ఒక లక్ష రూపాయలు రైతు భరోసా విరాళం కింద ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే భీమిలి నియోజకవర్గం నుంచి కార్యకర్తలు, వాలంటీర్స్ గురించి పంచకర్ల సందీప్ అన్నయ్య అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీనికి అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కూడా సాను కూలం గా స్పందించి అందర్నీ కలవడానికి సమయాన్ని కేటాయిస్తారని చెప్పారన్నారు. శంకర్‌రెడ్డి రైతు భరోసా కింద విరాళం ఇవ్వడానికి గల ముఖ్య కారణం ఏంటంటే మా అమ్మమ్మ తాతయ్య (చిల్ల శంకర్ రెడ్డి, చిల్ల ఆదమ్మ) ఇద్దరూ కూడా రైతులని మా నియోజకవర్గం రైతాంగం కింద ముందుం దేవారు కానీ ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో మాకు రైతు ఏం చేస్తాడు అనేది తెలియకుండా పోయిందని మేము వివిధ ఉద్యోగాలు చేసుకుంటూ బతుకుతున్నా, దీని గురించి ఎటువంటి అవగాహన లేదు కాబట్టి ఏ రైతు కూడా ఆత్మహత్య చేసుకోకూడదని ఏ రైతుబిడ్డ చదువు ఆగిపోకూడదని పవన్ కళ్యాణ్ చేపట్టిన దీక్షకి మేము తోడుగా ఉండి పవన్ కళ్యాణ్‌తో నడవాలన్న ఉద్దేశంతో ఈ రైతు సంఘానికి లక్ష రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## భగత్ సింగ్, సుఖదేవ్ రాజు గురు వర్ధంతి వేడుకలు



భీమునిపట్నం, మార్చి 23, ప్రభాతవార్త

భగత్ సింగ్, సుఖదేవ్ రాజు గురు వర్ధంతి వేడుకలు చిట్టివలస సిఐటియు ఆఫీసులో జరిగాయి. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సిఐటియు నాయకులు పాల్గొన్నారు. దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణాలు విడిచిన అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ వర్ధంతి వేడుకల్లో సిఐటియు ఆర్.ఎస్.ఎన్.మూర్తి, రవ్వ నర్సింగరావు, ఎస్.అప్పల నాయుడు, డి.బాబాజీ, డివైఎఫ్ఐ శ్రీనివాస్ వర్మ, సోం వెంకట్ వెంకట్రావు పాల్గొన్నారు.

## విప్లవవీరులకు ఘన నివాళి

భీమునిపట్నం, మార్చి 23, ప్రభాతవార్త



దేశ ప్రజలలో విప్లవస్ఫూర్తిని నింపి భారత స్వాతంత్ర ఉద్యమాన్ని మరో మెట్టు ఎక్కించిన సమర యోధులు విప్రవ జ్యోతులు భగత్ సింగ్, రాజ్‌గురు సుఖదేవ్‌లు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని డైట్ ప్రిన్సిపాల్ మాణిక్యం నాయుడు అన్నారు. గురువారం అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కళాశాలలో అధ్యాపకులు, చాత్రోపాధ్యాయులు అమరవీరులకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1928లో సైమన్ కమీషన్‌కు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో పోలీసుల లాఠీచార్జ్‌లో లాలా లజపతిరాయ్ మరణానికి ప్రతీకారంగా బ్రిటిష్ పోలీస్ అధికారి సాండర్సును హత్య చేసిన ఘటనలో భగత్ సింగ్‌ను అరెస్టు చేశారని, స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో పలు ఉద్యమ నేరాల్లో అరెస్టయినా శివరాం రాజ్‌గురు, సుఖదేవ్‌లకు జైలుశిక్ష విధించారని, వీరి అరెస్టులు ప్రజలలో ఆగ్రహం రేకెత్తించడంతోపాటు స్వాతంత్ర పోరాటం ఉధృతం కావడంతో వీరు ముగ్గురిని 1931 మార్చి 23న ప్రస్తుత పాకిస్తాన్లోని లాహెూర్ సెంట్రల్ జైలులో ఉరితీశారని అన్నారు. అనంతరం సట్లజ్ నది ప్రక్కనే వీరిని దహనం చేశారని అన్నారు. వారి త్యాగాల ఫలితంగా పొందిన భారత స్వాతంత్రాన్ని నిలుపుకునే బాధ్యత మనపైనే ఉందని, ప్రతి పౌరుడు దేశభక్తి కలిగి ఉండాలని ఉద్బోధించారు.

## టీ.నగరపాలెం తెలుగు యువత మాజీ అధ్యక్షుని నూతన వ్యాపారం ప్రారంభం

### భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం, మార్చి 23, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గ పరిధి జీవీఎంసీ ఒకటో వార్డు పరిధిలో టీ.నగరపాలెం తెలుగు యువత మాజీ అధ్యక్షుడు బర్ల నరసింగరావు నూతనంగా ప్రారంభించిన మహదేవ్ టైల్స్ షోరూం ప్రారంభోత్సవానికి భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు ఒకటో వార్డు పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన సూరిబాబు, విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పిట్ట సురేష్, పార్లమెంట్ యువత ఉపాధ్యక్షులు పిల్ల రాజేష్ ఒకటో వార్డ్ యువత అధ్యక్షులు గరే సదానంద, పద్మశాలి సాధికార కమిటీ నెంబర్ గిడుతూరి శ్రీను, పిల్లా కనక తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల నైతిక విజయం

### ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ గెలుపుపై టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, మార్చి 23, ప్రభాతవార్త

ఇది తెలుగు ప్రజల విజయమని, రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలతో పాటు, పాలకులు కూడా ఎంత వ్యతిరేకంగా ఉన్నారనే దానిపై గురువారం అసెంబ్లీలో జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీని తెలుగుదేశం గెలుచుకోవడమే నిదర్శనమని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. అసెంబ్లీ సాక్షిగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి బలపర్చిన అభ్యర్థిని పంచుమర్తి అనురాధ అఖండ మెజారిటీతో గెలవడం జగన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గర పడిందని అన్నారు. వైసిపీలో ఉన్న ఎమ్మెల్యేలే జగన్ రెడ్డి పాలనపై విసిగిపోయి ఉన్నారు అనడానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుందని అన్నారు. ఇది తెలుగు ప్రజల విజయమని, రాష్ట్రంలో ఉండే సామాన్య ప్రజలు, పట్టభద్రులు, ఉపాధ్యాయులు, చివరికి అధికారంలో ఉండే సొంతపార్టీ వైసిపీ ఎమ్మెల్యేలు కూడా రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అప్పుడే రాష్ట్రం బాగుపడుతుందని, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉంటారని కోరుకుంటున్నారని గంటా నూకరాజు అన్నారు.

## ఆనందపురం మండల విద్యాశాఖ అధికారిగా బాలిమణి



ఆనందపురం, మార్చి 23, ప్రభాతవార్త

ఆనందపురం మండలం ఇన్‌చార్జ్ విద్యాశాఖ అధికారిగా కే.బాలామణి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఎంఈఓ పద్మావతి ఇటీవల ఎన్నికల నిబంధనాలను ఉల్లంఘించి ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసినందుకు గాను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. ఈ మేరకు భీమిలి మండల విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న బాలామణికి అదనపు బాధ్యతలు అప్పగించారు. గతంలో బాలామణి మండలంలో బోయపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయినిగా సుదీర్ఘకాలం పనిచేశారు. ప్రస్తుతం భీమిలితోపాటు ఆనంద పురంలో కూడా ఈమె బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎంఈఓ నియామకం పట్ల విశాఖ జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టిఆర్ అంబేద్కర్ హర్షం వ్యక్తం చేశారు.

## కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ప్రవేశం కోసం దరఖాస్తులు స్వీకరణ

ఆనందపురం, మార్చి 23, ప్రభాతవార్త

ఆనందపురం మండలం లోడగలవానిపాలెం పంచాయితీ, నేలతేరు గ్రామంలో గల కేజీబీవీలలో బాలిక విద్యాలయాల్లో 6,11వ తరగతిలో ప్రవేశం కోసం 7,8,9 తరగతుల్లో మిగిలిన సీట్లు భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు రాష్ట్ర సమగ్ర శిక్ష పథక సంచాలకులు ఎస్.సురేష్ కుమార్ ప్రకటన జారీ చేసినట్లు కస్తూర్బా ప్రత్యేక అధికారి చంద్రకళ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 352 కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 27 నుండి ఏప్రిల్ 20 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని అనాధలు బయట పిల్లలు పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ బిపిఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు ఆన్‌లైన్లో చేసుకోవాలని తెలిపారు.

## వర్షం నీరు నిలవతో ఇబ్బంది పడుతున్న బి.తాళ్లవలస గ్రామ ప్రజలు



పద్మనాభం, మార్చి 23 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం బి.తాళ్లవలస గ్రామ ప్రజలు ఇటీవల కురిసిన వర్షాలతో గ్రామ సచివాలయం ఎదురుగా ఉన్న రోడ్డుకు మరమ్మతులు చేయకపోవడం వల్ల వర్షపు నీరు నిల్వగా ఏర్పడి ప్రజల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని ఈ విషయంపై అధికారులకు ఎన్ని మార్లు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందని పద్మనాభం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ వాపోయారు. ఇకనైనా అధికారులు స్పందించి ఈ సమస్యపై పరిష్కార మార్గం చూపించి ప్రజల రాకపోకలకు అంతరాయం కలుగుకుండా చూడాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## వర్షం పడితే చిత్తడే...



యలమంచిలి, మార్చి 23 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో గురువారం సాయంత్రం కురి సిన భారీ వర్షానికి పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో వీధులు చెరువుల వలె కనిపిస్తున్నాయని పట్టణంలో ప్రధానంగా కొన్ని వీధుల్లో కాలువలు వర్షపు నీటికి రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. పట్టణంలోని ప్రధానంగా ఎండిఓ ఆఫీస్ వీధి వ్యవసాయ కార్యాలయం దగ్గర మెయిన్ రోడ్డు మీద జలాల వీధి పలు ప్రాంతాల్లో సరి అయిన కాల వలు లేకపోవడంతో వర్షం పడితే వీధులన్నీ కాలవల్లో ఉన్న చెత్తంతా రోడ్ల మీదే దర్శనమిస్తున్నాయని గతంలో ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి స్పందన లేదని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ప్రధానంగా ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు కార్యాలయం ముందే వర్షపు నీరు రోడ్డుపై నిల్వ ఉండడంతో అధికారులు తీరు దీనికి ఉదాహరణగా చెప్పుకోవచ్చని అధికారులు వర్షాలు పడినప్పుడే తాత్కాలిక పనులు చేపడుతున్నారని పూర్తి స్థాయిలో పనులు చేపడితే ఈలాంటి పరిస్థితి రాదని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు సరియైన దృష్టి సారించి కాలవలను శుభ్రపరిచి వర్షాలు పడినప్పుడు కాలవనీయులు రోడ్లు మీద ప్రవహించే విధంగా ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.


## పోషణ పక్వాడా కార్యక్రమం



యలమంచిలి, మార్చి 23 ప్రభాతవార్త

యలమంచిలి మండలం లైను కొత్తూరు గ్రామంలో రేగుపాలెం పోతిరెడ్డిపాలెం గ్రామాల మహిళలు గర్భవతులు బాలింతలు కిషోర్ బాలికలతో గురువారం పోషణ పక్వాడాలో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. చిరుధాన్యాల వాడకం వలన గర్భవతులు బాలింతలు కిషోర్ బాలికలలో కలిగే రక్తహీనతలను నివారించవచ్చునని మిషన్ 12లో భాగంగా ప్రతి ఒక్కరికి 12 గ్రాములు హెచ్‌పి శాతం రక్తంలో కలిగి ఉండాలని బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. బాల్య వివాహాలు నివారించే విధంగా తీసుకునే చర్యలు పోషక పదార్థాలు లోపాలను నివారించే పద్ధతులపై అవగాహన కల్పించారు. వైఎస్సార్ ఇచ్చే పదార్థాలతో డెమోస్టేషన్ చేసి అవగాహన కల్పించారు. సిడిపిఓ, ఎంపీ డీవో, ఈఓఆర్‌డి, జిఎంఎస్‌కే, ఎంపిహెచ్ఓ, ఏఎన్‌ఎం ఆశ ఐకెపి సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.


## ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం



యలమంచిలి, మార్చి 23 ప్రభాతవార్త

అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా యలమంచిలి మండలం పేట బయ్యవరం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో యోగా శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ యోగా శిక్షణ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఆత్మస్థైర్యం ఆరోగ్యం బాగుంటాయని ఇది వేల సంవత్సరముల నుండి పూర్వీకుల కాలం నుండి ఈ యోగా కార్యక్రమం జరుగుతుందని ఇటువంటి కార్యక్రమం వలన విద్యార్థులలో చదువుల పట్ల ఏకాగ్రత లభిస్తుందని యోగా ట్రైనర్ పి.శంకర్రావు, టి.రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు 12 సూర్య నమస్కారాలు వాటి మంత్రాలు యోగభ్యాసనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఆకుల పాపాజీరావు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బొద్దేడ సత్యనారాయణ, ఉపాధ్యాయులు కాసులు, రవీంద్ర, ప్రవీణ, మర్రి పాపారావు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు పొంగిన శేషు గెడ్డ... ఇబ్బందులు పడ్డ వాహన చోదకులు



యలమంచిలి, మార్చి 23 ప్రభాతవార్త

యలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలో శేషు గెడ్డ ఒక్కసారిగా రోడ్డుపై నుంచి నీరు పారడంతో భయభ్రాంతులకు వాహన చోదకులు గురయ్యారు. యలమంచిలి పట్టణంలో గురువారం కురిసిన భారీ వర్షానికి అకస్మాత్తుగా గెడ్డ రోడ్డుపై నుంచి నీరు రావడంతో అటుగా రాకపోకలు సాగించే వాహన చోదకులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే చేరుకుని అటు నుంచి ఇటు నుంచి రాకపోకలను నిలుపుదల చేశారు. యలమంచిలి పట్టణం లోకి రావాలన్న పట్టణంలో నుంచి అనకాపల్లి వైపు వెళ్లాలన్న ప్రధానంగా ఈ శేషు గెడ్డమీద నుంచే ప్రయాణం సాగించవలసిన పరిస్థితులు నెలకొనడంతో ఎన్నో ఏళ్ల నుంచి ఈ శేషు గెడ్డకు ఫ్లై ఓవర్ నిర్మించాలని ప్రజల నుంచి అభ్యర్థనలు వస్తున్నా ఎవరూ పట్టించుకునే స్థితిలో లేరు ఎప్పుడైనా ఇలా వర్షాలు పడినప్పుడు గడ్డ రోడ్డుపై నుంచి నీరు పారినప్పుడే అధికారులు గుర్తు వస్తుందని లేని పక్షంలో అంతా మామూలుగానే సాగుతుందని ఇకనైనా అధికారులు స్పందించి శేషు గడ్డపై, గడ్డకు అటు, ఇటు ఉన్న ఆక్రమణలను తొలగించి గడ్డలో ఉన్న చెత్త మొక్కలను తీయించి శేషు గడ్డపై నుంచి ప్రయాణించే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పట్టణ ప్రజలు, వాహన చోదకులు కోరుతున్నారు. యలమంచిలి పట్టణంలో గురువారం కురిసిన వర్షంతో జిల్లాలోనే అత్యధిక వర్షపాతం నమోదు అయిందని, గురువారం సాయంత్రం సుమా

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

## సేవ్ జర్నలిజం కార్యక్రమం నిర్వహించిన ఏపీయూడబ్ల్యుజే



**పార్వతీపురం, మార్చి 23 ప్రభాతవార్త :** తమ సమస్యలు పరిష్కారంతో పాటు పాత్రికేయులపై జరుగుతున్న దాడులను అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా జర్నలిస్టులు నినదించారు. ఇండియన్ జర్నలిస్టు యూనియన్(ఐజేయూ) పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో సేవ్ జర్నలిజం కార్యక్రమాన్ని పట్టణంలో గురువారం నిర్వహించారు. ముందుగా కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఆనంద్‌కు వినతి పత్రం అందజేశారు. జర్నలిజాన్ని కాపాడాలని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, గుర్తింపు కలిగిన జర్నలిస్టు సంఘాల ప్రతినిధులను ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. హెల్త్ ఇన్స్యూరెన్స్ రెన్యువల్ చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టు సమస్యలపై సానుకూలంగా స్పందించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఆనంద్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కౌన్సిల్ మెంబర్ గంగి శ్రీనివాసరావు, ఏపీయూడబ్ల్యూజే పార్వతీపురం మన్యం జిల్లా కన్వీనర్ అల్లు వాడ కిషోర్, పాణిగ్రహి నాగవలిఎక్స్‌ప్రెస్ ఎడిటర్, ఆర్వీఎస్ కుమారు, బి.రాజశేఖర్ వార్త, నవీన్ సాక్షి, రవి 10 టివి, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం మానిటరింగ్ సెల్

## ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ ఉమాశంకర్



**విజయనగరం రూరల్, మార్చి 23 ప్రభాతవార్త :** వేసవి దృష్ట్యా జిల్లాలో త్రాగునీటి సమస్యల పరిష్కారం కోసం గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్ డబ్ల్యూఎస్) కార్యాలయంలో మానటరింగ్ సెల్ ఏర్పాటు చేసినట్లు ఆ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ బి.ఉమాశంకర్ తెలిపారు. ఈ నెల 4వ తేదీ నుంచి ఈ సెల్ అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. ఉదయం 8 గంటలు నుంచి రాత్రి 8 గంటలు మధ్య ఫోన్ 9100120711 నెంబరుకు త్రాగునీటి సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చునని సూచించారు.

# వివిధ రంగాల్లో నిష్ణాతులకు సేవా పురస్కారాలు



**గరివిడి, మార్చి 23 ప్రభాతవార్త :** వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న పది మంది కళాకారులు, సామాజిక కార్యకర్తలు, వైద్యులకు ఉగాది పురస్కారాలను గరివిడి శిష్టకరణ సేవా సమితి అందించింది. ఈ సందర్భంగా ఆయా వ్యక్తులకు దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికలను అందించి సేవల్ని కొనియాడారు. జాతీయ స్థాయిలో రాణిస్తూ, తన కళాప్రతిభతో ఎన్నో అవార్డులు రివార్డులు పొందిన డొంకాడ రామచంద్రరావు, లక్ష్మణరావు, డాక్టర్ మధు, సత్యారావు తదితరులు శిష్టకరణ సేవా సమితి ప్రతినిధులు కె.ఉమామహేశ్వరరావు, ఎల్.వి.జగన్నాథరావులు దుశ్శాలువతో సత్కరించారు. కొండపాలెం సర్పంచ్ పి.ప్రమీల ఆయారంగాల్లో నిష్ణాతులకు సన్మానించి వారి సేవల్ని కీర్తించారు. తొలుత శిష్టకరణ కార్యాలయంలో శోభకృత్ ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉగాది పంచాంగ శ్రవణాన్ని సిద్ధాంతి దుర్గాప్రసాద్ శర్మ వినిపించారు. ఈ కార్యక్రమంలో జమ్ము సోమశేఖర్ ప్రదర్శించిన మిమిక్రీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో శిష్టకరణ సేవాసమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్, శ్రీనివాసరావు, రామకృష్ణ, వాసు, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలి



**సాలూరు, మార్చి 23 ప్రభాతవార్త :** సాలూరు మండలం నెలిపర్తి గ్రామంలో గురువారం ఉదయం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మర్రి శ్రీనువాసరావు ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలపై ఉపాధి హామీ కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పంటలకు మద్దతు ధర చట్టం చేయాలని, 2023 విద్యుత్ సంస్కరణ చట్టం రద్దు చేయాలన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించరాదని ఉపాధి హామీ కూలీలు సమస్యలు పరిష్కారం చే యాలన్నారు. ఈ సమస్యలపై ఏప్రిల్ 5న ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమం జరుగుతుందని రైతులు వ్యవసాయ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వ్యవసాయ కార్మికులు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ ఆధ్వర్యంలో గులిచోడిపై శిక్షణ



**పాచిపెంట, మార్చి 23 ప్రభాతవార్త :** కేసలి గ్రామంలో రైతు మీసాల మోహన్ రావు వినూత్న పద్ధతిలో పండిస్తున్న గులి చోడి విధానంపై వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ( ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏపీ సీ ఎన్ ఎఫ్ రీజనల్ ట్రైనింగ్ అధికారి హేమసుందర్ మాట్లాడుతూ ప్రకృతి సేద్య పద్ధతులలో గులి చోడి మొట్టమొదటిగా పాచిపెంట మండలంలో కేసలి గ్రామంలో పండించడం ఆనందదాయకమని అన్నారు. చోడి పంట అధిక దిగుబడులు పొందడానికి గులి రాగి విధానం ద్వారా ఒక నూతన సాంకేతిక విప్లవమని ఆయన అన్నారు. మండలంలో గులిచోడి పంట విధానాన్ని కేసలి గ్రామం నుండి ప్రారంభించందని ఆయన తెలిపారు. 15 నుండి 20 బస్తాల వరకు దిగుబడులు పొందిన సంఘటనలు ఉన్నాయని కాబట్టి రైతులు గుళి చోడి విధానంపై దృష్టి సారించాలని రైతులకు కోరారు. అత్యధిక పంట దిగుబడి పొందాలంటే భూములు సారవంతంగా ఉండాలని పశువుల గెత్తం లభ్యత లేని ప్రస్తుత తరుణంలో భూమి సారవంతం కావాలంటే నవధాన్యాలు సాగు చేసి భూమిలో కలిగి ఉండాలని దీనివలన సేంద్రియ కార్బన్ శాతం పెరిగి ఆరోగ్యవంతమైన పంటలు పండించుకోవచ్చని ఆయన అన్నారు. రైతు మాట్లాడుతూ అడుగున్నర దూరంలో 12 రోజుల వయసున్న నారును ఒక్కొక్క మొన మాత్రమే నాటడం జరిగిందని అనంతరం 15 రోజులకు మరియు 35 రోజులకు అంతర కృషి ద్వారా కలుపు నివారణ చేశామని ,నాటిన 15 రోజుల నుండి వారానికి ఒకసారి 200 లీటర్ల ద్రవ జీవామృతం చొప్పున మూడుసార్లు వేయడం జరిగిందని తెలిపారు .20 రోజులకు మరియు 30 రోజులకు రెండుసార్లు చెక్కను పంటపై లాగడం వలన ప్రస్తుతం పిలకల సంఖ్య 35 నుండి 40 వరకు వచ్చాయని, సాంప్రదాయ చోడి పంట సాగు విధానంతో పోలిస్తే గులిచోడి పద్ధతి చాలా బాగుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ హైమావతి ప్రకృతి సేద్య అధికారులు యశోదమ్మ బాలకృష్ణ తిరుపతి నాయుడు విఏఏలు, రైతులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎఎస్పీ



**బొబ్బిలి, మార్చి 23 ప్రభాతవార్త :** మాధక ద్రవ్యాలపై మహిళా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అడిషనల్ ఎఎస్పీ అస్మాఫర్వీన్ తెలియజేశారు. గురువారం స్థానిక ఎస్ఈబి స్టేషన్‌లో నియోజక్గవర్గ మహిళా పోలీసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా పోలీసులు మాదక ద్రవ్యాల పైన నాటుసారాపైన అక్రమ మద్యం మీద ప్రత్యేక శ్రద్ధవహించాలని ఎస్ఈబి అధికార్లకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని తెలియజేశారు. గ్రామాలలో మహిళల సమస్యలపై ఎప్పటికప్పుడు కౌన్సెలింగ్ ఇవ్వాలని, వారి సమస్యలపై ఉన్నతాధికార్లకు తెలియజేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో సిఐ జైభీమ్ పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి



**విజయనగరంటౌన్, మార్చి23 (ప్రభాత వార్త) :** చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని తీసుకుంటే పోషకాలు వ్యాధి నిరోధక శక్తిని పెంచడంతో పాటు అనేక రోగాల నుంచి కాపాడుతాయని ఐసిడిఎస్ సూపర్ వైజర్ అనురాధ అన్నారు. విజయనగరం అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న తోటపాలెం అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షోత్సవాల్లో భాగంగా కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు ఆహ్వానం పలుకుతూ గర్భిణీ సమయంలో మంచి పౌష్టికాహారం తీసుకోవాలని తెలియజేశారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని, చిన్న వయసులో ప్రేమలు, వివాహాలు, గర్భం దాల్చడం పిల్లలను కనడం అంత శ్రేయస్కరం కాదన్నారు. దీనివల్ల వారి భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. మంచి పోషణ విలువలతో కూడిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారన్నారు. రాగులు, జొన్నలు, మినుములు మొదలైన పోషక విలువలతో కూడిన చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే వ్యాధి నిరోధక శక్తిని పెంచడంతో పాటు అనేక రోగాల నుంచి కాపాడతాయన్నారు. ఆడపిల్లలు తమని తాము రక్షించుకునే విధంగా బాల్యవివాహాలకు దూరంగా ఉండాలని, పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. రక్తహీనతకు గురికాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వివరించారు. 21 సంవత్సరాలు నిండిన తర్వాత ఆడపిల్లలు వివాహం చేసుకుంటే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మి, మంగ పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ ఆశయసాధనకు కృషి చేయాలి



**కురుపాం, మార్చి 23 ప్రభాతవార్త :** భరత మాత దాస్య శృంఖలాలు తెంచేందుకు చిరునవ్వుతో ఇరవైమూడేళ్లకే ఉరికంబ మెక్కిన యువ కిషోర్ భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్లనిలేనని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న అన్నారు. గురువారం భగత్ సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా కురుపాం ప్రభుత్వ ఆస్పత్రికి ఎదురుగా కామ్రేడ్ దాలినాయుడు ఇంటి వద్ద జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య అధ్యక్షతన వర్ధంతి సభ జరిగింది. ముందుగా భగత్‌సింగ్ చిత్ర పటానికి సీపీఐ నాయకులు పూలమాల వేసి నివాలర్పించారు. ఈ సందర్భంగా నాయకులు వారు మాట్లాడుతూ భగత్‌సింగ్ అతని సహచరులు భారత దేశ దాస్య శృంఖలాలు తెంచేందుకు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మహిళలను, మైనారిటీలను నిరక్షరాస్యులను చేసి దేశాన్నీ అజ్ఞాన అంధకారంలోకి నెట్టేసిన పెత్తందారీతనం పోవాలన్నా స్వాతంత్రం సాధనతో పాటు విప్లవం వర్ధిల్లాలని నినదించిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని అన్నారు. నేటి యువతరానికి ఆదర్శమని అన్నారు. నేడు అదానీ అంబానీ వంటి దోపిడీ శక్తులు బ్రిటిష్ వాడి దోపిడీని మించిపోగా ఆ దోపిడిగాల్లకు మతోన్మాదం తోడై దేశం అధమ స్థానికి చేరుతుందని, ప్రపంచ నిరుద్యోగ సూచీలు మనదే ఉన్నత స్థానం, ఆకలి సూచీలో మొదటి స్థానం, నిరక్షరాస్యత సూచీలో అగ్రస్థానం, రోగుల సూచీలో ఒకటో స్థానం, ఒకటేమిటి మానవాభివృద్ధి సూచికలన్నింటిలో భారత దేశామే అధమ స్థానంలో ఉన్నదన్ని ఎందుకింత హీన స్థితిలో ఉందో భగత్ సింగ్ భావనలతో నేటి యువతరం ఆలోచించాలని కోరారు. కరోనాను పారద్రోలడానికి దీపాలు వెలిగించడం, పల్లాలు మోగించడం, ఆవు పేడ పూసుకోడం వంటి వైద్యాలు చేసి దేశంలో నలభై లక్షల మంది ప్రజల చావుకు కారణమైనారని, మతోన్మాదం ఎంత భయంకరమైనదో ఆనాడే స్పష్టంగా వివరించిన మహనీయుడు భగత్ సింగ్ తెలిపారని అన్నారు. డబ్బైఐదేల్లా స్వాతంత్ర్య కాలంలో కూడా విద్యా, వైద్యం, ఉపాధి అందని ద్రాక్షల మారుతుందని భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో రాజ్యాంగం కల్పించిన హక్కులకై విద్యార్థులు, యువకులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్పొరేట్ మతోన్మాద నిరంకుశ కొరల్లో నలిగిపోతున్న భారతదేశాన్ని విముక్తి చేయడానికి, సకల ప్రజానీకాన్ని సమీకరించి పోరాటాలు నిర్వహించడం ద్వారా మరో నూతన సమాజ నిర్మాణానికై కదిలి పనిచేస్తామని, సమసమాజ నిర్మాణానికి పూనుకుంటామని ప్రతిజ్ఞ చేస్తున్నాం. దేశం కోసం, ప్రజల కోసం సొంత ప్రయోజనాలు పక్కనపెట్టి నిస్వార్థంగా నిజాయితీగా ప్రజల కోసం కృషి చేస్తామని హామీ ఇస్తున్నామని ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు పువ్వుల ప్రసాద్, నీలమ్మ, పి.సింహాచలం, దాలినాయుడు, సహాదవ్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచనలో మెళకువలు పాటించాలి



**శృంగవరపుకోట, మార్చి 23 ప్రభాతవార్త :** వ్యాసరచనలో మెళకువలు పాటించాలని ఆచార్య నిత్యానందరావు తెలిపారు. గురువారం ఎస్.కోటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగుశాఖ ఆధ్వర్యంలో "వ్యాసరచన మెళకువలు" అనే అంశంపై జాతీయ అంతర్జాల సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆచార్య నిత్యానందరావు, హెచ్ఓడి తెలుగుశాఖ,ఉస్మానియ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ విద్యార్థులు కలసి వ్యాస లక్షణాలు, వ్యాసరచనా పద్ధతులు, వ్యాస రకాల గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ రమేష్ కుమార్, తెలుగుశాఖ అధ్యక్షులు లక్ష్మి నిత్యానందరావు, ఉపాధ్యాయులు రవీంద్రనాధ్, వాసుదేవరావు, ఈరన్న, భాస్కరరావు, శ్రీనువాసరావు, సంధ్యారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే క్షయ వ్యాధిని తరిమికొట్టగలం

- జిల్లా టీబీ కంట్రోలర్ డా.రామేశ్వరి ప్రభు
- నేడు ప్రపంచ క్షయ వ్యాధి నివారణా దినోత్సవం
- సంతపేట యూపీహెచ్‌సీలో ప్రత్యేక కార్యక్రమాలు, నగరంలో భారీ ర్యాలీ



**విజయనగరంటౌన్, మార్చి23 (ప్రభాత వార్త) :** ప్రజల భాగస్వామ్యంతోనే క్షయ వ్యాధి రహిత సమాజ స్థాపన సాధ్య పడుతుందని జిల్లా టీబీ కంట్రోల్ అధికారి డా.రామేశ్వరి ప్రభు పేర్కొన్నారు. జిల్లా ప్రజల్లో వ్యాధిపై అవగాహన కల్పిస్తూ, పలు విధాలుగా చర్యలు చేపట్టామని తెలిపారు. పాఠశాలలు, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు తదితర చోట్ల ప్రత్యేక శిబిరాలు నిర్వహించి క్షయ వ్యాధి నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజల్లో విరివిగా అవగాహన కల్పించామని చెప్పారు. వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక సర్వేలు నిర్వహించడం ద్వారా ఉత్తమ సేవలందించారని తెలిపారు. మార్చి 24 ప్రపంచ క్షయ వ్యాధి నివారణా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించబోయే కార్యక్రమాల గురించి గురువారం స్థానిక టీబీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె వివరించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి 2025 నాటికి క్షయ వ్యాధి లేని సమాజాన్ని నిర్మించేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. తీసుకుంటున్న చర్యల ఫలితంగా జిల్లాలో టీబీ కేసులు తగ్గుముఖం పడుతున్నాయన్నారు. 2023 జనవరి నుంచి ఫిబ్రవరి వరకు గణంకాలను చూసినట్లయితే కేవలం 676 కేసులు మాత్రమే నమోదయ్యాయని, జిల్లాలో గత నాలుగేళ్ల నుంచి క్షయ వ్యాధి 20 శాతం మేర తగ్గిందని వెల్లడించారు. వ్యాధి నివారణకు సంబంధించి ప్రతి పీహెచ్‌సీ పరిధిలో ఒక నోడల్ అధికారిని, అవసరమైన మేరకు మందులను అందుబాటులో ఉంచామని చెప్పారు. ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని వివరించారు. జిల్లాలో 1764 కేసులు నమోదవ్వగా అందులో 90 వరకు మొండి క్షయ కేసులున్నాయని చెప్పారు. క్షయ వ్యాధి గ్రస్తుల్లో మనోధైర్యం నింపుతూ వారికి పూర్తిస్థాయిలో అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నామని వివరించారు. 64 మంది నిక్షయ మిత్రల సహాయంతో 518 మంది క్షయ వ్యాధి గ్రస్తులను దత్తత తీసుకున్నామని వారికి ఎప్పటికప్పుడు మందులు, ఉచిత ఆహార కిట్లను అందజేస్తున్నామని డా. రామేశ్వరి ప్రభు తెలిపారు.

**ప్రత్యేక కార్యక్రమాలు, నగరంలో ర్యాలీ :**

ప్రపంచ క్షయ వ్యాధి నివారణా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం పట్టణంలో అవగాహన ర్యాలీతో పాటు సంతపేట యూపీహెచ్‌సీలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు టీబీ కంట్రోల్ అధికారి డా. రామేశ్వరి ప్రభు తెలిపారు. ర్యాలీలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం సంతపేట యూపీహెచ్‌సీలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. జిల్లాలోని ఉత్తమ సేవలందించిన సిబ్బందికి, వ్యాధి గ్రస్తులను దత్తత తీసుకొని సహాయ, సహకారాలు అందిస్తున్న నిక్షయ మిత్రలకు ప్రపంచ క్షయ వ్యాధి నివారణా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రశంసా పత్రాలు అందజేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా క్షయ నివారణ విభాగ జిల్లా కోఆర్డినేటర్ కుమార్, వైద్యులు, టీబీ ఆసుపత్రి సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years
శుక్రవారం, 24 మార్చి 2023

# టిడిపి నాయకుల విజయోత్సవం





**విజయనగరంటౌన్, మార్చి23 (ప్రభాత వార్త) :** రాష్ట్ర అసెంబ్లీలో ఎమ్మెల్యే కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపికి చెందిన పంచుమర్తి అనురాధ విజయం సాధించడంతో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం సాయంత్రం అశోక్‌బంగ్లా వద్ద సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకున్నారు. టిడిపికి తగిన ఎమ్మెల్యేల సంఖ్యాబలం లేనప్పటికీ అనూహ్యంగా వైసిపి ఎమ్మెల్యేల సహకారంతో విజయం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఐవిపి రాజు, పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మి వరప్రసాద్, మండల అధ్యక్షులు బొద్దుల నర్సింగరావు, పట్టణ కార్యదర్శి బంగారు బాబు, విజ్జపు ప్రసాద్, గంటా పోలినాయుడు, కరణం శివరామకృష్ణ, రొంగలి రామారావు, కనకల మురళీ మోహన్, కంది మురళీనాయుడు, అభిమానులు పాల్గొన్నారు.

# 'సేవ్ జర్నలిజం' కలెక్టర్‌కు వినతిపత్రం





**విజయనగరం, మార్చి 23 ప్రభాతవార్త :** తమ సమస్యలు పరిష్కారంతో పాటు పాత్రికేయులపై జరుగుతున్న దాడులను అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా జర్నలిస్టులు నినదించారు. ఇండియన్ జర్నలిస్టు యూనియన్(ఐజేయూ) పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు(ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో సేవ్ జర్నలిజం కార్యక్రమాన్ని గురువారం విజయనగరంలో నిర్వహించారు. ముందుగా కలెక్టర్ కార్యాలయంలో గాంధీవిగ్రహం వద్ద జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ సూర్యకుమారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర కార్యదర్శి పి.ఎస్.ఎస్.వి. ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిజాన్ని కాపాడాలని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, గుర్తింపు కలిగిన జర్నలిస్టు సంఘాల ప్రతినిధులను ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. హెల్త్ ఇన్స్యూరెన్స్ రెన్యువల్ చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టు సమస్యలపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వినతిపత్రాన్నిఉన్నత అధికారులకు పంపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకుడు వి.మహాపాత్రో, పంచాది అప్పారావు, జి.వి.ప్రసాద్, శర్మ, వై.ఎస్.పంతులు, నాగరాజు, పి.శ్రీనివాసరావు, హిందూ శ్రీనివాస్, త్రినాద్, ఎం.ఎస్.ఎన్.రాజు, సభ్యులు ప్రతాప్, దేవిడ్, కిశోర్, భరత్, ఎం.రాజేష్ తదితర ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పంచుమర్తి అనురాధ గెలుపు చరిత్రాత్మకం

## - విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత



**విజయనగరం, మార్చి23 (ప్రభాత వార్త) :** తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు శాసన మండలి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేసిన పంచుమర్తి అనురాధ గెలుపు చరిత్రా త్మకమని విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. ఇది మార్పునకు సంకేతమని, అనురాధ గెలుపు వైకాపాకు చెంపపెట్టు వంటిదన్నారు. ప్రజలతో పాటు వైసీపీ ఎమ్మెల్యేల విశ్వసాన్ని కూడా ముఖ్యమంత్రి కోల్పోయారని ఈ ఎన్నిక ద్వారా రుజువయ్యిందన్నారు. తెలుగుదేశం పార్టీకి అంకిత భావం గల బలహీనవర్గాల నాయకురాలు, విజయవాడ మేయర్‌గా సమర్థంగా పనిచేసిన అనురాధకు అవకాశం కల్పించిన చంద్రబాబు నాయుడుకి, లోకేష్‌కి, ఓటువేసి గెలిపించిన శాసనసభ్యులకు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. అనురాధకి అభినందనలు తెలిపారు.

# ఘనంగా భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ వర్ధంతి



**విజయనగరం కార్పొరేషన్, మార్చి 23 ప్రభాతవార్త :** నవయుగసమాఖ్య (ఎన్‌వైఎస్) ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ వర్ధంతి గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎన్‌వైఎస్ జిల్లా అధ్యక్షుడు మద్ది అప్పలరాజు మాట్లాడుతూ ప్రైవేటీకరణ ప్రపంచీకరణ పేరిట సమస్త సంపదలను ప్రభుత్వం సామ్రాజ్య వాదులకు కట్టబెడుతుందని ఆరోపించారు. పిడిఎస్ఒ రాష్ట్ర సహాయ కార్యదర్శి పద్మ మాట్లాడుతూ భగత సింగ్ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌వైఎస్ కన్వీనర్ డి.గిరిప్రసాద్, కె.బాస్కరరావు, కె.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరానికి భగత్ సింగ్ స్ఫూర్తిదాయకం



**విజయనగరం, మార్చి 23 ప్రభాతవార్త :** తమన్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయనగరం మండలం, గుండాలపేట గ్రామంలో షహీద్ దివస్ నిర్వహించడం జరిగింది. అమరజీవులు సర్దార్ భగత్ సింగ్, సుఖదేవ్ సింగ్ తాపర్, రాజ్ గురులకు పూలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నేటి తరానికి వారి జీవిత చరిత్రలు ఎంతోమందికి స్ఫూర్తి దాయకమన్నారు. ప్రతి ఒక్కరూ మంచి పౌరులుగా ఎదిగి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డేపల్లి రామకృష్ణారావు, సచివాలయ సర్వేయర్ భారత్, అంగన్వాడీ ఉపాధ్యాయిని పిసిని సరస్వతి, కంది రామ దేవీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి గెలుపుతో కురుపాం సంబరాలు



**కురుపాం, మార్చి 23 ప్రభాతవార్త :** ఎమ్మెల్యేలు ఎన్నికున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి పంచిమర్తి అనురాధ గెలుపుపై టీడీపీ సభ్యులు సంబరాలు జరిపారు. గురువారం రాత్రి ఎమ్మెల్సీ అనురాధ గెలిచినట్లు ప్రకటించడంతో కురుపాంలో తెలుగుతమ్ముళ్లు మందుగుండు సామాగ్రి పేలుస్తూ జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిమిడి రామరాజు, మండల కన్వీనర్ కలిశెట్టి కొండయ్య, చందన రామకృష్ణ సువ్వన వెంకటరమణ, మురళి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరల్డ్ టిబి డే సందర్భంగా వైద్య సిబ్బంది ర్యాలీ




**సాలూరు, మార్చి 23 ప్రభాతవార్త :**

సాలూరు పట్టణంలో వరల్డ్ టిబిడే మార్చ్ ట్వంటీఫోర్త్ సందర్భంగా గురువారం ఉదయం క్షయవ్యాధిపై ప్రభుత్వసుపత్రి వైద్యులు, సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తు ర్యాలీ చేపట్టారు. ముందుగా ఈర్యాలీ ఏరియా ఆసుపత్రి నుండి బయలుదేరి బోసుబొమ్మ సెంటర్‌కు చేరుకుంది.అనంతరం డాక్టర్ రత్నకుమారి మాట్లాడు తు అంటువ్యాధులు రాకుండా మరిగించిన వేడినీటిని తాగలని, పోషకాహారం క్రమం తప్పకుండా తీసుకోవాల న్నారు.రెండు వారాలకన్నా దగ్గు,జ్వరం ఉంటే హస్పిటల్‌కు వెల్లి డాక్టర్ సూచన మేరకు వైద్య పరీక్షలు చేయిం చుకోవాలన్నారు.క్షయవ్యాధి రోగులకు సన్నిహితంగా ఉన్నవారు పలు జాగ్రత్తలు పాటించాని అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో డాక్టర్ సురేష్ చంద్ర దేవ్, శాంతి ప్రియా, అనిల్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల నిర్వహణ నిధులు విడుదల చేయాలి




**పార్వతీపురం, మార్చి 23 ప్రభాతవార్త :**

పాఠశాల నిర్వహణ నిధులు విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డిని కోరారు. జిల్లా కలెక్టర్లతో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని పాఠశాలలకు పాఠశాల నిర్వహణ నిధులు విడుదల చేయాల్సి ఉందని, వాటిని విడుదల చేయాలని కోరగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందిస్తూ విడుదల చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.కె.ఎస్.జవహర్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ రక్తహీతనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, మెరుగు పరుచుటకు జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. గృహ నిర్మాణాలకు మౌళిక సదుపాయాల కల్పన చేయాలని సూచించారు. పదోతరగతి పరీక్షలకు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. స్పందన కార్యక్రమం సంతృప్తి మేరకు ఉండాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంయుక్త కలెక్టర్ ఓ.ఆనంద్, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్ట అధికారి సి.విష్ణుచరణ్, జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ ఎస్.డి.వి.రమణ, జిల్లా ప్రణాళిక అధికారి పి.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్‌కి నివాళులు అర్పించిన సిటు నేతలు



**గరివిడి, మార్చి 23 ప్రభాతవార్త :**

భగత్‌సింగ్ 92వ వర్ధంతి సంద ర్భంగా గరివిడి సిటు కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి సిఐటియు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశం కోసం ప్రాణాలు తప్పించిన భగత్‌సింగ్ నేటితరానికి ఆదర్శమని వక్తలన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యానికి ఎదురొడ్డి ఉరి కంభం ఎక్కిన మహోన్నత వ్యక్తి జాతి గౌరివంచదగ్గ శక్తి భగత్‌సింగ్ అన్నారు. అతిచిన్న వయస్సులోనే ప్రాణాలు అర్పించి దేశానికి స్వాతంత్ర్యం సిద్దించేందుకు కారుకులైన భగత్‌సింగ్ త్యాగం మరువలేనిది, మరువరానిది సిటునేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిటు రాష్ట్ర కమిటీ సభ్యులు పి.వి. రమణ, సిటు జిల్లా ఉపాధ్యక్షులు అంభళ్ల గౌరినాయుడు, మండల అధ్యక్షలు జి.విశ్వనాథరాజు తదితరులు పాల్గొన్నారు.

## 'సేవ్ జర్నలిజం' కార్యక్రమం నిర్వహించిన జర్నలిస్టులు



### సమస్యలపై తహశీల్దార్‌కు వినతి

**కురుపాం, మార్చి 23 ప్రభాతవార్త :**

తమ సమస్యలు పరిష్కారంతో పాటు పాత్రికేయులపై జరుగుతున్న దాడులను అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా జర్నలిస్టులు నినదించారు. ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు(ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో సేవ్ జర్నలిజం కార్యక్రమాన్ని గురువారం కురుపాంలో నిర్వహించారు. ముందుగా తహసీల్దార్ రమేష్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. జర్నలిజాన్ని కాపాడాలని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, గుర్తింపు కలిగిన జర్నలిస్టు సంఘాల ప్రతినిధులను ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. హెల్త్ ఇన్స్యూరెన్స్ రెన్యువల్ చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టు సమస్యలపై సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ వినతిపత్రాన్నిఉన్నత అధికారులకు పంపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కుట్లు తెగిన కుక్కలు కనిపిస్తే సమాచారం ఇవ్వండి

### మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సత్యనారాయణ విజ్ఞప్తి



**విజయనగరం కార్పొరేషన్, మార్చి 23 ప్రభాతవార్త :**

నగరంలో సంతాన నియంత్రణ శస్త్రచికిత్సలు చేసినప్పుడు కుట్లు తెగిపోయి ఇబ్బందులు పడుతున్న కుక్కల సమాచారాన్ని తమకు తెలియజేయాలని నగరపాలక సంస్థ హెల్త్‌ఆఫీసర్ డాక్టర్ కె.వి.ఎస్. సత్యనారాయణ కోరారు. గత రెండురోజుల నుంచి కుక్కలకు సంతాన నియంత్రణ శస్త్ర చికిత్సలు నిలిపివేశామని చెప్పారు. నగరంలోని వీధి కుక్కల సంచారం ఎక్కువగా ఉందని, ఇటీవల కాలంలో ఉభయ రాష్ట్రాల్లో కుక్కల దాడిలో చిన్నారులు ప్రమాదాల బారిన పడటం వంటి అంశాల నేపథ్యంలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు కుక్కలకు సంతాన నియంత్రణ, శస్త్ర చికిత్సలు చేశామని ఆయన తెలిపారు. ఇంతవరకు 630 కుక్కలకు ఆపరేషన్ చేయించామన్నారు. వాటికి రెండు రోజులపాటు అవసరమైన ఆహారాన్ని, మందులను అందించామన్నారు. ఈ పరిస్థితుల్లో రెండు కుక్కలకు దురదల వల్ల కుట్లు తెగిపోయి పేగులు బయటకు రావడం జరిగినట్లు గుర్తించామన్నారు. వెంటనే ఆ కుక్కలకు మళ్లీ కుట్లువేశామని చెప్పారు. అదేవిధంగా గత రెండు రోజుల నుంచి కుక్కలకు సంతాన నియంత్రణ, శస్త్ర చికిత్సలు నిలిపివేశామన్నారు. కుట్లు తెగిపోయి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు కుక్కలకు ఏర్పడితే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. వాటికి అవసరమైన వైద్యాన్ని అందించడం కాకుండా సంరక్షణ చర్యలు చేపడతామని డాక్టర్ సత్యనారాయణ తెలిపారు.

## పిల్లల్లో రక్తహీనత నివారణకు చర్యలు



**పార్వతీపురం (సీతానగరం),మార్చి 23 ప్రభాతవార్త :**

విద్యార్థులు, చిన్న పిల్లల్లో రక్తహీనత నివారణ దిశగా వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహన రావు అన్నారు. గురువారం ఆయన పణుకుపేట, కాసాపేట గ్రామాల్లో పాఠశాలలను, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. విద్యార్థులకు రక్తహీనత, అందుకు గల కారణాలను, వాటి లక్షణాలు, నివారణ చర్యలపై క్షుణ్ణంగా వివరించి అవగాహన కల్పించారు. రక్తహీనత నివారణకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు, పౌష్టికాహారం ఆవశ్యకతను వివరించారు. అదేవిధంగా పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు ఐరన్ మాత్రలను వేయించారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్య స్థితిని పర్యవేక్షించి సంబంధిత రికార్డులను పరిశీలించారు. పిల్లల బరువును పరిశీలించారు. పిల్లలకు క్రమం తప్పకుండా వారానికి రెండుసార్లు ఐరన్ సిరప్‌లను ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. కాసాపేట లో హెల్త్ వెల్నెస్ కేంద్రాన్ని సందర్శించి ఓపి రికార్డులు, మందులను పరిశీలించారు. అక్కడ గర్భిణీల ఆరోగ్య పర్యవేక్షణ చేశారు. గ్రామ ఆరోగ్య పారిశుధ్య, పోషకాహార కమిటీల సమావేశాలను ప్రతి నెలా తప్పకుండా నిర్వహించాలని, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ఆశాకర్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన




**గజపతినగరం, మార్చి 23 ప్రభాతవార్త :**

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం రాత్రి స్థానిక అభినయ ఆర్ట్స్ కూచిపూడి నృత్య కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా అలరించింది. అభినయ ఆర్ట్స్ వ్యవస్థాపకులు మాస్టర్ ప్రభాకర్ శర్మ ఆధ్వర్యంలో హర్షవర్ధనస్కూల్ సౌజన్యంతో స్థానిక ఆల్తి కళ్యాణ మండపంలో శిక్షణ పొందిన విద్యార్థులతో ఈ ప్రదర్శన చేపట్టారు. అదిగో... అల్లదిగో..., ముద్దుగారే యశోద.... సంకీర్తనలకు విద్యార్థులు అబ్బురపరిచే విధంగా నృత్య ప్రదర్శన చేశారు. ప్రేక్షకులు అధ్యంతం ఈ నృత్య ప్రదర్శనకు మంత్రముగ్దులై కరతాల ధ్వనులతో అభినందనలు తెలిపారు. ప్రదర్శన అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి పడాల అరుణ, ఉప్పలపాటి రమేష్ రాజు, ప్రదీప్ కుమార్ విద్యార్థులకు మెమెంటోళ్లు అందజేశారు. .విద్యార్థులు ఎంతో అద్భుతంగా నృత్య ప్రదర్శన చేశారని, ఇలాంటి ప్రదర్శన గజపతినగరంలో తొలిసారిగా జరగడం ఆనందదాయకమనీ మాజీ మంత్రి పడాల అరుణ ఈ సందర్భంగా అన్నారు. శిక్షకులు ప్రభాకర్ శర్మ గజపతినగరంలో ఇలాంటి సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. ఈ రంగానికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మరో ముఖ్య అతిథులు రమేష్ రాజు ,ప్రదీప్ కుమార్ అన్నారు. అనంతరం ముఖ్య అతిథలను నిర్వాహకులు ప్రభాకర్ శర్మ, లంక రామారావు ,కర్రి నానాజీ, తోనంగి శ్రీను, తాడి శ్రీనివాసరావు దృశ్యాలువలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

## సుందరమైనది సుందరకాండ : పి.శ్రీనివాసస్వామి



**విజయనగరం, మార్చి 23 ప్రభాతవార్త :**

సుందరుడైన రామచంద్రమూర్తిని వర్ణిస్తున్నది కాబట్టి ఇది సుందరకాండ. సుందరమైన కథను చెబుతున్నది సుందరకాండ. సుందరమైన అశోక వనాన్ని వర్ణిస్తున్నది సుందరకాండ. సుందరమైన అంత్యాను ప్రాసలతో ఉపమాలంకార శబ్ధాలతో చెప్పబడినది సుందరకాండ. సుందరమైన హనుమంతుడి గాథను చెబుతున్నది సుందరకాండ. సుందరకాండ పారాయణకు సంబంధించిన అన్ని రకాలైన సుందర విషయాలు చెబుతున్నది సుందరకాండ. ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో శ్రీరామ వసంత నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా ఎంఎస్ రామారావు మనవడు పి.శ్రీనివాసస్వామిచే సుందరకాండ కథాగాన సప్తాహం అద్భుతంగా గానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.ఎస్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజ్ వల్లి దంపతులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భగత్ సింగ్ దేశానికి ఆదర్శం : మాజీ మంత్రి కోండ్రు



**రాజాం, మార్చి 23 ప్రభాతవార్త :**

తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో భగత్‌సింగ్ 92వ వర్ధంతిని పురస్కరించుకుని మాజీ మంత్రి కోండ్రు మురళి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భగత్‌సింగ్ భారతదేశానికి ఎంతో సేవచేశారని కొనియాడారు. ముఖ్యంగా యువత అతను అడుగుజాడల్లో నడిచి దేశానికి సేవచేయాలని, మంచి గుర్తింపు తెచ్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఉరితాడును మెడలో వేసుకున్న ధైర్యశీలి భగత్‌సింగ్



**సంతకవిటి, మార్చి 23 ప్రభాతవార్త :**

సంకెళ్లను తెంచేందుకు ఉరితాడును పూలమాలగా మెడలో వేసుకున్న ధైర్య శీలులు త్యాగమూర్తులు భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల వర్ధంతి సందర్భంగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మందరాడలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి కృష్ణరావు చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గడే అప్పలనాయుడు .అదపాక దామోదర్ రావు, పల్లి గౌరినాయుడు, ఎం.శివరామకృష్ణ, వావిలపల్లి వెంకటరమణ, ఎస్.వెంకటరమణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కల్యాణం కమనీయం...

## సిరి సహస్ర వివాహ మహోత్సవం...

### అంగ రంగవైభవంగా మజ్జి సిరి సహస్ర, బద్దుకొండ ప్రదీప్‌ల వివాహం



**విజయనగరం, మార్చి23 (ప్రభాత వార్త) :**

దాకమర్రి రఘు ఇంజినీరింగ్ కాలేజీ అవరణలో జిల్లా ప్రజా పరిషత్ ఛైర్‌పర్సన్, వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, మజ్జి పుష్పాంజలి కుమార్తె మజ్జి సిరి సహస్రకు, నెల్లిమర్ల ఎమ్మెల్యే బద్దు కొండ అప్పలనాయుడు, పద్మావతి దంపతులు కనిష్ఠ పుత్రుడు బద్దుకొండ ప్రదీప్‌కు గురువారం మేళా తాళాలతో, మంగళ వాయద్యాలతో, రామతీర్థం, విజయనగరం పైడితల్లి అమ్మవారు దేవస్థానం వేద పండితుల మంత్రోచ్ఛారణతో బంధు మిత్రుల సమక్షంలో వివాహం అంగంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు విజయ సాయి రెడ్డి, టిటిడి ఛైర్మెన్ వై.వి.సుబ్బారెడ్డి, విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్ర శేఖర్, ఎంఎల్‌సీ ఇందుకూరి రఘురాజు, తెలుగు దేశం పార్టీ నుండి చింతకాయల అయ్యన్న పాత్రుడు, పతివాడ నారాయణ స్వామినాయుడు, ఐ.వి.పి.రాజు, బీశెట్టి బాబ్జీ, వివిధ జిల్లాలకు చెందిన రాజకీయ నాయకులు, ఎమ్మెల్సీలు, జెడ్పీ ఛైర్మన్స్, వైస్ ఛైర్మన్స్, మాజీ జడ్పీ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్స్, మాజీ ఎమ్మెల్యేలు, పలు ఫార్మా కంపెనీల ప్రతినిధులు, ప్రముఖ వ్యాపార వేత్తలు, మేయర్లు, డిప్యూటీ మేయర్స్, వివిధ కార్పొరేషన్ ఛైర్మన్స్, వైస్ ఛైర్మన్స్, డైరెక్టర్స్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్, జెడ్పీటీసీలు, ఎంపిపిలు, ఏఎంసి ఛైర్మెన్స్, వైస్ ఎంపిలు, డిసిసిబి ఛైర్మన్, వైస్ ఛైర్మన్, డిసిఎంఎస్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, మునిసిపల్ ఛైర్మన్స్, ఛైర్‌పర్సన్స్, వైస్ ఛైర్మన్స్, పోలీస్ శాఖ అధికారులు, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ సిఎండి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి వన్ను వసూళ్లలో ప్రత్యేక దృష్టి పెట్టండి

### మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ నాగరాజు



**విజయనగరం కార్పొరేషన్, మార్చి 23 ప్రభాతవార్త :**

నగరంలోని పేరుకుపోయిన ఆస్తి పన్నుల వసూళ్లలో ప్రత్యేకంగా దృష్టి సారించాలని మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ జి.నాగరాజు ఆదేశించారు. దీర్ఘకాలిక, మొండిబకాయిలను వసూలు చేయడంలో ఏమాత్రం ఉపేక్షించవద్దని చెప్పారు. విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయంలో రెవెన్యూ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంత్సరానికి సంబంధించి పన్నుల వసూళ్లలక్ష్యం 43 కోట్ల రూపాయలు కాగా ఇంతవరకు 28 కోట్ల రూపాయలు వసూలు జరిగిందన్నారు. ఈ నెలాఖరు నాటికి శతశాతం పన్నులు వసూలు చేయాలన్నారు. ముఖ్యంగా ఆస్తిపన్ను, ఖాళీస్థలాల పన్నులపై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వడ్డీ రాయితీని అందరూ వినియోగించుకునేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు కె.కిరణ్, వి.సాయిప్రసాద్, బి.వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### అధికారుల నిర్లక్ష్యంతో

## గడ్డకట్టుకుపోయిన సిమెంట్ బస్తాలు!



**ఎల్.కోట, మార్చి23 (ప్రభాత వార్త) :**

మండలంలోని గొల్జాం ఉన్నత పాఠశాలలో నాడు-నేడు నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి గాను 42 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. వీటితో నిర్మాణ పనులు ప్రారంభించగా ప్రభుత్వం సిమెంట్ సరఫరా చేసి ఆ సొమ్ము 42 లక్షలకు చెందిన నిధుల నుంచి వెనక్కి తీసుకుంటున్న ఈ విధానంలో భాగంగా ప్రభుత్వం గొల్జాం స్కూల్‌కి సరఫరా చేసిన సిమెంట్‌లో అధికారుల నిర్లక్ష్యం వలన 350 బస్తాలు పూర్తిగా గడ్డ కట్టుకు పోయాయి. ఈ విషయంపై స్కూల్ హెచ్ఎం లక్ష్మి మాట్లాడుతూ గత ఏడాది మేలో సిమెంట్ సరఫరా అధికంగా ఒకేసారి చేసారని, వాటిని నిల్వ చేసే స్థలం లేకపోయినప్పటికీ క్లాస్ రూమ్‌లో భద్ర పరిచామని, వర్షాకాలం సమయంలో చల్లగాలి వలన గడ్డ కట్టుకు పోయాయన్నారు. ఈ విషయం పై అధికారులకు తెలిపామన్నారు. జెఈతో మాట్లాడాలని సూచించడంతో జెఈ సర్వశిక్ష అభియాన్ రామచంద్ర రావుని వివరణ కోరగా ఒకేసారి సిమెంట్ డ్రా చేయడం జరిగిందని తాపీ మేస్త్రి సరిగ్గా పనులు అనుకున్న సమయానికి చేయకపోవడంతో సిమెంట్ నిల్వ వుండి పాడైపోయిం దని తెలిపారు. ఈ గడ్డ కట్టిన సిమెంట్‌ని వినియోగిస్తామని ఇలా ఎవరికీ వారు బాధ్యత లేని సమాధానం చెప్పడం చాలా ఆశ్చర్యం కల్గించింది. అయితే 350 బస్తాల సిమెంట్ నష్టానికి ఎవరు బాధ్యులు అనేది చెప్పక పోవడంతో.. ప్రజల సొమ్ముతో కొన్న ఈ సిమెంట్ పనికి రాకుండా పోయినట్లయింది. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ పరిశీలన చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎస్ఐ సూర్యకుమారికి ఘనంగా వీడ్కోలు



**రాజాం, మార్చి 23 ప్రభాతవార్త :**

రాజాం పోలీస్‌స్టేషన్‌లో సుదీర్ఘంగా సేవలు అందించి, భోగాపురం పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐగా బదిలీ అవుతున్న సందర్భంగా సూర్యకుమారికి పోలీస్ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో రాజాం టౌన్ సీఐ కె.రవికుమార్, క్రైమ్ బ్రాంచ్ కృష్ణ, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కజొన్న, టమోటా రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

### జనసేన నియోజక వర్గ ఇన్‌చార్జ్ లోకం మాధవి



**నెల్లిమర్ల, మార్చి 23 ప్రభాతవార్త :**

అకాల వర్షాలతో నష్టపోయిన మొక్కజొన్న, టమోటా రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని జనసేన నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ లోకం మాధవి డిమాండ్ చేశారు. మండలంలోని సతివాడ, జోగిరాజుపేట, ఆల్తిపాలెం గ్రామాల్లో ఆమె గురువారం పర్యటించారు. అకాల వర్షాల వల్ల ధ్వంసం అయిన పంటను ఆమె పరిశీలించారు. అలాగే పంట నష్టపోయిన రైతులతో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులను ఆమె సముదాయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మొక్కజొన్న, టమోటా తదితర పంటకు రైతులు వేలాది రూపాయిలు అప్పు చేసి ఖర్చు చేశారని ఆమె వివరించారు. ఎకరాకు ప్రతి రైతు సుమారు 50 వేల రూపాయిల వంతున ఖర్చు చేశారని అన్నారు. అకాల వర్షాల వల్ల కేవలం నెల్లిమర్ల మండలంలోనే సుమారు వంద ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అన్నారు. బాధిత రైతులకు న్యాయం జరిగేంత వరకు జనసేనపార్టీ తరపున అండగా నిలుస్తామని ఆమె స్పష్టం చేశారు. ఎకరాకు 50 వేల రూపాయిల వంతున ప్రభుత్వం నష్టపరహారం అందజేయాలని ఆమె డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న వైసిపి నాయకులకు రైతుల బాధలు కనబడలేదా అని ఆమె ప్రశ్నించారు. కష్టకాలంలో ఉన్న బాధితులను కనీసం పరామర్శ చేసేందుకు కూడా అధికారులు గాని, ప్రజా ప్రతినిధులు గాని రాకపోవడం దారుణమని ఆమె ఎద్దేవా చేశారు. ప్రభుత్వం నష్టపరిహారం అందజేయకపోతే తమ పార్టీ తరపునపోరాటం చేస్తామని లోకం మాధవి ఈ సందర్భంగా హెచ్చరించారు.

## చుట్టం చూపేనా...!

### – ఉద్యానవనశాఖ తీరుపై మండి పడుతున్న రైతన్నలు



**వీరఘట్టం, మార్చి 23 ప్రభాతవార్త :**

క్షేత్రస్థాయిలో పొలాల్లోకి వెళ్లి నేరుగా రైతులతో మాట్లాడి ఉద్యానశాఖ పంటలపై అవగాహన కల్పించాల్సిన ఉద్యానవనశాఖ సిబ్బంది చుట్టం చూపుగా వచ్చి వెళ్లడం తప్ప రైతులకు ఒరిగిందేమీ లేదంటూ మండలంలోని రైతులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఏదో విపత్తులు జరిగినప్పుడు హడావుడిగా రావడం, రైతులతో ఫోటోలు దిగడం, ఏవో లెక్కలు వేయడం, వెళ్లడం తప్ప రైతులకు ఆవగింజంత ప్రయోజనం చేకూరడం లేదంటూ వారంతా వాపోతున్నారు. అసలు పంటలు వేసినప్పటి నుంచి చేతి కందే వరకు రైతులకు సలహాలు, సూచనలతో పాటు సబ్సిడీ ద్వారా వచ్చే ఎరువులు గానీ, పురుగుమందులు గానీ అక్కడక్కడా తప్పా అందించిన దాఖలాలే లేవు. ఏదైనా విపత్తులు రాక ముందు పంటను కాపాడుకునేందుకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, పంటలను ఏ విధంగా కాపాడుకోవాలి అనే అంశాలపై తర్ఫీదు నివ్వాల్సిన ఉద్యానవన శాఖ కనిపించిన దాఖలాలే కరువయ్యాయి. ఉన్నతాధికారులు ఆదేశాలిస్తే తప్ప వీరు పంట పొలాలకు పరుగులు తీయడం, వారు అడిగిన సమాచారాన్ని సేకరించి ఇవ్వడం తప్ప చేసిందేమీ లేదు. వీరఘట్టం మండలంలో అత్యధికంగా ఉద్యానవన పంటలని సాగు చేస్తున్నారు. కూరగాయలు, ఆకుకూరలు, జొన్న, అరటి, మిరప తదితర పంటలని అధికంగా పండిస్తుంటారు. ఇక్కడ నుంచి ఒరిస్సా ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తుంటారు. ఆరుగాలం పాటు పండించిన పంటలు ఒక్కసారిగా పాడైతే రైతుల బాధలు వర్ణనాతీతం. అదేమొదట నుంచి వారికి సలహాలు, సూచనలు, మెలకవులను అందిస్తే రైతే రాజు అనే సామెతకు వారు కరెక్ట్‌గా సరిపోతారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కూడా తరచూ ఉంటూనే ఉండాలి. రైతులతో పూర్తిగా మమేకం కావాలి, వారికి కావల్సిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలి. ఏవైనా విపత్తులు రాక ముందు నుంచే వారిని జాగృతం చేయాలి. రైతులకు ఉద్యానవన శాఖ అండగా ఉందంటూ రైతులలో విశ్వాసం పెంపొందించాలి. ఆ దిశగా పయనిస్తే రైతుల కష్టాలు కొంత వరకు తీరినట్లే. మరి ఉద్యానవన శాఖ రైతుల కోసం ఏమి చేస్తుందో వేచి చూద్దాం మరి..!

## శ్రీ భద్రావతి సమేత భావన రుషి స్వామివారి కళ్యాణ మహోత్సవం

విశాఖపట్నం, మార్చి 23, ప్రభాతవార్త



సాక్షాత్తు సూర్యభగవానుని పుత్రిక అయిన శ్రీ భద్రావతి అమ్మవారు, మార్కండేయుని కుమారుడు అయిన భావనాఋషి స్వామివారు పద్మశాలీయుల కులదైవం, సృష్టికే వస్త్ర నిర్మాణ ప్రధాత భావనాఋషి స్వామి వారి కళ్యాణ మహోత్సవం గురువారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భద్రావతి సమేత భావనఋషి స్వామివారి కళ్యాణ మహోత్సవం 25వ వార్డు సీతమ్మపేట లోని నిర్వహించారు. బ్రహ్మశ్రీ ఆమంచి ఆంజనేయ గురుస్వామి రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 100మంది దంపతులు పాల్గొని అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం సుమారు 4వేల మందికి అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం పురవీధులలో ఊరేగింపు కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 31న గీతం అంతర్జాతీయ విద్యార్థుల ఉత్సవం



రుషికొండ, మార్చి 23, ప్రభాతవార్త

గీతం డీమ్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సుల అభ్యసిస్తున్న వివిధ దేశాలకు చెందిన విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీన అంతర్జాతీయ విద్యార్థుల యువజనోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె వి కిషన్ తెలిపారు. దీనికి సంబంధించిన ప్రచార పత్రాన్ని గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం ప్రొ వైస్ ఛాన్స్‌లర్ (కెంపస్ లైఫ్) ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు అంతర్జాతీయ విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించారు. గ్లోబ్ ఇండియా కార్యక్రమం ద్వారా గీతంలో ప్రవేశాలు పొందిన విదేశీ విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ వేదికలపై రాణించడం పట్ల వైస్ ఛాన్స్‌లర్ అభినందనలు తెలిపారు. సంయుక్త యువజనోత్సవం ద్వారా విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించే అవకాశం లభిస్తుందన్నారు. కాగా ఈనెల 31వ తేదీన జరిగే యువజనోత్సవంలో క్రీడా పోటీలతో పాటు సంగీత నృత్య కార్యక్రమాలతోపాటు వివిధ దేశాల వంటకాలతో ఫుడ్‌ఫెస్టివల్ సహితం ఏర్పాటు చేసినట్లు గీతం అంతర్జాతీయ విద్యార్థుల అసోసియేషన్ తెలిపింది.

## భవనం కూలి మృతి చెందిన బాలలకు ఆసుపత్రిలో అంజలి ఘటించిన ఎస్సిపిసిఆర్ సభ్యులు

జగదాంబ, మార్చి 23, ప్రభాతవార్త



నగరంలోని రామజోగిపేటలో గురువారం తెల్లవారుజామున భవనం కూలి మృతిచెందిన ఎస్. అంజలి (15ఏళ్ళు),ఎస్.దుర్గా ప్రసాద్ (17)ఏళ్ళు మృతదేహాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎస్సిపిసిఆర్) సభ్యులు గొండుసీతారాం గురువారం కెజిహెచ్ మార్చురికి వెళ్లి మృతదేహాలకు శ్రద్ధాంజలి ఘటించి తీవ్ర సంతాపం తెలిపారు. తనతోపాటు ఉన్న ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్‌కుమార్ ఆర్ఎంఒ. డాక్టర్ జగదీశ్వరరావు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తక్షణమే శవ పరీక్షలు చేసి బంధువులకు అప్పగించాలని ఆదేశించారు. ఇదే ప్రమాదంలో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న తల్లిదండ్రులను క్యాజువాలిటీ వార్డుకు వెళ్లి పరామర్శించారు.ఇద్దరు పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులకు, కుటుంబసభ్యులకు నైతిక స్థైర్యం, ధైర్యం దేవుడు కల్పించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఆసుపత్రిని సందర్శించిన ఆరిలో కెజిహెచ్ఎర్ఎంఒ, కె.వి.అరుణదేవి, ఆసుపత్రి వన్‌స్టాప్ సెంటర్ ప్రతినిధులు జి.శరణ్య, మాలతి,డాక్టర్ జగ్గారావు, కె.ఎల్లయ్య, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## నేడు హిందీ, తెలుగు చిత్రాల గీతాలాపన

### పోస్టర్ ఆవిష్కరించిన విసి ప్రొఫెసర్ జిఎస్ఎన్‌రాజు



జగదాంబ, మార్చి 23, ప్రభాతవార్త


రసరాగమాధురి, శ్రుతి లయ సాంస్కృతిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ సాయంత్రం 6 గంటలకు డాబా గార్డెన్స్‌లో గల అల్లూరి సీతారామరాజు విజ్ఞానకేంద్రంలో సినీ సంగీత విభావరి జరగనున్నదని,దీనికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ వెంకోజిపాలెం నివాసంలో గల సెంచూరియన్ యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు విడుదల చేసారు.ఈ సినీ సంగీత విభావరిలో గాయకులు కడలి, పుండరీ, మెలోడి సత్యనారా యణ, ఎసిఎస్ రాజు, ఆంజనేయరెడ్డి, హేమంత్‌కుమార్, ఫణీంద్ర, ఆదినయ్, నాగు,జ్యోతి,శైలజామోహన్, కందర్పరావు, కళ్యాణి, ఎన్.రాజేశ్వరి, డాక్టర్ నీహారిక, నిషిత, సాత్విక, సత్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు 11 మంది గైర్హాజర్ : చీఫ్ సూపరింటెండెంట్ ఆర్.విజయ్‌మోహన్‌రావు

రాజవొమ్మంగి, మార్చి 23, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఏపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ఇంటర్ పరీక్షాకేంద్రంలో గురువారం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సర నాలుగు పరీక్షలకు 11 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ ఆర్.విజయ్ మోహన్‌రావు తెలిపారు. మ్యాథ్స్ 70 మందికి 67 మంది, జువాలజీ 129 మందికి 127 మంది, హిస్టరీ 65 మందికి 61 మంది, బయాలజీ 15 మంది 13 మంది హాజరైనారని వివరించారు.

## అగనంపూడిలో ఘనంగా స్టీల్ సేఫ్టీ డే ఉత్సవాలు



అగనంపూడి, మార్చి 23, ప్రభాతవార్త

స్టీల్‌ప్లాంట్ సేఫ్టీ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో స్టీల్ సేఫ్టీడే పురస్కరించుకుని అగనంపూడి సెంటర్లో జరిగిన భద్రత ఉత్సవాలు కార్యక్రమాలను ముఖ్యఅతిథిగా హాజరైన స్టీల్‌ప్లాంట్ సేఫ్టీ ప్రోజెక్ట్స్ సిహెచ్ఒడి దువ్వాడ రాంప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దేశవా ్యప్తంగా స్టీల్ పరిశ్రమలో మార్చి 28వ తేదీన స్టీల్ సేఫ్టీ డే జరుపుకుంటున్నారు. అందులో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడంజరిగిందని, ప్రతి ఉద్యోగి భద్రత నిబంధనలు అవలంబిస్తూ తన విధి నిర్వహణలో చేసుకుని తద్వారా సంస్థకు లాభం చేకూర్చిన నాడే సత్ఫలితాలు సాధించగతులుగుతామని అన్నారు. అధికారులకు, కార్మికులకు కాంట్రాక్ట్‌కార్మికులకు విధి నిర్వహణలో తీసుకోవాల్సిన భద్రత నిబంధనలపై శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని ప్రతి ఒక్కరూ సామాజికభాధ్యతగా భద్రత నిబంధనలు అవలంబించాలనికోరారు. స్టీల్‌ప్లాంట్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ జి.మహాలక్ష్మి మాట్లాడుతూ పిల్లలకు వాహనాలు ఇచ్చేటప్పుడు తల్లిదండ్రులు తగినజాగ్రత్తలు తీసుకోవాలని మైనర్లుకు వాహనాలు ఇవ్వరాదని, ఉజ్వల భవిష్యత్ గల నేటి యువత భద్రత నిబంధనలో ఉల్లంఘించి స్పీడ్‌డ్రైవ్, హెల్మెట్ లేకుండా సెల్‌పోన్ వాడుతూ, ఓవర్ ట్రాక్, మద్యం సేవించి డ్రైవ్‌చేయడం వల్ల ప్రమాదాలుజరిగి మరణిస్తున్నారన్నారు.స్టీల్‌ప్లాంట్ గుర్తింపు యూనియన్ నాయకులు బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం జాతీయస్థాయిలో ప్రతిష్టాకరమైన ఇస్పాత్‌సురక్ష పుష్కర అవార్డు రావడం ఉక్కు ఉద్యోగులకు అభినందనలు తెలియచేసారు. ప్రమాదాల నివారణకు ఉక్కు యాజమాన్యం తీసుకుంటున్న భద్రత నిబంధనలను ప్రశంసించారు. కెవిఆర్ తెలుగుతల్లి విగ్రహం నుండి దేశపత్రిపాలెం వరకు ఉన్న రోడ్లో జాతీయ రహదారి మాదిరిగా అతివేగంగా వాహనాలు నడుపుతున్నారని ఇటీవల తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని ట్రాఫిక్ పోలీస్ విభాగం స్పీడ్ లిమిడ్ మిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. స్టీల్ సేఫ్టీ డిపార ్ట్మంట్ సీనియర్ మేనేజర్ జి.కృష్ణమూర్తి సభాధ్యక్షతన జరిగిన సమావేశంలో సేఫ్టీ మేనేజర్ ఎస్.సదీప్,ఎఐటియుసి నాయుగంతకోరు అప్పారావు,సిఐటియు నాయకులు వంకరరాముస్టీల్ సెంట్రల్ సేఫ్టీ కమిటి మెంబర్స్ యల్లపు సాంబశివ, దానబాల భారతి, అగనంపూడి సిడబ్ల్యుసి ప్రతినిధులుచందక పెరుమళ్ళనాయుడు జనపరెడ్డి నర్సింగరావు, అగనంపూడి అగ్రికల్చర్ సొసైటీ అధ ్యక్షులు నెల్లిశ్రీనివాసరావు, వివిధ సంఘాల ప్రతినిధులు కట్టపైడిరాజు, తలారి వెంకటరమణ, కసిపల్లి శ్రీనువాసరావు, సింగిడి సింహాచలం తాతారావు, గళ్ళసూరిబాబు, ఉక్కు కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు శ్రమశక్తి ఆటోయూనియన్ సభ్యులు, స్థానిక పురప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ప్రజా నాట్యమండలి కళాకారులచే భద్రత నిబంధనలు భద్రతపై నిర్లక్ష్య వైఖరిపై జానపద నృత్యాలు, పాటలు, స్కిట్స్ కడు రమ్యంగా ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

## ప్రజలే కాదు వైకాపా ఎమ్మెల్యేలు కూడా జగన్‌రెడ్డిని నమ్మడం లేదు

### -వైకాపా ఎమ్మెల్యేలే జగన్‌రెడ్డిని దించేస్తారు -జగన్‌మోహన్‌రెడ్డి పతనం మొదలయ్యింది.

### -చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం : మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ

అనకాపల్లి, మార్చి 23, ప్రభాతవార్త



ప్రజలే కాదు వైకాపాఎమ్మెల్యేలు కూడా జగన్‌రెడ్డిని నమ్మడం లేదని మాజీ శాసన సభ్యులు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పీలా గోవిందసత్యనారాయణ అన్నారు. వైకాపా ఎమ్మెల్యేలే జగన్ మోహనరెడ్డిని దించేస్తారన్నారు. గురువారం అనకాపల్లిపట్టణం స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహం వద్ద ఎమ్మెల్సీ అభ్యర్థి పంచమూర్తి అనూరాధ గెలవడంతో విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగన్‌మోహన్‌రెడ్డి పతనం మొదలయ్యిందన్నారు. 2024 లోచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం అని అన్నారు. ప్రజలందరూ సైకో పాలన పోవాలని సైకిల్‌పాలన రావాలని కోరుతున్నారన్నారు. ఈ సందర్భంగా పార్టీశ్రేణులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి మిఠాయిలుపంచిపెట్టారు. మొన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో చదువుకున్న వాళ్ళు జగన్‌మోహన్‌రెడ్డిని తిరస్కరిస్తే ఇప్పుడు ఏకంగా ఆ పార్టీ ఎమ్మెల్యేలే తిరస్కరించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సాధికార కన్వీనర్ మళ్ళసురేంద్ర, బిఎస్ఎంకె జోగినాయుడు,కొణతాల శ్రీనివాసరావు, పోలారపు త్రినాథ్, సబ్బవరపు గణేష్, ఆళ్ళరామచంద్రరావు, సంకర్ల పద్మలతా, కొణతాల రత్నకుమారి, తలారి లక్ష్మీప్ర సాద్, ఆకుల నానాజీ, నాంబారి శ్రీనివాసరావు,ధనాల విష్ణుచౌదరి, నడిపల్లి బోసుబాబు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి సంబరాలు



అనకాపల్లి, మార్చి 23, ప్రభాతవార్త

తెలుగు దేశం ఎమ్మెల్సీగా గెలిచిన పంచుమర్తి అనురాధ విజయాన్ని పురస్కరించుకుని పార్లమెంట్ కార్యాలయంలో విజయం వేడుకలను అనకాపల్లి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు బుద్ద నాగజగదీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా భారీ బాణాసంచా కాల్చి తెలుదుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణి చేసి ఆనందంతో జోహార్ ఎన్టీఆర్, నారాచంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి, నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి తెలుగుదేశం వర్ధిల్లాలని నినాదాలు కేరింతలతో కార్యకర్తలు, నాయకులు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సురేసతీష్, కోట్ని రామకృష్ణ,బోడి వెంకటరావు, కుప్లిఇ జగన్మోలిమేర నాయుడుదూలం ప్రసాద్, మళ్ళ శ్రీను, బర్నికానా శ్రీను, బుద్ద భువనేశ్వరావు, విల్లూరి సత్తిబాబు, మారిశెట్టి శంకరరావు, మళ్ళ శివన్నారాయణ, పెంటకోట వరప్రసాద్, అండిబోయిన శేషు, బుద్ద విశ్వనాథ్, వానపల్లి కోటేశ్వరరావు, కరాటే త్రినాథ్, అయిత అప్పలనారాయణ, మంగుపూడి మాధవరావు, కోట్ని రాంబాబు, పెనుమత్స సాయిరాజు తదితరులు పాల్గొన్నారు.

## భవనం కూలిన సంఘటనలో బాధితులను పరామర్శించిన జాన్‌వెస్లీ

జగదాంబ, మార్చి 23, ప్రభాతవార్త



స్థానిక రామజోగి పేటలో మూడంతస్తుల భవనం కూలిన ప్రాంతాన్ని రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.బొల్లవరపు జాన్‌వెస్లీ సందర్శించి భాదితులతో మాట్లాడి, సంఘటనకు సంబంధించిన వివరాలను పోలీస్‌లను అడిగి తెల్సుకున్నారు. అనంతరం కెజిహెచ్‌లో ఎమర్జెన్సీ వార్డులో ఉన్న క్షతగాత్రులను సాకేటి రామారావు, కళ్యాణి దంపతులను పరామర్శించారు.వెంటనే అక్కడే ఉన్న కెజిహెచ్ సూపరింటెండెంట్‌తో మాట్లాడి క్షతగాత్రులకు మంచి వైద్యం అందించాలని కోరారు. మృతులు దుర్గాప్రసాద్, అంజలి, బీహార్‌వాసికి తన ప్రగాడ సానుభూతిని తెలియచేసారు. జాన్‌వెస్లీతో పాటు జిల్లా వైఎస్సార్‌సిపి బిసిసెల్ అధ్యక్షులు మన్యాల శ్రీనివాస్,33వ వార్డు వైసిపి ప్రెసిడెంట్ రంధిగోపి, 29వ వార్డు వైఎస్సార్‌పి నాయకులు బుల్లెట్‌రవి, అరుగుల రాజకుమార్,రామిశెట్టి కిరణ్, మజ్జి అప్పలరాజు, కొండబాబు, శ్రీను, ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయను అంతం చేయవచ్చు

### అంతర్జాతీయ క్షయ వ్యాధి దినోత్సవం నేడు

గాజువాక, మార్చి 24, ప్రభాతవార్త.



ప్రపంచ క్షయ వ్యాధి (టీబీ) డే 2023 యొక్క థీమ్, టీబీని అంతం చేయడంలో సమర్ధవంతమైన చర్యలను ప్రేరేపించడానికి ఇవ్వబడింది. కోవిడ్-19 వ్యాది తర్వాత మరణానికి టీబీ రెండవ ప్రధాన అంటువ్యాధి కారణం. ప్రపంచవ్యాప్తంగా ప్రతీ రోజు 30వేల మంది అనారోగ్యంతో బాధపడుతున్నారు 4400మంది టీబీతో మరణిస్తున్నారు. మైకోబాక్టిరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల టీబీ వస్తుంది, ఊపిరితిత్తుల టీబీ ఉన వ్యక్తి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, ఉమ్మినప్పుడు, నవ్వినప్పుడు లేదా మాట్లాడినప్పుడు అవి గాలిలోని చుక్కల ద్వారా వ్యాపిస్తాయి. పీల్చినప్పుడు బ్యాక్టీరియా హిలార్ శోషరస కణుపులకు చేరుకుంటుంది తరువాత ఊపిరితిత్తులలో లేదా ఇతర ఇతర అవయువాలలో సీడ్ అవుతుంది. అవి రోగనిరోధక కణాల ద్వారా నాశనాన్ని తప్పించుకుంటాయి చాలా కాలం పాటు నిద్రాణంగా ఉంటాయి, మన రోగనిరోధక శక్తి బలహీనపడినప్పుడు వ్యాధికి కారణమవుతుంది. టీబీ నాడీ వ్యవస్థ, అస్థిపంజరం వ్యవస్థ, శోషరస గ్రంధులు, ఉదరం, మూత్రపిండాలు మొదలైన ఇతర అవయువాలను ప్రభావితం చేస్తుంది. ఈ రూపాలన్నీ అంటువ్యాధి కాదు. క్రియాశీల ఊపిరితిత్తుల టీబీ ఉన్న వ్యక్తులు మాత్రమే సంక్రమణను ప్రసారం చేయగలరు. అయినప్పటికీ వ్యాధి ఉన్న చాలా మంది వ్యక్తులు కనీసం 2వారాల పాటు తగిన చికిత్స పొందిన తర్వాత బ్యాక్టీరియాను ప్రసారం చేయలేరు. టీబీ గురించి చికిత్స విషయాలను ఐకాన్ కృషీ ఆసుపత్రి విశాఖపట్నం డాక్టర్ కెవిస్ ఫణీంద్ర కుమార్(కన్సల్టెంట్ పల్మోనాలజిస్ట్) మాటల్లో చూద్దాం.

ధూమపానం:పొగాకు నమలడం, ఆల్కహాల్, పోషకాహార లోపం, మధుమేహం, హెచ్ఐవీ, వృద్దాప్యం, నిర్మాణ క్వారీ కార్మికులు, రద్దీ, టీబీ రోడుల గృహ సంబంధాలు మొదలైనవి టీబీ వ్యాధిని అభివృద్ధి చేసే ప్రమాదం ఎక్కువుగా ఉన్నాయి. 2వారాల కంటే ఎక్కువ దగ్గు ఉన్న, 2వారాల కంటే ఎక్కువ జ్వరం, గణనీయమైన బరువు తగ్గడం, హెమోప్టిసిస్(రక్తం దగ్గు) మొదలైనవి ఛాతీ రేడియోగ్రాఫ్‌లో ఏదైనా అసాధారణత ఉంటే టీబీ కోసం మూల్యాంకనం చేయాలి. ఇలాంటి లక్షణాలు పిల్లలలో కూడా కనిపిస్తాయి. వీటిని తరుచుగా నిర్లక్ష్యం చేస్తారు.

టీబీని గుర్తించడానికి డాక్టర్ సలహా మేరకు కఫం మైక్రోస్కోపీ లేదా ఆర్టీపీసీఆర్, ఛాతీ ఎక్స్‌రే లేదా బయాప్సీ, అల్ట్రాసౌండ్ మొదలైన ఇతర పరిశోధనలు చేయాలి. పరిక్షలో పాజిటీవ్ అని తేలితే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, మీ డాక్టర్ సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడాలి. ఏవైనా దుష్ప్రభావాలు గమనించినట్లయితే వెంటనే నివేదించబడాలి. ఔషదాలను ఆపడం, క్రమరహితంగా ఉపయోగించడం ఔషద నిరోధకత లేదా వ్యాధి పునఃస్థితికి దారితీస్తుంది. డ్రగ్ రెసిస్టెంట్ బాక్టీరియాకు ఎక్కువ మందులు, సుదీర్ఘ చికిత్స నియమాలు తక్కువ విజయవంతమైన రేట్లు అవసరమవుతాయి. అయితే బెడాక్విలిన్ డాలమానిడ్ వంటి కొత్త ప్రభావంతమైన మందులు ఇంజక్షన్ రహితంగా అన్ని రకాల డ్రగ్ రెసిస్టెంట్-టీబీకి మెరుగైన విజయవంతమైన రేటుతో అన్ని నోటి నియమావళికి దారితీశాయి.

టీబీ రోగులు మాస్క్ ధరించడం, కప్పులో కఫం పారవేయడం, దగ్గు ఏవైనా లక్షణాలు కనిపిస్తు ఇతరులకు సోకకుండా చూసుకోవాలి. టీబీ రోగుల యొక్క ప్రాథమిక పరిచయాలు టీబీ నివారణ చికిత్సను తీసుకోవాలి. చురుకైన టీబీ రోగులను ముందస్తుగా గుర్తించడం ఇతరులకు సోకకుండా లక్ష్యంతో ప్రభుత్వం జాతీయ టీబీ నిర్మూలన కార్యక్రమం అత్యాధునిక రోగ నిర్ధారణ సౌకర్యాలు చికిత్సతో ఉచితంగా ప్రయోగశాల సేవలను అందిస్తోంది. నిక్షయ కింద నమోదు చేస్తున్న టీబీ రోగుల పోషకాహారాన్ని మెరుగుపరచడానికి నెలవారీ 500 ప్రత్యక్ష ప్రయోజన బదిలీ అందించబడుతుంది. మంచి పోషకాహారం, అధిక ప్రోటీన్ ఆహారం, ధూమపానం మానేయడం, మద్యపానం మానేయడం మధుమేహ వ్యాధిగ్రస్తులలో బాగా నియంత్రించబడిన రక్తంలో చక్కెరలు చికిత్సఫలితాలను గణనీయంగా మెరుగుపరుస్తాయి.

ప్రజలలో కొన్ని సాధారణ అపనమ్మకాలు ఉన్నాయి. టీబీ నయం చేయలేనిది, చికిత్సకు మందులు రోగికి హాని కలిగించవచ్చు, టీబీ నపుంసకత్వంవంధ్యత్వానికి కారణమవుతుంది, టీబీ వంశపారంపర్యంగా వస్తుంది, అసురక్షిత లైంగిక పద్దతుల ద్వారా వ్యాపిస్తుంది, హ్యాండ్‌షేకింగ్ మొదలైన రోగి వారి పరిస్థితిని రహస్యంగా ఉంచడానికి కారణమవుతుంది. వారి స్వంత కుటుంభ సభ్యులు కూడా దూరంగా ఉంటారనే భయంతో ప్రజలు టీబీని కళంకం చేయడంమానేయాలి, టీబీ గురించి మాట్లాడటం ప్రారంభించాలి, టీబీ రోగులకు నైతిక మద్దతు ఇవ్వాలి, ఇతరులలో అవగాహన కల్పించాలి, అన్ని ప్రభుత్వ సేవలను ఉపయోగించుకోవాలి ఈ నివారించదగిన నయం చేయగల వ్యాధిని అంతం చేయడంలో పాల్గొనాలి.

## పవనన్న ప్రజా బాట కార్యక్రమం

### డాక్టర్ కందుల నాగరాజ్

విశాఖపట్నం, మార్చి 23, ప్రభాతవార్త



ఉగాది పర్వదినం సందర్భంగా బుధవారం ఉదయం 35వ వార్డు పూర్ణమార్కెట దుర్గాలమ్మ గుడి నుంచి పవనన్న ప్రజా బాట ప్రారంభమైంది. దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. 35వ వార్డులోని పూర్ణమార్కెట్ కల్లుపాకల వీధి, ప్రసాద్ గార్డెన్ వంటి ప్రాంతాలలో పవనన్న ప్రజాబాట కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస ్యలను అడిగి తెలుసుకున్నారు. పవన్ కళ్యాణ్ అధికారంలోకి వస్తే ప్రజలకు జరిగే మంచిన వివరించారు. అనంతరం డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహం గా ఉన్నారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ప్రజలకు చేసిందేమో లేదని తెలిపారు. అటు ప్రజలతో పాటు ఇటు ఉద్యోగస్తులు ప్రజలు జనసేన పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని చెప్పారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు అరుణ కోమలి, భార్గవి, రాము జిలక్ష్మి, కనక వర్షిణీ, పార్వతి త్రినాథ్, రఘు గాజులు శ్రీను, ప్రసాద్ ఆడప సత్తిబాబు, కనకరాజు, కొల్లి గణేష్, నగేష్, తరుణ్, వపన్ అశోక్, హరి మణికంత, కందుల కేదార్నాథ్, కందుల బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.




ఎమ్మెల్యే కోటాలో ఖాళీ అయిన ఏడు ఎమ్మెల్సీ స్థానాలకు ఓటు హక్కును వినియోగించుకున్న గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి (విశాఖపట్నం -ప్రభాతవార్త)

## శీలంశెట్టి విశ్వేశ్వరరావుకు ఘనసత్కారం

గాజువాక, మార్చి 23, ప్రభాతవార్త



ఇటీవల ఏషియా వేదిక్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘ సేవకుల విభాగంలో గాజువాక నియోజకవర్గం అక్కిరెడ్డిపాలెం దరి పంచవటి టౌన్‌షిప్‌లో నివాసం ఉంటున్న శీలంశెట్టి విశ్వేశ్వరరావు, విజయలక్ష్మి దంపతులను టౌన్‌షిప్ కమిటీ ప్రతినిధులు ఘనంగా శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వేశ్వరరావు మొదటి నుండి సేవాభావం కలిగి వ్యక్తి అని ఎవరైనా ఆపదలో ఉంటే ఆదుకునే మంచి మనసున్న మహారాజు అని కొనియాడారు. అటువంటి వారిని గుర్తించి డాక్టరేట్ ఇవ్వడం తమ టౌన్‌షిప్‌కు గర్వకారణమంగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పెగడ చిన్నారావు, వై.రామ్మోహన్, నీలం మానస, ఎ.మురళీకృష్ణ, శ్రీపండా, చిన్నంనాయుడు, శ్రీఆంజనేయులు, శ్రీపాత్రో, యార్లగడ్డ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు ఆత్మస్థైర్యాన్ని ఇస్తాయి : హీరో సుమన్



గాజువాక, మార్చి 23, ప్రభాతవార్త.

గాజువాక బీసీ రోడ్డు 65వ వార్డు భానోజీతోట బ్యూలా స్కూల్ ఆవరణలో జిల్లా స్థాయి కరాటే పోటీలు జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్షల్ ఆర్ట్స్ చైర్మన్ సినీ హీరో సుమన్ తల్వార్ హాజరయ్యారు. గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్, సర్టిఫికెట్లు ప్రధానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు కరాటే క్రీడలు కూడా నేర్పించడం ద్వారా ఆరోగ్యంగా చదువులో కూడా చురుకుగా రాణిస్తారని అన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న కర్ణంరెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ హీరో సుమన్ సినిమాల్లో చాలా బిజీగా ఉన్న క్రీడలు పైన ఉన్న ఆసక్తితో క్రీడాకారులను ఆశీర్వదించడానికి ఆహ్వానించిన ప్రతీ సారి తన షూటింగ్ సైతం క్యాన్సిల్ చేసుకొని విచ్చేస్తున్న హీరో సుమన్‌కి క్రీడా సంఘాల తరుపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ నరసింహపాత్రుడు, కరాటే సంఘం సభ్యులు సతీష్‌కుమార్, అంగా రాము, శివగణేష్, ఎస్.కె.రాము, కామేశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు యాజమాన్యం తక్షణమే మిగులు దసరా బోనస్ కార్మికులకు చెల్లించాలి

గాజువాక, మార్చి 23, ప్రభాతవార్త

గత సంవత్సరం దసరా బోనస్ 40,500 రుపాయలలో స్టీల్ కార్మికులకు చెల్లించవల్సిన 9500రుపాయలు తక్షణమే కార్మికులకు అందజేయాలని స్టీల్ ఇంటక్ అధ్యక్షులు నీరుకొండ రామచంద్రరావు గురువారం ఉక్కు సీఎండీ అతుల్‌బట్‌ని కలిసి వినతిపత్రం అందించి డిమాండ్ చెయ్యడం జరిగింది. సెయిల్ యానమాన్యం హామీ ప్రకారం మిగిలిన మొత్తాన్ని మార్చి నెలలో చెల్లించాల్సిన మిగులు బోనస్‌ని ఈనెల 10వ తేదీన సెయిల్‌లో కార్మికులకు 9500రుపాయలు చెల్లించడం జరిగింది. అలాగే విశాఖ ఉక్కులో కూడా సెయిల్‌లో చెల్లించిన విధంగా తక్షణమే కార్మికులకు మిగులు మొత్తంను చెల్లించాలని సీఎండీకి వినతిపత్రం సమర్పించారు.

## సారాబట్టీపై పోలీసులు దాడి

### 50 లీటర్ల ఊట ధ్వంసం - 10 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్టు

రాజవొమ్మంగి, మార్చి 23, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వాతంగి పంచాయతీ బట్టావారివీధి గ్రామశివారున అటవీ ప్రాంతంలో సారాబట్టీపై గురువారం ఉదయం జెడ్డంగి ఎస్ఐ షరీఫ్ ఆద్వర్యంలో పోలీసులు దాడులను నిర్వహించారు. 50లీటర్లు బెల్లం ఊటను ద్వంసం చేసి 10 లీటర్ల నాటుసారాతో అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని అరెస్టు చేసి అడ్డతీగల కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ విధించారని ఎస్ఐ అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ షరీఫ్, హెడ్‌కానిస్టేబుల్ మధన్, కానిస్టేబుల్ సురేష్ విధులను నిర్వహించారు.


రేఖా సంఖ్య. 10/2023, తే.21.03.2023ది. — గ్రామ పంచాయతీ కార్యాలయం, పాడేరు

**షార్టు టెండరు ప్రకటన**

అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు గ్రామ పంచాయతీలో 2023-24 ఆర్థిక సం.నకు గ్రామ పంచాయతీ పరిధిలో గల వారపుసంత మరియు రోజువారి మార్కెట్ నిర్వహణ కొరకు టెండరు పద్ధతిలో వేలం వేయుటకు గాను మరియు గ్రామ పంచాయతీలో పారిశుధ్యం, నీటి సరఫరా, ఎలక్ట్రికల్ పనులు కాంట్రాక్టు పద్ధతిలో పని చేయుటకు సిబ్బందిని ఏర్పాటు చేయు నిమిత్తం షీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండరులో పాల్గొనుదలుచువారు. ఈ క్రింది విధముగా ధరావత్తుతో పాటు బ్యాంకు సొమ్ముగా రూ.50,000/-లు బాండ్లు అదనపు ధరావత్తు హామీగా టెండరుతో పాటు జత చేయవలయును.

| వ.సం. | టెండరు వివరములు | చెల్లించవలసిన ధరావత్తు | కాలపరిధి తేది.01.04.2023-31.03.2024 |
|---|---|---|---|
| 1. | పాడేరు గ్రామపంచాయతీ ఏరియాలో గల వారపుసంత నందు ఆశీలు వసూలు చేసుకొనుటకు | రూ.5000/- | 1సం. |
| 2. | పాడేరు గ్రామపంచాయతీ ఏరియాలో రోజువారి మార్కెట్ యందు ఆశీలు వసూలు చేసుకొనుటకు | రూ.5000/ | 1సం. |
| 3. | పాడేరు గ్రామ పంచాయతీలో పారిశుధ్యం, నీటి సరఫరా, ఎలక్ట్రికల్ పనులు మరియు వివిధ రకముల పనులు చేయుటకు | రూ.5000/- | 1సం. |
| 4. | 2023-24 సం.నకు పంచాయతీకి అత్యవసరముగా పారిశుధ్య పరికరముల పనిముట్లు, ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుటకు | రూ.5000/- | 1సం. |
| 5. | పాడేరు గ్రామ పంచాయతీకి 2023-24 సం.నకు పంచాయతీకి అవసరమగు ఎల్.ఇ.డి లైట్లు మరియు విడి పరికరములు సరఫరా & రిపేరు చేయుటకు | రూ.5000/- | 1సం. |
| 6. | పాత వార్తా దినపత్రికలు అమ్మకం | రూ.500/- | 1సం. |

సదరు టెండర్లును 29/03/2023 ఉదయం 10:30 గంటల నుండి 1:00 వరకు తీసుకుని అదే రోజున మధ్యాహ్నం 3:00 గంటలకు టెండరులో పాల్గొనవారి సమక్షమున టెండర్లు తెరువబడును. టెండరులో పాల్గొనవారు అదనపు ధరావత్తుగా బ్యాంకు హామీ రూ.50,000/-లు టెండరుతో పాటు జత చేయవలయును. టెండర్లు నిరాకరించుటకు మరియు ఖాయపరచుటకు గ్రామ పంచాయతీకి పూర్తి అధికారం కలదు, తదుపరి విషయములు కార్యాలయపు పనివేళలలో సంప్రదించవలయును.

ఇట్లు
Sd/-బి.కృష్ణారావు,
పంచాయతీ కార్యదర్శి (గ్రేడు-I),
గ్రామ పంచాయతీ, పాడేరు.

## అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



మాడుగుల, మార్చి 23 ప్రభాతవార్త

మాడుగుల చోడవరం నియోజకవర్గాల్లో గతమూడు రోజులు నుండి కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను కు వెంటనే పంటనష్టం అందివా చేసి నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు డి.వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రెండు నియోజకవర్గాల్లో వర్షాభావ పరిస్థితులు వలన రైతులకు తీవ్ర పంటనష్టం వాటిల్లిందని తెలిపారు. ఈదురు గాలులు ప్రభావం వలన వందలాది ఎకరాల అరటి తోటలు నేల మట్టం అయ్యాయని వివరించారు. నువ్వులు, వేరుశనగ, కాయగూరల పంటలకు తీవ్రనష్టం ఏర్పడుతుందని అన్నారు. జీడీ మామిడి ఉద్యాన పంటలకు మరింత నష్టం కలి గిందన్నారు. నెల రోజుల్లో పంటలు చేతికి వచ్చే సమయంలో పంట నీటమునిగి నేలపాలు అయ్యిందని శంకరం పంచాయితీలో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సత్యవరం దేవరాపల్లి తోషాలు అనేక గ్రామా ల్లో పంటలకు తీవ్ర నష్టం వచ్చిందని రైతులు లబోదిబోమంటున్నారని తెలిపారు. ప్రభుత్వం రైతు భరోసా లాంటి అరకొర పథకాలను పెట్టి రైతులకు మాయ మాటలు చెప్పడం కాదని విపత్తులు వచ్చినప్పుడు కష్టాల్లో ఉన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని ఈ రెండు నియోజకవర్గాల్లో రైతుల సమస్యలు చర్చించి వెంటనే రైతులకు పంట నష్టాలను వేసి పంట నష్టం ఇచ్చి రైతును ఆదుకోవాలని వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న కరణం ధర్మశ్రీ



మాడుగుల, మార్చి 23 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రాంగణంలో ఎమ్మెల్యేల కోటాలో సం బంధించిన ఎమ్మెల్సీల ఎన్నికల జరిగిన నేపథ్యంలో చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## మాడుగుల వారపు సంత వేలంపాట ఖరారు



మాడుగుల, మార్చి 23 ప్రభాతవార్త

మాడుగుల గ్రామ పంచాయితీ వారపు సంత వేలం పాట గురువారం మధ్యాహ్నం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమంలో 2023-24 సంవత్సరానికి గాను వారపు సంత రూ.8,56,500కు ఖరారు అయింది. మాడు గుల కేజే పురం తదితర ప్రాంతాల చెందిన పలువురు పాటదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గత ఏడాది వారపు సంత వేలంపాట ఏడు లక్షల 90 వేలకు ఖరారు కాగా ఈ ఏడాది మరో పది శాతం పెరిగింది. అలాగే పంచాయితీకి సంబంధించిన 30 దుకాణ సముదాయాలకు కూడా 10 శాతం పెం చుతూ నాలుగు లక్షల 20 వేల రూపాయలకు దుకాణ అద్దెలు ఖరారు చేశారు. ఎంపీటీ వి.రామధర్మజ, ఉప సర్పంచ్ ఎస్.శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి సిహెచ్ నాయుడు, వార్డు సభ్యులు జే వరహాలు ఎస్ సత్తిబాబు ఎస్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## రంగస్థల నటి సువర్ణకు సత్కారం



మాడుగుల, మార్చి 23 ప్రభాతవార్త

ప్రముఖ రంగస్థల నటీమణి సువర్ణను చోడవరం నాట్య భారతి వారు గురువారం ఘన సన్మానం చేసి, నట శిరో మణి బిరుదు ఇచ్చి సత్కరించారు. నాట్యభారతి తరుపున ప్రముఖ న్యాయవాది, ఎస్ వరలక్ష్మి, ఉషా, వసంత ఘనంగా సన్మానించారు. ప్రతి సంవత్సరం ఉగాది సందర్భంగా నాట్యభారతి వారు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, ప్రముఖ కళాకారులను నాట్య భారతి ఆధ్వర్యంలో సత్కరిస్తున్నారు. అయితే ఈసారి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరి గిన సాంస్కృతిక ప్రదర్శనలు చాలా చక్కగా ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. రంగస్థల కళాకారుల సం ఘం జిల్లా అధ్యక్షుడు ఎ.ఆర్.జి.శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్ నారా యణ, ఆలమంద బంగారయ్య, రెడ్డిపల్లి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మోదకొండమ్మ ఆలయ కమిటీకి సత్కారం



మాడుగుల, మార్చి 23 ప్రభాతవార్త

మాడుగుల మోదకొండమ్మ వారి ఆలయానికి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కొత్త కమిటీని ఎన్నుకుంటారు. దీంతో పాలకంటి వారిని అభినందిస్తూ వారికి ఘన వీడ్కోలు పలుకుతారు. దానిలో భాగంగానే ఈ ఏడాది కొత్తగా కమిటీ ఎన్నిక అవడంతో, ఇప్పటివరకు సేవలందించిన పాత కమిటీ ప్రతినిధులను గురువారం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సత్కరించి అమ్మవారి ప్రతిమలు అందజేసి అభినందించారు. ప్రతీ ఒక్కరు అమ్మవారి సేవలో పాల్పంచుకోవాలని ప్రధాన కమిటీ అధ్యక్షుడు పి. అప్పలరాజు కార్యదర్శి ఎస్.శ్రీనివాసరావు, సభ్యులు డి.సూర్యారావు తదితరులు చెప్పారు. అలాగే ప్రధాన కమిటీ సభ్యులను కూడా పాత కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించి అభినందించారు.

## శిలాఫలకం ఆవిష్కరణ



మాడుగుల, మార్చి 23 ప్రభాతవార్త

మాడుగుల మోదమాంబ అమ్మవారి ఆలయంలో గడిచిన మూడేళ్ల కాలంలో నిర్వహించిన వివిధ అభివృద్ధి పనులకు ఘనంగా కమిటీ సభ్యులతో కూడిన శిలాఫలకాన్ని గురు వారం ఆలయ కమిటీ అధ్యక్షుడు పుప్పాల అప్పలరాజు ఆవిష్కరించారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో భక్తులకు వసతి సౌకర్యాలు కల్పన షెడ్ల నిర్మాణం, బస్ షెల్టర్లు ఏర్పాటు, తలనీలు కళ్యాణ మండపం అభివృద్ధి, వాటర్ ప్లాంట్ ఏర్పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు భక్తుల సహకారంతో చేప ట్టారు. ప్రస్తుతమున్న కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించడంతో వారి గుర్తుగా ఈ శిలాఫ లకం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కమిటీ సభ్యులు ఎస్.శ్రీనివాసరావు డి.సూర్యారావు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు



మాడుగుల, మార్చి 23 ప్రభాతవార్త

అమరవీరుడు విప్లవ జ్యోతి సర్దార్ భగత్‌సింగ్ వర్ధంతి వేడు కలు గురువారం పలుచోట్ల నిర్వహించుకున్నారు. అమర వీరుల దినోత్సవం పురస్కరించుకొని సుఖదేవ్, రాజ్‌గురు, భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు మాడుగుల నియోజకవర్గ పరి ధిలో వీడిజాడ మండలం చెట్టుపల్లి పాఠశాలలో ప్రధానో పాధ్యాయుడు కే.గోవింద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భగత్ సింగ్ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరిస్తూ 23 ఏళ్ళ అతిచిన్న వయసులో దేశంపై ఉన్న మక్కువతో విదేశీ ధర్మ కర్తృ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అంతం చేసేందుకు పోరాటం చేసిన వీరుడని వివరించారు. తరతరాలకు ఆయన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. కులవ్యవస్థ పైన మతవిశ్వాసాలపైన దోపిడీ వ్యతిరేక శక్తులపైన భగత్‌సింగ్ పోరాటం చేశారని ఆయన పోరాటం చిరస్మరణీయమన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



మాడుగుల, మార్చి 23 ప్రభాతవార్త

అనాదిగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిశీలించాలని, జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని, అర్హత గల జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు చేయాలని కోరుతూ సేవ్ జర్నలిజం పేరుతో గురువారం మండల కేంద్రంలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిరసన కార్య క్రమాలు నిర్వహించారు. దానిలో భాగంగానే మాడుగుల చోడవరం ప్రెస్‌క్లబ్ పరిధిలో గల అన్ని మం డలాల్లోనూ జర్నలిస్టులు నిరసన తెలియజేస్తూ స్థానిక తహశీల్దార్లకు వినతి పత్రాలు అందజేశారు. దానిలో భాగంగానే మాడుగుల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు జి.త్రినాధరావు ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ పివి రత్నంకు వినతిపత్రం అందజేస్తూ తమ సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పత్రిక విలేకరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఈజీఎస్ సమావేశంలో పాల్గొన్న బూడి



మాడుగుల, మార్చి 23 ప్రభాతవార్త

విజయవాడలోని గురువారం నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మండలి సమావేశం లో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు పాల్గొని జాతీయ ఉపాధి హామీ పథకంపై సమీక్ష జరిపారు. పిఆర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు పాల్గొనా గా ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అధ్యక్షత వహించి ఎన్ఆర్ఈజీఎస్ పథకానికి సంబం ధించి పలు అంశాలపై చర్చించారు. కమిషనర్ కోన శశిధర్, కౌన్సిల్ సభ్యులు హాజరయ్యారు.

## అనురాధ గెలుపు పట్ల పైలా హర్షం



మాడుగుల, మార్చి 23 ప్రభాతవార్త

ఎమ్మెల్యే కోటాలో తెలుగుదేశం ఎమ్మెల్సీ అభ్యర్థి పంచుమర్తి అనురాధ గెలుపు పట్ల మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు హర్షం వ్యక్తం చేశారు. గురువారం రాత్రి మాట్లా డుతూ ఈ ఎన్నిక సీఎం జగన్‌కు, వైకాపాకు చెంపపెట్టు అని అభివర్ణిం చారు. తన సొంత వైకాపా ఎమ్మెల్యేలు నమ్మలేని దుస్థితిలో జగన్ ప్రభు త్వం ఉందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తాజాగా అనురాధ గెలుపుతో వైకాపా ప్రభుత్వ తిరోగమనం మొదలైందని అన్నారు. పూర్తి గా ప్రజల విశ్వాసాన్ని వైకాపా ప్రభుత్వం కోల్పోయిందని పైలా విమర్శించారు.

## ఎమ్మెల్సీగా ఎన్నికైన పంచమర్తి అనురాధకు పద్మనాభం తెలుగుదేశం పార్టీ శుభాకాంక్షలు

పద్మనాభం, మార్చి 23 ప్రభాతవార్త



ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎమ్మెల్సీగా ఎన్నికైన పంచమర్తి అనురాధకు మండల తెలుగుదేశం పార్టీ తరపున తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ఎన్నికలలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుదీర్ఘ అనుభవంతో ఎమ్మెల్సీగా పంచుమర్తి అనురాధను ఎమ్మెల్సీ ఎలక్షన్లో పోటీగా నిలబెట్టి గెలిపించినం దుకు మండల తెలుగుదేశం పార్టీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని పద్మనాభ మండల పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ తెలిపారు. శాసనమండలిలో తన గళంతో పలు సమస్యలపై ఒక మహిళగా పోరాడుతారని ఈ సందర్భంగా చెప్పారు.

### ఎమ్మెల్సీగా పంచుమర్తి అనురాధ గెలుపుతో
## మాజీ మంత్రి కిడారి క్యాంప్ కార్యాలయంలో సంబరాలు
### రాబోయేది టిడిపి ప్రభుత్వమే : మాజీ మంత్రి శ్రావణ్ కుమార్

పాడేరు,మార్చి23, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్సీగా పంచుమర్తి అను రాధ గెలుపుతో కేక్, స్వీట్‌లు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ మొన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ, నేడు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ గా గెలుపొందడం తెలుగుదేశం పార్టీకి నూతన ఉత్తేజాన్ని కలిగిస్తుందని దీనిని స్ఫూర్తితో 2024 ఎన్నికలలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలిచి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయాలని దృఢ సంకల్పంతో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేసి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజారిటీతో విజయం సాధించే దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయా లని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్ర టరీ సాగర సుబ్బారావు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకురు వెంకటరమణ రాజు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి, అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ కర్జ అచ్చి బాబు, మండల మహిళా అధ్యక్షురాలు కిముడు మహేశ్వరి, స్వామి, త్రినాథ్, మురళి పాల్గొన్నారు.

## ఆర్వినగర్‌లో అన్నసంతర్పణ కార్యక్రమం



గూడెంకొత్తవీధి, మార్చి 23 ప్రభాతవార్త

ఆర్వినగర్ అన్నసంతర్పణ కార్యక్రమంలో గిరిజన సం క్షేమ ఆశ్రమ బాలికలు పాఠశాల సిబ్బంది నిర్వా కంపై మండిపడుతున్న విద్యార్థుల తల్లితండ్రులు బాధ్యులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవా లని గిరిజన ఆశ్రమాలలోకి ఇతరులకు ప్రవేశం లేదని ఇటీవల ప్రత్యేక నిబంధనలు అమలు జరుగుతున్న నేపథ్యంలో బాలికలు మాత్రం బయటకు పంపించి నిర్వాహ కులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని గురువారం ఆర్వీ నగర్ నూకలమ్మ తల్లి జాతర సందర్భంగా నిర్వహిం చిన అన్న సంతర్పణ కార్యక్రమానికి గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థినులను పంపించడంపై విమర్శలు వినిపి స్తున్నాయి. పాఠశాలకు అన్న సంతర్పణలు జరిగే కార్యక్రమానికి మధ్య సుమారు కిలోమీటర్ దూరం ఉందని ప్రధాన రహదారిపై విద్యార్థినులు రాక పోకలు సాగించే సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. బాధ్యతారాహిత్యంగా బాలికలను బయట భోజనానికి పంపించడంపై విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## గర్భిణీలకు శ్రీమంతాలు



గూడెంకొత్తవీధి, మార్చి 23ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం రింతాడ పంచాయతీ ఆసరాడ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం వద్ద ఐసిడిఎస్ సిడిపిఓ ఏ. లక్ష్మీదేవి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగం గా గర్భిణులకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భం గా సిడిపిఓ ఎ.లక్ష్మీదేవి మాట్లాడుతూ బాలింతలు గర్భిణులు అంగన్వాడీ కేంద్రాల వద్ద ఇస్తున్న పోషకా హారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని రక్తహీనత, ఇతర బలహీనతలు ఏమైనా ఉంటే తక్షణమే వైద్యులను సంప్రదించాలని పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలను కూడా తీసుకోవాలని తెలిపారు. ఐసిడిఎస్ క్లస్టర్ సూపర్‌వైజర్ మోహిని, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో ఘనంగా సేవ్ జర్నలిజం డే
### నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టుల నిరసన



నక్కపల్లి, మార్చి 23 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా ప్రెస్‌క్లబ్ లా ఆధ్వర్యంలో నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా సుబ్బి రామిరెడ్డి కళ్యాణమండపం వద్ద జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టాలని కోరుతూ ప్రదర్శన నిర్వహించడంతోపాటు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఆచంట రామకృష్ణ, బి.శ్రీనివాస్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు కుందూరు రానా, సేనాపతి లోవరాజుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆందోళన చేపట్టారు. ఆర్ఎస్ శివకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి మృతికి పాయకరావుపేట ప్రెస్‌క్లబ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్‌క్లబ్‌లు సంయుక్తంగా సభ్యులు సంతా పం తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు కోరాడ చంద్రరావు ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షులు బి.సత్యనారాయణలు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు అరికట్టాలి, జర్నలి స్టుల భద్రత చట్టం అమలు చేయాలి, పత్రికా స్వేచ్ఛను కాపాడి పత్రిక రంగ అస్తిత్వాన్ని పరిరక్షించాలి. పాత్రికేయుల వృత్తి వేతన భద్రత హక్కులను రక్షించాలి, ఆంధ్రప్రదేశ్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అక్రిడిటేషన్లు హెల్త్ ఇన్సూరెన్స్ జర్నలిస్ట్ సంక్షేమ నిధి పథకాలు అమలు చేయాలి వీటిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. నక్కపల్లిలో 26 మంది పాత్రికేయులకు పట్టాలు ఇచ్చిన ఇండ్ల స్థలాలను తక్షణమే అప్ప చెప్పాలని, లేని ఎడల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్ర మాలు, రిలే దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యు, ఏపీఎంజేఏ, జిల్లా, ప్రెస్‌క్లబ్ సంఘ నాయకులు గెట్టం వెంకటరమణ, వెలగా లోవరాజు, డివి మురళీకృష్ణ, దవర సింగ రాంబాబు, పీ.పెంటయ్య, రమేష్, టీవీ9 మూర్తి, హాయ్ సత్యనారాయణ, నర్సి హరిబాబు, కొవిరి వెంకటేశ్వర్లు, బొడ్డు సత్యనారాయణ, పాము సత్యనారాయణ, నవర రమణాచార్యులు, సాక్షి గణేష్, వెలగా ప్రసాద్, తూము కామేశ్వరరావు లతోపాటు గొర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా సప్తాహం ప్రారంభం..అలరించిన శోభాయాత్ర

నక్కపల్లి, మార్చి 23 ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక మెరకవీధి రామాలయం వద్ద గురువారం ఉదయం నుంచి శ్రీనివాసా భజన భక్త సమా జం ఆధ్వర్యంలో సప్తాహ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నెల 30వ తేదీ వరకూ నాన్ స్టాప్‌గా సప్తాహ భజన కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు చెప్పారు. తొలి రోజు కార్యక్రమంలో భాగంగా రామాలయంలో వున్న సీతా, రామల విగ్రహాలకు ఉపమాక దేవస్థానం ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి ఉదయం 5.20గం.కు శ్రీనివాసా భజన భక్త సమాజం ఆధ్వ ర్యంలో శోభాయాత్ర చేపట్టారు. ఈ శోభాయాత్ర ఎంతగానో అలరించింది. రామనామ సంకీర్తనతో మాడవీధులు మార్మోగాయి. ఏడు రోజుల పాటు జరిగే సప్తాహంలో నియోజకవర్గంలోని పలు గ్రామా లకు చెందిన భజన భక్త సమాజాలు పాల్గొంటాయని నిర్వాహకులు చెప్పారు.

## కొట్లాటలో ఇరువర్గాలపై కేసు నమోదు

నక్కపల్లి, మార్చి 23 ప్రభాతవార్త

మండలంలోని దేవవరం గ్రామంలో పాతకక్షలు నేపథ్యంలో ఒకరిపై ఒకరు దాడికి పాల్పడిన సంఘటన ఇరువర్గాలపై గురువారం కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ జి.శిరీషా తెలిపారు. ఈ నెల 20న రాత్రి కోన సత్యనారాయణ అమ్మవారి పండుగకు వెళుతుండగా అక్కడే విద్యుత్ పనిచేస్తున్న చందక బలరాం, నాగేశ్వరరావులు తగాదా పడ్డారు. ఆ తగాదాను అడ్డుకునేందుకు ప్రయత్నించిన సత్యనారాయణ సోద రుడు శ్రీను, వెంకట దొరబాబులకు కూడా వీరిరువురు దాడి చేసి గాయపర్చారు. వారిపై భూ తగాదా నేపథ్యంలో బలరాం, నాగేశ్వరరావులు దాడి చేశారని, బాధితులు ఫిర్యాదు చేయగా వారిపై కేసు నమో దు చేశారు. ఇదిలా ఉండగా వ్యక్తిగత కక్షలతో కోన సత్యనారాయణ, శ్రీను, దొరబాబులు బలరాం, నాగేశ్వరరావులపై దాడి చేశారని ఫిర్యాదు చేయగా ఈ ఫిర్యాదు మేరకు వారు ముగ్గురుపైన కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## తృటిలో తప్పిన ప్రమాదం... లారీ బోల్తా

నక్కపల్లి, మార్చి23 ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక శివారు మనబాల వానిపాలెం జాతీయ రహదారిపై గురువారం ఉదయం తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. విశాఖ నుంచి విజయవాడ వైపు వెళుతున్న లారీ అదుపు తప్పి తుని నుంచి నక్కపల్లి వైపు వెళ్లే రహదారి మధ్యకు దూసుకుపోయింది.ఆ సమయంలో డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడం, లారీ బోల్తా పడిన విషయాన్ని గమనించడంతో ఎవ్వరికి ఏమి కాలేదు. హైవే పెట్రోలింగ్ సిబ్బంది విషయం తెలిసిన వెంటనే చేరుకుని ట్రాఫిక్‌ను నియంత్రించారు.

## శివ కళ్యాణోత్సవానికి ఘనంగా పెండ్లిరాట



నక్కపల్లి, మార్చి 23 ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక ప్రాచీన శివాలయంలో ఏప్రిల్ 1వ తేదీ నుంచి జరగనున్న శివ, పార్వతుల కల్యాణ వేడు కలకు సంబంధించి గురువారం ఉదయం ఆలయంలో రాటోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేపట్టారు. వేదపండితుల బృందం గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, సంకర్షణ పల్లి కృష్ణమా చార్యులు, వెలవలపల్లి మహేశ్, శరత్ తదితరులు రాటోత్సవానికి సంబంధించి ఆలయ సంప్రదాయాల ప్రకారం రాటోత్సవం నిర్వహించారు. ఏప్రిల్1వ తేదీ నుంచి 5వ తేదీ వరకూ స్వామివారి కళ్యాణో త్సవాలు ఘనంగా జరుగుతాయని వారు చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర కాపు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి కొండబాబు, సిద్ధాబత్తుల కృష్ణ, గరగ సూర్యనారాయణ, కొప్పిశెట్టి వెంకటరమణ, సింగంశెట్టి నానీ, సిద్ధాబత్తుల నూకతాత, జెట్టి చిన్నాలు, నూకతాత, కోరుకొండ నాగేశ్వరరావు, బుజ్జి, కొప్పిశెట్టి హరిబాబు, అప్పలాచారి, గోర్స శ్రీను, జగదీశ్వ రరావు, భవానీ, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌష్టికాహార పక్షోత్సవాలు



నక్కపల్లి, మార్చి 23 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఇసిడిఎస్ ప్రాజెక్టునందు పౌష్టికా హార పక్షత్సవాలను గురువారం నక్కపల్లిలో ఘనంగా ప్రారంభించారు. ఈ పక్షోత్సవాల్లో భాగంగా ప్రత్యేకమైన స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ పక్షత్సవాలు అన్ని సెం టర్లు నందు ఏప్రిల్ 3వ తేదీ వరకు నిర్వహిస్తామని ప్రధానంగా గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు, రక్తహీనత నివారణ వంటి పరిస్థితులు సరికావా లన్న, ఆరోగ్య వంతంగా ఉండాలన్నా చిరుధాన్యాలతో పాటు వివిధ రకాల ఆహారపదార్థాలు ప్రతీ రోజు తీసుకున్నప్పుడే సాధ్యమవుతుందని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఎండివో దెందుకూరి సీతారామ రాజు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ అధ్యక్షురాలు ఏనుగుపల్లి రత్నం, ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, ఉపసర్పంచ్ వీసం రాజు, సర్పంచ్‌లు సాదిరెడ్డి శ్రీను, ఎంపీటీసీ గంటా తిరుపతిరావు, కొలుకులూరి సతీష్ వర్మ, ఇసిడిఎస్ ప్రాజెక్టు, అధికారిణి, సూపర్‌వైజర్లు ప్రారంభించారు.

## కేజిబివిని తనిఖీ చేసిన ఎండివో దెందుకూరి



నక్కపల్లి, మార్చి 23 ప్రభాతవార్త

నక్కపల్లి కేజీబీవి పాఠశాలను ఎండివో దెందుకూరి సీతారామరాజు గురువారం తనిఖీ చేశారు. ఈ మేరకు స్టోర్ రూమ్‌ను పరిశీలించి ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం భోజనం విద్యార్థినులకు ప్రతీ రోజు పెట్టాలని పెట్టిన భోజనం రుచిగా ఉండాలని ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉండినా క్షమించేది లేదన్నారు. 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు రావాలని ప్రిన్సిపాల్ త్రివేణికి సూచించారు. పరీక్షలన్నీ రోజులు ఉపాధ్యాయులు బాధ్యతగా ఉండాలని ఫలితాలు తగ్గడానికి వీలు లేదని అన్నారు. పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

## ఇంటి పన్నుల వసూళ్లపై దృష్టి పెట్టండి.. శతశాతం సాధించండి : డిఎల్‌పివో

నక్కపల్లి, మార్చి 23 ప్రభాతవార్త



పంచాయితీల్లో శతశాతం ఇంటి పన్నులు వసూళ్లపై ప్రతీ ఒక్క కార్యదర్శి దృష్టి పెట్టాలని నర్సీపట్నం డివిజన్ పంచా యితీ అధికారి ఎస్ఎస్ఎస్ఎన్ మూర్తి ఆదేశించారు. ఇవో పి ఆర్టి వెంకట నారాయణ ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శు లతో ఇంటి పన్నులతో పాటు పారిశుద్ధ్య నిర్మూలన, తదితర విషయాలపై చర్చించారు. ప్రధానంగా చాలా పంచాయితీల్లో కార్యదర్శులు నిర్లక్ష్యంగా ఉంటున్నారని అలా ఉంటే క్షమించేది లేదని, ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణలో ఉంటుందని అన్నారు. పలు రికార్డులు పరిశీలించిన ఆయన ఇవో ఆర్టీ వెంకట నారాయణ పని తీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. నక్కపల్లి ఇవో పివిపి రాజశేఖర్ పనితీరు, ఇంటి పన్నులు వసూళ్లపైన సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యదర్శులు మజ్జి శ్రీను, సాయిలక్ష్మి, నర్సింగరావు, నర్సింహరాజు, బాబూరావు, సత్యనారాయణ ఉన్నారు.

## కనిపించిన నెలవంక
### రంజాన్ మాసం ప్రారంభం -రేపటి నుంచి ఉపవాస దీక్షలు చేపట్టనున్న ముస్లింలు

విశాఖపట్నం, మార్చి, 23 ప్రభాతవార్త

ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసం రానే వచ్చింది. గురువారం సాయంత్రం నెలవంక దర్శ నమివ్వడంతో నవ్య నగరం మంగళగిరి అంతటా పండుగ వాతావరణం నెలకొంది. శుక్రవారం తెల్ల వారు జాము నుంచి ఉపవాస దీక్షలు ప్రారంభంకానున్నాయి. ఇస్లాం మతంలో రంజాన్ నెలకు విశేష ప్రాధాన్యత ఉంటుంది. సమత, మమతల కలయికగా.. దానధర్మాలకు ప్రతీకగా.. రంజాన్ మాసం నిలుస్తున్నది. ఇస్లాం మతానికి మూలధారమైన ఖురాన్ ఈ నెలలోనే ఆవిర్భవించింది. ఈ నెలలో ఇస్లాం మత సూత్రాలకు ముస్లింలు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రత్యేక శైలిలో జీవనాన్ని గడుపుతారు. అరబ్బీలో రమ్జ్ అంటే కాల్చడమని అర్థం. నెలపాటు ఉపవాస దీక్షలతో శరీరం, ఆత్మలోని మలినాలు ప్రక్షాళన కావడంతోపాటు సర్వపాపాలు దహించుకుపోతాయని ముస్లిం మతపెద్దలు చెబుతారు. మహ్మద్ ప్రవక్త బోధించిన నియమాల ప్రకారం సహర్ నుంచి ఇఫ్తార్ వరకు నీళ్లు కూడా తాగకుండా ఉపవాసం ఉంటారు. రంజాన్‌ను పార్సి భాషలో రోజా, అరబ్బీలో సౌమ్ అని పిలుస్తారు. పవిత్ర ఖురాన్ సంపూ ర్ణంగా అవతరించిన దినం కూడా రంజాన్ మాసంలోనే ఉండడం విశేషం. నగరంలో పలు మసీదులను విద్యుద్దీపాలతో సుందరంగా అలకరించారు.

**ఐదు సూత్రాలు...**

కలిమా, నమాజ్, రోజా, జకాత్, హజ్ అనేవి ఇస్లాంకు మూలస్తంభాలు. హజ్ తప్పా మిగతా నాలుగు సూత్రాలు అమలయ్యేది ఒక రంజాన్ నెలలో మాత్రమే. ఆర్థిక స్థోమత ఉన్న వారు తప్పకుండా హజ్ యాత్ర నియమాన్ని కూడా సంపూర్ణం చేయాలి. ఇస్లాంలోకి ప్రవేశించే మార్గమే కలిమా, నమాజ్‌ను నిత్యం ఐదు పూటలు పాటించాలి. రోజా, జకాత్ (దానధర్మాలు) వంటి వాటికి రంజాన్ మాసంలోనే గొప్ప అవకాశం. నమాజ్ లేనిదే రోజా సంపూర్ణం కాదు. ప్రతి నమాజ్‌లోనూ కలిమా పఠనం జరుగుతుంది. హజ్ తప్పా మిగతా మూలస్తంభాలను నిలబెట్టడంలో రంజాన్ మాసం ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఇందులో ఉపవాసాలకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది.

**సమయపాలన ముఖ్యం..**

ధర్మనిష్టతో ఉపవాసాలు ఉండాలి. నిర్ణీత సమయాల్లోనే సహరీ, ఇఫ్తార్ పాటించాలి. అందరూ ఒకేసారి కచ్చితమైన వేళలు పాటించేందుకు వీలుగా సైరన్ మోగిస్తారు. ఉపవాసంలో మంచినే పాటించాలని చెడుకు దూరంగా ఉండాలని ఐదు పూటలా విధిగా నమాజ్ చేయాలి. ఖురాన్ పఠనం, సారాంశంపై అవ గాహన, అల్లాహ్ నామస్మరణ, అల్లాహ్ చింతన ఆచరించాలి. రంజాన్‌లో చేసే ఏ పవిత్ర కార్యా లకైనా 70 రెట్ల పుణ్యం లభిస్తుందని నమ్మకం. ఈ మాసం చివరిలో ముస్లిం ఫిత్రా దానం చెల్లించు కోవాలి. ఆర్థిక స్థోమత ఉన్న వారు జకాత్ దానం చేయాలి. మత గ్రంథాల ప్రకారం వయోజనులైన స్త్రీ, పురుషులు రోజా దీక్ష పాటించాలి. వృద్ధులు, పిల్లలు, వ్యాధిగ్రస్తులు, ప్రయాణంలోకి ఉన్న వారికి మినహాయింపు ఉంటుంది. రంజాన్ మాసంలో షబ్-ఏ-ఖదర్ అన్వేషణకై చివరి పది దినాల్లో బేసి సంఖ్య తేదీల్లో ఐదు రాత్రుల జాగారం ఉండి ప్రార్థన జరిపితే వెయ్యి నెలలపాటు నమాజ్ చేసినట్లు ముస్లింలు భావిస్తారు.

**ఖురాన్ పఠనం..**


అన్ని మసీదుల్లోనూ గురువారం రాత్రి నుంచే తరావీహ్ నమాజ్‌లు ప్రారంభమయ్యాయి. పవిత్ర ఖురాన్‌లో 30 పారాలుంటాయి. రోజుకు ఒక పారా చొప్పున నెల మొత్తానికి సరిచేస్తారు. ప్రస్తుత కాలంలో ఖురాన్ కంఠస్తం చేసే (హాఫీజ్‌ల) సంఖ్య మెరుగ్గా ఉండడంతో ప్రతి మసీదులోనూ రంజాన్ మాసంలో ఒక హాఫీజ్‌ను ఏర్పాటు చేసుకొని నెల మొత్తం సంపూర్ణంగా ఖురాన్ పఠనంతోనే తరావీ నమాజులు పాటించనున్నట్లు మతపెద్దలు తెలిపారు.

## అసంపూర్తిగా వదిలేసిన నేలపాడు కల్వర్టు పనులు
### రోడ్డు బాగు చేయాలని గ్రామస్తులు ఆవేదన



గూడెంకొత్తవీధి, మార్చి 23ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం రింతాడా పంచాయితీ నేలపాడు గ్రామానికి వెళ్లే రహదారిలో కల్వర్టు పనులు అసంపూర్తిగా వదిలే యడంతో రాకపోకలకు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. నేలపాడు గ్రామానికి రహదారి పనులు పూర్తి చేయాలని, వర్షాలు పడితే రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని కావున ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందిం చి రోడ్డు, కల్వర్టు పనులు పూర్తిచేయాలని వార్డు సభ్యులు పాంగి లలిత, గ్రామ ప్రజలు తదితరులు కోరుతున్నారు. 2022లో పూర్తవుతుందనుకున్న రోడ్డు కనీసం ఈ ఏడాదైనా పూర్తవుతుందా? మాకు రోడ్డు సౌకర్యం కల్పించేది ఎప్పుడు అని ఆవేదన చెందుతున్నారు.



విశాఖ విమానాశ్రయంలో టీటీడీ బోర్డు చైర్మన్ ఉత్తరాంధ్ర వైకాపా రాజకీయ పరిశీలకులు వై.వి సుబ్బారెడ్డి మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకట్రావు మర్యాదపూర్వకంగా కలిశారు. పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించిన కొన్ని విషయాలు ఆయనతో మాట్లాడారు (ప్రభాతవార్త,నక్కపల్లి)

24-03Pg5f:Layout 1 3/24/23 12:45 AM Page 1



# క్వాడ్, ఆకస్ పేరుతో కూటములు
## ప్రచ్ఛన్న యుద్ధాన్ని తలపిస్తున్నాయి : పుతిన్, జిన్‌పింగ్

**మాస్కో, మార్చి 23:** ఆసియా..పసిఫిక్ ప్రాంతంలో అమెరికా, నాటోలు క్వాడ్,ఆకస్ పేరుతో కొత్త కూటములను కట్టడం ప్రచ్ఛన్న యుద్ధాన్ని(కోల్డ్ వార్‌ను) తలపిస్తోందని, ఆ ప్రాంతంలో శాంతి, సుస్థిరతలకు భంగం కలిగిస్తోందని పుతిన్, జిన్‌పింగ్‌లు మాస్కోలో విడుదల చేసిన సంయుక్త



ప్రకటనలో పేర్కొన్నారు. క్వాడ్‌లో అమెరికా,ఆస్ట్రేలియా, జపాన్‌తోపాటు భారత్ కూడా ఉండగా..ఆకస్‌లో అమెరికా, ఆస్ట్రేలియా, యుకె భాగస్వామ్య దేశాలన్నది గమనార్హం. అమెరికా వ్యూహానికి ప్రతిగా స్వేచ్ఛాయుత, సమ్మిళిత భద్రతా వ్యవస్థను నిర్మిస్తామని ఇరువురు నేతలు ఉద్ఘాటించారు. కొత్త శకానికి రష్యా, చైనాలు వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందాన్ని, ఆర్థిక సహకార వృద్ధి ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు పుతిన్, జిన్‌పింగ్‌లు పేర్కొన్నారు. మరోవైపు రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య శాంతికి మధ్య వర్తిత్వం వహిస్తానని జిన్‌పింగ్ ప్రకటించగా..అందులో లొసుగులున్నాయని అమెరికా విమర్శించింది. చైనా, రష్యాలు 2030 వరకు ఆర్థిక సహకార వృద్ధికి కుదుర్చుకున్న ఒప్పందం కింద 16,500 కోట్ల డాలర్ల వ్యయంతో 80 ముఖ్యమైన ద్వైపాక్షిక ప్రాజెక్టులు చేపడ్తాయి. 2030 వరకెల్లా చైనాకు రష్యా 9800 కోట్ల ఘనపు మీటర్ల సహజ వాయువును 10 కోట్ల టన్నుల ఎల్‌ఎన్‌జిని సరఫరా చేస్తుంది. 2022లో రెండు దేశాల వాణిజ్యం రికార్డు స్థాయిలో 19,027 కోట్ల డాలర్లకు చేరింది.

అమెరికాను ఎదుర్కోవడానికి పుతిన్ ఉపయోగపడ్తారని చైనా అధ్యక్షుడు ఆశిస్తున్నట్టుగా ఉన్నదని అమెరికా జాతీయ భద్రతా మండలి సమన్వయకర్త జాన్‌కర్బీ వ్యాఖ్యానించారు.

జిన్‌పింగ్ రష్యా పర్యటనను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాలు దగ్గరవుతున్నా, ఇంకా కూటమి కట్టలేదని, కేవలం అవకాశవాద పొత్తును ఏర్పరచుకున్నాయని కర్బీ అన్నారు. ప్రపంచంలో మిత్రులను పోగొట్టుకున్న పుతిన్..చైనా అధ్యక్షుడి వల్ల ఏదో ఒరుగుతుందని ఆశిస్తున్నారని కర్బీ విమర్శించారు.

రష్యా, ఉక్రెయిన్‌లు కాల్పులు విరమించి శాంతి చర్చలు ప్రారంభించాలని, అందుకు తాను మధ్యవర్తిత్వం వహిస్తానని జిన్‌పింగ్ అన్నారు.

అయితే, జిన్‌పింగ్ ఇంతవరకు ఉక్రెయిన్‌పై రష్యా దాడుల్ని ఖండించలేదని, రష్యా నుంచి చమురు, గ్యాస్ కొంటూనే ఉన్నారని, అలాంటపుడు ఆయన నిష్పాక్షిక మధ్యవర్తిత్వం ఎలా వహించగలరని కర్బీ ప్రశ్నించారు.



## రూ.కోటి జరిమానాలు వసూలుచేసిన రైల్వే టిటిఇ

**న్యూఢిల్లీ, మార్చి 23:** ప్రయాణీకులనుంచి కోటిరూపాయలు జరిమానారూపంలో వసూలు చేసిన మహిళా టిటిఇని రైల్వేమంత్రిత్వశాఖ అభినందించింది. దక్షిణ రైల్వేలోని చీఫ్ టికెట్ ఇన్‌స్పెక్టర్ రోసాలైన్ ఆరోకియా మేరి టికెట్‌లేకుండాప్రయాణించేవారినుంచి రూ.1.03 కోట్లు వసూలుచేసింది. రైల్వేశాఖలో మొట్ట మొదటిసారిగా ఒక మహిళా టిటిఇ కోటి రూపాయలు వసూలుచేసిందని మంత్రిత్వశాఖ, రైల్వేశాఖ ట్విట్టర్ హ్యాండిల్‌పై ఈ టికెట్ తనిఖీ ఉద్యోగిని ప్రశంసించారు. ప్రయాణీకులనుంచి జరిమానా వసూలు ఫోటోతోపాటు ప్రయాణీకుల టికెట్లు తనిఖీచేస్తున్న ఫోటోలను కూడా ట్వీట్‌లో జతచేసింది. ఈపోస్టు వెంటనే వైరల్ కావడంతో దేశం నలుమూలలనుంచి మేరీకి అభినందనలు వెల్లువలా వచ్చాయి. ఒక ట్విట్టర్‌యూజర్ అయితే భారత్ సూపర్‌పవర్‌ఖు ఇలాంటి సవాళ్లతో పనిచేసే మహిళలే కావాలని అదే స్ఫూర్తితో కొనసాగాలని ట్వీట్‌చేసాడు. మరో యూజర్ అయితే నేను నీ స్నేహితుడిని అయినందుకు ఎంతో గర్విస్తున్నాను. మీ అంకితభావడం, చిత్తశుద్ధి, నిజాయితీయే మిమ్మల్ని ఈస్థాయికి చేర్చిందని అభినందించాడు. రైల్వే టిటిఇగా ఆరోకియా మేరీ ఇతర ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలిచారని మంత్రిత్వశాఖ అభినందించింది.

## ప్రతిపక్షనేతలే బిజెపి కుట్రలకు బలవుతున్నారు
### రాహుల్‌గాంధీకి శిక్షపై జార్ఖండ్ సిఎం సోరెన్



**రాంచి, మార్చి 23:** దేశంలో బిజెపియేతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు ఎమ్మెల్యేలేకాకుండా విపక్ష పార్టీల నాయకులు ప్రముఖులు కూడా అధికార బిజెపి చేస్తున్న కుట్రలకు బలి అవుతున్నారని జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్ పేర్కొన్నారు. న్యాయవ్యవస్థపై తనకు సంపూర్ణ విశ్వాసం ఉందని చెపుతూనే బిజెపి కుట్రలఫలితమే మోడీ వ్యాఖ్యలపై దాఖలయిన క్రిమినల్ పరువునష్టం కేసు అని ఆయన పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ నాయకునిపై ఈ నిర్ణయాన్ని మాత్రం వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. మోడీ ఇంటిపేరును కించపరిచారన్న వ్యాఖ్యల ఆధారంగా ఈ కేసు దాఖలయినసంగతి తెలిసిందే. న్యాయవ్యవస్థపై నాకు పూర్తి నమ్మకం ఉందని అయినా కూడా రాహుల్‌గాంధీని శిక్షార్హుడిని చేయడం మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. బిజెపి కుట్రల్లో ఎక్కువగా బిజెపియేతర నాయకులు, మంత్రులు ప్రముఖులేనని ఆయన అన్నారు. ధనతంత్రలో ప్రజాసామ్యానికి విలువ ఎక్కడుంటుందని ఆయన ప్రశ్నించారు. ఈ అంశాన్ని జార్ఖండ్ అసెంబ్లీలో కూడా లేవనెత్తినట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నిరసనలతో రెండుసార్లు సభ వాయిదా కూడా పడిందని జార్ఖండ్ సిఎం వెల్లడించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1300, మృతి ముగ్గురు
### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,99,418

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి**
**హైదరాబాద్,మార్చ్23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1300 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,99,418కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,60,997 మంది కోలుకోగా 7605 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,816కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,40,479కి చేరగా,79,90,401 మంది వరకు కోలుకున్నారు.1,48,430మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,32,851కి చేరింది.అందులో 67,59,245మంది కోలుకున్నారు. 71,597 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,75,742కి చేరింది.అందులో 40,34,765 మంది కోలుకున్నారు.40,319మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,95,839కి చేరింది. అందులో 35,57,309 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

## జమ్మూకాశ్మీర్‌పై దాడికి రెచ్చగొడుతున్న హిజ్బుల్ ముజాహిదీన్



**న్యూఢిల్లీ, మార్చి 23:** భారతదేశంలో అంతర్భాగమైన జమ్మూకశ్మీరుపై దాడికి పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ప్రతి కుటుంబం మద్దతివ్వాలని హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థ రెచ్చగొడుతోంది. ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒకరు వచ్చి, ఆయుధం పట్టి, నియంత్రణరేఖ దాటాలని పిలుపునిచ్చింది. ఈ వివరాలను భారతదేశ నిఘా వర్గాలు వెల్లడించాయి. హిజ్బుల్ ముజాహిదీన్, లష్కరే తొయిబా, జైషే మహ్మద్ మనదేశానికి ముప్పుగా పరిణమించిన ప్రధాన ఉగ్రవాద సంస్థలు. ఇవి తమ సామర్థ్యాన్ని మరింత పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఎక్కువ మందిని నియమించుకుంటూ, ఎక్కువ నిధులను సేకరిస్తున్నాయి. జమ్ముకశ్మీర్‌ను విముక్తి చేయడం కోసం ఇటీవల కోటాలో హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థ సమావేశం జరిగింది. ఆ తర్వాత నుంచి పెద్ద ఎత్తున నిధులను సేకరిస్తోంది. నియంత్రణ రేఖ వెంబడి కార్యకలాపాలను పెంచాలని స్థానిక కమాండర్లకు హిజ్బుల్ ముజాహిదీన్ ఆదేశాలిచ్చింది. గుర్తు తెలియని వ్యక్తులకు దగ్గరగా వెళ్లవద్దని కూడా హెచ్చరించింది. వేసవి కాలం వస్తుండటంతో చొరబాట్లు పెరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఈ ఉగ్రవాద సంస్థ చీఫ్ సయ్యద్ సలావుద్దీన్‌ను గ్లోబల్ టెర్రరిస్ట్‌గా ప్రకటించారు. అతను పాకిస్తాన్‌లో కానీ, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో కానీ ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ఉగ్రవాద సంస్థ ఇతర ఉగ్రవాద సంస్థలతో కలిసి కూడా పనిచేస్తోంది. సయ్యద్ సలావుద్దీన్ భారత ప్రభుత్వానికి వాంటెడ్ క్రిమినల్.

## 68.29 కోట్లకు పెరిగిన ప్రపంచ కరోనా కేసులు
### 68.22 లక్షలకు చేరిన వైరస్ మరణాలు

**జెనీవా, మార్చి 23:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఉపవేరియంట్లు, ఇన్‌ఫ్లుయేంజా కేసులు పెరుగుతుండటంతో చిన్నదేశాల్లో మరింత కలవరం వ్యక్తం అవుతోంది. గురువారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 68.29 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.22 లక్షలమంది చనిపోయారు. మరో 40,051 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.58 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. యూరోప దేశాల్లో 24.74 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.26 లక్షలమంది చనిపోయారు. మరో 6449 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.30 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.51లక్షల మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగు తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.54 కోట్లమంఇకికరోనాసోకి వారిలో 16.19 లక్షలమందిచనిపోయారు. మరో 7282 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.09 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.10 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.39 లక్షలమంది చనిపోయారు. మరో 15,539 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.96 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.82 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.52 లక్షలమందిచనిపోయారు. మరో 10,178 మందిపరిస్థితి ఆందోళనగా ఉంద.ఇ రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,21,105 మందిపరిస్థితి మరింతసీరియస్‌గా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2.58,638 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,69,211 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.39 కోట్లమందికి కరోనాసోకి 26,500 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,26,746 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నట్లు ఆదేశాల ఆరోగ్యశాఖల నివేదికలు తేటతెల్లంచేస్తున్నాయి.


## టూరిస్ట్ వీసాపై యుఎస్ వెళ్లి ఉద్యోగం వెతుక్కోవచ్చు!
### బి1, బి2 వీసాదారులకు సువర్ణావకాశం

**వాషింగ్టన్, మార్చి 23:** అమెరికాలో ఉద్యోగం చేయాలన్నది చాలా మంది భారతీయ యువతకు ఉండే కల. దీని కోసం నకిలీ ఉద్యోగ ఆఫర్ పత్రాలతో అమెరికాకు వెళ్లి అక్కడ ఉద్యోగుం వెతుక్కొనే వారు చాలా మందే ఉన్నారు. కానీ ఇలా దొడ్డిదారిన వెళ్లాల్సిన ఇబ్బంది లేకుండా, రాచమార్గంలో రావచ్చని యుఎస్ సిటిజన్ షిప్ అండ్ ఇమిగ్రేషన్ (యుఎస్ సిఐఎస్) ప్రకటించింది. బిజినెస్ లేదా టూరిస్ట్ వీసాపై అమెరికాకు వచ్చి ఉద్యోగం వెతుక్కోవచ్చని, ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చని పేర్కొంది. బి1, బి2 వీసాదారులకు ఈ అవకాశం కల్పించింది. ఇలా బిజినెస్, టూరిస్ట్ వీసాపై వచ్చే వారు అమెరికాలో ఉద్యోగం పొందినట్లయితే, తమ వీసా స్టేటస్‌ను మార్చుకోవాల్సి ఉంటుందని తెలిపింది. ఉద్యోగాల నుంచి తొలగింపునకు గురైన నాన్ ఇమిగ్రెంట్ వర్కర్లు (వలసేతర కార్మికులు) 60 రోజుల్లోపు దేశం వీడి పోవడం మినహా మరో ఆప్షన్ లేదని తప్పుగా అర్థం చేసుకున్నట్లు యుఎస్ సిఐఎస్ పేర్కొంది. ఉపాధి రద్దు అయిన నాటి నుంచి ఈ 60 రోజుల కాల పరిమితి వర్తిస్తుందని, ఒకవేళ అర్హత ఉంటే వారు యుఎస్‌లోనే అప్పటి వరకు ఉండొచ్చని తెలిపింది. ఈ కాలంలో నాన్ ఇమిగ్రెంట్ స్టేటస్‌ను మార్చాలంటూ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని సూచించింది. కొత్త ఉద్యోగం సంపాదించుకోవచ్చని పేర్కొంది. ఉద్యోగ ధృవీకరణకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించింది.

## రూ.1592 కోట్ల లోటుబడ్జెట్‌తో మేఘాలయ

**షిల్లాంగ్, మార్చి 23:** మేఘాలయ వార్షిక బడ్జెట్ 1592 కోట్లతో అసెంబ్లీలోప్రవేశపెట్టారు. ముఖ్యమంత్రి కోన్రాడ్ సంగ్మా గురువారం కొత్త బడ్జెట్‌ను ఎలాంటి పన్నులు లేకుండా ప్రవేశపెట్టారు. అంతేకాకుండా రాష్ట్రాన్ని బిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తామని ప్రకటించారు. రాష్ట్ర స్థూలుత్పత్తి 2023:24 సంవత్సరానికిగాను 46,600 కోట్లుగా ఉంది. 11.5శాతం వృద్ధి నమోదుచేస్తుందని అంచనావేసారు. రాష్ట్ర ఆర్థికలోటు 3.42శాతంంగా ఉంది. జిడిపిలో అంచనాలకు అనుగుణంగానే ఉందని తెలింది. రాష్ట్ర జిఎస్‌డిపి ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో 41,779 కోట్లుగా ఉంది. రాష్ట్రానికి రాబడులు 21,781 కోట్లుగా ఉన్నాయని, రుణాలు 2339 కోట్లు మినహాయిస్తే రాబడులు 19,414 కోట్లుగా ఉంటాయని అంచనావేసారు. అలాగే ప్రభుత్వ వ్యయం 22,022 కోట్లుగా ఉంటుందని వెల్లడించిన ముఖ్యమంత్రి రుణాల చెల్లింపులు 988 కోట్లు మినహాయిస్తే 3140 కోట్లు ప్రభుత్వ వ్యయం పెరిగిందన్నారు. వడ్డీచెల్లింపులకుగాను 1169 కోట్లు, పింఛన్ చెల్లింపులకుగాను 1794 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 2023:24 సంవత్సరానికిగాను వార్షిక బడ్జెట్ 1592 కోట్లతో ఉంటుందని, జిఎస్‌డిపిలో 3.42 శాతంగా లోటు ఉందని సిఎం సంగ్మా వివరించారు.

# వాయనాడు ఎంపికి పదవీ గండం తప్పదా?
## లక్షద్వీప్ ఎంపిలాగే రాహుల్ గాంధీ కూడా!



**న్యూఢిల్లీ, మార్చి 23:** మోడీపేరుతో కించపరిచినందుకుగాను గుజరాత్‌లోని మాజీ ఎమ్మెల్యే మంత్రి అయిన పూర్ణేష్‌మోడీ దాఖలుచేసిన పరువునష్టం కేసులో సూరత్ కోర్టు ఎఐసిసి మాజీ అద్యక్షుడు రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలు, 1500 జరిమానా విధించిన సంగతి తెలిసిందే.అయితే ఈ శిక్ష ఖరారయినందున రాహుల్ ఎంపి పదవిపై వేటు పడుతుందా అన్న సందేహాలు వెల్లువెత్తాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీపై ఎన్నికల ప్రచారంలో దొంగల రందరి ఇంటిపేర్లు మోడీగానే ఉంటున్నాయని, లలిత్‌మోడీ, నీరవ్‌మోడీ అంటూ చేసిన వ్యాఖ్యలపై యుపినేత పూర్ణేష్‌మోడీ ఈ కేసును దాఖలుచేసారు. ఇదేవిదంగా గతంలో లక్షద్వీప్ ఎంపి కేసును కూడా ఉదహరిస్తున్నారు. న్యాయ శాఖ పిపి మహ్మద్‌ఫైజల్‌ను హత్యాయత్నం కేసులో దోషిగా తేలడంతో శిక్షను విధించింది. అయితే ఈకేసులో కేరళ హైకోర్టు ఆయనకు ఊరటనివ్వడంతోన్యాయమంత్రిత్వశాఖ ఆయన్ను ఎంపిగా పునర్నియామకం చేసేందుకు సిఫారసుచేసింది. లక్షద్వీప్‌లో ఈ ఎంపి ప్రాథమికంగా శిక్షను ఎదుర్కొన్నారు. వారం రోజుల తర్వాత కేరళ హైకోర్టు ఈ శిక్షను సస్పెండ్‌చేసింది. అలాగే ఆయన లోక్‌సభ ఎంపిగా అనర్హత అనేది కూడా చెల్లదని ఎంపిగానే కొనసాగుతారని సూచించింది. ఈలోపు ఎన్నికల సంఘం ఉప ఎన్నికను కూడా ప్రకటించింది. ఫైజల్ శరద్‌పవార్‌కు చెందిన ఎన్‌సిపి పార్టీనుంచి ప్రాతినిద్యం వహిస్తున్నారు.ఫైజల్ ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో సవాల్‌చేసారు. దీనితో సుప్రీం ఎన్నికల సంఘం ఉత్తర్వులను రద్దుచేయాలని ఆదేశించింది. ఇపుడు రాహుల్ పరంగా కూడా ఇదే జరుగుతుందా అన్నది చర్చనీయాంశం అయింది. ఆయన కనుక ఈ తీర్పును సవాల్‌చేయనిపక్షంలో ఖచ్చితంగా అనర్హత వేటు ఎదుర్కొనాల్సి ఉంటుంది. ప్రజాప్రాతినిద్య చట్టం కింద ఏ ప్రజాప్రతినిధి అయినా రెండేళ్లకు తక్కువకాని జైలుశిక్షను ఎదుర్కొంటే ఖచ్చితంగా అనర్హత వేటు ఎదుర్కొంటారు. ఈప్రకారం లోక్‌సభ సెక్రటేరియట్ ఇపుడు రాహుల్ గాంధీని సూరత్‌కోర్టు ఉత్తర్వుల ఆధారంగా అనర్హత వేటువేసి వాయనాడు నియోజకవర్గానికి ఖాళీని ప్రకటించే అవకాశం లేకపోలేదు. అయితే తీర్పు వెలువడిన 30 రోజులవరకూ గడువు ఉన్నందున రాహుల్ వైఖరిని పరిశీలించాల్సి ఉంటుంది. నాలుగేళ్లక్రితంజరిగిన క్రిమినల్ పరువునష్టంకేసులో రాహుల్‌కు రెండేళ్ల జైలుశిక్ష, 1500 జరిమానా విధిస్తూ సూరత్‌కోర్టు తీర్పు వెలువరించింది. బిజెపి ఎమ్మెల్యే, గుజరాత్ మాజీమంత్రి పూర్ణేష్‌మోడీ ఈకేసును దాఖలుచేసారు. అయితే వెనువెంటనే రాహుల్‌కు బెయిల్ మంజూరుచేసారు. 30రోజులపాటు శిక్షను సస్పెండ్‌చేసి ఆయన అప్పీలుకు కోర్టు అనుమతించడం గమనార్హం.

అయితే రాహుల్‌గాంధీ కేసును సెషన్స్‌కోర్టు అవసరమైతే మరింత ఉన్నతస్థాయి కోర్టుల్లో అప్పీలుచేస్తామని కాంగ్రెస్‌నాయకుడు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి వెల్లడించారు. ఈ కేసులో అనేక తప్పులు కనిపించాయని, ఇలాంటి చర్యలు రాహుల్‌ను ఎంతమాత్రం భయపెట్టబోవన్నారు. ఈ ఉత్తర్వులు దిగువస్థాయి కోర్టులోనివని మేం ఈ తీర్పును సెషన్‌కోర్టు, మరింత ఉన్నతన్యాయస్థానాలకుసైతం తీసుకెళతామని ఆయన స్పష్టంచేసారు. ఖచ్చితంగా రాహుల్ నిర్దోషిగా బయటకు వస్తారన్నారు.

## పార్టీ నిబంధనలు సడలిస్తే ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేస్తా
### తమిళనాడు మాజీ ఉప ముఖ్యమంత్రి పన్నీర్‌సెల్వం



**చెన్నై, మార్చి 23:** అన్నాడిఎంకెలో శాశ్వత ప్రధాన కార్యదర్శి జయలలితేనంటూ ఇన్నాళ్లు ప్రకటించిన ఆ పార్టీ బహిష్కృత నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి పనీర్‌సెల్వం మనసు మార్చుకున్నారు. పార్టీ నిబంధనలు సడలిస్తే ఆ పదవికి పోటీ చేస్తానని, అందువల్ల తనకు ఆ అవకాశం కల్పించాలని మద్రాస్ హైకోర్టును అభ్యర్థించారు. అన్నాడిఎంకె ప్రధాన కార్యదర్శి పదవి ఎన్నికలను రద్దుచేయాలని కోరుతూ ఒపిఎస్ మద్దతు ఎమ్మెల్యేలైన మనోజ్ పాండ్యన్, వైద్యలింగం, పార్టీ ప్రముఖుడు జెసిడి ప్రభాకర్ దాఖలు చేసిన పిటిషన్‌పై అంతకుముందు ఒపిఎస్ వర్గం నిర్వహించిన సర్వసభ్యమండలి తీర్మానాలు వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కుమరేశ్‌బాబు విచారణ సందర్భంగా ఒపిఎస్ తరపు న్యాయవాది గురు కృష్ణకుమార్ ఈ మేరకు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన వాదనలు వినిపిస్తూ జయమాత్రమే శాశ్వత ప్రధాన కార్యదర్శి అంటూ గత సర్వసభ్యమండలి సమావేశంలో పార్టీ సమన్వయకర్త, ఉప సమన్వయకర్త సమక్షంలో చేసిన తీర్మానమే శాశ్వతంగా అమలులో ఉంటుందని, అయితే ఆ తీర్మానానికి గండికొట్టేలా మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి వర్గీయులు పార్టీ నిబంధనలు తమకు అనుకూలంగా సవరించుకున్నారని చెప్పారు. ఒపిఎస్1977 నుంచి పార్టీ సభ్యత్వం కలిగి ఉన్నారని, పార్టీలో కీలక పదవులు, ఉప ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి పదవులు కూడా చేపట్టారని, అంతేకాకుండా మాజీ ముఖ్యమంత్రి జయ మృతి తర్వాత పార్టీలో ద్వంద్వ నాయకత్వం సాగేలా పార్టీ నియమావళిని సవరించి 2021డిసెంబర్ ఆరున సమన్వయకర్త, ఉప సమన్వయకర్త పదవులు సృష్టించారని గుర్తు చేశారు. ఈ పదవుల్లో ఒపిఎస్, ఇపిఎస్ 2026 వరకు కొనసాగాల్సి ఉందని, అయితే అర్ధాంతరంగా ఒపిఎస్‌ను పార్టీ నుంచి బహిష్కరించారన్నారు. తాత్కాలిక ప్రధాన కార్యదర్శి పదవిని పొందాలన్న కాంక్షతోనే ఇపిఎస్ వర్గీయులు పార్టీ నిబంధనలను తమకు అనుకూలంగా మార్పులు చేసుకుంటున్నారని తెలిపారు. తాజాగా ప్రధాన కార్యదర్శి పదవి ఎన్నికలు ప్రకటించి, పార్టీ కార్యకర్తలు, సీనియర్ సభ్యుల ప్రమేయం లేకుండా ఆ పదవికి ఎన్నిక జరుగుతుందని కొత్త నిబంధనలు చేశారని వివరించారు. 2021 సర్వసభ్య మండలి నిర్ణయం మేరకు ఒపిఎస్ పార్టీ సమన్వయకర్తగా కొనసాగిల్సి ఉందని, ఆ తర్వాతే పార్టీలో కొత్త పదవులకు ఎన్నికలు జరగాలని పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం కూడా పార్టీ సమన్వయకర్త, ఉప సమన్వయకర్త పదవులను గుర్తించిందని, ప్రధాన కార్యదర్శి పదవిని ఇంకా గుర్తించలేదన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

ఒపిఎస్‌ను పార్టీ నుండి తొలగించే సమయంలోనూ పార్టీ నిబంధనలు అతిక్రమించారని, ముందుగా ఎలాంటి సంజాయిషీ కోరకుండానే అప్రజాస్వామిక పద్ధతిలో బహిష్కరించారని తెలిపారు.

ఈ సందర్భంగా ఇపిఎస్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ సర్వసభ్యమండలికే పార్టీలో సర్వాధికారాలున్నాయని, ఆ మేరకు పార్టీ నిబంధనలు సవరించి సమన్వయక్త, ఉపసమన్వయకర్త పదవుల్ని రద్దు చేశామని వివరించారు.

## ఏప్రిల్ నుంచి అమల్లోకి బిఎస్6 కొత్త నిబంధనలు

**న్యూఢిల్లీ, మార్చి 23:** వాహనాలు విడుదల చేసే కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు రెండేళ్ల క్రితం బిఎస్ 6 ప్రమాణాలను ప్రభుత్వం అమలు చేసింది. తాజాగా కేంద్రం ఏప్రిల్ నుంచి బిఎస్ 6 రెండో దశను అమలు చేయనుంది. బిఎస్ 6 2.0గా పిలిచే ఈ దశలో ఆటోమొబైల్ తయారీ కంపెనీలు రియల్



డ్రైవింగ్ ఎమిషన్ ప్రమాణాలను తప్పక పాటించాలి. వీటిని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి రూపొందించింది. తర్వాత వాటిని బిఎస్ 2, బిఎస్ 3, బిఎస్4గా అప్‌గ్రేడ్ చేస్తూ వచ్చింది. 2020లో కేంద్రం బిఎస్ 6 ప్రమాణాలను ప్రవేశపెట్టింది. వీటి ప్రకారం వాహనాలు విడుదల చేసే కార్బన్‌డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోకార్బన్స్, నైట్రోజన్ ఆక్సైడ్ వంటి ఉద్గారాలు పరిమితిని దాటకూడదు. ఇందులో భాగంగా కార్ల తయారీ కంపెనీలు వాహనాలు విక్రయించే ముందు వాటిని ఉద్గారాల విడుదలను ప్రయోగశాలల్లో పరీక్షించాలి. బిఎస్ 6 ప్రమాణాలకు అనువుగా ఉంటేనే సదరు వాహనాన్ని విక్రయించాలి. ఆర్‌డిఇ ప్రమాణాల ప్రకారం కార్లను తయారు చేయడం ఆటోమొబైల్ సంస్థలకు వ్యయంతో కూడుకున్న వ్యవహారం. దీనివల్ల కంపెనీలు కార్ల ధరలను తప్పక పెంచాల్సిన పరిస్థితి. దాంతో మోడల్, ఫీచర్ల ఆధారంగా కొనుగోలుదారుడు సుమారు రూ.50 వేల నుంచి రూ.1 లక్ష వరకు అధిక ధర చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటికే మెర్సిడెజ్, హ్యుందాయ్, టాటా సంస్థలు బిఎస్ 6 రెండో దశ ప్రమాణాలతో వాహనాలను మార్కెట్లోకి విడుదల చేశాయి. మరోవైపు డీజిల్ కార్లలో 2.0 లీటర్ల ఇంజిన్, అంతకన్నా తక్కువ సామర్థ్యం కలిగిన వాహనాలకు అధిక ధర కలిగిన ఈ డివైజ్‌లను బిగించడం ఆటోమొబైల్ సంస్థలకు గిట్టుబాటు కాదని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అందుకే పలు కంపెనీలు 2.0 లీటర్ల ఇంజిన్ సామర్థ్యం కలిగిన కార్ల విక్రయాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. ఈ జాబితాలో హోండా, హ్యుందాయ్, రెనాల్ట్, మారుతి సుజుకి, మహీంద్రా కంపెనీల కొన్ని మోడల్స్ ఉన్నాయి. వీటిలో ఎంట్రీ లెవల్ పెట్రోల్ మోడల్స్ కూడా ఉండటం గమనార్హం. ఏయే మోడల్స్ విక్రయాలు నిలిచిపోతాయే దానిపై పూర్తి స్పష్టత రానప్పటికీ మార్కెట్ వర్గాల సమాచారం ప్రకారం కొన్ని ప్రముఖ కంపెనీల మోడల్స్ ప్రస్తుతం అమ్మకాలునిలిచిపోయే ముప్పు ఏర్పడుతోంది.



## కుమారుడి సమాధిపై క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి వెబ్‌సైట్‌కు అనుసంధానం చేసిన తండ్రి

**తిరువనంతపురం, మార్చి 23:** చిన్న వయసులోనే మృతిచెందిన కుమారుడి జాపకాలను పదిలంగా ఉంచేందుకు ఓ తండ్రి వినూత్న నిర్ణయం తీసుకున్నారు. సమాధిపై ఓ క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేసి దానిని కుమారుడి పూర్తి వివరాలున్న వెబ్‌సైట్‌కు అనుసంధానం చేశారు. కేరళలోని త్రిసూర్‌లో జరిగిందీ ఘటన. 26 ఏళ్ల డాక్టర్ ఇవిన్ ఫ్రాన్సిస్‌కు సంగీతంలోను, క్రీడల్లోనూ ప్రావీణ్యం ఉంది. 2021లో ఆయన బ్యాడ్మింటన్ ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలి మరణించారు. కురియాచిరలోని సెయింట్ జోసెఫ్ చర్చిలో అంత్యక్రియలు నిర్వహించారు. తమ కుమారుడు ఆదర్శ జీవితం గడపడంతో అతడి జ్ఞాపకాలను సజీవంగా ఉంచాలని భావించిన తండ్రి ఫ్రాన్సిస్ ఇవిన్ సమాధిపై క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి దానిని అతడి పూర్తి వివరాలున్న వెబ్‌సైట్‌తో అనుసంధానం చేశారు. ఇవిన్ జీవించి ఉన్నప్పుడు వివరాలన్నింటినీ క్యూఆర్‌కోడ్ రూపంలో భద్రపరిచి ఉంచేవాడని, ఇప్పుడు అతడి విషయంలోనూ అదే చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తన కుమారుడి సమాధిని సందర్శించిన వారికి అతడి పేరు మాత్రమే కాక ఎలా జీవించాలో కూడా తెలియాలన్న ఉద్దేశంతోనే క్యూఆర్‌కోడ్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

## ఎన్నికల నేపథ్యంలో రాజస్థాన్ పార్టీచీఫ్‌ను మార్చిన బిజెపి
### బ్రాహ్మణనేత ఎంపి సిపిజోషి నియామకం



**జైపూర్, మార్చి 23:** రాజస్థాన్‌లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకోసం బిజెపి కసరత్తులు ముమ్మరంచేసింది. లోక్‌సభ ఎంపి సిపిజోషిని రాజస్థాన్ బిజెపి అద్యక్షుడుగా ప్రకటించింది. రాజస్థాన్‌లో కీలకంగా ఉన్న బ్రాహ్మణుల ఓట్లను రాబట్టుకునేందుకే జోషిని నియమిస్తున్నట్లు ఆపార్టీ సంకేతాలిచ్చింది. రెండు ప్రధాన కులాల్లో సమన్వయం పాటిస్తూ ఈమేరకు బ్రాహ్మిణ్ నేతను నియమించినట్లు తెలుస్తోంది. రాజ్‌పుత్‌లు, జాట్లు రాజస్థాన్‌లో ప్రధానంగా ఓట్లను ప్రభావితం చేస్తారన్నది తెలిసిందే. చితోర్‌ఘర్ ఎంపిగా రెండుపర్యాయాలుగెలిచిన 47 ఏళ్ల సిపిజోషి అత్యంత నిరాడంబరంగా కనిపిస్తారు. ఎన్నికల్లో అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందిన ప్రతిష్ట ఆయనకు ఉంది. రాజస్థాన్ బిజెపిలోని ఏ వర్గానికి చెందని నేతగా ఆయనకు పేరుంది. ప్రస్తుతం జైపూర్‌లోని అంబర్‌నియోజకవర్గం నుంచి ఎన్నికైన ఎమ్మెల్యే సతీష్‌పూనియా బిజెపి చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. మాజీ సిఎం వసుంధరరాజేతో పూనియాకు అంతగా సంబంధాలు లేవని అందువల్లనే ఆయన్ను మార్చాల్సి వచ్చిందన్న వార్తలు కూడా వచ్చాయి. వసుంధరరాజేకు రాజస్థాన్‌లో అభిమానగణం ఎక్కువగానే ఉందన్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది చివరిలోగాని వచ్చే ఏడాదికాని రాజస్థాన్ అసెంబ్లీకిఎన్నికలు జరగనున్నాయి. రాజస్థాన్‌లో తమ ప్రాభవం మరోసారి నిరూపించుకునేందుకు ఈసారి బిజెపి వ్యూహాలను మారుస్తోంది. అంతేకాకుండా పలు రాష్ట్రాల్లో చీఫ్‌లను కూడా మారుస్తోంది.

కొత్తతరానికి ప్రాధాన్య తని స్తోంది. ఒబిసి ఓట్లను అత్యధికంగా రాబట్టుకునేందుకు ఎమ్మెల్సీ సామ్రాట్‌చౌదరిని బీహార్‌యూనిట్ చీఫ్‌గా నియమించింది. రాష్ట్ర మాజీ మంత్రి మన్మోహన్‌సమాల్‌ను ఒడిశా చీఫ్‌గా నియమించింది. ఢిల్లీ వ ర్కింగ్‌ప్రెసిడెంట్ వీరేంద్ర సచ్‌దేవను పదోన్నతి కల్పించి ఢిల్లీ బిజెపి అధ్య క్షుడుగా నియమించింది.

## పంజాబ్, హర్యానాలకు జలవనరులపై హిమాచల్ సుంకం విధింపు

**ఛండీఘర్, మార్చి 23:** హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం నదీజలాలపై సుంకం విదించడాన్ని పంజాబ్, హర్యానా అసెంబ్లీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. హైడ్రోపవర్‌ప్రాజెక్టులపై హిమాచల్‌ప్రదేశ్‌ప్రభుత్వం సుంకాలను విధిస్తూ ఆర్డినెన్స్ జారీచేయడంపై ఈ రెండు రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. కేంద్రం వెంటనే ఈ అంశంలో జోక్యంచేసుకుని సుంకాలను ఉపసంహరింపచేయాలని డిమాండ్‌చేసాయి. హిమాచల్‌ప్రభుత్వం మాత్రం తమకు చట్టపరంగా సుంకం విదించే అధికారం ఉందని వాదిస్తోంది. పంజాబ్ జలవనరులశాఖ మంత్రి గుర్మీత్‌సింగ్‌మీత్‌హేయర్ ఈ తీర్మానాన్ని రాష్ట్ర అసెంబ్లీలోప్రవేశపెట్టారు. ఈ సుంకం విధింపువల్ల రాష్ట్రానికి రూ.1200 కోట్ల అదనపు భారం పడుతుందని, ఎక్కువశాతం పంజాబ్‌లోనే ఉన్నందున అధికభారం తమపైనే ఉంటుందని తెలిపారు. అంతర్‌రాష్ట్ర జలవివాదాల చట్టం 1956కు విరుద్ధంగా ఈ సుంకాల విధింపు ఉన్నదని వారు వాదించారు.

హిమాచల్‌ప్రదేశ్ సుంకాలు అక్రమంగా విధిస్తోందని, వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ హర్యానా అసెంబ్లీలోకూడా ముఖ్యమంత్రిమనోహర్‌లాల్ ఖట్టర్ తీర్మానం ప్రతిపాదించి ఆమోదించారు. హర్యానాకు సుంకం విధించాల్సిన అవసరం లేదని హిమాచల్ వెంటనే విత్‌డ్రాచేసుకోవాలని కోరారు.

# బ్రహ్మానందందకు 'మెగా' అభినందన

ఇండస్ట్రీలో స్టార్ కమెడియన్ బ్రహ్మానందం... తొలి నుంచి ప్రేక్షకులల్లో తనదైన కామెడీ పాత్రలతో పొట్టచెక్కలయ్యేలా నవ్వించారాయన.. తన కెరీర్‌లో తొలిసారిగా క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ దర్శకత్వంలో తాజాగా వచ్చిన మూవీ రంగమార్తాండ.. ఈ చిత్రంలో బ్రహ్మా



నందం ఒక సీరియస్ పాత్రలోకన్పించారు. ఉగాది సందర్భంగా విడుదలైన ఈచిత్రం మంచి మౌత్‌టాక్‌తో సక్సెస్ అందుకుంది.. ఈసినిమాను చూసిన వారంతా బ్రహ్మానందం నటనకు ఫిదా అవుత్నూరు. థియేటర్లలో బ్రహ్మానందం సీన్స్‌కు ప్రేక్షకులు ఒకింత కంటతడిపెట్టారు. బ్రహ్మానందం నటించిన పాత్రకు మంచి పేరు రావటంతో మెగాస్టార్ చిరంజీవి, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ బ్రహ్మానందంను ప్రత్యేకంగా అభినందించారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# విజయ్ దేవరకొండ, సమంత 'ఖుషీ'

డాషింగ్ హీరో విజయ్ దేవరకొండ, బ్యూటీ సమంత కాంబినేషన్‌లోరూపొందుతున్న చిత్రం ఖుషీ.. బ్యూటిఫుల్ లవ్‌స్టోరీస్‌తో మంచి పేరు తెచ్చుకున్న శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది.. దర్శకుడు శివ మరోసారి సిల్వర్‌స్క్రీన్‌పై తనదైన మ్యాజిక్ చేయబోతున్నారు.. గతంలో మహానటి చిత్రంలో విజయ్ దేవరకొండ, సమంత కలిసి నటించారు.. ఖుషీతో ఈ జంట పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రాబోతోంది.. క్రేజీ



కాంబినేషన్‌గా కంప్లీట్ పాజిటివ్ వైబ్స్‌లో తెరకెక్కుతోంది.. ఈచిత్రం రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించారు.. ఈచిత్రాన్ని సెప్టెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా తెలుగుతోపాటు ఇతర భాషల్లో విడుదల చేస్తున్నారు.. కశ్మీర్‌తోపాటు ఎన్నో అందమైన లొకేషన్స్‌లో చిత్రీకరణ చేశారు. మిడ్ మాన్‌సూన్‌లో రెండు భిన్నమైన నేపథ్యాల మధ్య రాబోతున్న ఈ కథ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుందని మేకర్స్ తెలిపారు.

# రానా...రాజుగారి అమ్మాయి.. నాయుడు గారి అబ్బాయి

మణికొండ రంజిత్ సమర్పణలో తన్విక అండ్ మోక్షిక క్రియేషన్స్ పతాకంపై రవితేజ నున్నా, నేహా జారెల్ జంటగా సత్యరాజ్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తున్న చిత్రం రానా (రాజు గారి అమ్మాయి నాయుడు గారి అబ్బాయి).. రామిశెట్టి సుబ్బారావు నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.యూనిట్ ఈచిత్రం ఫస్ట్‌లుక్, టీజర్‌ను విడుదల చేసింది..






ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్, దర్శకుడు వీరుపొట్ల, నక్కిన త్రినాధరావు, నిర్మాత ప్రసన్న కుమార్, స్వామి నా యుడు తదితరులు పాల్గొన్నారు. సి.కళ్యాణ్ మాట్లాడుతూ, టీజర్ చాలా బాగుందన్నారు. డైరెక్టర్ చూపించిన విజువల్స్ కంటెంట్, క్రియేటివిటీ కన్పిస్తోందన్నారు. కాబట్టి మంచి కం టెంట్‌తో వున్న ఈచిత్రం హిట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. చిత్ర నిర్మాత రామిశెట్టి సుబ్బారావు మాట్లాడుతూ, మా సినిమాను ఆశీర్వదించటానికి వచ్చిన అతిథులుకు థాంక్స్ అన్నారు.. ఈ కథలో లవ్, ఎమోషన్, డ్రామా ఫన్ సస్పెన్స్ చాలా కలగలిపి ఉన్నాయని అన్నారు.. టీం బాగా సపోర్ట్‌చేసిందన్నారు.. కార్యక్రమంలో రామదాసు, స్వామినాయుడు, హీరో రవితేజ నున్నా తదితరులు మాట్లాడారు.

# అంబాసిడర్‌గా బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్



క్లియర్ ప్రీమియం వాటర్ తన ప్రచారకర్తగా ఇండియన్ సూపర్ స్టార్ హృతిక్ రోషన్‌ను నియమించుకుంది.. ఈ మేరకు సంస్థ ఒక ప్రకటన చేసింది.. ఈసందర్భంగా హృతిక్ మాట్లాడుతూ, క్లియర్ సంస్థ ఇప్పటికే జాతీయస్థాయిలో మంచి సంస్థగా గుర్తింపు పొందిందని అలాంటి సంస్థతో తాను కలిసి ముందడుగు వేయటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ ఎన్నోఏళ్లుగా ఉత్పత్తులను అందిస్తోందన్నారు.. కార్యక్రమంలో సంస్థ సిఇఒ నయన్ షా , తదితరులు మాట్లాడారు.



# ఎన్టీఆర్, కొరటాల మూవీ ప్రారంభం

యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా ప్రముఖ దర్శకుడు కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్‌ఇండియా మూవీ ఎన్టీఆర్ 30 గురువారం ఈసినిమా గ్రాండ్‌గా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై కొస రాజు హరికృష్ణ, సుధాకర్ మిక్కిలినేని ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు. బాలీవుడ్ యంగ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోం ది.. ఎన్టీఆర్ 30 చిత్రం లాంచింగ్ కార్యక్రమానికి ప్రముఖదర్శకుడు ఎస్ఎస్ రాజమౌళితోపాటు ప్రశాంత్‌నీల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. ఇంకా ప్రముఖ నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్, మైత్రీమూవీ మేకర్స్ అధినేతలు, బివిఎస్ ఎన్‌ప్రసాద్, ఏషియన్ సునీల్, అభిషేక్ నామా, అభిషేక్ అగర్వాల్, భరత్ చౌదరి, జాన్వీ కపూర్ , ప్రకాష్‌రాజ్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ జాన్వీకపూర్‌లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి ఎస్ఎస్ రాజమౌళి క్లాప్ ఇచ్చారు.కొరటాల శివ కెమెరా స్విచ్చాన్‌చేశారు.. ప్రశాంత్ నీల్ గౌరవ దర్శకత్వం వహించారు.. ప్రముఖ నిర్మాత శ్యామ్ ప్రసాద్‌రెడ్డి స్క్రిప్టును అందించారు.



దర్శకుడు కొరటాల శివ మాట్లాడుతూ, ఎన్టీఆర్‌గారితో రెండోసారి సినిమా చేస్తున్నానని అన్నారు.. జనతా గ్యారేజ్ తర్వాత ఆయనతో పనిచేసే అవకాశం రావటం చాలా లక్కీ అన్నారు. ఈ జనరేషన్ బెస్ట్ యాక్టర్ ఎన్టీఆర్ నా బ్రదర్‌అన్నారు.. సినిమా ఐడియా పార్ అక్రాస్ కోస్టల్ ల్యాండ్స్ ఆఫ్ ఇండియా ఫర్‌గాటెన్ ల్యాండ్స్‌లో సెట్ అయిన కథ అన్నారు. ఈ కథలో మనుషుల కన్నా ఎక్కువ మృగాలు ఉంటారని, భయమంటే ఏంటో తెలియని మృగాలుంటారని అన్నారు. దేవుడంటే భయం లేదు. చావంటే భయం లేదు.. కానీ ఒకే ఒకటంటే భయం వారికి.. ఆ భయమేంటో మీ అందరికీ తెలిసి ఉంటుందన్నారు. భయం ఉండాలి.. భయం అవసరం భయపెట్టటానికి ఈసినిమాలో నా ప్రధానపా్త ఏ రేంజ్‌కి వెళ్తుందనేది ఎమోషనల్ రైడ్.. చాలా బిగ్ మూవీ అవుతుందన్నారు. ఈసినిమా నా బెస్ట్ మూవీ అవుతుందని ప్రామిస్ చేస్తున్నానని అన్నారు. మంచి టీం దొరికిందన్నారు. జాన్వీ హీరోయిన్‌గా చేస్తోందని, సెట్స్‌లో ఫన్ ఉంటుందని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచంద్రన్, ఎడిటర్ శ్రీకర ప్రసాద్, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, ప్రొడక్షన్ డిజైనర్ సాయి సిరిల్, విఎఫ్ఎక్స్ యుగంధర్ మాట్లాడారు. ఈచిత్రాన్ని తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో 2024 ఏప్రిల్ 5న విడుదల చేయబోతున్నారు.

# బంగారు దేవత!



సౌత్ స్టార్ బ్యూటీ సమంత రూత్‌ప్రభు నటిస్తున్న చిత్రం 'శాకుంతలం'. శకుంతల దుష్యంతుల ప్రేమాయణం నేపథ్యంలో తెరకెక్కిన పౌరాణిక సినిమా ఇది. ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఏప్రిల్14న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఇప్పటికే విడుదలైన టీజర్లు, పోస్టర్లు, ట్రైలర్లు ఆకుట్టకుంటున్నాయి.. తాజాగా సమంత బంగారు ఆభరణాలు ధరించి ఉన్న ఫొటోను పోస్ట్‌చేయగా అది వైరల్‌గా మారింది.. సమంత నిజమైన బంగారం ధరించి దేవతలా మెరిసిపోతోంది.. బంగారు వర్ణపు డ్రెస్ ఒంటి నిండా నగలతో మహారాణిగా కన్పిస్తోంది.. మెడలో భారీ బంగారు వస్తువులు చెవులకు పెద్దసైజు రింగ్‌లు, జుంకీలు తలపై ఆభరణాలతో ఉన్న సమంత పిక్ విశేషంగా ఆకట్టుకుంటోంది.. కాగా శాకుంతలం చిత్రం పాన్‌ఇండియా స్థాయిలో రూపొందుతోంది.. దిల్‌రాజు సమర్పణలో గుణ టీమ్ వర్క్స్ బ్యానర్‌పై గుణశేఖర్ కుమార్తె నీలిమా గుణ ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈ మూవీని త్రీడీ టెక్నాలజీతో తెరకెక్కించారు. మంచి మూవీ ఎక్స్‌పీరియనన్స రావలంటే త్రీడీలో వీక్షించవచ్చని పేర్కొన్నారు. ఈచిత్రంలో సమంతతే కీలకపాత్ర.. అంతేకాదు ప్రమోషన్స్ కార్యక్రమాల్లో కూడ తనే కీలకంగా వ్యవహరిస్తోంది..

# నా కెరీర్‌లో బెస్ట్ ఓపెనింగ్స్: విశ్వక్‌సేన్

**డైనమిక్ హీరో విశ్వక్‌సేన్ రొమాంటిక్ కామెడీ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ దాస్ కా ధమ్కీ.. విశ్వక్‌సేన్ ఈచిత్రానికి హీరో, దర్శకుడు, నిర్మాత... ఈచిత్రంలో నివేదా పేతురాజ్ హీరోయిన్‌గా నటించింది.. ఉగాది కానుకగా ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది.. అన్నివర్గాల నుంచి మంచి స్పందన వస్తోంది. ఈసందర్భంగా విశ్వక్‌సేన్‌మీడియాతో మాట్లాడారు. ఆ వివరాలు.**



**ఈచిత్రం సక్సెస్‌ను ఎలా సెలబ్రేట్ చేసుకుంటున్నారు?**

దాస్ కా ధమ్కీ..మేం అనుకన్న దానికంటే పెద్ద సక్సెస్ అయ్యింది. నా కెరీర్‌లో బెస్ట్ ఓపెనింగ్స్‌ను ఇచ్చింది.. దాదాపు రూ.8 కోట్ల 88 లక్షలు, నా కెరీర్ బెస్ట్ ఓపెనింగ్స్ ఇవే. ఈ విజయం ఇంకా ఎంత పెద్దది అవుతుందో చూడాలి.. మాకు ఒక టార్గెట్ ఉంది.. ఆ టార్గెట్ రీచ్ అయ్యాక ఇంకా గ్రాండ్‌గా సెలబ్రేట్ చేస్తాం.

**హీరో, దర్శకుడు, నిర్మాత ఈ మూడు బాధ్యతలు నిర్వహించటం ఎలా అన్పించింది?**

కచ్చితంగా ఒత్తిడి ఉంటుంది.. పైగా ఇది సేఫ్ బిజినెస్ చేసిన రిలీజ్ చేసిన సినిమా కాదు.. రిస్క్‌చేసిన ఆడిన ఆట కాబట్టి మజా వస్తుంది.. హీరో,. దర్శకత్వం, నిర్మాణం ఇష్టంతోనే చేస్తాను.. అయితే నిర్మాణంలో ఒత్తిడి కూడ ఉంటుంది.. సినిమా తీస్తున్నపుడు కష్టపడినట్టు అన్పించదు.. విడుదల సమయంలోనే ఒత్తిడి ఉంటుంది.. పైగా ఈసినిమాకు అంతా పెట్టేశాం.. ఫలక్‌నామా దాస్ కంటే పదింతలు పెట్టాం.. సినిమాచేయటం కష్టంకాదు కానీ విడుదల చేయటం మాత్రం కష్టంతో కూడుకున్న పని.

**నివేది పేతురాజ్‌ని చాలా కొత్తగా చూపించారని ఆడియెన్స్ అంటున్నారు?**

పేపర్ మీద కథ రాసినపుడు ఆ పాత్ర చాలా ఆసక్తికరగా ఉండేది.. ఆ పాత్ర ఎవరు చూసినా వారికి మేలు జరిగేది.. నివేదా ఆ పాత్ర ఇది.. చాలా బాగా పెర్ఫార్మ్‌చేసింది.

**పార్ట్-2 ఆలోచన ఉందా?**

ఒక రచయిత నుంచి నిర్మాత ఫస్ట్‌డ్రాఫ్ట్ తీసుకుంటాడు.. ఆ నిర్మాత దాన్ని ఎన్ని డ్రాఫ్ట్‌లుగా అయినా తయారుచేయొచ్చు.. తనకు నిచ్చింది వచ్చే వారకూ ఎంతమంది రచయితలతోనైనా పనిచేయెచ్చు.. హాలీవుడ్‌లో ఇలాగే జరుగుతుంది.. దాస్ కా ధమ్కీ సెకండ్ డ్రాఫ్ట్ , ఫస్ట్ డ్రాఫ్ట్ ప్రసన్న నుంచి కొన్నాను.. తను దీన్ని అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాశాడు.. నేను రొమాంటిక్ కామెడీ యాక్షన్ థ్రిల్లర్‌గా మార్చాను. దీన్ని రాస్తున్నపుడు రెండో పాత్ర బ్యాక్‌స్టోరీ రాసుకున్నాను.. తన ప్రపంచం చాలా ఆసక్తికరంగా అన్పించింది.. అది పార్ట్ 2లో కీలకంగా ఉంటుంది.

**కొత్తగా చేయబోయే చిత్రాలు?**

సితార వంశీగారి సినిమా, రామ్ తాళ్లూరి నిర్మాణంలో ఓ సినిమా.. ఈ రెండింటి తర్వాత నా సొంత ప్రొడక్షన్‌లో మరో సినిమా ఉంటుంది. గామి విడుదలకు సిద్ధంగా ఉంది.

# రవితేజ సోదరుని కుమారుడు హీరోగా

మాస్‌మహారాజా రవితేజ తమ్ముడు రఘు కుమారుడు మాధవ్ హీరోగా కొత్త సినిమా ప్రారంభ మైంది.. జేజేఆర్ ఎంటర్ టైన్‌మెంట్స్ పతాకంపై శ్రీమతి యలమంచిలి రాణి సమర్ప ణలో ఈచిత్రం రూపొందుతోంది..పెళ్లిసంద-డి చిత్రంతో కమర్షియల్‌గా మంచి హిట్ అందుకున్న దర్శకు రాలు గౌరి రోణంకి దర్శకత్వం వహింస్తున్నారు. తాజాగా ఈచిత్రం రామానాయుడు స్టూడియోస్‌లో





ప్రారంభమైంది. ప్రముఖ దర్శకుడు కె.రాఘవేం ద్రరావు, నిర్మాత డి.సురేష్‌బాబు, నిర్మాత బెక్కెం వేణుగోపాల్, దర్శక,నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు, నటుడు రఘు తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాఘవేంద్రరావురావు చేతులమీదుగా నిర్మాతలకు స్క్రిప్టును అందిం చారు.. నిర్మాత సురేష్‌బాబు కెమెరా స్విచ్చాన్ చేశారు.. నిర్మాత జేజేఆర్ రవిచంద్ మాట్లాడుతూ, ఇవాళ ప్రొడక్షన్ నెం2 ఓపెనింగ్ జరగటం ఆనందంగా ఉందన్నారు.. రవితేజ గారి సోదరుడు రఘు గారి కుమారుడు మాధవ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నామన్నారు.. ఎంతో ఆనందంగా ఉంద న్నారు. మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతుందన్నారు.. గతంలో సాంబశివ క్రియేషన్స్‌లో అయిదుచిత్రాలు చేశానని అన్నారు.. జేజేఆర్ బ్యానర్‌లో మొదటి సినిమా నవీన్‌చంద్రతో చేసినట్టు తెలిపారు. ఇది రెండో సినిమా అన్నారు.. దర్శకురాలు గౌరి మాట్లాడుతూ, ఈ అవకాశం ఇచ్చిన మేకర్స్‌కు ధన్యవాదాలు అన్నారు. ఈచిత్రానికి అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు.. కార్యక్రమంలో హీరో మాధవ్ తదితరులు మాట్లాడారు. త్వరలోనే హీరోయిన్‌తోపాటు మరిన్ని వివరాలను తెలియజేస్తామన్నారు.

# 'దుమారం' ఏప్రిల్ నుంచి రెగ్యులర్ షూటింగ్

జిఎల్‌బి సినిమా బ్యానర్‌పై నిర్మిస్తున్న చిత్రం 'దుమారం'.. ఉగాది శుభాకాంక్షలతో సంధ్య మోషన్ స్టూడియోస్ శ్రీనగర్ కాలనీలో స్క్రిప్టు పూజను నిర్వహించారు.. ఈచిత్ర కథ ఒక మారుమూల గ్రామం నుంచి హైదరాబాద్ నగరానికి వచ్చిన ఒక యువకుడు తను వృత్తిపరంగా నాయీ బ్రాహ్మణుడు.. కటింగ్‌షాపు మెయింటెన్ చేస్తూ నగరంలో జరుగుతున్న ఒక మాఫియా వాళ్లతో అనుకోని సంఘటన వల్ల ఇరుక్కుంటాడు.. హీరోగా మల్లిక్‌బాబు, హీరోయిన్‌గా ఇపాను పరిచయం చేస్తున్నారు. ఈచిత్రానికి కథ, నిర్మాత, దర్శకత్వం జిఎల్‌బి శ్రీనివాస్ అందిస్తున్నారు.. ఏప్రిల్ మొదటి వారం నుంచి హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమవుతుందని మేకర్స్ తెలిపారు.



# 'కృష్ణగాడు అంటే ఒక రేంజ్'

వెండితెరపై ఇప్పటికే ఎన్నో ప్రేమకథలు వచ్చాయి.. ఇంకా వస్తూనే ఉన్నాయి. లవ్‌స్టోరీలు అనేవి ఎప్పటికీ ఎవర్‌గ్రీన్ జానర్లు. యూత్ ఆడియెన్స్ ఎపుడూ కూడ లవ్‌స్టోరీలను ఆదరిస్తూ ఉంటారు. ఇపుడు కృష్ణగాడు అంటే ఒక రేంజ్ అంటూ రాబోతున్న ప్రేమకథ సోషల్ మీడియాలో మంచి క్రేజ్ ఏర్పరచుకుంది.. కొత్త హీరోహీరోయిన్లను పరిచయంచేస్తూ ఈచిత్రాన్ని



శ్రీ తేజస్ ప్రొడక్షన్ ప్రై.లి. నిర్మిస్తోంది. పెట్లా కృష్ణమూర్తి, పెట్లా వెంకట సుబ్బమ్మ , సిఎన్‌కె శ్రీలత సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. ఎన్నో చిత్రాలకు దర్శకత్వ శాఖలో పనిచేసిన రాజేష్ దొండపాటి ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. రిషఙ్వ తిమ్మరాజు, విస్మయ శ్రీ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రానికి సంబంధించిన ప్రమోషనల్ కార్యక్రమాలు ఊపందుకున్నాయి.. టీజర్‌ను విడుదల చేసింది.. దర్శకుడు శ్రీవాస్ టీజర్‌ను విడుదల చేశారు.



శ్రీకాకుళం వార్త

## ఎమ్మెల్సీ నర్తు రామారావుకు అభినందనల వెల్లువ

ఇచ్ఛాపురం, మార్చి 23 ప్రభాతవార్త



ఎమ్మెల్సీగా గెలుపొందిన నర్తు రామారావుకు పలువురు అభినందించి సన్మానించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ టి.బరంపురం సర్పంచ్ కారంగి త్రినాథరెడ్డి, అరకభద్ర సచివాలయం కన్వీనర్ తిప్పన ధనుంజయరెడ్డి, భిర్లంగి కన్వీనర్ రంగాల జానకిరాంరెడ్డి, మశాఖపురం వైసీపీ నాయకులు దూపాన నారాయణ తదితరులు రామారావు చామంతి దంపతులను సన్మానించారు.

## ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు సీట్లు

ఇచ్ఛాపురం, మార్చి 23 ప్రభాతవార్త

విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించినట్లు ఎంఇఓ కె.అప్పారావు చెప్పారు. రానున్న విద్యాసంవత్సరంలో 1వ తరగతిలో ఉచిత ప్రవేశం కోసం విద్యాశాఖ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. ఏప్రిల్ 10 వరకు గడువు ఉన్నట్లు చెప్పారు.



## ఘనంగా వాతావరణ దినోత్సవం

గార, మార్చి 23 ప్రభాతవార్త

ప్రపంచ వాతావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కళింగపట్నం బుద్దా స్కూల్ చైర్మన్ బి.యర్రన్న నేతృత్వంలో కళింగపట్నం వాతావరణ కేంద్రంను సందర్శించారు. కేంద్ర ఇన్‌చార్జ్ నాయుడు ఈ కేంద్ర పనితీరు, వర్షపు కొలతలు, తుపానులు గూర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. గాలిలో తేమ కొలిచే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తరణి అర్జున్, సిబ్బంది పాల్గొని బహుమతులు అందజేశారు.

## 29న గార మండల సమావేశం

గార, మార్చి 23 ప్రభాతవార్త:

గార మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 29న జరుగునని ఎంపిడిఓ శిమ్మ రామ్మోహనరావు తెలిపారు. 25న జరగవలసిన సమావేశం వాయిదా పడిందని తెలిపారు. ఎంపిపి గొండు రఘురాం అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొనాలని కోరారు.

## సిరిపురం ఉన్నత పాఠశాలలో అమరవీరుల దినోత్సవం

మందస, మార్చి 23 ప్రభాతవార్త



పొత్తంగి సిరిపురం ఉన్నత పాఠశాలలో జాతీయ అమరవీరుల దినోత్సవాన్ని స్థానిక ప్రధానోపాధ్యాయులు చదువుల విశ్వనాథం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉరి కంబానికి కూడా లెక్కచేయక దేశం కోసం ప్రాణాలర్పించి, యువతలో దేశభక్తి స్ఫూర్తి నింపిన భగత్‌సింగ్, రాజ్‌గురు మరియు సుఖ్‌దేవ్‌ల చిత్రపటానికి ఈ సందర్భంగా పూలమాలతో ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది నివాళులు అర్పించారు. అనంతరం ఆ ముగ్గురు అమరవీరుల త్యాగం కోసం విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమనాథ్, సింహాచలపతి, కరుణాకర్, భీమారావు, తుంబేస్ వరచౌదరి, రుద్రయ్య,తనూజ, శశి,బాబూరావు,మోహనరావు, వేణుగోపాల్, జయలలిత మరియు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న దానయ్య

మందస, మార్చి 23 ప్రభాతవార్త



మండలంలో కొత్తపల్లి మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు మరియు మందస మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రి వెంకటరావు మాతృమూర్తి బాలమ్మ గురువారం మరణించారు. విషయం తెలుసుకున్న దానయ్య కొత్తపల్లి వెళ్లి బాలమ్మ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. బాలమ్మకి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దానయ్యతో పాటు స్థానిక సర్పంచ్ భవాని కృష్ణ, మురళి,ధర్మారావు, మాధవరావు, తవిటయ్య, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేసి వెంకటరావు కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని ప్రార్థించారు.

## 'సిరిపురం' జన్మదినం సందర్భంగా ఉచిత మెగావైద్య శిబిర ఆటో ప్రచారం

కొత్తూరు, మార్చి 23 ప్రభాతవార్త



విద్యావేత్త, ప్రముఖ పారిశ్రామికవేత్త పాతపట్నం నియోజక నాయకులు సిరిపురం తేజేశ్వరరావు పుట్టినరోజును పురస్కరించుకుని ఈ నెల 26 ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన పాతపట్నంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ దానేటి శ్రీధర్ మెడికవర్ ఆసుపత్రి శ్రీకాకుళం వారి నేతృత్వంలో సిరిపురం తేజేశ్వరరావు మిత్రబృందం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన పాతపట్నంలో సిరిపురం తేజేశ్వరరావు కార్యాలయ ప్రాంగణం సరాలి రోడ్డు ప్రక్కన వైద్య రంగంలో విశేష నైపుణ్యం, అనుభవం కలిగిన సుమారు 15 మంది ప్రముఖ వైద్య నిపుణులచే భారీ ఉచిత మెగా వైద్యశిబిరం జరగనున్నట్లు సిరిపురం మిత్రబృందం సభ్యులు స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు కొత్తూరు మండలంలోని కుంటిభద్ర నివగాం తదితర గ్రామాల్లో ముమ్మరంగా ఆటో ప్రచారాన్ని చేపట్టారు. సిరిపురం జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ మెగా ఉచిత వైద్యశిబిరానికి మండలంలో విశేష స్పందన లభించడం విశేషం. కావున పాతపట్నం నియోజకవర్గ పరిధిలో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పర్చుకోవాలని సిరిపురం తేజేశ్వరరావుతో పాటు సిరిపురం మిత్రబృందం సభ్యులుఈ సందర్భంగా కోరారు.

## సత్యసాయి ఆశీస్సులతో విద్యార్థులకు రాగిమాల్ట్ పంపిణీ

నరసన్నపేట, మార్చి 23 ప్రభాతవార్త



భగవాన్ శ్రీసత్యసాయిబాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేయుచున్న జగనన్న గోరుముద్దలో భాగంగా రాగిమాల్ట్‌కు కావల్సిన మూడు పదార్థాలైన రాగి పౌడర్, జాగిరి పౌడర్‌తో రాగి మాల్ట్ తయారు చేసి ఆయా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. నరసన్నపేట జోన్‌లో చల్లబంద, పాతూరు, కుసుమ, పోలవలస గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన రాగి మాల్ట్ పంపిణీ కార్యక్రమంలో పర్యవేక్షణ నిమిత్తం నరసన్నపేట జోనల్ కన్వీనర్ వివిఎస్ఎన్‌మూర్తి, జిల్లా మహిళా సేవాదళ్ ఇన్‌చార్జ్ అమ్మాయమ్మ, మారుతి నగర్ సేవా కన్వీనర్ ఎంఎల్‌నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థుల సమస్యలపై రాస్తారోకో

కొత్తూరు, మార్చి 23 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలంటూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం ఇదే విషయమై ఆయన కొత్తూరు ఆర్అండ్‌బి రహదారిపై పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల కాలంలో కురుస్తున్న కుండపోత వర్షాలకు ఎస్‌సి బాలుర వసతి గృహంలోకి నీరు చేరి విద్యార్థుల పుస్తకాలు, బియ్యం పూర్తిగా తడిచిపోయి విద్యార్థులు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. అయితే అధికారులు నిర్లక్ష్యం కారణంగానే వరదనీరు హాస్టల్‌లోకి చేరిందని విద్యార్థులు రాస్తారోకో చేశారు. రాస్తారోకోకు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు సిర్ల ప్రసాద్ నాయకత్వం వహించారు. హాస్టల్‌లో 35 మంది విద్యార్థులు ఉండగా అర్ధరాత్రి వర్షపు నీటిలో బిక్కుబిక్కుమంటూ అర కిలోమీటరు దూరంలో ఉన్న పారాపురం హాస్టల్‌కి వెళ్లి తలదాచుకున్నారు. హాస్టల్ వార్డెన్ మాట్లాడుతూ 5 బస్తాలు బియ్యం విద్యార్థుల పుస్తకాలు తడిచిపోయాయన్నారు. ఈ విషయాన్ని పై అధికారులు దృష్టికి తీసుకెళ్లామన్నారు. పుస్తకాలన్ని తడిచి పోయాయని, తాము ఎలా చదువుకుంటామని విద్యార్థులు వాపోతున్నారు. గురువారం నాటి రాస్తారోకో కారణంగా ప్రధాన రహదారి మార్గంలో గంటసేపు ట్రాఫిక్ స్తంభించింది. విషయాన్ని తెలుసుకున్న కొత్తూరు పోలీసులు జోక్యం చేసుకుని సమస్యను అధికారులు దృష్టికి తీసుకెళ్తామని చెప్పి రాస్తారోకోను విరమింపజేసి ట్రాఫిక్‌ను క్లియర్ చేయడం విశేషం.

## అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

సంతబొమ్మాళి, మార్చి 23 ప్రభాతవార్త



భారతదేశ స్వాతంత్ర్య సాధనలో ప్రాణత్యాగం చేసిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిరస్మరణీయులని వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని బోరుభద్ర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.వి.రమణమూర్తి అన్నారు. అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా పాఠశాల ఆవరణలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రమణమూర్తి మాట్లాడుతూ దేశభక్తికి, ధైర్యానికి ప్రతీక భగత్‌సింగ్ అని అన్నారు. ఎపిఎస్ఎస్‌టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాడాన రాజు మాట్లాడుతూ అమర వీరుల ప్రాణత్యాగాల ఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని అన్నారు. నేటి విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకుని దేశభక్తిని పెంపొందించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా సంతబొమ్మాళి ప్రధానోపాధ్యాయులు బి.కామరాజు, ఆదికేశవరెడ్డి, ఉపాధ్యాయులు పంగ తిరుపతిరావు, టి.లోకేశ్వరరావు, బి.తాతారావు, ఉమాశంకర్, కొన్ని త్రినాధరావు, బాడాన రాజు, వెంకటరెడ్డి, ఎర్రయ్య, లక్ష్మణరావు, తవిటిరెడ్డి, గోపాలరెడ్డి, రమణమ్మ, ఉమాదేవి,నాగమణి,విజయలక్ష్మి పాల్గొన్నారు.

## 25న వాహనాలకు వేలంపాట

వీరఘట్టం, మార్చి 23 ప్రభాతవార్త

నాటుసారాతో పట్టుబడి సీజ్ చేసిన ఐదు వాహనాలకు ఈ నెల 25వ తేదీన స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో సెబ్ డిఎస్‌పి ఆధ్వర్యంలో వేలం పాటను నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఎస్సై కిషోర్‌వర్మ గురువారం విలేకర్లకు తెలిపారు. ఒక ఆటో, నాలుగు ద్విచక్ర వాహనాలకు వేలంపాటను నిర్వహిస్తామని, ఈ వేలంపాటలో పాల్గొన్న వారు తమ వెంట ఆధార్‌కార్డును తీసుకుని రావాలని ఆయన కోరారు.

## టమాటా పంటను పరిశీలించిన ఎంపీపీ దాసు

సోంపేట, మార్చి 23 ప్రభాతవార్త



మండలం జింకిభద్ర గ్రామ పంచాయతీ పరిధిలో విస్తారంగా పండించే టమాటా పంటను పరిశీలించిన సోంపేట మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నిమ్మన దాసు. ఈ మధ్య కాలంలో అకాల వర్షాల కారణంగా కలిగే నష్టాలు మరియు చేతికి అందివచ్చే సమయంలో పంటను కోల్పోవడం మరియు పంటకు వచ్చే తెగుళ్లను అరికట్టడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ దాసుతో పాటు వ్యవసాయాధికారి నరసింహరావు, హార్టికల్చర్ అధికారిణి మాధవిలత, జింకిభద్ర సర్పంచ్ ప్రతినిధి తామాడ చంద్రశేఖర్, వైస్‌సర్పంచ్ సాహుకారి జాని, వార్డు మెంబర్లు, పెద్దకోట అనంత్, తామాడ దిలీప్, తెలుకల బాబూరావు, తామాడ బాలరాజు, ఆనంద్, తామాడ కామేష్, పాపారావు, కాతారు శ్రీరాములు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పనికి రాని వారికి హాజరు ఎలా వేశారు?

సంతబొమ్మాళి, మార్చి 23 ప్రభాతవార్త



పనికి రాని వారికి ఎందుకు హాజరు వేశారని ఉపాధి సిబ్బందికి ఎంపీడీఓ నిలదీసిన ఘటన సంతబొమ్మాళి మండలం యమాలపేటలో గురువారం జరిగింది. గురువారం యమాలపేట పంచాయతీలో జరుగుతున్న ఉపాధి పనులను సాయంత్రం ఎంపీడీఓ ఉమాసుందరి పర్యవేక్షించగా 130 మందికి హాజరు వేయగా రెండోపూట ఎంపీడీఓ పర్యవేక్షించిన సమయంలో సుమారుగా 70 మంది కూలీలు లేకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్ లోకేష్‌ను ప్రశ్నించారు. పనికిరాని వారికి హాజరు ఎందుకు వేశారని నిలదీశారు. అలాగే విజిట్‌బుక్‌లో పనికిరాని వారికి హాజరు వేస్తున్నారని, మేట్స్ ఫీల్డ్ అసిస్టెంట్లు సరిగ్గా పట్టించుకోవడం లేదని రిమార్కు రాశారు. దీంతో పనులు సక్రమంగా జరగడం లేదని ఉపాధిహామీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకమీదట ఇలా జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పనికిరాని వారికి హాజరు వేయడం వలన, పనులు కొలతల మేరకు జరగకపోవడంతో ఉపాధి కూలీలకు కూలి గిట్టుబాటు కావడం లేదని పలువురు నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని ఇలా చేస్తే ఎలా గిట్టుబాటు వేతనం అందుతుందని వారికి ప్రశ్నించారు. ఇప్పటికైనా బినామీ మాస్టర్‌లు బోగస్ హాజరు లేకుండా పర్యవేక్షణ చేయాలని ఉపాధి సిబ్బందికి ఎంపీడిఓ ఆదేశించారు. ఆమె వెంట ఈసీ మునింద్ర ఉన్నారు.

## సకాలంలో లక్ష్యాలను పూర్తి చేయాలి : ఏపీఎం కూర్మారావు

ఆమదాలవలస, మార్చి 23 ప్రభాతవార్త



రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ మరియు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వారు మన స్వయంశక్తి సంఘాలకు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో త్వరితగతిన పూర్తి చేయాలని వైఎస్సార్ క్రాంతిపదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు సూచించారు. గురువారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జరిగిన సిబ్బంది సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో స్వయంశక్తి సంఘాలలో సభ్యులుగా ఉండి వారి కుటుంబ జీవనోపాదులను మెరుగుపర్చుకోవడానికి ఆసక్తి ఉన్న మహిళలను గుర్తించి, వారికి అవసరమైన పెట్టుబడి సహాయాన్ని శ్రీనిధి బ్యాంకు ద్వారా ఇవ్వడానికి మార్చి 31లోగా 6 కోట్ల రూపాయలు లక్ష్యంగా నిర్ధారించినట్లు తెలిపారు. గతంలో ఇచ్చిన శ్రీనిధి రుణాల రీపేమెంట్ 100 శాతం ఉండేటట్లు చూడాలని ఆదేశించారు. వైఎస్సార్ చేయూత లబ్ధిదారుల జీవనోపాదుల కొరకు వారికి ఆసక్తి ఉన్న రంగంలో, నైపుణ్యాలను మెరుగుపర్చి యూనిట్లు స్థాపించుకోవడానికి అవసరమైన రుణాలను ఇప్పించాలని తెలిపారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు బ్యాంకు ఖాతాలు తెరిపించి ఆన్‌లైన్‌లో ఆధార్ నెంబర్‌తో సహా నమోదు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అకౌంటెంట్ కళ్యాణి, క్లస్టర్ కోఆర్డినేటర్లు సుభద్ర, ఉమా, రమణ, చంద్రరావు, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మార్కెట్ ఆశీలు వసూలుపై బహిరంగ వేలంపాట

ఆమదాలవలస, మార్చి 23 ప్రభాతవార్త

ఆమదాలవలస పురపాలక సంఘంనకు చెందిన రోజువారి మార్కెట్ ఆశీలు వసూలు, చింతాడ వారపు సంత ఆశీలు వసూలు, కమేళా వసూలు, హక్కుల కొరకు 2023-24 ఆర్థిక సంవత్సరంకు గుత్తకు ఇచ్చుటకు గాను ఈ నెల 24 శుక్రవారం సాయంత్రం 4 గంటలకు బహిరంగ వేలం పాటను పురపాలకసంఘ కార్యాలయం ఆవరణలో కమిషనర్ లేక వారి అనుమతి పొందిన వారిచే నిర్వహించబడును.

## ఉపాధివేతనదారులపై కందిరీగల దాడి

కోటబొమ్మాళి, మార్చి 23 ప్రభాతవార్త



మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీపథకంలో భాగంగా మండలంలోని యలమంచిలి గ్రామ చెరువు పనులు చేస్తున్న వేతనదారులపై గురువారం ఉదయం కందిరీగలు దాడి చేశాయి. ఈ దాడిలో సుమారు 15 మంది వరకు కంది రీగల కాటుకు గురయ్యారు. క్షేత్రసహాయకురాలు అరుణకుమారి హుటాహుటిన వీరందరినీ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుడు తమ వైద్యసేవలను అందిస్తున్నారు. వేతనదారు వేసవి దాలయ్య తీవ్ర అస్వస్తతకు గురయ్యారు. విషయం తెలుసుకున్న ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్, ఇసి టి.రాంబాబులు ఆసుపత్రికి చేరుకుని పరిశీలించారు.



## భగత్‌సింగ్ 92వ వర్ధంతి

మెళియాపుట్టి, మార్చి 23 ప్రభాతవార్త

మండలంలోని జలకలింగుపురం గ్రామంలో జనసేన నాయకులు దుక్క బాలరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. భారత స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు, ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్యపరిచాడు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగే. భారత స్వాతంత్ర్యోద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారులలో అతను ఒకడు., ఈ కారణంగానే షహీద్ భగత్‌సింగ్‌గా కొనియాడబడుతున్నాడు. 23 మార్చి 1931న భగత్‌సింగ్‌తో పాటు అతను అనుచరులు రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను లాహోర్‌లో ఉరి తీశారు. సింగ్‌ఉరిని వ్యతిరేకిస్తూ నిరసన చేపడుతున్న అతను మద్దతుదారులు అతనిని ఆ క్షణమే షహీద్ లేదా అమరవీరుడుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు మజ్జి సతీష్‌కుమార్, బొల్ల సింహాచలం, పత్రి మణికంఠ, గేదెల రవికుమార్, నక్క లింగరాజు, నదిమింటి ఫల్గుణరావు, సేనాపతి, జగదీష్, సవర ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలు పరిశీలన

కోటబొమ్మాళి, మార్చి 23 ప్రభాతవార్త



మండలంలోని చీపుర్లపాడు, వాండ్రడాడ సచివాలయాలను గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా ఇన్‌చార్జ్ వాసుదేవరావు, డిఎల్‌డిఓ టెక్కలి అలివేలు మంగమ్మలు గురువారం పరిశీలించారు. సచివాలయాల ద్వారా సమకూరుతున్న పౌర సేవలు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పలు సంక్షేమ పథకాలలోని లబ్ధిదారుల జాబితాలను పరిశీలించారు. రికార్డులు, రిజిస్టర్లు తనిఖీలునిర్వహించారు. సిబ్బందికి తగు సూచనలు, సలహాలిచ్చారు. వీరితో పాటు స్థానిక ఎంపీడిఓ కె.ఫణేంద్రకుమార్ కూడా ఉన్నారు.

## టీడీపీ ఓట్లు తొలగించే ప్రమాదం ఉంది : మాజీ ఎమ్మెల్యే

పాతపట్నం, మార్చి 23 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీకి చెందిన ఓటర్లను తొలగించే ప్రమాదం పొంచి ఉందని పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కలమట రమణ గురువారం కార్యకర్తలను ఉద్దేశించి పార్టీ కార్యాలయంలో అన్నారు. వైసీపీ ప్రభుత్వం వ్యతిరేక ఓటు ప్రారంభమైందని ఇటీవల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితాలు రుజువయ్యాయని పేర్కొన్నారు. దీంతో వైసీపీ ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుందని ఆయన ఆరోపించారు. వైసీపీ నేతలు టీడీపీ ఓట్లు తొలగించే ప్రణాళిక రూపొందించుకుని టీడీపీ కుటుంబాలను గుర్తిస్తూ ఓట్లు తొలగించే ప్రయత్నంలో కుతంత్రాలు పన్నుతున్నారని కావున ప్రతి టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు ఓటరు జాబితాను చూసుకుంటూ ఓట్లు ఉండే విధంగా మనవాళ్లందరూ అదే పనిలో ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు అవుతారని కలమత వ్యక్తం చేశారు.

## లాక్‌డౌన్‌కు మూడేళ్లు... ఇప్పుడు ఫ్లూ అలజడి

పాతపట్నం, మార్చి 23 ప్రభాతవార్త



కరోనా మహమ్మారి సృష్టించిన విలయం స్వయంగా అనుభవించిన వారు ఎప్పటికి మర్చిపోలేరు. వందలాది మందిని పొట్టన పెట్టుకున్న కోవిడ్ 19 వైరస్. ఇంటి గడప దాటాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచించేలా చేసింది. కరోనా నుంచి ప్రజలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం 2020 మార్చి 22న జనతా కర్ఫ్యూ విధించగా మరుసటి రోజు 23వ తేదీ నుంచి కంటిన్యూ లాక్‌డౌన్ అమలు చేసింది. లాక్‌డౌన్ విధించి నేటికి (గరువారం)కి మూడేళ్లు పూర్తవుతుంది. జిల్లాలో 4,47,823 మంది జనాభా ఉన్నారు. 2,48,795 మందికి కోవిడ్ పరీక్షలు నిర్వహించగా 15,022 మందికి పాజిటివ్ వచ్చింది. వీరిలో అధికార, అనధికారికంగా సుమారు 300 మందికి పైగా మృతి చెందారు. ఇప్పటి వరకుకరోనా నివారణ వ్యాక్సిన్ మొదటి డోస్ 4,48,283, రెండోడోస్ 4,78,817, బూస్టర్ డోస్ 2,48,826 మందికి ఇచ్చారు. మొదటి టీకా 2021 జనవరి 12వ తేదీన ఉద్యోగులకు వేశారు.

**ప్రాణాలను పణంగా పెట్టి:** కరోనా లాక్‌డౌన్... ఆ తర్వాత వైద్య శానిటేషన్, పోలీస్, పత్రికారంగం, రెవెన్యూశాఖలు, వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థలు, పలు వర్గాల వారు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందించారు. కరోనా సమయంలో ఉపాధి కోల్పోయి, కుటుంబ పోషణ భారంగా మారిన పేద కుటుంబాలను ఆదుకునేందుకు అనేక మంది దాతలు ముందుకు వచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు. పలు రాష్ట్రాల నుంచి కాలినడకన జిల్లా కేంద్రానికి వచ్చే వలస కార్మికులకు కడుపునిండా భోజనం అందించి చేతి ఖర్చులకు సైతం డబ్బులు ఇచ్చారు. ఆయా శాఖల ఉద్యోగులకు కోవిడ్‌తో ప్రాణం మీదకు వచ్చినా సహచరులుమాత్రం మొక్కవోని ధైర్యంతో సేవలందించారు. నాటి సంఘటనలు గుర్తుకు చేసుకుంటున్న వేళ్ల మళ్లీ ఫ్లూ భయం వెంటాడుతోంది.

## నేడు శ్రీముఖలింగేశ్వరస్వామి హుండీ లెక్కింపు

జలుమూరు, మార్చి 23 ప్రభాతవార్త



మండలంలోని ప్రసిద్ధి శైవక్షేత్రం, దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీముఖలింగేశ్వరస్వామి వారి హుండీని శుక్రవారం లెక్కిస్తున్నట్లు ఆలయ ఇఓ ప్రభాకరరావు తెలిపారు. ఉదయం 11 గంటలకు దేవస్థానం వద్ద దేవాదాయశాఖాధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ పాలక మండలి అధ్యక్షులు గ్రామ పెద్దలు సమక్షంలో హుండీని తెరిచి లెక్కించుటకు నిర్ణయించడమైందని తెలిపారు.

## అవ్వా తాతలకు ఉచిత కంటి పరీక్షలు

కొత్తూరు, మార్చి 23 ప్రభాతవార్త



కొత్తూరు మండలం మాకవరంలో ఫేజ్ 3లో భాగంగా అవ్వాతాతలకు గురువారం ఉచితంగా కంటి పరీక్షలు జరిగినట్లు ప్రముఖ ఆప్తాలమిక్ వైద్యాధికారి ఇప్పిలి జానకిరామయ్య స్థానిక విలేకర్లకు తెలిపారు. కంటిపరీక్షల్లో భాగంగా 60 అంతర కుసుమాలు ఉన్నట్లు పరీక్షల్లో తేలిందన్నారు. వీరందరికీ వచ్చే నెలలో శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే అత్యంత ఖరీదైన ఐఓఎల్ ఆపరేషన్ చేయనున్నట్లు జానకిరామయ్య పేర్కొన్నారు. వీరితో పాటు మరో 30మందికి దృష్టిలోపం ఉన్నట్లు తెలిపారు. ఆపరేషన్ అయిన 20 రోజుల్లో ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేయనున్నట్లు మరో ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఆప్తాలమిక్ అధికారి ఇప్పిలి జానకిరామయ్య, ఎఎన్ఎం ప్రమీల, హెచ్ఎ ఈశ్వరరావు, ఆశా కార్యకర్తలు సుమలత, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన సిపిఎఫ్ సంస్థ సిబ్బంది

పాతపట్నం, మార్చి 23 ప్రభాతవార్త



మండలం కొమ్మలగూడ గ్రామంలో సిపిఎఫ్ సంస్థ సిబ్బంది ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా తూర్ మొక్కలు నాటడం జరిగింది. అలాగే అడవులు, పర్యావరణం, వాతావరణ మార్పులపై గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగింది. గ్లోబల్ వార్మింగ్, పర్యావరణ మార్పులను ఎదుర్కోవడానికి విరివిగా మొక్కలు నాటడమే మార్గమని, సమాజంలో ప్రతి ఒక్కరూ మూడు పీపార్టీసిపేట్, ప్లాంట్, ప్రోటక్ట్‌లను విధిగా అనుసరించాలని సిపిఎఫ్ సిబ్బంది సంతోష్, నిహారిక పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎఫ్ సిబ్బంది శాంతిప్రియ, అప్పారావు, ఎంజిఎన్ఆర్‌జిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్రగాయాలు

పాలకొండ, మార్చి 23 ప్రభాతవార్త



పాలకొండ మండలం అట్టలి గ్రామ సమీపంలో సెయింట్ డొమినిక్ పాఠశాల వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కె.దనుంజయ అనే యువకుడు తీవ్ర గాయాలపాలయ్యాడు. తెల్లవారు జామున 5 గంటల సమయంలో రేగిడి మండలం పారంపేటకు చెందిన దనుంజయ వీరఘట్టం వైపు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించినట్టు స్థానికులు చెబుతున్నారు. క్షతగాత్రుడు హెల్మెట ధరించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని వైద్యాధికారులు వెల్లడించారు. హుటాహుటీన 108 వాహనం ద్వారా ధనుంజయను పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. బైక్‌ను బస్ ఢీకొనడం ద్వారా ఈ ప్రమాదం సంభవించినట్టు పోలీసులు నిర్వహించిన విచారణలో తేలింది.

## ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి విజయం పట్ల సర్వత్రా హర్షం





పాలకొండ, మార్చి 23 ప్రభాతవార్త

ఎంఎల్‌సి ఎన్నికల్లో మరోమారు టిడిపి అభ్యర్థి పంచుమర్తి అనురాధ విజయం కైవసం చేసుకోవడం పట్ల పాలకొండ మండలం టిడిపి క్యాడర్ సంబరాలు చేపట్టింది. గురువారం స్థానిక దుర్గగుడి జంక్షన్ వద్ద ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం మాజీ కౌన్సిలర్, మాజీ టౌన్ అధ్యక్షులు గుమ్మిడి సింహాద్రి ఆధ్వర్యంలో ఇక్కడి నేతలు హర్షం వ్యక్తం చేస్తు బాణాసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే మిఠాయిలు పంపిణీ చేయడమే కాకుండా రానున్న కాలంలో టిడిపి అధికారంలోకి వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ కోటదుర్గమ్మ చైర్మన్ శాసపు సర్వారావు, దుప్పాడ నారాయణరావు, బుగత పైడిరాజు, పోరెడ్డి నారాయణరావు, మహింతి రామక్రిష్ణ, దుప్పాడ వెంకటేష్, ముద్దల అప్పన్న తదితర టిడిపి క్యాడర్ వున్నారు.

### ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి విజయభేరి హర్షణీయం

ఎంఎల్‌సి ఎన్నికల్లో పంచుమర్తి అనురాధ ఎంఎల్‌సి ఎన్నికల్లో గెలుపొందడం పట్ల టిడిపి విజయభేరి మొదలైందని పాలకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయక్రిష్ణ తెలిపారు. టిడిపి జయం పట్ల తాము హర్షవ్యక్తం చేస్తున్నట్టు వెల్లడించారు. గురువారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఎంఎల్ఎ కోటా ఎంఎల్‌సిగా బరిలోకి దిగిన అనురాధ అనెంచల విజయం ఎంతో ఆనందదాయకమన్నారు. బిసిలకు ఎల్లప్పుడు టిడిపి పార్టీ అండగా వుంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, మండల అధ్యక్షులు గండిరామినాయుడు, టౌన్ అధ్యక్షులు గంటా సంతోష్, కోట సంగం నాయుడు, బెజ్జిపురపు గోవిందరావు, గార ప్రవీణ్, వాకముడి వెంకటేష్, తదితరులున్నారు.

## కాలనీవాసులచే బస్‌షెల్టర్ నిర్మాణం

ఆమదాలవలస, మార్చి 23 ప్రభాతవార్త



పట్టణంలోని వెంగళరావు కాలనీ జంక్షన్ వద్ద బస్ షెల్టర్‌నిర్మాణానికి ఆ కాలనీవాసులు చందాలు వేసి షెల్టర్ నిర్మాణం చేపడుతున్నారు. గురువారం ఉదయం భూమిపూజ నిర్వహించి నిర్మాణ సామాగ్రిని ఏర్పాటు చేశారు. నూక అప్పలనాయుడు, కుప్పిలి సత్యన్నారాయణ, పాతిన గిరి వారి పెద్దల జ్ఞాపకార్థం బస్‌షెల్టర్ నిర్మాణానికి కొంత మొత్తాలను జమ చేశారు. అలాగే స్థానిక నాయకులు బొడ్డేపల్లి రవికుమార్, బొడ్డేపల్లి సూర్యారావులు మరికొంత మొత్తాన్ని నిజం చేసి కాలనీవాసుల సహాయంతో నిర్మాణాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ఈ నిర్మాణానికి సుమారు 50వేలరూపాయలు ఖర్చు అవుతుందని, అందుకు తగిన మొత్తాలను సమకూర్చమని వారు తెలిపారు. కీర్తిశేషులైన వారి జ్ఞాపకార్థం షెల్టర్ నిర్మించాలని తీర్మానించమన్నారు. ఎదురుగా ఒక షెల్టర్ ఉన్నప్పటికి ఫ్లైఓవర్ బ్రిడ్జ్ మీదుగా ఇటు అటు వైపు వాహనాలు వచ్చి పోయేటప్పుడు ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ ప్రాంత ప్రయాణీకులకు షెల్టర్ వినియోగపడుతుందని స్థానికులంటున్నారు.

## తాగునీటి సమస్య పరిశీలన

కోటబొమ్మాళి, మార్చి 23 ప్రభాతవార్త



మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలోని పొందరవీధిలోని తాగునీటి సమస్యపై ఇటీవల ఆ ప్రాంతపు వాసులు స్పందనలో ఫిర్యాదు చేశారు. స్పందించిన సర్పంచ్ కాళ్ల సంజీవరావు గురువారం ఆ ప్రాంతాన్ని పరిశీలించి తాగునీటి సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ పరిశీలనలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కావ్యశ్రీ, వైసిపి నాయకులు ఇర్రి చిరంజీవి, బోయిన కృష్ణారావు, తదితరులు ఉన్నారు.

## నేడు మార్కెట్ ఆశీలు వసూలుపై బహిరంగ వేలంపాట

ఆమదాలవలస, మార్చి 23 ప్రభాతవార్త

ఆమదాలవలస పురపాలక సంఘంనకు చెందిన రోజువారి మార్కెట్ ఆశీలు వసూలు, చింతాడ వారపు సంత ఆశీలు వసూలు, కమేళా వసూలు, హక్కుల కొరకు 2023-24 ఆర్థిక సంవత్సరంకు గుత్తకు ఇచ్చుటకు గాను ఈ నెల 24 శుక్రవారం సాయంత్రం 4 గంటలకు బహిరంగ వేలం పాటను పురపాలకసంఘ కార్యాలయం ఆవరణలో కమిషనర్ లేక వారి అనుమతి పొందిన వారిచే నిర్వహించబడును.

24-03Pg10exW:Layout 1 3/24/23 12:46 AM Page 1



ఆట



# సూర్య గోల్డెన్ డకౌట్ హ్యాట్రిక్

**చెన్నై:** టీమిండియా టాపార్డర్ బ్యాటర్ సూర్యకుమార్‌యాదవ్‌మూడో వన్డేలో కూడా గోల్డెన్‌డక్‌గా వెనుదిరిగాడు. ఆసీస్‌తో చెన్నైలోని చేపాక్‌స్టేడియంలోజరిగిన చివరి వన్డేలో ఏడోనంబరులో బ్యాటింగ్‌కువచ్చిన యాదవ్ మొదటి బంతికే బౌల్డ్ అయ్యాడు. తొలి రెండు వన్డేల్లో ఫాస్ట్‌బౌలర్ మిచెల్‌స్టార్క్ బౌలింగ్‌లో మొదటి బంతికే ఎల్బీడబ్ల్యూగా ఔట్ అయిన సూర్యకుమార్‌యాదవ్ చేపాక్‌లో మాత్రం స్పిన్నర్ ఆస్టన్ ఆగర్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ఓవరాల్‌గా వన్డేల్లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో గోల్డెన్ డక్‌గా వెనుదిరిగిన బ్యాటర్‌గా సూర్యకుమార్‌యాదవ్ చెత్తరికార్డును సాధించాడు. ఏబ్యాటర్‌కూడా ఇటీవలికాలంలో ఇంత చెత్తగా ఆడలేదు. వన్డేసిరీస్‌కోసం శ్రేయస్ అయ్యర్ గాయపడటంతో సూర్యకుమార్‌కు ఛాన్స్ వచ్చింది. తొలి రెండు వన్డేల్లో ఆతడిని నాలుగోనెంబరులో ఆడిస్తే ఒకే తరహాలో మిచెల్‌స్టార్క్ బౌలింగ్‌లో ఎల్బీగా ఔట్ అయ్యాడు. మూడో వన్డేలో వేటువేయాలన్న డిమాండ్ వచ్చినా కెప్టెన్ అండగా నిలిచి చెపాక్ వన్డేలోనూ ఛాన్స్ ఇచ్చాడు. మూడో వన్డేలో కూడా ఆతడు తొలి బంతికే ఔట్ అవడం అందరికీ అసహనం కలిగించింది. ఇన్నింగ్స్ 36వ బంతికి వేసిన స్పిన్నర్ అగర్ మొదటి బంతికే విరాట్‌కోహ్లీ ఔట్ అయ్యాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన సూర్యకుమార్ యాదవ్‌కు స్ట్రైట్ డెలివరీ విసిరాడు. ఆ బంతిని బ్యాక్‌ఫుట్‌పైకి వెళ్లి ఆడేందుకు సూర్య యత్నించాడు. కానీ ఆతని బ్యాట్‌కి దొరకని బంతి నేరుగా వెళ్లి ఆఫ్‌స్టంప్‌ని గిరాటేసింది. నమ్మలేక క్రీజులోనే ఉండిపోయిన సూర్య తర్వాత నిరాశగా వెనుదిరిగాడు.

## శక్తివంతమైన టీమ్‌గా
# ముంబయి ఇండియన్స్



**ముంబయి:** ఐపిఎల్‌చరిత్రలోనే అత్యంత విజయవంతమైన టీమ్‌గా ఉన్న ముంబయి ఇండియన్స్ రానున్న ఐపిఎల్‌కోసం మరింత పటిష్టంగామారింది. తన ఆటతీరుతో ఒకవిధంగా ఐపిఎల్‌ను శాసిస్తున్నది. వరుసగా 8 మ్యాచ్‌ల్లో ఓడి అందరికన్నా ముందే ప్లే ఆఫ్స్ రేసునుంచి గత సీజన్‌లో నిష్క్రమించింది. 14 మ్యాచ్‌లకు నాలుగు మాత్రమే గెలిచి చివరిస్థానంలో ఉంది. స్టార్ ఆల్‌రౌండర్ కీరన్‌పొలార్డ్, కెప్టెన్ రోహిత్‌శర్మ, జస్‌ప్రీత్ బుమ్రాలు దారుణంగా విఫలం కావడం, జోఫ్రా ఆర్చర్ సీజన్‌మొత్తానికి దూరంగా ఉండటం, హైప్రైజ్ ట్యాగ్‌ఉ ఇషాన్‌కిషన్ తట్టుకోలేక పోవడం వంటివి ముంబయిని ముంచాయి. ఐపిఎల్ 2023 మినీవేలంలో ముంబై ఈ బలహీనతలను అధిగమించింది.

కీరన్‌పోలార్డ్‌స్థానాన్ని ఆసీస్ ఆల్‌రౌండర్ కామెరాన్‌గ్రీన్‌తో భర్తీచేసింది. జైరిచర్డ్‌సన్‌తోపాటు జసాన్ బెహండ్రాఫలను తీసుకుని బౌలింగ్‌ఉ పటిష్టంచేసింది. జోఫ్రా ఆర్చర్‌కూడా అందుబాటులోకి రాగా డువాన్ జాన్సన్, పామ్స్‌ములాని వంటి యువ ఆటగాళ్లను కొనుగోలుచేసింది.

మినీవేలం తర్వాత ముంబయి మరింత బలంగా కనిపిస్తోంది. ఈసారైనా టైటిల్‌గెలిచి సిక్సర్ కొడుతుందన్న నమ్మకంతో జట్టు సభ్యులున్నట్లు ఫ్రాంచైజీ చెపుతోంది. పూర్తి జట్టులో రోహిత్‌శర్మ, టిమ్‌డేవిడ్; రమణ్‌దీప్‌సింగ్, తిలక్‌వర్మ, సూర్యకుమార్‌యాదవ్; ఇషాన్‌కిషన్, ట్రిస్టియన్‌స్టబ్స్, డెవాల్ట్‌బ్రెవిస్, జోఫ్రా ఆర్చర్, జస్‌ప్రీత్‌బుమ్రా, అర్జున్ టెండూల్కర్, అర్షద్‌ఖాన్; కుమార్ కార్తికేయ, హ్రృతిక్‌షోకీన్, జేసన్ బెహెండ్రాఫ్, ఆకాష్ మధ్వాల్, కామెరూన్‌గ్రీన్, జైరిచర్డ్‌సన్, పియూష్‌చావ్లా, డువాన్ జాన్సెన్, విష్ణువినోద్, షామ్స్‌ములాని, నేహాల్ వాధేరా, రాఘవ్‌గోయల్‌లున్నారు.

# ఐపిఎల్‌కు ముందే కెకెఆర్‌కు మరోషాక్!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్ ప్రారంభానికి ముందే రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌కు మరో షాక్ తగిలింది. వెన్ను సమస్య కారణంగా ఇప్పటికే జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ లీగ్‌మొత్తానికే దూరం కాగాతాజాగా స్టార్ బౌలర్ న్యూజిలాండ్ ఆటగాడు లోకీ ఫెర్గుసన్ గాయం బారినపడ్డాడు. స్వదేశంలో శ్రీలంకతో జరగాల్సిన వన్డేసిరీస్‌కుముందు ఫెర్గుసన్ గాయం వార్త వెలుగుచూసింది. దీనితో ఆతడు మార్చి 25న జరగాల్సిన తొలి వన్డే బరినుంచి తప్పుకున్నాడు. ఆతని స్థానంలో కివీస్‌క్రికెట్‌బోర్డు ఎవరినీ ఎంపికచేయలేదు. ఒకవేళ ఫెర్గుసన్ గాయం మానకుంటే తొలి వన్డే తర్వాత ఐపిఎల్ ఆడేందుకు భారత్‌కు రావాల్సి ఉంటుంది. ఫెర్గుసన్ గాయంపై ఎలాంటి అప్‌డేట్ లేకపోవడంతో కెకెఆర్ యాజమాన్యం కలవరపాటుకు గురవుతోంది. ఇప్పటికే శ్రేయస్ అయ్యర్‌సేవలు కోల్పోయిన ఆ జట్టు ఫెర్గుసన్‌సేవలను కూడా కోల్పోతే భారీ మూల్యం తప్పదని అంచనావేస్తున్నారు. ఫెర్గుసన్‌దూరం అయినా పేస్‌బౌలింగ్ మొత్తం టిమ్‌సౌథీపై పడుతోంది. ఐపిఎల్ 2023 ప్రారంభానికి మరో ఎనిమిదిరోజులు మాత్రమే ఉన్నా కెకెఆర్ ఇప్పటికీ కొత్తకెప్టెన్‌పేరును ప్రకటించలేదు. కాగా ఫెర్గుసన్ గత ఏడాది ఐపిఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 2023 వేలంలో కెకెఆర్ ఆతడిని సొంతంచేసుకుంది. కెకెఆర్ ఏప్రిల్ 2న జరిగే తమ తొలిమ్యాచ్‌లో పంజాబ్‌కింగ్స్‌తో తలపడుతుంది.



# ఐసిసి ర్యాంకుల్లో వెనుకబడిన భారత్

**చెన్నై:** ఆస్ట్రేలియా చేతిలో చేపాక్ వన్డేలో ఓడిపోయిన భారత్ జట్టుకు వన్డేల్లో నంబర్‌వన్ ర్యాంక్‌కూడాచేజారింది. చేపాక్‌స్టేడియంలోజరిగిన మూడో వన్డేలోభారత్‌పై 21 పరుగుల తేడాతో గెలిచిన ఆస్ట్రేలియా సిరీస్‌ని 2:1 తేడాతో చేజిక్కించుకుని ఐసిసి వన్డేర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి దూసుకుపోయింది. ఈ మ్యాచ్‌తో సిరీస్‌కూడా ముగిసింది. టి20 ర్యాంకింగ్స్‌లో భారత్‌జట్టు ఇప్పటికీ టాప్‌లో ఉండగా టెస్టుల్లో రెండోస్థానంలో ఉంది. టెస్టుల్లోకూడా ఆసీస్‌టీమ్ నంబర్‌వన్ స్థానంలో ఉంది. లాస్ట్ వన్డేలో గెలిచిన ఆసీస్‌టీమ్ 113 పాయింట్లతో నంబర్‌వన్‌స్థానానికి రాగా భారత్ జట్టు ఖాతాలోకూడా 113 పాయింట్లు ఉన్నా రెండోస్థానానికి పరిమితం అయింది. అందుకు కారణం ఆస్ట్రేలియా టీమ్ 35 మ్యాచ్‌ల్లోనే ఈపాయిట్లని సాధించగా భారత్‌జట్టు 47 మ్యాచ్‌ల్లో 113 పాయింట్లు సాధించింది. ఇక వన్డే ర్యాంకింగ్స్‌లో తర్వాత న్యూజిలాండ్ 111, ఇంగ్లండ్ 111, పాకిస్థాన్ 106 పాయింట్లతో వరుసగా టాప్ ఐదుస్థానాల్లో నిలిచాయి. 2019 తర్వాత భారత గడ్డపై వన్డేసిరీస్‌ని భారత్‌జట్టు నష్టపోవడం ఇదే తొలిసారి. 2019మార్చిలో భారత్‌ను ఆస్ట్రేలియా 3:2 తేడాతో ఓడించింది. తర్వాత వరుసగా ఏడు వన్డేసిరీస్‌లను ఇక్కడ గెలిచిన టీమిండియా నాలుగేళ్ల విరామం తర్వాతమళ్లీ ఆసీస్‌చేతిలోనే ఓడిపోవడం గమనార్హం. 2018నుంచి టీమిండియా పది ద్వైపాక్షిక వన్డేసిరీస్‌లను ఆడితే రెండుసార్లుమాత్రమే సిరీస్‌ని నష్టపోయింది. ఆరెండుసార్లు భారత్‌ని కంగారూలే ఓడించారు. చెన్నై చేపాక్ స్టేడియంలో ఆసీస్‌కు వన్డేల్లో మెరుగైన రికార్డు ఉంది. అక్కడ ఆరు వన్డేలు ఆడిన ఆస్ట్రేలియా టీమ్ ఐదింట్లో గెలిచింది. 2017లో మాత్రమే ఒకసారి భారత్‌చేతిలోకంగారూలు అక్కడ వన్డే మ్యాచ్‌లోఓడిపోయారు.



# పతకాల వేటలో భారత బాక్సర్లు

**న్యూఢిల్లీ:** మహిళల బాక్సింగ్‌ప్రపంచ ఛాంపియన్‌షిప్స్ 2023లో భారత్‌కు కనీసం రెండు రజతపతకాలు ఖరారయ్యాయి. గురువారం జరిగినసెమీఫైనల్స్‌లో కామన్వెల్త్‌గేమ్స్ ఛాంపియన్ బాక్సర్ నీతూ ఘంగాస్ ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ నిఖత్‌జరీన్‌లు ప్రత్యర్థులపై విజయాలుసాధించి ఫైనల్‌కు చేరారు. నీతూ ఘంగాస్ కజకిస్తాన్‌కు చెందిన అలువా బాల్కిబెకోవాపై విజయం సాధించగా తెలంగాణ యువతి నిఖత్ కొలంబియా బాక్సర్ ఇంగ్రిడ్ వెలెన్సియాను మట్టికరిపించింది. ఈ పోటీల్లో భారత్‌కు మరో రెండు పతకాలు కూడా వచ్చే అవకాశంఉంది. నిన్నజరిగిన క్వార్టర్స్‌లో లోవ్లీనా బోర్గోహైన్ 75 కిలోల విభాగంలోను, సావిటీ బూరా 81 కిలోల విభాగంలో విజయాలుసాధించి కాంస్యపతకాలను ఖరారుచేసుకున్నారు. గురువారం రాత్రి జరిగే సెమీఫైనల్‌లో లవ్లీనా చైనాకు చెందిన లీకియాన్‌ను, మరో మ్యాచ్‌లోసావీటి సూ ఎమ్మాగ్రీన్‌ట్రీ (ఆసీస్)తో తలపడుతున్నారు. ఈ బౌట్‌లలో విజయాలుసాధిస్తే భారత్‌కు మరో రెండు రజతపతకాలు ఖరారవుతాయి.

# ఐపిఎల్2023 వేడుకలు.. 'నాటునాటు..' హీరోలు




**అహ్మదాబాద్:** క్యాష్‌రిచ్‌లీగ్ ఐపిఎల్ 2023 ప్రారంభ వేడుకల్లో ఈసారి అగ్రనటులు సందడిచేయనున్నారు. మరో ఎనిమిదిరోజుల్లో ఈ ప్రపంచలోనే అత్యుత్తమ టి20 లీగ్‌ప్రారంభం కానుంది. గత సీజన్‌లో బాలివుడ్ హీరో రణ్‌వీర్‌సింగ్ తన డ్యాన్స్‌లతో అభిమానులను అలరించాడు. ఆల్‌టైమ్ హిట్‌సాంగ్స్‌కు చిందేసి ఫ్యాన్స్‌ను ఎంటర్‌టైన్‌చేసాడు. తెలుగు హిట్‌సాంగ్ నాటునాటుసాంగ్‌కు సైతం రణ్‌వీర్ డ్యాన్స్‌చేసాడు. ఈసారి ఆరంభ వేడుకలను మరింతఘనంగా నిర్వహించాలని బిసిసిఐ ఏర్పాట్లుచేసింది. ఆస్కార్ అవార్డు అందుకున్న నాటునాటుపాటను ఐపిఎల్ 2023 సీజన్ ఆరంభ వేడుకల్లో భాగంచేసేందుకు పెద్దలు కసరత్తులుచేస్తున్నారు. ఈ సాంగ్ హీరులో పాన్ ఇండియా స్టార్స్ జూనియర్ ఎన్టీఆర్‌రామ్‌చరణలతో ఐపిఎల్ ఆరంభవేడుకల్లో నాటునాటు డ్యాన్స్‌చేయించే ప్రణాళికలు వేస్తున్నారు. ఇద్దరు హీరోలతోఎ ఇప్పటికే చర్చలుజరిపినట్లు బిసిసిఐ అధికారి ఒకరు చెప్పారు. ఐపిఎల్ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఐపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌నిర్ణయించింది. ఈ స్టార్ హీరోలతోపాటు సౌతిండియా బ్యూటీ రష్మిక మందన్నా, తమన్నాలతోపాటు మరికొంతమంది నటీనటులు, పాన్ ఇండియా ఆర్టిస్టులు వేడుకల్లో భాగం కానున్నారు. మార్చి 31న ప్రారంభం అవుతున్న ఈ వేడుకలు అహ్మదాబాద్ స్టేడియం వేదికగా చాంపియన్ గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్‌తోజరిగే తొలిమ్యాచ్‌తో ఐపిఎల్‌ప్రారంభం అవుతుంది. ఈ మ్యాచ్‌కుముందే ఐపిఎల్ వేడుకలు ఇదే స్టేడియంలోజరుగుతాయి.

# హిండెన్ బర్గ్ నుంచి మరో సంచలన బాంబ్

**వాషింగ్టన్, మార్చి 23:** హిండెన్‌బర్గ్ ఒక్క నివేదికతో అదానీ గ్రూప్ విలువకు 50శాతం తూట్లు పొడిచిన సంస్థ ఇది. అదానీ గ్రూప్ కంపెనీల ఖాతాల్లో అవకతవకలు ఉన్నాయని, విదేశాల్లోని షెల్ కంపెనీల ద్వారా షేర్ల ధరలను కృత్రిమంగా పెంచుకుంటున్నట్లు ఈ సంస్థ ఈ యేడాది జనవరిలో విడుదల చేసిన నివేదిక అదానీ గ్రూప్ షేర్లను కుదిపేసింది. ఏకంగా సుప్రీంకోర్టు విచారణకు ఆదేశించే వరకువెళ్లింది. ఇదిలా ఉండగా, త్వరలోనే మరోపెద్ద సంస్థపై తాము నివేదికను విడుదల చేయబోతున్నట్లు హిండెన్ బర్గ్ రీసెర్చ్ తాజాగా ప్రకటించింది. దీంతో హిండెన్‌బర్గ్ తదుపరి లక్ష్యం ఎవరై ఉంటారు? అన్న సందేహం ఇన్వెస్టర్లలో ఏర్పడింది. త్వరలోనే కొత్త నివేదిక-మరో బిట్ వన్‌పై అంటూ హిండెన్ బర్గ్ సంస్థ ట్విట్టర్లో ప్రకటించింది. అమెరికాలో బ్యాంకిం గ్ సంక్షోభం మొదలు కావడంతో, దీనికిసంబంధించి హిండెన్ బర్గ్ నివేదిక విడుదల




చేయవచ్చని కొందరు భావిస్తున్నారు. అలాకాకుండా మరో భారతీయ సంస్థను హిండెన్ బర్గ్ లక్ష్యం చేసుకుంటుందా? అన్నదే ఇప్పుడు చాలా మందిలో నెలకొన్న సందేహం. హిండెన్‌బర్గ్ అనే సంస్థను నేట్ ఆండర్సన్ అనే వ్యక్తి నిర్వహిస్తున్నాడు. ఈ సంస్థ ఫోరెన్సిక్ ఫైనాన్షియల్ రీసెర్చ్‌లో ప్రావీణ్యం ఉన్నట్లు చెప్పుకుంటోంది. అంతర్జాతీయంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కంపెనీల పుస్తకాలను ఈసంస్థ తనదైన నైపుణ్యంతో జల్లెడపడుతుంది. లోపాలు ఉన్నాయని నిర్ధారణ అయితే పూర్తినివేదికను సిద్ధంచేస్తుంది. తదుపరిఆయా గ్రూప్ లేదా కంపెనీల్లో షార్ట్ పొజిషన్లను బిలియన్ డాలర్ల విలువ మేర తీసుకుంటుంది. అనంతరం నివేదికను బయటపెడుతుంది. దాంతో ఆయా షేర్లు పడిపోతాయి.

# గూగుల్ సిఇఓకు ఉద్యోగుల అల్టిమేటమ్


**వాషింగ్టన్, మార్చి 23:** ప్రపంచ టెక్ కంపెనీల్లో ఒకటైన గూగుల్ సైతం తప్పని పరిస్థితుల్లో ఉద్యోగులను తొలగించాల్సి వచ్చింది. ఈ క్రమంలో రోబోలకు కూడా లేఆఫ్ ప్రకటించిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే ఈ క్రమంలో గూగుల్ ఉద్యోగులు సిఇఒ సుందర్ పిచాయ్‌కి ఒక బహిరంగ లేఖ రాయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ద్రవ్యోల్బణం, రషా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఏర్పడిన ప్రపంచ ఆర్థిక సంక్షోభం చివరికి బ్యాంకులను కూడా కుదిపేస్తోంది. లక్షల మంది ఉపాధిని కోల్పోతున్నారు. ఈక్రమంలో 1400మంది గూగుల్ ఉద్యోగులు కొన్ని డిమాండ్లతో సిఇఒకు ఒక లేఖ రాశారు. ఖర్చుల తగ్గింపులో భాగంగా ఉద్యోగులను తొలగిస్తున్న తరుణంలో కొత్తనియామకాలను నిలిపివేయాలని వారు కోరారు. తప్పని పరిస్థితుల్లో తొలగింపులు చేయాల్సి వస్తే కొన్ని అవకాశాలను, వెసులుబాట్లను అందించాలని ఉద్యోగులు కోరారు. తిరిగి నియామకాలు చేపట్టే క్రమంలో ఇటీవల ఉద్యోగాలను కోల్పోయిన ఆల్ఫాబెట్ ఉద్యోగులకు ప్రథమప్రాధాన్యం అందించాలని సిఇఒను కోరారు. దీనికి తోడు అంతర్గత బదలీలు, ఇంటర్వ్యూలు లేకుండా పాత ఉద్యోగులకు జాబ్ ఆఫర్ అందించాలని కోరారు. దీనికి తోడు ఉక్రెయిన్, రష్యా వంటి యుద్ధ సంక్షోభ ప్రాంతాలకు చెందిన తోటిఉద్యోగులను తొలగించవద్దని వారు యాజమాన్యానికి విన్నవించారు. అలాచేయడం వల్ల వారు వీసాఇబ్బదులు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. సంక్షోభంలో ఉన్న ప్రాంతాలకు చెందిన ఉద్యోగులకు అదనపు సహాయాన్ని కంపెనీ అందించాలన్నారు. మెటర్నిటీ, బేబీ బాండింగ్ వంటి సెలవుల్లో ఉన్న వారిని అర్థాంతరంగా తొలగించవద్దని, వారికి షెడ్యూల్ ప్రకారం ఇచ్చిన సెలవులను పూర్తి చేసుకునేంత వరకు ఉద్యోగులుగా కొనసాగించాలని సిఇఒకు రాసిన లేఖలో వెల్లడించారు. లింగ, జాతి, కుల, వయస్సు, మతం, వైకల్యాలు వంటిల వాటి ఆధారంగా వివక్షలు లేకుండా ఉద్యోగుల పట్ల వ్యవహరించాలని ఉద్యోగులు తమ లేఖలో కోరారు.



# వాణిజ్యం

## రుణభారం తగ్గింపుపై వేదాంత ఫోకస్

**ముంబై, మార్చి 23:** మైనింగ్ వ్యాపారంలో అనిల్ అగర్వాల్ ఒక కింగ్ దశాబ్దాలుగా మైనింగ్ రంగంలో వేదాంత పేరుతో ఆయన తన వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. అయితే ఇటీవల అదానీగ్రూప్ అధిక రుణభారం కలిగి ఉందంటూ రీసెర్చ్ సంస్థ హిండెన్ బర్గ్ నివేదిక ఇచ్చిన తర్వాత చాలా కంపెనీలు తమ రుణభారాన్ని తగ్గించుకునే పనిలో పడ్డాయి. ఈ క్రమంలోనే అనిల్ అగర్వాల్ సంస్థ వేదాంత కూడా తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఈ క్రమంలో కంపెనీతన భారీ రుణాల భారాన్ని తగ్గించుకునేందుకు వేదాంత లిమిటెడ్‌లోని మైనారిటీ వాటాలను విక్రయించి నిధులను సేకరించాలని చూస్తోన్నట్లు సమాచారం. వీటి ద్వారా అసలు కంపెనీ రుణా



లను చెల్లించలేని స్థితిలో ఉందా? అనే నిధుల లభ్యత అంత తక్కువగా ఉందా అనే అనుమానాలు మార్కెట్లలో చెలరేగాయి. అయితే కంపెనీలో దాదాపు 5 శాతం వాటాలను ఇందుకోసం విక్రయించాలని చూస్తున్నట్లు పుకార్లు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో మార్కెట్లో పెను ప్రకంపలనే సృష్టించాయి. దీంతో స్టాక్ కొంత ఒత్తిడికి గురైంది. కాగా వేదాంత కంపెనీలో మెజారిటీ వాటా అంటే 70శాతానికి అగర్వాల్‌కు చెందిన వేదాంత రిసోర్సెస్ లిమిటెడ్ అధీనంలో ఉన్నాయి. అయితే గత నెలలో తన జింగ్ వ్యాపారంలోని వాటాలను విక్రయించాలని మైనింగ్ కింగ్ ప్రయత్నించినప్పటికీ, కీలక వాటాదారునిగా ఉన్న భారత ప్రభుత్వం అందుకు తిరస్కరించింది. దీంతో నిధుల సమీకరణకు కంపెనీ ఇతర మార్గాలపై దృష్టిసారించింది. లండన్ కేంద్రంగా వ్యాపారాలను నిర్వహిస్తున్న కంపెనీ ప్రస్తుతం దాదాపు 13 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ అప్పులను కలిగి ఉంది. ప్రస్తుతం వాటాల విక్రయం జరుగుతుందంటూ వచ్చిన సమాచారంపై అనిల్ అగర్వాల్ స్పందించారు.

# మాల్యాకు రుణాలు తీర్చేస్తోమత ..సిబిఐ ఛార్జ్‌షీట్

**ముంబై, మార్చి 23:** బ్యాంకులకువేల కోట్లు ఎగనామం పెట్టి విదేశాలకు తలదాచుకుంటున్న విజయ్ మాల్యా వ్యవహారానికి సంబంధించి సిబిఐ తాజాగా ముంబై కోర్టులో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అందులో విస్తుపోయే విషయాలను పేర్కొంది. విజయ్ మాల్యా దగ్గర ఆ సమయానికి రుణం తిరిగి చెల్లించడా నికి తగినంత డబ్బు ఉన్నప్పటికీ, ఆ పని చేయలేదని, బదులుగా ఆయన దేశం విడిచి పారిపోయే ముందు విదేశాలలో ఆస్తులు కొనుగోలు చేశాడని సిబిఐ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. అదే సమయంలో బ్యాంకులు కూడా ఆయన నుంచి లోన్లు రికవరీ చేయడంలో విఫలమ అయ్యాయంటూ తెలిపింది. 2008-17 మధ్య మాల్యా దగ్గర బ్యాంకు లోన్లు చెల్లించడానికి తగినంత డబ్బు ఉంది. ఆ సమయంలోనే కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ లిమిటెడ్ కోసం అతను లోన్లు తీసుకున్నాడు అని సిబిఐ పేర్కొంది. అయితే తన దగ్గర ఉన్న సొమ్ముతో లోన్లు చెల్లించకపోగా, యూరప్‌వ్యాప్తంగా వ్యక్తిగతంగా ఆస్తులు కొనుగోలు చేయడంతో పాటు తన పిల్లలకు సంబంధించి స్విట్జర్లాండ్‌లో ఉన్న ట్రస్టులకు డబ్బును ట్రాన్స్‌ఫర్ చేశాడని గుర్తించినట్లు సిబిఐ పేర్కొంది. ఫ్రాన్స్‌లో 35 మిలియన్ యూరోలు చెల్లించి రియల్ ఎస్టేట్‌ను కొనుగోలు చేశాడు. తన కంపెనీలలో ఒకటైన గిజ్మో హోల్డింగ్స్ ఖాతా నుంచి 8 మిలియన్ యూరోలు చెల్లించాడని సిబిఐ పేర్కొంది. అలాగే ఇంగ్లండ్‌లోనూ ఆస్తులు కొన్నట్లు గుర్తించినట్లు కోర్టుకు తెలిపింది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. మార్కెట్లు ఉదయం నష్టాలతో ట్రేడింగ్‌ను ప్రారంభి, కొనుగోళ్ల మద్దతుతో మధ్యాహ్నం లాభాల్లోకి ఎగబాకాయి. ఇంట్రాడే గరిష్టాల వద్ద తిరిగి అమ్మకాల సెగతో నష్టాల్లోకి జారుకున్నాయి. ఇలా రోజంతా సూచీలు లాభ నష్టాల మధ్య ఊగిసలాడాయి. చివరికి సెన్సెక్స్ 289.31 పాయింట్ల నష్టంతో 57,925.28 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 75 పాయింట్లు క్షీణించి 17,076.90పాయింట్ల వద్ద నిలిచింది. నెస్లేఇండియా, మారుతి సుజుకీ, భారతీఎయిర్‌టెల్, టాటా మోటార్స్ ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, టైటాన్ కంపెనీ, సన్‌ఫార్మా, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ, ఏసియన్ పెయింట్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. హెచ్‌ఎఎల్‌లో 3.5శాతం వరకు వాటాను ప్రభుత్వం విక్రయించనున్న నేపథ్యంలో ఈ షేరు 4.57శాతం క్షీణించి రూ.2,504.75 వద్ద నిలిచింది. ఇన్ఫోసిస్ షేరు ఇంట్రాడేలో యేడాది కనిష్టానికి చేరింది. ఈ నెలలో స్టాక్ ధర 12శాతానికిపైగా దిగజారింది. గురువారం 0.95శాతం నష్టపోయి రూ.1,376 వద్ద నిలిచింది.




# అమ్మకానికి డిఫెన్స్ స్టాక్ వాటాలు

**ముంబై, మార్చి 23:** భారతఅమ్ముల పొదిలో అవసరమైన ఆయుధాలను అందించే సంస్థలు సాధారణంగా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోనే పనిచేస్తుంటాయి. వీటిలో అధిక శాతం వాటాలను ప్రభుత్వం కలిగి ఉంటుంది. ఈ క్రమంలో తాజాగా హెచ్‌ఎఎల్ వాటాలను విక్రయించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. దేశంలోని ప్రఖ్యాత ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ కంపెనీ అయిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌లో 3.5శాతం వరకు వాటాలను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఈ వాటాల విక్రయాల విలువ దాదాపు రూ.2,867 కోట్లుగా ఉంటుందని తెలుస్తోంది. దీనికి ముందు 2020లో కూడా భారత ప్రభుత్వం ఈ సంస్థలోని కొంత భాగాన్ని విక్రయించింది. తాజా వాటాల విక్రయాలు ప్రభుత్వ రంగం సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహారణలో భాగంగా జరుగుతుందా అనే విషయం తెలియాల్సి ఉంది. హెచ్‌ఎల్ స్టాక్ మార్కెట్ ఫైలింగ్స్‌లో వెల్లడించిన వివరాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఒక్కో షేరును రూ.2,450 చొప్పున విక్రయించాలని నిర్ణయించింది. ఇది ప్రస్తుతం మార్కెట్లో స్టాక్ ట్రేడవుతున్న ధర కంటే దాదాపు 6.6శాతం తక్కువని తెలుస్తోంది. ఆఫర్ ఫర్ సేల్ ప్రక్రియ ద్వారా కేంద్రం కలిగి ఉన్న మొత్తం వాటాలో 1.75శాతం రూ.10 ఫేస్ వ్యాల్యూ కలిగిన షేర్లనువిక్రయించనుంది. అయితే వీటిని నాన్ రిటైల్ ఇన్వెస్టర్లకు అమ్మనుంది. ఒకవేళ మంచిస్పందన వచ్చి ఎఫ్‌ఎస్ ఓవర్ సబ్‌స్క్రైబ్ అయినట్లయితే మరో 1.75శాతాన్ని విక్రయించే ఆలోచనను పరిగణించే అవకాశం ఉందని తెలుస్తోంది. దీనికి ముందు 2020లో కంపెనీలోని 15శాతం వాటాలను ఒక్కో షేరు రూ.1,001కి విక్రయించడంద్వారా రూ.5,000 కోట్లను అప్పట్లో సమీకరించింది.

# మారుతి సుజుకీ ధరలు పెంపు

**న్యూఢిల్లీ, మార్చి 23:** మారుతి సుజుకీ తమ కార్ల ధరల్ని పెంచను న్నట్లు ప్రకటించింది. ఏప్రిల్ నుంచి కొత్త ధరలు అమ ల్లోకి వస్తాయని గురువారం తెలిపింది. నియంత్ర ణాపరమైన చర్యలు, అధిక ద్రవ్యోల్బణం నేప థ్యంలోనే ధరల్ని సవరించాల్సి వస్తోందని పేర్కొంది. అయితే ధరలు ఎంత మేర పెంచను న్నారనే విషయాన్ని మాత్రం వెల్ల డించలేదు. తయారీ వ్యయాల్ని నియంత్రించేందుకు తీవ్రంగా ప్రయత్నించామని మారుతి సుజుకీ తెలిపింది. అయినప్పటికీ, కొంతభారాన్ని వినియోగదారుల పైకి బదలీ చేయకతప్పదం లేదని పేర్కొంది. మోడల్, వేరియంట్‌ను బట్టిధరల పెంపు మారు తుందని తెలిపింది. ఇప్పటికే హోండాకార్స్, టాటా మోటార్స్, హీరో మోటో కార్ప్ కూడా వచ్చే నెల నుంచి ధరల్ని పెంచనున్నట్లు ప్రకటించిన విషయం విదితమే. ఏప్రిల్ నుంచి బిఎస్-6 రెండో దశ ఉద్గార నిబంధనలకు అనుగుణంగా వాహన సంస్థలు తయారీలో మార్పులు చేయాల్సి ఉంది. బిఎస్6 -2.0గా




పిలుస్తున్న ఈ దశ లో ఆటోమొబై ల్ తయారీ కంపెనీలు 'రియల్ డ్రైవింగ్ ఎమిషన్' ప్రమాణాలను తప్పక పాటించాలి. ఈనేపథ్యంలోనే చాలాసంస్థలు ధరల్ని పెంచుతున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.